# అమృత కలశం

**శ్రీరామశర్మ ఆచార్య ప్రవచనాల సంకలనం**

*అనువాదం*


**కుమారి దొంకాడ రాధామాధవి**

**శ్రీ డి.వి.యన్.బి. విశ్వనాథ్**

**డా॥ తుమ్మూరి**



*ప్రచురణ:*

**గాయత్రి చేతన మరియు ధ్యాన కేంద్రం**

అశ్విని హౌస్‌దగ్గర, మూసాపేట

హైదరాబాద్ - 500 018

**అమృత కలశం**

*శ్రీరామశర్మ ఆచార్య ప్రవచనాల సంకలనం*

*ముద్రణ :*

**నవంబర్, 2007**

© ప్రచురణకర్తవి

**కాపీలు :**

*ముఖచిత్రం :*

*వెల :* **రు. 35/-**

*ప్రతులకు:*

**గాయత్రి చేతన మరియు ధ్యాన కేంద్రం**
అశ్విని హౌస్‌దగ్గర, మూసాపేట
హైదరాబాద్ - 500 018

*లేజర్ టైప్‌సెట్, ప్రింటెడ్:*

**శ్రీ దత్తసాయి గ్రాఫిక్స్, హైదరాబాద్**

**ఫోన్ : 23399390**



# అమృత బిందువులు


1. యుగమనీషి ఆహ్వానం .................................................. 8
2. సంజీవనీ విద్య .................................................. 14
3. దేవతలంటే ఏమిటి? .................................................. 18
4. గాయత్రీ ఉపాసన .................................................. 26
5. గాయత్రీ జపసాధన .................................................. 34
6. నవరాత్రుల అనుష్ఠానం .................................................. 41
7. గురుపూర్ణిమ సందేశం .................................................. 47
8. గురుతత్వం యొక్క స్థానం, మహిమ .................................................. 58
9. హనుమజ్జయంతి .................................................. 65
10. శక్తిపాతము - కుండలిని జాగరణ .................................................. 76
11. సాధన - సమర్పణ - వాతావరణం .................................................. 84
12. ఆత్మశోధన - ఆత్మశుద్ధి - కాయాకల్పం .................................................. 91
13. విజ్ఞానము - ఆధ్యాత్మికతల సమన్వయం .................................................. 98
14. బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ ప్రారంభోత్సవం .................................................. 110
15. పుణ్యక్షేత్ర నివాసం .................................................. 114

16. యుగనిర్మాణం, ప్రజ్ఞా అభియాన్ .................................... 120

17. నారీజాగరణ .......................................................... 131

18. విషమపరిస్థితులలో..... .............................................. 147

19. యుగశిల్పుల బాధ్యత ................................................ 155

20. సమయదానం సర్వశ్రేష్ఠం ............................................ 164

21. అసామాన్యమైన సంసిద్ధత ............................................ 172

22. యుగసంధి సమయంలో... ............................................ 179

23. నూతన సమయం – నూతన బాధ్యతలు ............................ 185

24. గాయత్రి జయంతి సందేశం ........................................... 191



# గాయత్రీ మంత్రపు అర్థ చింతన

**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య**
**ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**

| | | |
|---|---|---|
| ఓం | : | బ్రహ్మ |
| భూః | : | ప్రాణ స్వరూపము (భూలోకానికి ప్రతీక) |
| భువః | : | దుఃఖ నాశకము (భువర్లోకానికి ప్రతిబింబము) |
| స్వః | : | సుఖ స్వరూపమైన (స్వర్గానికి ప్రతిరూపము) |
| తత్ | : | ఆ, ఆది, ఆశక్తి |
| సవితుః | : | తేజస్వి, ప్రకాశవంతుడ (సూర్యుడని గూడా అర్థమున్నది) |
| వరేణ్యం | : | శ్రేష్ఠుడైన, శ్రేష్ఠమైన |
| భర్గో | : | పాపనాశకము (ఈశ్వరుడని గూడా అర్థము) |
| దేవస్య | : | దివ్యమైన, ఇచ్చునటువంటివాడు |
| ధీమహి | : | ధారణ గావించి, (మనస్సులో, ఆత్మలో భావించి) |
| ధియో | : | బుద్ధిని |
| యో | : | యేది |
| నః | : | మనయొక్క |
| ప్రచోదయాత్ | : | ప్రేరేపించుగాక! |

**భావము :** ప్రాణ స్వరూపము, దుఃఖ నార్తకము, సుఖ స్వరూపము, శ్రేష్ఠము, తేజస్సు గల పాపనాశకమైన దైవ స్వరూపమైన పరమాత్మను నేను అంతరాత్మలో తరించెదము గాక! ఆ పరమాత్మ మా బుద్ధిని, సన్మార్గము వైపు ప్రేరేపించు గాక!

*మాజీ రాష్ట్రపతి డా॥ శంకర్ దయాళ్ శర్మ తమ గ్రంథం*
*"దేశమణి"లో కేవలం ఇద్దరు వ్యక్తుల గురించి మాత్రమే రెండేసి వ్యాసాలు వ్రాశారు.*
*వారు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, రెండవవారు పూజ్య*
*గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.*

# రాబోయే తరాలవారు యుగ యుగాల వరకు వారికి కృతజ్ఞులై వుంటారు

నేను ఆచార్య "శ్రీరామశర్మగారిని ప్రఖర ప్రతిభావంతులు; ధృఢ ఇచ్ఛాశక్తి మరియు ప్రచండ ఆత్మ విశ్వాస సంపన్నులు; తమదైన ప్రత్యేకత కలిగిన ఒక విశిష్ట ఆధ్యాత్మవాద చింతకులుగా భావిస్తాను. వారు తమ ఆధ్యాత్మ చింతనను వర్తమానయుగ వైజ్ఞానిక జీవనదర్శన దృక్పథంతో మన ముందుంచారు. వారి చింతన విజ్ఞానము - ఆధ్యాత్మికత, మస్తిష్కము-హృదయము, తర్కము విశ్వాసముల సంతులనం మీద ఆధారపడినది. అందుకే వారి దర్శనం మన సమాజానికి ఎంతో ఎక్కువ వ్యావహారికము, ఉపయోగకరమైనదని నేను అనుకుంటున్నాను. ఆచార్యజీ అలా చేయగల్గటంలోని రహస్యం - వారు సమాజంతో ముడిపడి వుండటంలో వున్నదని తెలుస్తున్నది. వారు ప్రజలను, వారి కుటుంబాలను, సమాజాన్ని చాలా దగ్గరగా పరిశీలించారు. వారి ముఖ్యమైన సమస్యలను చాలా దూరదర్శిత్వంతో అర్థం చేసుకున్నారు. నా దృష్టిలో వారు వర్తమాన జీవనం, సమాజంలోని ముఖ్య విడంబన భౌతిక వాదానికిచ్చే ప్రాధాన్యతలో వున్నదని భావించారు. సమాజంలో పుట్టుకొస్తున్న అసంతోషం, ఈర్ష్య, హింసా ప్రవృత్తి నీతి నిజాయితీల పతనం యొక్క ముఖ్య కారణం భోగవాద ప్రవృత్తి పెరుగుతూ పోవటమే, దీని సమాధానం కొరకు ఆచార్యజీ తమ గ్రంథం హమారా వసీయత్ ఔర్ విరాసత్" 118వ పుటలో ఇలా వ్రాశారు.

"స్థిర సమాధానం కొరకు జన మానస పరిష్కారం మరియు సత్ప్రవృత్తుల సంవర్ధన, ఈ రెండే ఉపాయాలు. ఈ ప్రయత్నాలు సృజనాత్మక, సంఘటనాత్మక పద్ధతుల ద్వారా చేస్తూ వుండాలి మరియు అదృశ్య ఆధ్యాత్మిక ఉపాయాల ద్వారా కూడా."

ఇదే శ్రీరామశర్మ ఆచార్యజీ చేసింది కూడా, వారు గాయత్రీ పరివార్ అనే విశాలమైన వ్యాపక సంఘటన రూపొందించారు. అఖండజ్యోతి, యుగ నిర్మాణ యోజన మాసపత్రికలు





మరియు చౌకధరలో చిన్న పుస్తకాల ద్వారా ప్రజలలో సత్ప్రవృత్తులను ప్రేరేపించారు. ఆరాధన ద్వారా ప్రజలలో ఆధ్యాత్మిక శక్తిని జాగృతం చేశారు.

ఆచార్యజీ యొక్క ఈ మాటలు చాలా మహత్వ పూర్ణమైనవి. "యుగ పరివర్తన కొరకు ఏ అవతారము యొక్క ఆవశ్యకత ఉన్నదో అది మొదలు ఆకాంక్ష రూపంలోనే అవతరిస్తుంది. అంతేకాక ఆ ఆకాంక్ష వ్యక్తిలోనే ఉత్పన్నం కాగలదు. "అందువలన వారు వ్యక్తి సంస్కరణ, వికాసానికి ప్రాముఖ్యత నిచ్చారు. వారు పృథ్విపై దేవత్వాన్ని ఆహ్వానించేబదులు మనుష్యునిలో దాగిన దేవత్వాన్ని వెలికి తెచ్చేందుకు కృషి చేశారు. మనుష్యుని ఆచరణశీలి, ఉదాత్తునిగా రూపొందించటంతో వారి ప్రయాస ముడిపడి వున్నది. తమ పుస్తకం "పరివర్తన్ మహాక్షణ్" 17వ పేజీలో వారిలా వ్రాశారు. "ఈశ్వరునిపట్ల సునిశ్చితమైన ఆత్మీయతానుభూతియే 'ఉపాసన'. జీవితంలో నిరంతర సౌజన్యము, నిర్మలత్వమే 'సాధన.' కరుణ, ఉదారతలు వోతప్రోతమై నిరంతరం హృదయంలో ప్రవహించటమే 'ఆరాధన'. ఈ మూడింటి యొక్క త్రివేణియే మనుష్యుని నిజమైన అర్థంలో మనుష్యునిగా చేస్తుంది.

ఈ 3 విషయాలు మన చింతన, సంస్కృతి యొక్క మూలంలో ఉన్నవేనని నేను అనుకుంటాను. ఆచార్యజీ ఈ సిద్ధాంతము మరియు సాధనను ఆధునిక యుగానుకూల తర్కము శబ్దములతో సామాజిక పరివర్తనకు బాట వేశారు. అందుకు వారికి రాబోవు తరాలవారు యుగయుగాల వరకు కృతజ్ఞులై వుంటారు. నేను ఆచార్యజీ ఆధ్యాత్మిక వ్యక్తిత్వము, సమాజ సంస్కరణాత్మక వ్యక్తిత్వము కలగలసి పోయినవని భావిస్తాను. ఇలా చెప్పటం ఇంకా సరియైనది కావచ్చు. వారి ఆధ్యాత్మిక వాదము వ్యక్తి ఆత్మోత్కర్షను పొంది, తమంత తాము సమాజ సేవలో నిమగ్నులు కావటానికే. వారు వ్రాశారు కూడా - "వస్తుతః లోకసేవకులు నిజమైన ఆధ్యాత్మికవాదులు కాగలుగుతారు". తమ సమాజం పట్ల చింతన సచేతనుడైన వ్యక్తి తన సమాజంలోని చెడుపట్ల మౌనంగా ఎలా ఉండగలుగు తాడు? ఆచార్యజీ యిచ్చిన గొప్ప కృతి ఏమిటంటే వారు మనుష్యుని మనుష్యునిగా చేసి, ఇతరులను మనుష్యులుగా అంగీకరించేటట్లు జీవించటం నేర్పారు.

వారు కులాచారము, అంటరానితనాన్ని కటుశబ్దాలలో నిందించారు. 'ఆత్మవత్ సర్వభూతేషు' అనగా అందరినీ నీవలె భావించు అనేదే వారి మాన్యత. ప్రసన్న పూర్వకమైన విషయమేమిటంటే గాయత్రీ పరివార్ నిర్వహణ వారి ఈ మాన్యతకు అనురూపంగానే జరుగుతూ వున్నది. నా విశ్వాసమేమంటే భవిష్యత్తులో ఈ పరివారం మానవీయ ఏకత యొక్క సుందర ఉదాహరణ మన సమాజం ముందుంచుతారు, మార్గదర్శనం చేస్తారు.

ఆచార్య శ్రీరామశర్మాజీ నాకు, నిజమైన అర్థంలో ఒక యోధునిలా అన్పిస్తారు. ప్రారంభంలో వారు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఒక విప్లవకారుడైన సేనాని రూపంలో దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. వారు గ్రామ గ్రామంలో పర్యటించి రాజకీయ చైతన్యాన్ని జాగృతం చేశారు. సంఘటిత పరిచారు. అందుకొరకు అనేకసార్లు జైళ్ళకు వెళ్ళారు. "సైనిక" స్వతంత్రతగా మారి, వ్యక్తి చైతన్యాన్ని క్షుద్రభావనల నుండి స్వతంత్రమయ్యేందుకు పోరాడ నారంభించారు.

తమ ఉదాత్త చేతన, ఉదార భావన మరియు కర్మఠతా బలంతో ఆచార్యజీ అతి త్వరలో యుగచైతన్య శక్తి కేంద్రంగా రూపొందారు, మరల ప్రజలలో దానిని పంచుతూ వచ్చారు.

ఇటువంటి మహాత్ములైన సంత్‌ల జీవనం మన సమాజంలో సద్భావాలను ప్రవాహితం చేసి దానిని నిర్మలమొనరిస్తుంది; వారి సంచిత జీవనీశక్తిని ఉద్భూతమొనర్చి, శక్తిని నింపి, దానిని లోకహితం వైపు మళ్ళిస్తుంది. ఆచార్యజీ జీవితం అటువంటి మహోన్నతం. సమాజంలో శీల సంకటాన్ని నిరోధించటంలో వారి ఉపదేశము "మంత్రము"తో సమానము; దాని అవసరము ఈనాడెంతైనా ఉన్నది.

## జన మానస పరిష్కారమే వారి ధ్యేయం

పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి పేరు నేడు మన దేశంలో ప్రజలకేమీ తెలియని లేదా క్రొత్త పేరేమీ కాదు. తమ లేఖనము, వాణి, సంఘటనా సామర్థ్యం ద్వారా వారు భారతదేశంలోని జన సామాన్యం వద్దకు గత 5 దశాబ్దాల నుండి చేరువవుతూనే వున్నారు. ప్రజల మనస్సులలో వారి కీర్తి నిరంతరం నూతనంగా ఉంటుందని నేను అర్థం చేసుకున్నాను. కానీ ఈ విధంగా అనుకుంటే యింకా బాగుంటుందేమో – సమయం గడిచేకొద్ది వారి అవసరం యొక్క ఆవశ్యకత ఎక్కువవుతూ ఉంటుంది. ఆచార్యజీ మనస్సులో మొదటి నుండి సమాజ, దేశసేవాభావన ఉన్నది. ఈ భావన కారణంగానే వారు స్వతంత్రతా ఆందోళనలో పాల్గొన్నారు. వారి దృష్టిలో ఆ సమయంలో యుగధర్మము దేశాన్ని ఆంగ్లేయుల బానిసత్వాన్నుండి విముక్తి చేయుటయే. శ్రీరామశర్మగారు ఈ సందర్భంలో ఒక నిజమైన కార్యకర్త, స్వయంసేవకుని భూమిక నిర్వర్తించారు. తమ కార్యక్రమాలవలన వారు జైలు యాత్రలు చేయవలసి వచ్చింది. ఆచార్యజీ ఆ రోజులలో చేసిన పనిని మహత్వపూర్ణమైనదిగా భావిస్తారు. ఆగ్రా జిల్లాలో భూమిపన్నుకు సంబంధించి వివరాలు సేకరించే పనివారి ద్వారా చేయబడింది. ఆచార్యజీ గ్రామాలలో ఒంటరిగా తిరిగి, తిరిగి రైతుల పేర్లు –

**కుటుంబ పోషణే కాదు, నిర్మాణం కూడా చేయండి.**



భూమిపన్ను, మొత్తము గురించి పూర్తిగా వివరాలతో లెక్కలు తయారు చేశారు, ఈ పనికి శ్రీ గోవిందవల్లభ పంత్ ఎంతో ప్రభావితులైనారు.

ఆచార్యజీకి లభించిన అత్యంత లోక ప్రియతకు కారణం వారి ప్రారంభ కార్యాలేనని తలుస్తాను. స్వతంత్ర ఆందోళనలో దేశంలోని జన సామ్యానికి చాలా చేరువగా వచ్చారు. వారు జనం మధ్య వుండి పనిచేసి, వారిని అర్థం చేసుకున్నారు. ఈకారణంగా ఆచార్యజీకి ప్రజా చైతన్యం యొక్క సరియైన అవగాహన వున్నది. ప్రజలతో ప్రత్యక్ష సంపర్కం కారణంగా వారు ప్రజల మూల సమస్యలను తెలుసుకున్నారు. వాటిని ఎలా పరిష్కరించాలో, వారి వద్దకు తాను చెప్పదలచుకొన్న దానిని ప్రతిభావంతంగా ఎలా అందించాలో అర్థం చేసు కున్నారు. బాపూజీకూడా దేశాన్ని, దేశ ప్రజలను అర్థం చేసుకోవటంలో భారతదేశాన్ని చుట్టి వచ్చారు. నేడు శ్రీరామశర్మ ఆచార్యజీ, వారి సాహిత్యం మన దేశంలోని విస్తృత ప్రాంతంలో జన సాధారణుల దగ్గరికి వెళ్ళింది; దాని ప్రభావం కూడా పడింది. చిన్న చిన్న గ్రామాలలో కూడా గాయత్రి శక్తి పీఠాలు యుగ నిర్మాణ సాహిత్యము, సద్వాక్యాలను మనం చూడవచ్చు.

ఆచార్యజీ చింతన యొక్క మూలాధారము నేను 'ఆలోచనల్లో క్రాంతి అని అంగీకరిస్తాను. ఆచార్యజీ తమ పుస్తకం "హమరీ వసీయత్ ఔర్ విరాసత్‌లో 149వ పేజీలో స్పష్టంగా వ్రాశారు. "నవయుగం వచ్చేటట్లయితే అది ఆలోచనలను శోధించుటద్వారానే, విప్లవం వచ్చినట్లయితే అది రక్తము, కత్తి ద్వారా కాక ఆలోచనలను ఆలోచనల ద్వారా ఖండించుట ద్వారా వస్తుంది. సమాజ నవ నిర్మాణము సదాలోచనల ప్రతిష్ఠాపన ద్వారా సంభమవుతుంది.

ఆలోచనా క్రాంతి యొక్క ఆధారము వ్యక్తి అవుతాడు. ఇందువలన ఆయన తన చింతనలో వ్యక్తికి ప్రముఖ స్థానమిచ్చాడు. దీని అర్థము వారు సమాజానికి ప్రాముఖ్యత యివ్వరని కాదు, వ్యక్తి ద్వారా సమాజం వరకు చేరుకుంటారు. వారి విశ్వాసమేమిటంటే ఒక వేళ వ్యక్తులలో మార్పు వచ్చినట్లైతే సమాజం తనంతట తాను బాగుపడుతుంది. సమాజం బాగుపడితే దేశం బాగుపడుతుంది. ఆచార్యజీ యొక్క ఈ చింతన మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత అనుకూలంగా వుంది.

ఆచార్య శ్రీరామ్‌జీ పూర్తి కేంద్రీకరణ జనమానస పరిష్కారము మీద ఉన్నది. వారి మూల విశ్వాసమేమిటంటే వ్యక్తి చింతనను సృజనాత్మకత, సదాచారమువైపు మళ్ళించాలి. వ్యక్తి పరిసరాల్లో, దుష్ప్రవృత్తులు సత్ప్రవృత్తులుగా మారేటటువంటి వాతావరణం సృష్టించాలి. ఇందుకు వారు "ఆధ్యాత్మికత నుండి కుటుంబ సంస్కరణ" వరకు చెబుతూ వుంటారు. వారు ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు గాయత్రీ శక్తి పీఠాలను స్థాపన చేశారు.

**స్నేహం నిద్రపోతే ద్వేషం పనిచేస్తుంది, ద్వేషాన్ని నిద్రపుచ్చి స్నేహానికి అవకాశం యివ్వు.**

రెండోవైపు లేఖనానికి ఎంతో మహత్వము నిచ్చారు.

"అఖండజ్యోతి", "యుగనిర్మాణ యోజన" వంటి పత్రికల ద్వారా ఆచార్యజీ ప్రజలను సంస్కరించే అత్యంత మహత్వకార్య మొనర్చారు.

నేను ఆచార్యజీ యొక్క సంపూర్ణ కార్యాన్ని ఒక నైతిక మఱియు శీలము యొక్క ఆందోళనగా భావిస్తాను. నైతికత, శీలము ద్వారానే వ్యక్తి, దేశము చివరికి ప్రపంచం ఉత్పన్నమౌతాయి. మన సాంస్కృతిక చరిత్రలో ఎందరు మహాపురుషులున్నారో, అందరూ తమ గొప్పదైన ఆచరణద్వారా సమాజానికి ఉదాహరణగా నిలిచారు. అలాగే మన చింతనలో కూడా ఆచరణ మఱియు ధర్మము వేరు వేరు కావు. ధర్మం యొక్క అర్ధమేమిటంటే "ధారయతేతి ఇతి ధర్మ" అనగా ఏది ధరించ యోగ్యమైనదో అది ధర్మము. ధర్మము యొక్క ఈ పరిభాషను బట్టి అది ఎప్పుడూ వ్యక్తి ఆచరణ, వ్యవహారం నుండి వేరుగా లేదనేది స్పష్టమౌతుంది. బాపూ కూడా సదాచరణ యొక్క గొప్ప సమర్ధకులు, వారు తమ కార్య వ్యవహారముల ద్వారా అనేక సుందర ఉదాహరణలు సమర్పించారు, వారి ఉద్దేశంలో వ్యక్తి యొక్క శీలరహిత జ్ఞానము, వ్యర్థము. బాపూ యొక్క "యంగ్ ఇండియా" పత్రిక 19-10-1929 సంచికలో ఇలా వ్రాశారు. "మీ సంపూర్ణ విద్వత్తు, షేక్స్‌పియర్ వర్డ్స్‌వర్త్‌పై మీకున్న అధ్యయనం అన్నీ మీ శీల నిర్మాణము జరిగి ఉండకపోతే వ్యర్థము. మీ ఆలోచనలు, పనులపై మీకు అధికారము ప్రాప్తం కాలేదు."

నేను ఈ సందర్భంలో పండిత నెహ్రూకు సంబంధించి ఒక సంఘటన యొక్క చర్చ చేయదల్చుకున్నాను. 1964లో కాంగ్రెసు యొక్క భువనేశ్వర్ మహాసభలో పండిత నెహ్రూ దేశ ఆర్థిక వికాసం మీద ఒక తీర్మానం తయారు చేశారు. తీర్మానం చివరి పేరాగ్రాఫులో వారు నైతిక, శీల సంబంధమైన విలువల గురించి చెప్పారు. కొంతమంది ఇది ఆర్థిక తీర్మానమని, నీతి నిజాయితీల విషయం యిందులో నప్పదని అన్నారు. దీనికి సమాధానమిస్తూ నెహ్రూ పూర్తి తీర్మానాన్ని చూపిస్తూ "ఇవి లేకుండా పూర్తి తీర్మానం నా దృష్టిలో అర్థ రహితం" అని అన్నారు.

ఆచార్యజీ ఇరవై ఒకటవ శతాబ్ది కోరిక - యుగ నేతృత్వం వ్యాసంలో ఇలా అన్నారు, "సమాజ సేవాక్షేత్రంలో అన్నింటికంటె గొప్ప పని జన మానస పరిష్కారమే" ఒక వేళ నైతిక, బౌద్ధిక, మఱియు సామాజిక క్రాంతిలక్ష్యం పూర్తి చేసినట్లైతే, కాయకల్పం వంటి పరివర్తన జరిగిందని మనం భావించవచ్చు. దాని ఫలితంగా ఒక వాతావరణం ఏర్పడుతుంది. దానిని మానవునిలో దేవత్వ ఉదయము పృథ్విపై స్వర్గావతరణ లక్ష్యం పూర్తయ్యేదిగా భావించవచ్చు". దీనిలో నాకు ఆచార్యజీ సంపూర్ణ చింతన యొక్క నిష్ఠ

**డబ్బు మీద నమ్మకం పెట్టుకోకు, నమ్మకస్తుల వద్ద డబ్బు పెట్టుకో.**



అర్థమవుతుంది, దీనిని గుర్తుంచుకోవలసి వున్నది.

ఆచార్యజీలో ఒక విషయం నన్ను బాగా ఆకర్షించింది. అదేమిటంటే చెప్పదలుచుకున్న దానిని అర్థమయ్యేటట్లు చెప్పే పద్ధతి; వారి ఆకర్షణీయమైన శైలి. చాలా మహత్వ పూర్ణమైన విషయమేమిటంటే వారు సాధారణ ప్రజల జీవితాల నుంచి చిన్న చిన్న విషయాలను, ఆచరణ సంబంధమైన ప్రశ్నలను లేవనెత్తటం మఱియు ఉదాహరణ ద్వారా కథలు గల్పికల ద్వారా ఆ సమస్యలకు సమాధానాలను చెప్పటం, దీనితో వారి మాటలు ప్రజలకు తేలికగా అర్థమై, ప్రభావం కూడా పడింది. ఈ దృష్టితో ఆచార్యజీ అనేకమైన చిన్న చిన్న పుస్తకాలు వ్రాశారు - అవన్నీ వ్యావహారిక జీవన సంబంధమైనవి, అత్యంత మహత్వపూర్ణమైనవి. ఆ పుస్తకాలు ఎక్కువమందికి అందాలని, దానివలన ప్రజలు తమ జీవన నిర్దేశాన్ని వాటినుండి పొందాలని నేను కోరుకుంటున్నాను.

## ఇతరా కుమారుడు ఐతరేయుడు

బాద్రకులంలో జన్మించిన ఇతరా కు శీల్వన మహర్షికి ధర్మపత్ని అయ్యే అవకాశం లభించింది. ఆమెకు ఒక పుత్రుడు జన్మించాడు. మహారాజు నిర్వహించే గొప్ప యజ్ఞంలో బ్రాహ్మణులకు, బ్రాహ్మణ కుమారులకు మాత్రమే ఘనమైన సత్కారాలు లభించినై. కాని ఇతరా కుమారుని శూద్రునిగా భావించి సత్కరించలేదు. మహర్షి, ఇతర కూడ చాలా బాధ పడ్డారు. బాలునికి కూడ అవమానంగా తోచింది. ఆ సమయంలో ముగ్గురు కలసి గట్టి సంకల్పాన్ని తీసికున్నారు. జన్మకంటే కర్మ గొప్పదని నిరూపించాలనుకున్నారు. ఆనాటి నుండి కుమారునికి ధర్మశాస్త్రాలు నేర్పించటానికి తల్లి శతవిధాల కృషి చేసింది. బాలుడు గొప్ప పండితుడయ్యాడు.

ఒకనాడు వేద ఋక్కుల యొక్క అర్థాన్ని తెలిపే పోటీ నిర్వహిస్తున్నారు. కాకలు తీరిన పండితులంతా హాజరయ్యారు. ఇతరా పుత్రుడు ఐతరేయుడు కూడ పాల్గొన్నాడు. శూద్రవనితయైన తన తల్లి పేరును, వంశాన్ని వెలుగులోనికి తేవాలనే బాలుడు తన పేరును ఐతరేయుడుగా చెప్పుకున్నాడు.

ఆ పోటీలో ఐతరేయుడే సర్వశ్రేష్ఠుడుగా నిర్ణయించబడ్డాడు. వేద ఋక్కుల అర్థాన్ని విశదీకరిస్తూ, "ఐతరేయ బ్రాహ్మచర్యం" అనే అద్భుతమైన గ్రంథాన్ని రచించాడు. అనుకున్న విధంగానే జన్మచేత కాకున్నా కర్మ చేత బ్రాహ్మణ శ్రేష్ఠుడయ్యాడు.

ప్రజ్ఞా పురాణం - శిశు నిర్మాణ ప్రకరణం.

**నాకెపుడూ తొందరగానే ఉంటుంది. నేనెప్పుడూ హడావుడి పడుటలేదు.**

# యుగ మనీషి ఆహ్వానం

*(ఈ ప్రసంగం 24 జూన్, 1980న గురుదేవులు శాంతికుంజ్, హరిద్వార్‌లో చేసినది)*

అబ్రహాం లింకన్ పార్లమెంట్ బెంచ్‌పైన ఒక మహిళను నిలబెట్టి చూపుతూ ఈ మహిళ నా సంకల్పాన్ని నిజం చేసి చూపించినది అని చెప్పారు. అబ్రహాం లింకన్ ఆత్మసాక్షిగా, భగవంతుని ఎదుట తీసుకున్న సంకల్పం ఒకటి ఉన్నది. అమెరికాపై ఉన్న ఒక కళంకాన్ని తొలగించాలని, అది ఎటువంటి కళంకం? దక్షిణ అమెరికాలో నల్లవారిని (నీగ్రోలు) బానిసలుగా చేసి వారిచే జంతువులవలె సేవలు చేయించుకొనేవారు. అటువంటి సమయంలో ఒక మహిళ లింకన్ ప్రతిజ్ఞను నెరవేర్చటానికి నడుం కట్టి నిలిచింది. ఆమె పేరు హేరియట్‌స్టో. లింకన్ ఆమె గురించి పార్లమెంట్ ఎదుట ప్రసంగిస్తూ, "ఈ మహిళ వ్రాసిన పుస్తకం వల్ల అమెరికా ప్రజలకు నీగ్రోల దుస్థితి బాగా అవగతమైనది. పుస్తకం చదువుతూ జనులు రోదించారు. అటువంటి చట్టాలను నడుపుతున్న వారికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలు నిశ్చయించారని" అన్నారు.

నీగ్రోలు యుద్ధం చేశారని మీరనుకుంటే అది తప్పు. తెల్లవారికి, తెల్లవారికి మధ్యనే యుద్ధం జరిగింది. నీగ్రోల వద్ద ఆయుధాలు లేవు, అంతటి శక్తి లేదు. వారు కేవలం అశ్రువులు రాల్చటమే ఎరుగుదురు. ఉత్తర, దక్షిణ అమెరికాల మధ్య చాలా పెద్ద యుద్ధం జరిగింది. చాలామంది మరణించారు. ఫలితంగా నీగ్రోలకు వారి హక్కులు సిద్ధించాయి. ఇంతటి పరిణామానికి మూలశక్తి హేరియట్‌స్టో వ్రాసిన 'అంకుల్‌టామ్స్ కాబిన్' అనే పుస్తకం. ఒక పొట్టి మహిళ యొక్క అంతరంగ మథనం నుంచి వెలువడిన పుస్తకం. అశేష జనుల హృదయాలను కదిలించి ఒక విప్లవాన్ని రేపింది. పుస్తకాన్ని చదివిన ప్రతి వ్యక్తి ఒక మానవుడు తన తోటి మానవునిపై ఇంతటి అత్యాచారాలను చేస్తే దానిని సహింపజాలమని భావించారు. లింకన్ ఒంటరిగా ఏమీ చేయలేక పోయాడు. ఆయన వద్ద తెల్లవారి న్యాయశాసనాలున్నవి. నల్లవారికి ప్రాధాన్యత లేదు. ఆయన అధికారం ఎవరిపై నడుస్తుంది? కాని ఆ మహిళ వ్రాసిన పుస్తకం ఎందరి హృదయాలలోనో ప్రవేశించి వారిని ప్రభావితులను చేసి, చట్టాలను మార్పించింది. నల్లవారి అధికారాలను తిరిగి ఇప్పించింది.

ఒక పుస్తకమే ఇంత చేయగలిగిందా? అది పుస్తకమే కాదు, ఒక 'దర్శనం'. కేవలం పుస్తకం గురించి నేను మాట్లాడటం లేదు. ఆలోచన అనేది ఇష్టం వచ్చిన రీతిలో పేపర్లలోను, నవలల్లోను, పుస్తకాలలోను ముద్రించబడేది. ఆలోచన మనుష్యుల మస్తిష్కంపై వ్యాపించి ఉంటుంది. ఒకప్పుడు తిండి గురించి, లేకపోతే సంపాదన గురించి, అది కాకపోతే





వ్యవసాయం లేదా అప్పు తీసుకోవటం వంటి రకరకాల విషయాలు ఆలోచనలలో ఉండేవి. అయితే 'దర్శనం' అంతరంగ మథనం. దానికి సమాజాన్నంతటినీ ఒక మార్గంలోకి లాక్కువచ్చే సామర్థ్యమున్నది. మనిషి జీవితంలోను, సంస్కృతంలోను విలువైన విషయం దర్శనము. మనిషి లోపల భగవంతుడు జీవిస్తున్నాడా? అనే ప్రశ్నను పుట్టించినవి దర్శన శాస్త్రాలే. ఇంతమంది ఋషులను, మహా మానవులను, అవతారాలను పుట్టించిందెవరు? ఆ దర్శనమే, మనిషిని కదిలించి, కరిగించి రూపుమార్చి, ప్రవర్తన మార్చగలదు. మన సంపద కాదు, దర్శనములు అపురూపమైనవి. ఆ దర్శనాల ప్రభావం వల్ల మన జాతి దేవతల జాతిగా చెప్పబడింది. రెండవది స్వర్గము. స్వర్గం ఎక్కడుంటుంది? దేవతలు ఉన్న చోటనా? "ఇమర్సన్" అనే వ్యక్తి ఎన్నో పుస్తకాలు వ్రాశాడు. ప్రతి పుస్తకంలోను మొదటిపేజీలో 'నన్ను నరకానికి పంపండి. నేను అక్కడ స్వర్గం తయారుచేసి చూపిస్తాను' అని వ్రాసేవాడు. అదే 'దర్శనం'. ఇప్పటి పరిస్థితిని గురించి నేనేమీ చెప్పను. మన ఆలోచనా విధానం వల్ల విలువైన జీవితాన్నంతా అంతం చేసుకుంటున్నాము. మానవ శక్తిని, ఆలోచనా శక్తిని సర్వనాశనం చేస్తున్నాము. ఎవరిది తప్పు? కేవలం మానవుని దర్శనా శక్తి లోపించటమే.

మానవునిదొక్కటే సమస్య. దర్శనాశక్తి భ్రష్టమైపోవటం. మానవుని వద్ద అవసరానికి మించిన వస్తువులున్నాయి. మనిషి దర్శనం తక్కువైపోవటం వల్ల ఎన్ని ఎక్కువ వస్తువులున్నా తక్కువగా ఉన్నట్లే కనిపిస్తుంది. దరిద్రం అతనికి అలవాటై పోయింది. మానవజాతి అంతటా, విశ్వమంతటా, సమాజమంతటా దర్శనం లోపించి మానవుడు దుష్టుడైపోయాడు. దుష్టులను పట్టుకొని, దండించి సరిచేయాలి. అయితే దోమలను చంపేకన్నా, వాటిని పుట్టించిన మురికిని తొలగించటం శ్రేష్ఠము. దోమలనే చంపలేని మనము సమస్యలను ఏమి తొలగించగలం? సమస్యలు మానవుని కుళ్ళిన మెదడు నుండి, హృదయం నుండి పుట్టుకొస్తాయి. డబ్బున్నవారు ఏవేవో ప్రణాళికలు తయారు చేస్తారు. కుటీర పరిశ్రమలని, కాలువలు త్రవ్విస్తామని, వంతెనలు కడతామని, ప్రజలను విద్యావంతులను చేస్తామని, ధనవంతులను చేస్తామని ఇంకా ఎన్నెన్నో. వీటన్నిటివల్ల చివరికి జరిగేదేమిటి? ఇవన్నీ ఉన్నా కూడా ఆలోచనలలో దర్శనా శక్తి లోపిస్తే ఏం చెయ్యాలి? దీపపు పురుగుల వలె తాము మండిపోయి ఇతరులను మండిస్తారు. ఈనాడు అదే జరుగుతున్నది.

మీరు వివాహం చేసుకున్నారు. భార్య వచ్చింది. ఇప్పుడు ఏం చేస్తారు? ఇక ఆమెను తగలబెట్టండి. నిజమే, ఈనాడు మనిషి ప్రతిదాన్ని తగలబెడుతున్నాడు. జీవితాన్ని, సమాజాన్నీ, దేశాన్నీ, పిల్లలను, ఈనాడు సమాజ మంతటా భ్రష్టమైన ఆలోచనలు, దుష్టఆచరణ వ్యాపించి ఉన్నది. దీని అంతటికీ మూలకారణం మానవుని ఆలోచనా

విధానము, విద్య – దీనినే దర్శన శాస్త్రం అందాము ఆలోచన కాదు. ఎంతటి శ్రమ, అజ్ఞానం వ్యాపిస్తోంది. ఈ దినపత్రికల వల్ల? 'సోక్రటీస్' అనే వ్యక్తి దర్శనాలను విద్యార్థులకు నేర్పించటం మొదలు పెట్టగానే మొత్తం సామ్రాజ్యం వణికిపోయింది. ఆ మనిషికి విషం ఇచ్చి చంపాలని ఆజ్ఞ ఇవ్వబడింది. డాకూ లేక దొంగ ఒకరిద్దరు మనుషులకు హాని చేస్తారు. కాని దార్శనికుడు! సమాజాన్నంతటినీ కదిలించివేస్తాడు. ఏసుప్రభువు సాధువా? కాదు. దార్శనికుడు. సాధువులు ప్రపంచంలో చాలామంది వున్నారు. ఒంటికాలిపై తపస్సు చేసేవారు, నీరు త్రాగనివారు, తిండి తిననివారు. బాబాల విషయం చెప్పటం లేదు నేను. ఏసుప్రభువు దార్శనికుడు. దర్శన శాస్త్రమంటే అంతరాన్ని, ఆత్మను, హృదయాన్ని తాకి కదిలించేది. సమాజంలో దార్శనికులు ఎప్పుడు ఉదయించినా అద్భుతాలు జరిగాయి.

రూసో అనే దార్శనికుడు ఉండేవాడు. ఆయన మొదట ఆలోచనను పుట్టించి, అంతరంగాలను కదిలించి, మనిషి మస్తిష్కాన్ని కదిలించాడు. రూసో డెమోక్రసీ అనే దర్శనాన్ని ఇచ్చాడు. డెమోక్రసీని అందరూ గెలిచేశారు. పిచ్చి మాటలని అన్నారు. రాజు రాజ్యం చేయాలి, ప్రజలు పాలింపబడాలన్నారు. చివరికి ప్రపంచమంతా డెమోక్రసీకి నీరాజనాలు పడుతున్నది. నీట్సే అనే వ్యక్తి దేవుడు అంతమైపోయాడని, దేవుణ్ణి భూమిలో పాతిపెట్టడం జరిగిందని, మనిషి ఒక సూపర్‌మాన్ కావాలని చెప్పాడు. తనంతట తానే ప్రగతి సాధించాలని, ఇతరులను కూడా ప్రగతిమార్గంలో నడపాలని చెప్పాడు. ఆయనా దార్శనికుడే. ఇదంతా ఎందుకంటే, దార్శనికుడు ఎంతటి శక్తివంతుడో చెప్పటానికి దార్శనికులు చెడ్డవారైనా, మంచివారైనా ఎంతో శక్తివంతులు. నా జీవితంలో ఒక సంఘటన ఇప్పుడు చెబుతాను. షిల్లాంగ్, బ్రూగఢ్‌వైపు నా మిషన్‌కోసం వెళ్ళినప్పుడు, నాగాలాండ్ వెళ్ళాలనుకున్నాను. నాగా ప్రజలను చూడాలనిపించింది. దుబాషీ కార్యకర్తలు కూడా మా జీప్‌లో వచ్చారు. నాగా గ్రామంలో ఆగి, ప్రజలమధ్య కూర్చున్న తర్వాత, దుబాషీ నాగా భాషలో, "వీరు మా గురువుగారు, మహానుభావులు, ఆశీర్వదిస్తారని" చెప్పాడు. ఎవరికైనా బాధలు ఉంటే వీరికి చెప్పుకోవచ్చని, ఒక మిషన్ నడుపుతున్న విద్వాంసులని. ఏదైనా కోరిక వుంటే చెప్పుకోవచ్చని చెప్పారు. దాదాపు వందమంది అక్కడ ఉన్నారు. అందరూ తమకు ఏమీ బాధలు లేవని, రొట్టె దొరుకుతుందని, ధరించటానికీ చర్మాలు ఉన్నవని, గడ్డి కప్పుల ఇళ్ళు ఉన్నాయని, ఆనందంగా ఉన్నామని చెప్పారు. ఇంతలో ఒక ముసలి నాగాలేచి, ఈ స్వామీజీకి ఏవైనా బాధలు ఉంటే చెప్పమని అడిగాడు. మాకు యే బాధలూ లేవు. స్వామీజీకి ఏవైనా బాధలు ఉంటే తీర్చగలమని చెప్పాడు. అప్పుడు నాకు అర్థమైంది. ఇదే మానవుని దర్శనం. నాగాలు నాగాలాండ్ తయారు చేసుకున్నారు. ఎందుకు? కలసికట్టుగా వుండాలని. మన దగ్గర వున్నదానితో తృప్తిపడాలి. ఇతరులకు పెట్టి మనం తినాలి. ఆనందంగా

**ధనంతో పుస్తకాలు కొనవచ్చును కానీ మేధస్సు కాదు**



జీవించాలి. ఈ రకమైన దర్శనాలను పుట్టించేవారు మనీషులు. మనీషులు ఎలా పుడతారు? బుద్ధునివలె అంతరంగం నుంచి పుడతారు.

బుద్ధుడు సమాజాన్ని చూశాడు. ఆకాలంలో మాంసం, మగువ, మదిర అనేవి జీవనాధారాలు. అప్పటి ధర్మము అదే, ఇప్పుడూ అట్లే వుంది. బుద్ధుడు ఆ సమయంలో ఉదయించాడు. బుద్ధుడు విచారశీలత, భావనాశీలతకు ప్రతీక. ధర్మోపదేశాలు ఆ రోజుల్లోనూ వున్నప్పటికీ బుద్ధుడు ముందుకు వచ్చాడు. బుద్ధుడు బుద్ధం శరణం గచ్ఛామి అన్నాడు. బుద్ధి, వివేకం, ఆలోచనలను శరణుకోరమని, ఆనాటి రీతి, రివాజులు సమ్మతమైతే స్వీకరించమని, లేదంటే నిరాకరించమని చెప్పాడు. అందరూ అన్నారు – అది అసంభవం, మా తాత – తండ్రులు చేసినది మేము యెందుకు చేయరాదని. యజ్ఞాలలో బలులు, అశ్వమేధం పేరుతో అశ్వాన్ని చంపి హవనం చేసేవారు. భగవంతుడు అటువంటి పనులు చేయమని చెబితే, ఆ భగవంతుడినే నమ్మరాదు. వేదాలను నమ్మరాదు, అలాంటి బుద్ధుని ఏమనాలి? దార్శనిక మనీషి అని.

మనీషి మానవుని సమస్యలను సమాధానాలు ఇస్తాడు. వ్యక్తిని, సమాజాన్ని తయారు చేస్తారు. సోక్రటీస్‌ను తయారు చేసినది అరిస్టాటిల్ అయితే, శివాజీని తయారు చేసినది గురు సమర్థరామదాసు. చంద్రగుప్తుని తయారు చేసినది చాణక్యుడు. వీరంతా యెవరు? మనీషులు. దర్శనం అంటే జమీలా గురించి చెప్పాలి. జమీలా జీవితమంతా కష్టించి కూడబెట్టిన డబ్బుతో కాబా వెళ్ళాలని అనుకుంది. వెళ్ళే సమయానికి కరవు. పిల్లలు ఆకలికి చనిపోసాగారు. హజ్‌కి కాబా వెళ్ళాలనుకున్న జమీలా ఆ కోరికను మానుకొని, ఆ డబ్బుతో తిండి, నీళ్ళు యేర్పరచాలనుకుంది. దీనినే ట్రూ ఫిలాసఫీ అంటారు. తర్వాత ఒక మీటింగులో హజ్‌కి ఆ సం॥ ఎవర్ని ఎన్నుకోవాలనే చర్చ వచ్చింది.

కరీమ్ అనే వ్యక్తి అందుకు అర్హత ఆమెకే ఉందని అన్నాడు. నిజమైన హజ్ చేసిన వ్యక్తి జమీలా. కాని రిజిష్టర్‌లో చూస్తే ఆమె హజ్‌కు వెళ్ళనేలేదు. కరీమ్ అన్నట్లు జమీలా వున్నచోటనే వుండి హజ్ చేసింది. మిగిలినవారు వెళ్ళి వచ్చి ఫార్మాలిటీ చేశారు. అందుకే జమీలానే యెన్నుకోవాలి.

ప్రస్తుతం దర్శనం గురించి చెబుతున్నాను. దర్శనం మనీషులకు జన్మనిస్తుంది. మనీషులను ఋతుంభరా ప్రజ్ఞ కలవారు అని అంటాము. ఇంకో రకంగా మనము దానినే గాయత్రి అంటాము. శ్రేష్ఠమైన ఆలోచనలు చేసేవారి సమూహమే మనీషులు. మనీషాతత్వాన్ని మనం పూజిస్తాము. మనీషాతత్వమంటే తల్లి. తల్లి ఏం చేస్తుంది? పిల్లలకు యే సమయంలో యేమి కావాలో అవన్నీ సమకూరుస్తుంది. పాలిచ్చి పెంచుతుంది. అలాగే మనీషా తత్వం

**ధనంతో ఆహారం కొనవచ్చును కానీ ఆకలి కాదు**

అని అంటే యుగం యొక్క అవసరాలను, సమయావసరాలను, మనిషి యొక్క అవసరాలను వెతికి, అర్థం చేసుకొని సరియైన దర్శనాలను ఇస్తుంది. ఈనాటి అవసరాలను అర్థం చేసుకోవాలి. అది యుగాన్ని, దేశాన్ని, పరిస్థితులను అర్థం చేసుకొని దానికనుగుణముగా యుగాన్ని తయారు చేసే ప్రయత్నం చేస్తుంది. మానవత్వం నేర్పి, మనిషిని ఉన్నతంగా తయారు చేసి, వారి గృహాలను స్వర్గంగా మారుస్తుంది. అటువంటి మనీషాతత్వాన్ని నేను చూడాలి. మీలో ఎవరైనా అటువంటి సేవ చేయగలిగితే వారు ధన్యులు. వారి జీవితం సార్ధకము, ఈనాడు మెటీరియలిజం వ్యాపించి వున్నది. "No God, No Soul" అనే మాట వినిపిస్తోంది. అలా అనేవారు నాస్తికులు, వైజ్ఞానికులు. అయితే వీరేమీ సమాజాన్ని చెడగొట్టలేదు. చెడగొట్టినవారు ధార్మికులు. పండితులు, బాబాలే. వీరంతా ధార్మిక ఉపన్యాసాలు ఇస్తూ, వారి జీవితంలోనే ధర్మాని పాటించనివారు. అటువంటి వారి ఉపాన్యాసాలకు విలువ లేదు. ధర్మాన్ని, విజ్ఞానాన్ని సరిచేయాలి. ఆ పని చేయగల శక్తి మనీషాతత్వమే. కుంభ పర్వంలో స్నానం చేస్తే స్వర్గానికి పోతారనేది యేమి ధర్మం? ఇలాంటి ధర్మాలను మార్చి, విజ్ఞానాన్ని నేర్పించాలి. మీరే ఈ యుగం యొక్క అవసరాలను తీర్చగలవారు. మానవుల లోపల వున్న శ్రద్ధ క్షీణించిపోతున్నది. దానిని సరిచేయాలి. ఈనాటి భాషను నేర్చుకోండి. ఇతరులకు నేర్పండి. విజ్ఞానమనే భాషతో నీతిని, ధర్మాన్ని, సదాచరణను, శ్రద్ధను నేర్పండి, మార్గం చూపండి. ఆదర్శాలను యెల్లప్పుడూ పాటించటం వల్ల లాభమే కలిగింది కాని యెన్నడూ యెవరికీ నష్టం కలగలేదని తెలియజెప్పండి.

అబ్రహం లింకన్ మేడమ్ స్టోను పార్లమెంటుకు పరిచయం చేస్తూ చెప్పిన విషయాలు ఏమిటి? ఈమె అమెరికా నుదుటిపై వున్న కళంకాన్ని చెరిపివేసిందని చెప్పాడు. మీరు చేయవలసింది యేమిటి? మనం భారతీయ సంస్కృతిని ప్రపంచంలో ఉన్నతంగా నిలబెట్టి, ఈ సంస్కృతే ప్రపంచాన్ని మార్చిందని చూపించాలి. ఈనాటికీ ఈ సంస్కృతే ప్రపంచానికి మార్గం చూపగల శక్తిని కలిగి వున్నది. మనీషులకు ఈ సంస్కృతే జన్మనిచ్చింది. మరల మనీషులు జన్మిస్తే, దేశమే కాదు, సమాజం, సంస్కృతి, మొత్తం ప్రపంచం బాగుపడుతుంది. ఇదే మన సంకల్పం కావాలి. మనం చేసి చూపించాలి. మీరంతా మాతో కలిసి నడవాలని మనవి చేస్తున్నాం.

జీవించి ఉన్నవారిలో ప్రాణశక్తి నింపిన గురుదేవులు మరణించినవారిలో కూడా ప్రాణాన్ని ఊదారు. నవసారీ, గుజరాత్‌లో ఉండే మగన్‌భాయి నిష్ఠగల కార్యకర్తలలో ఒకరు. ఆయనకు ఒకసారి హార్ట్ ఎటాక్ వచ్చి ఉన్నది. రెండవసారి వచ్చిన ఎటాక్ ఆయన్ను మరణాసన్నుని చేసింది. ఆ సమయంలో గురుదేవులు సమీపంలో ఒకచోట ప్రవచనం

**ధనంతో దుస్తులు కొనవచ్చును కానీ సౌందర్యం కాదు**



చేస్తూ, మధ్యలోనే ముగించి ఆనంద్ గ్రామంలో ఉన్న మగన్‌భాయి ఇంటికి వచ్చారు. డాక్టర్లు “ఇప్పుడే హృదయచలనం ఆగిపోయిందని” అన్నారు. గురుదేవులు గదిలోనుంచి అందరినీ బైటకు పంపి అక్కడే కూర్చుని మౌనగాయత్రీజపం చేసి అరగంట తర్వాత అందరినీ పిలిపించారు. “మగన్‌భాయి నిద్రనుంచి మేలుకో. ఇంకా పది సం॥లు నీవు నా పనులు చేయవలసి ఉంది” అన్నారు. మగన్‌భాయి నిద్రనుంచి లేచినట్లే లేచి గురుదేవుల పాదాలపై పడ్డాడు. సరిగ్గా పది సం॥ల తర్వాత స్వర్గం చేరుకున్నారు.

## స్వావలంబన సంస్కారం

ఒక ఫ్రాన్సుదేశస్తుడు రోడ్డు ప్రక్కన బూటు పాలిష్ చేస్తున్న ఒక పేద కుర్రవాని చేతుల్లో ఒక రూపాయి పెట్టి పాలిష్ చేయుమన్నాడు. మిగిలిన పైసలు తిరిగిచ్చాడాబాలుడు. వద్దన్నాడా వ్యక్తి. “నా తల్లిదండ్రులు శ్రమకు మించిన ఫలితాన్ని స్వీకరించవద్దని చెప్పారు” అన్నాడు బాలుడు. ఈ బాలుడే పెరిగి పెద్దవాడై ఫ్రాన్సుదేశానికి రాష్ట్రపతి అయ్యాడు. తల్లిదండ్రులు బిడ్డలకు చక్కని సంస్కారాన్నందించాలి.

*– ప్రజ్ఞాపురాణం – శిశు నిర్మాణ ప్రకరణం*

మూర్ఖుణ్ణి గురువుగా చేసుకొని, అతని మార్గదర్శకత్వంలో వ్యవహరించుట, దుష్టుల, కుకర్ముల, సమాజ విరోధుల ప్రీతికొరకు వారి పనులకు సహకరించుట, సమర్థించుట; సభ్య ఆహారమును వదలి అభక్ష్యములను స్వీకరించుట; సమర్థులు, సత్కర్మలు చేయువారికి అనుకూలముగా వ్యవహరించకుండుట; సత్కార్యము, పరోపకారము, పరపీడాహరణములలో ఆలస్యము, ఉదాసీనత వహించుట – జీవన పథ నిర్ధారణలో భాగ్యవిహీన లక్షణాలుగా గుర్తించాలి. – క్షేమేంద్రుడు

**మూర్ఖత్వం పతనం వైపుకే దారి తీస్తుంది.**

# సంజీవని విద్య ఎందుకు? ఎవరికోసం?

(పరమపూజ్య గురుదేవులు ఏప్రిల్ 22, 1984వ సంజీవని విద్య, జీవించటమనే కళ గురించి, దాని శిక్షణ, మహత్వం గురించి పరిజనులకు ఇచ్చిన సందేశం యథాతథంగా వ్రాయబడింది.)

మిత్రులారా! జంతువులకు ఎల్లప్పుడూ తిండి సంపాదించటం ఎలాగా అనే చింత వుంటుంది. అది తీరితే సంతానాన్ని వృద్ధి చేయటమే అవి చేసే రెండవ పని. అంతకు మించి అవి ఇంకేమీ చేయలేవు. అయితే మానవుడు జంతువుల పోలికలతో ఉన్నప్పటికీ (కోతి, చింపాంజీ) అతనిలో భావనలు కనిపిస్తాయి. అదే జంతువులకు, మానవునికీ వున్న భేదము. ఒక ప్రాంతంలో కరువు వేస్తే, ధాన్యం నిల్వ వుంచుకున్న వ్యక్తి గోడౌన్ ఖాళీ చేసి అందరికీ పంచుతాడు. ఒక ఇంటికి నిప్పంటుకుంటే ఆ నిప్పు ఆర్పటానికి అంతా నీళ్ళ బిందెలతో బయలు దేరుతారు. వాటినే భావనలు అంటాము. ఇతరుల సహాయం కోసం ముందుకు ఉరకటమే మానవత్వానికి గీటురాయి. ఈ పరీక్షలో ఓడిపోతే అతడు మానవుడు కానేకాడు, జంతువు.

మీరంతా నా మాటలు వింటున్న ఈ సమయం మీకు సామాన్యంగా అనిపించవచ్చు. మామూలు కార్యక్రమాలు ముగించుకుని వచ్చి కూర్చుని నా మాటలు వింటున్నారు. అయితే ఈ సమయం నిజానికి చాలా భయంకరమైనది. అయితే యిప్పటికప్పుడు మీ నెత్తిన పిడుగులు కురవకపోవచ్చు. తుఫాను రాకపోవచ్చు. కాని మీరు కొంచెం దూరదృష్టితో ఆలోచిస్తే, మీరు పీల్చే గాలి విషపూరితమని గ్రహిస్తారు. వాతావరణంలో వ్యాపించి వున్న విషం ఊపిరి ద్వారా మీలో చేరి, రోజురోజుకూ మీ జీవనకాలాన్ని తగ్గిస్తుంది. ఈ భయంకర సమయంలో ప్రతి వ్యక్తిపై ఆపద ఆవరించి వుంది. నీరు కలుషితమైపోయింది. రేడియేషన్ పెరుగుతున్నది. దానివల్ల పిల్లలు అంగవికలురుగా పుడుతున్నారు. జనసంఖ్య విపరీతంగా పెరుగుతుండటం వల్ల బియ్యం, గోధుమల రేట్లు ఇది వరకు ఎవరూ ఎరగనంత పెరిగిపోయాయి. ఇంకా పెరిగిపోతాయి. తగ్గే సూచనలు నాకు కనిపించటం లేదు. ఈ ఆపదలు మానవునిపై ఇంకా యెక్కువ కానున్నాయి.

ప్రస్తుత సమయంలో మీ ప్రక్కనున్న మనిషి పై మీకు నమ్మకం వుండదు. రోడ్డు మీద నడుస్తూ వుంటే, ప్రక్కన నడిచే వ్యక్తి ఏ క్షణంలో చాకుతో పొడిచి మీ వస్తువులు లాక్కుంటాడో మీకు తెలియదు. మానవుల ఆలోచనలు, నడత, ప్రవృత్తి అంతగా కలుషితమైపోయినవి.





ఇలాగే జరిగితే సోదరులను నమ్మలేరు. స్త్రీ పురుషుని, పురుషుడు స్త్రీని నమ్మలేరు. అటువంటి భయంకరమైన సమయమిది.

ప్రకృతి ప్రస్తుతం నిలకడగా లేదు. ప్రకృతికి మన అందరిపైన కోపంగా ఉన్నది. తనకిష్టం వుంటే బాగా వర్షాలు కురుస్తుంది, లేకుంటే కరువు వచ్చేంతవరకు కురవదు. భూకంపాలు, వరదలు ఎప్పుడొస్తాయో యెవ్వరూ చెప్పలేరు. ప్రకృతి పూర్తిగా పనిచేయటం మానివేసింది. కోపగించుకున్నది. ఇటువంటి సమయంలో మీరు యేమీ చేయనక్కరలేదా? మీపై బాధ్యత లేదా? మీ కర్తవ్యమేమిటి? మీ హృదయం రాతితో సమానమా? మీకు భావనలు లేవా? కాదు. అందరూ అలాంటివారు కాదు. ఈనాడు యువకులంతా వృద్ధులతో సామానమైపోయారు. వారి దృష్టి క్షీణించి, నడుము వంగిపోయి ఆకాశంవైపు చూడలేకపోతున్నారు. ఉన్నతమైన దృష్టితో చూస్తారని మీపై నాకు నమ్మకం. మీరు తలుచుకుంటే యెంతో భయంకరమైన ఈ సమయంలో యెంతైనా తీరిక చేసుకుని కృషి చేయగలరు. 8గం॥ పనికి, 7 గం॥ విశ్రాంతికి, 5 గం॥ ఇంటి పనులకు ఖర్చు చేసినా ఇంకా 4 గంటలు సమాజ సేవకు, ప్రగతి కార్యక్రమాలకు, మానవుని ఉన్నతుడిని చేయటానికి వాడవచ్చు. ఇలాగే చేసి తీరాలి. దీనివల్ల యేమీ నష్టం వుండదని నేను హామీ ఇస్తున్నాను. సమాజసేవకులైన గాంధీ, నెహ్రూ, వినోబా, వివేకానంద – యెవ్వరూ నష్టపోలేదు. వారు ఉన్నతులై, ఇతరులను పైకి తెచ్చారు. వారికి కలిగిన నష్టమేమిటి? గాంధీజీ ప్రాక్టీస్ చేసి వుంటే ఏ మాత్రం సంపాదించి వుండేవారు? ఇప్పుడు మాత్రం ఆయనకు వచ్చిన నష్టమేమిటి? చదువును ఆయన వాడుకోలేదు. నిజమైన బ్రాహ్మణుడు తనకోసం యేమీ వాడుకోడు. ఆయన బ్రాహ్మణుడు. తన సమయాన్ని తిండికి, సంతాన వృద్ధికి ఖర్చు చేయకుండా మానవసేవకు ఖర్చు చేశాడు.

అందుకే నేను ఎన్నోసార్లు చెప్పాను. సమయదానం చేయండి. మీ సమయాన్ని కొంత పొదుపు చేయండి. ఏ పనికోసం? మీ ఆలోచనను మెదడును సరిచేసుకోవటానికి, ఆలోచనా జ్ఞానాన్ని పెంపొందించటం కోసం అదే ఉంటే ఎంతో ఉన్నతులు కావచ్చు, లింకన్‌లాగా, జార్జి వాషింగ్టన్‌లాగా గారిఫీల్డ్‌లాగా. మానవుడు దేవతగా మారితే భూమి స్వర్గం అవుతుంది. అయితే ఆ ఆలోచన ఏదీ? తెలివి ఏదీ? పూర్వం బ్రాహ్మణులు, సాధువులు మానవులలో తెలివితేటలను వృద్ధి చేయటానికి కృషి చేసేవారు. వానికే మీరూ మీ సమయాన్ని ఖర్చుచేయండి. దీనికెంతో ధనము కావాలనే ఆలోచన చాలా తప్పు. ధన సంపాదన అవసరం లేదు. ధనం సంపాదించి, కూడబెట్టి మీరేమీ సాధించలేరు. సమాన్య మానవుని స్థాయిలో జీవించండి. అప్పుడు మీకు యెంత సమయం, బుద్ధి, జ్ఞానం, శ్రమ

మిగిలిపోతాయో చూడండి. అవన్నీ సమాజ సేవకు వాడవచ్చు. ఇంట్లో ఉండే సేవ చేయవచ్చు. దీనికోసం మీరు చిన్న ట్రైనింగ్ తీసుకోవలసి వుంటుంది. ట్రైనింగ్ చాలా అవసరం. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను తనతో తీసుకువెళ్ళి ట్రైనింగ్ ఇచ్చాడు. ఏమి ట్రైనింగ్ ఇచ్చాడు? శివధనుస్సు అంతటిదాన్ని విరగగొట్టటం, లంకలో వున్న రాక్షసులను వధించటం, రామరాజ్య స్థాపన యెలా చేయటం అనే విషయాలపై ట్రైనింగ్ ఇచ్చాడు. దాదాపు అలాంటి ట్రైనింగ్ ఏర్పాట్లు శాంతికుంజ్‌లో వున్నాయి. సమాజంలో వున్న రాక్షసత్వాన్ని వధించే విధానం నేర్పుతాము. శాంతికుంజ్‌ను ఒక నలందా విశ్వవిద్యాలయంగా, ఒక తక్షశిల లాగా తయారు చేయాలనే స్వప్నం ఉండేది. నలంద నుంచి వేలమంది ధర్మప్రచారకులు, తక్షశిలనుండి వేలమంది సంస్కృతీ ప్రచారకులు తయారయ్యారు. అలాగే ఇప్పుడు ధర్మం నేర్పేవారు కాదు, సమాజ సేవచేసేవారు తయారు కావాలి. సమాజ సేవ చేయనంతవరకు మీరు ఉన్నతులు కాలేరు. మీ అంతరంగానికి శాంతి, సంతోషం లభించవు. ఆనందంగా ఆత్మానందంతోపాటు సమాజ సేవకు యెలా, కావాలో, భగవంతుని అనుగ్రహం యెలా లభిస్తుందో, ఆనందంగా యెలా జీవించాలో యిక్కడ ట్రైనింగ్ యిస్తాము. ఇది యెప్పటినుంచో నడుస్తున్నది. 5 రోజులు లేక 9 రోజులు లేక నెల రోజులు తీసుకోవచ్చు. ఇది కూడా ఒక విశ్వవిద్యాయలంగా మార్చబడింది. అయితే గవర్నమెంటుతో దీనికి సంబంధం లేదు. నలందకు, తక్షశిలకు కూడా ఇది వరకు గవర్నమెంటుతో సంబంధం లేదు కదా! ఇదీ అటువంటిదే.

ఈనాటి మానవునికి జీవించటం తెలియదు. మామూలుగా అందరూ జీవించేది జీవితం కాదు. జీవించటమనేది గొప్ప సంజీవనీ విద్య. జీవించటమే ఒక కల. ఒక నావలో మిమ్మల్ని కూర్చోబెట్టి, మీ చేతికి చుక్కాని ఇచ్చి, మీతోపాటు కొన్ని వందలమందిని నది దాటించమని ఒడ్డున వదిలేస్తే, కేవలం నావ నడపటమే కాదు. మధ్యలో వచ్చే సుడిగుండాలను దాటటం, ఇబ్బందులు తప్పించుకోవటం కూడా నేర్పవలసి వస్తుంది. నేను నా అంతిమకాలంలో శాంతికుంజ్‌ను విశ్వవిద్యాలయంగా తయారు చేయాలని సంకల్పించాను. ఒక్క నెలలో 500మందికి శిక్షణ ఇచ్చే ప్లాన్ తయారు చేశాము. ఒక్క నెలసరిపోతుందా, అంటే నాకున్న కొద్ది సమయంలో కొన్ని లక్షల మందికి ట్రైనింగ్ యివ్వాలంటే సరిపెట్టక తప్పదు. నెలకు 600మందికి జీవించటమనే కళను, సమాజసేవాకార్యక్రమాలను, ఈనాటి సమస్యలను తెలుసుకొని వాటికి సమాధానాలు వెతకటం నేర్పాలి. దానికి ఏర్పాట్లు చేశాము. ఈనాటివరకు మేము గర్వంగా చెప్పుకోగలిగినది యేమిటంటే, ఆశ్రమం నేను స్థాపించిన నాటినుండి నీటికిగాని, నివాసానికి గాని, కరెంట్‌కు గాని యెవరివద్ద నుండి యేమీ





తీసుకోలేదు. ఇప్పుడు భోజనం కూడా ఉచితమే. బీదలకు, గొప్పవారికి తేడా లేని భోజనం. బ్రాహ్మణ భోజనం ఉచితంగా, దానంగా తినరాదని ఎవరికైనా అనిపిస్తే తోచినంత యివ్వండి. రశీదు తీసుకోండి. ఇప్పుడు శిక్షణకు వచ్చేవారు మరింత తేలికగా రావచ్చు. గవర్నమెంటు స్కూల్స్‌లో బోర్డింగ్, మెస్, పుస్తకాలు వీటికి ఫీజు వేరే వుంటుంది. కాని నేను ఒక్క పైసా కూడా ఫీజు ఎవరిపైనా వెయ్యను. ఈ ప్రత్యేకత నలంద – తక్షశిలకూ వుండేది. అయితే ఇక్కడికి వచ్చేవారు సమర్థులై, శారీరకంగా, మానసికంగా కూడా వృద్ధులు కాకుండా, చదువుకోగల సామర్థ్యం ఉన్నవారు కావాలి. అంతేగాని, బామ్మలను, తాతయ్యలను తెచ్చి గందరగోళం చేస్తే ఇది విశ్వవిద్యాలయం కాదు, నరకమైపోతుంది అందుకే అర్హత ఉన్నవారు రండి. నా ప్రాణం నుంచి నా జీవితం నుంచి లాభం పొందండి. నేను ఉన్నాసరే; లేకపోయినా సరే; మీరు రావచ్చు. ప్రతిభావంతులకు ఇది ఆహ్వానం. ముసలివారికి, అశిక్షితులకు, బద్ధకస్తులకు కాదు. అలాంటి వారు వస్తే రెండో రోజు తిప్పి పంపుతాము. ఇది ధర్మశాల కాదు. మా యేర్పాట్లు ఉద్దేశ్యాలు, కలలు పాడుచేయవద్దు. ఇది కాలేజీ. ఒక విశ్వవిద్యాలయం. కాయకల్పానికి ఏర్పాటైన ఒక అకాడమి. నా సత్యయుగ స్వప్నాల మహలు. మీలో ఎవరికి మనుషులుగా తయారు కావాలని వుందో, తయారు చేయాలని ఉందో, సంజీవనీ విద్య నేర్చుకోవాలని ఉందో వారందరికీ ఇదే ఆహ్వానం. జీవితాన్ని ఉన్నతం చేసుకోవటం, సమస్యలను చక్కదిద్దటం నేర్పబడుతుంది. ఆలోచనా పరులు, భావనాశీలురు, ఈ కార్యక్రమంతో లాభం పొందండి. మిమ్మల్ని మీరు ధన్యులను చేసుకొని నన్ను ధన్యుడిని చేయండి.

సాయంత్ర సమయం. గురుదేవులు శాంతికుంజ్‌లోని తమ గదిలో కూర్చుని ఏవో ఏర్పాట్లను గురించి ప్రసంగిస్తున్నారు. ఇంతలో కరెంట్ పోయింది. బాగా మబ్బుపట్టి ఉండటం చేత చీకటిగా ఉన్నది. అప్పుడు శిష్యుడు లేచి లాంప్ తీసుకురావటానికి బయలు దేరాడు. గురుదేవులు అతన్ని వారిస్తూ – "నీకు ఏ వస్తువు ఎక్కడుందో ఏమి తెలుసు? నేను ఏ వస్తువును ఎక్కడుంచాలో అక్కడ ఉంచుతాను" అంటూ లాంప్ వెలిగించారు. ప్రసంగం తిరిగి ప్రారంభమైంది. ఎక్కడి చైతన్యపు ఉన్నత ప్రదేశాలలో నివాసం? ఎక్కడి చిన్న వస్తువుల పట్ల కూడా ఏకాగ్రత? ఈ రెండింటి అరుదైన సంగమం గురుదేవులు.

# దేవతలంటే ఏమిటి?

(31, జనవరి 1979లో శాంతికుంజ్ ప్రాంగణంలో యివ్వబడిన ప్రవచనం యధాతథంగా యివ్వబడింది)

గాయత్రీ మంత్రము మాతో కలిపి చెప్పండి –

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥

దేవతలారా మఱియు సోదరులారా! దేవతల అనుగ్రహ విషయము మీరంతా వినే వుంటారు. వారు యిస్తూ వుంటారు కాబట్టే వారికి దేవతలని పేరు పెట్టారు. కోరికలతో ఎంతోమంది వారి పూజ చేస్తూ వుంటారు, ఉపాసన, భజన చేస్తూ వుంటారు. తద్వారా దేవతలు తమకేదైనా యిచ్చి వెళ్ళుతారని. ఈ విషయం సరియైనదా లేక తప్పా అనే దానిని గురించి ఆలోచిద్దాం.

దేవతలు యిచ్చేస్తారు. దీనిలో ఏ సందేహమూ లేదు. వారు యిచ్చేవారు కాకపోతే వారి పేర్లు దేవతలని పెట్టి వుండేవారు కాదు. దేవతయొక్క అర్థమే యిచ్చేవారు. ఇచ్చేవారిని ఒకవేళ అడిగేవారు ఏదైనా అడిగినట్లైతే దానిలో తప్పేమీ లేదు. కానీ ఆలోచించవలసిందేమిటంటే దేవతలు అసలు యిచ్చే వస్తువేమిటి? దేవతలు తమ దగ్గర ఏమున్నదో అదే యిస్తారు. ఎవరిదగ్గర ఏమున్నదో అదేకదా వారివ్వగలిగేది. దేవతల దగ్గర ఒకే వస్తువు వున్నది. అది దేవత్వము, గుణము, కర్మ, స్వభావం ఈ మూడింటి యొక్క మంచితనము, శ్రేష్ఠతనే దేవత్వము అంటారు. ఇదంతా యిచ్చిన తర్వాత దేవతలు నిశ్చింతితులౌతారు. నివృత్తులౌతారు వారంటారు. మేమేదైతే మీకివ్వగలమో అదంతా యిచ్చేశాము. మీరిప్పుడు మేమిచ్చినదానిని ఎక్కడ సముచితమో అచట ఉపయోగించి సఫలతను పొందటమే మీరు చెయ్యవలసిన పని.

ప్రపంచములో సఫలత ఒక వస్తువుకు బదులుగా దొరుకుతుంది. దానిపేరు మనుష్యుని ఉత్కృష్ట వ్యక్తిత్వము. దీనికంటె తక్కువలో ఏ వస్తువూ లభించదు. ఒకవేళ ఎక్కడినుండైనా దిగజారిన వ్యక్తిత్వంలో, తన నాణ్యం నిరూపించుకోకుండానే, తన యోగ్యతకు ప్రామాణికత చూపకుండానే, శ్రమపడకుండానే గుణరహితంగా ఏదైనా వస్తువును పొందినా, అది అతని వద్ద నిలవదు. శరీరంలో జీర్ణించుకొనే శక్తిలేకపోతే మీరు తిన్న రుచికర పదార్థాలన్నీ మిమ్మల్ని హైరానా పెడతాయి, యిబ్బంది పెడతాయి. గుణాలు లేకపోతే, ఎలా ఎలా





సంపద పెరుగుతూ పోతుందో అలా అలా మీలోపల దోషాలు వ్యసనాలు పెరుగుతూ పోతాయి. అహంకారం పెరుగుతుంది. మీ జీవితాన్ని సర్వనాశనం చేస్తుంది.

దేవతలు ఏమియిస్తారు? ఏ వస్తువులనైతే మీరు అడుగుతారో, సుఖం కలిగిస్తాయని భావిస్తారో వాటిని జీర్ణంచేసుకొనే శక్తినే దేవతలు యిస్తారు. ఆ వస్తువులనన్నిటిని జీర్ణం చేసుకోవటానికి విశేషత కావాలి. దాని పేరే దేవత్వము. దేవత్వము ఎప్పుడైతే మీకు ప్రాప్తిస్తుందో మీరు ప్రపంచములోని ప్రతి వస్తువు నుండి, చిన్నిదాని నుండి పెద్దవాని వరకు లాభం పొందగలుగుతారు.

ఒకవేళ ఆ వస్తువులు లేకపోయినా మీకు పని నడుస్తుంది. ఎక్కువ వస్తువులున్నా మంచిదే, ఒకవేళ లేకపోయినా ఇబ్బంది లేదు. మేము వెనుకబడి వున్నాము, ఇలాగే వుంటామని నిశ్చయించుకుంటే చెప్పగలిగిందేమీ లేదు. మనుష్యుని శరీరంలో సామర్థ్యం వుండాలి, తెలివి ఉండాలి. వానిపై వివేకం యొక్క నియంత్రణ వుండాలి. వివేకము లేకపోతే అగ్నిలో ఆజ్యం వేసినట్లు ఇంధనం వేసినట్లు ప్రపంచంలో కష్టాలను మాత్రం ఉత్పన్నం చేసుకుంటారు. దేవతలు ఎవరికీ సంపత్తి యిచ్చే తప్పుమాత్రం చెయ్యరు. ఒకవేళ యిస్తున్నారు అంటే దాని అర్థం నాశనం చేస్తున్నట్లే. మానవునికి భగవంతుడు ఒకవేళ మానవత్వం యిచ్చినట్లైతే అది విశేషత, నవోత్సాహము. మానవత్వమంటే మానవుని చింతన. దృష్టికోణము, మహత్వాకాంక్షలు, ఉన్నతస్థాయి గతివిధులే. మానవత్వ మనేది ఒక గొప్ప విషయం.

మనోకామనలు పూర్తిచేసుకొనుట చెడ్డపనేమీ కాదు, కానీ ఒక షరతు – ఏ పని కొరకు, ఏ వస్తువు కొరకు అడిగాము అనేది. ఒక వేళ ప్రాపంచికత కొరకు అడిగివుంటే, ఆ సంపత్తి ఎలా జీర్ణము చేసుకోగలమో మొదట తెలుసుకోవలసి వుంటుంది. మనుష్యులు పొరపాటు చేయవచ్చు, కానీ దేవతలు పొరపాటు చేయరు. దేవతలు మీకు వస్తువులు యివ్వలేరు – నా అభిప్రాయంలో దేవతల సంపర్కములో వచ్చిన వారికి భౌతిక వస్తువులు లభించలేదు. ఏమి దొరికింది. దేవత్వం లభించింది. సద్గుణాల ఆధారంగా మానవుడు వికాసం చెందటానికి అవకాశం లభించింది. గుణాలు వికసించటం వలన, సామాన్య మానవులు ఉన్నత శిఖరాన్నధిరోహించగలుగుతారు. అది ప్రాపంచికమైనా లేకా ఆధ్యాత్మికమైనా గుణాలను ఉపయోగించుకొనే పద్ధతి మాత్రము వొకటే. గుణాలు తమంత తాము శక్తి పుంజాలు. అలాగే కర్మ, స్వభావం కూడ తమంత తాము శక్తి పుంజాలే. వీటినెక్కడ ఉపయోగించాలి; ఇది మీ ఇచ్ఛకు సంబంధించిన విషయం.

సాహసికత వలన సఫలత లభిస్తుంది. ఇది ఒక ఆధ్యాత్మిక గుణం. దీని ఆధారంగానే

యోగికి, తాంత్రికునికి, మహాపురుషునికి కూడా సాఫల్యం లభిస్తుంది. ప్రతి ఒక్కరికి ఈ సాహసికత ఆధారంగానే సఫలత లభించింది. ఒకవేళ బందిపోటైనా సరే. మీరు యోగులు, నాయకులు, మహాపురుషులైనా దీని ఆధారంగానే సాఫల్యం పొందగలరు. ఇది ఒక దైవీగుణం. దీన్ని మీ కోరికననుసరించి ఉపయోగించుకోవచ్చు. మీ మీద ఆధారపడి వుంటుంది. మానవుని లోపల ఏ విశేషతయైతే వుందో – అది గుణాల విశేషతయే. దేవతలు మనిషికి ఒకవేళ యిస్తే గుణాల విశేషత, గుణ సంపద యిస్తారు. గాయత్రి మాత ఒకవేళ ఎవరికైనా ఇచ్చినట్లైతే గుణాల విశేషతను ఇస్తుంది. గుణాల వలన ఏమవుతుంది? గుణాల వలననే అంతా అవుతుంది. భౌతికమైనా, ఆధ్యాత్మికమైనా వ్యక్తి ఉన్నతి పొందాడనియంటే కేవలం గుణాల వలననే. శ్రేష్ఠగుణాలు లేకపోతే భౌతిక ఉన్నతీ దొరకదు, ఆధ్యాత్మిక ఉన్నతీ దొరకదు.

మనుష్యుడు ఎంత తెలివి గలవాడో, అంతకంటే తెలివిహీనుడు కూడా. దేవతలు మనోకామనలు పూర్తిచేస్తారు, డబ్బు ఇస్తారు, సంతానం ఇస్తారు, సంపద ఇస్తారు, ఉద్యోగం ఇస్తారు అనే భ్రాంతి ఆధ్యాత్మిక క్షేత్రంలో ఎందుకు చొరవడిందో తెలియటం లేదు. ఆధ్యాత్మిక క్షేత్రంలో ఎంత పెద్దలాభం, ఎంత పెద్ద ఉపయోగము సంభవమో, ఎంత సుఖము సంభవమో వాటినన్నిటికి ఈ ఒక్క భ్రాంతి చాలా పెద్ద నష్టము కలుగజేసింది. దేవతలు మనుష్యునికి ఒకే వస్తువు ఇస్తారు. ప్రతి ఒక్కరికి ఆ ఒక్కటే ఇచ్చారు. ప్రాచీనకాలంలో చరిత్రలో, భవిష్యత్తులో కూడా దేవతలు జీవించి వుంటే, భక్తి జీవించి వుంటే, ఉపాసనాక్రమం ఒకవేళ జీవించివుంటే, ఒకే వస్తువు లభిస్తుంది. అదేమిటంటే దేవత్వగుణం. దేవత్వగుణం ఒకవేళ వచ్చినట్లైతే అప్పుడు ఎన్ని సాఫల్యాలు కోరుకుంటే దానికి వేల, లక్షల రెట్లు సాఫల్యాలు మీకు లభిస్తాయి.

మీరు ఏమి కోరుకుంటారు? మీకు దేవత్వానికి బదులు 3, 4 వందల రూపాయలు నౌకరి ఇప్పించాలా? మంత్రము లేదా ఆశీర్వాదము అనేది వస్తువు కాబోదు. కానీ ఒకవేళ దేవతలు దేవత్వాన్ని ప్రదానం చేసినట్లైతే, అపుడు ఎంత విలువైన నౌకరి మీకు ఇప్పించగలరంటే, అప్పుడు మీ అదృష్టానికి పొంగి పోవాల్సిందే. వివేకానందుడు, శ్రీరామకృష్ణ పరమహంస వద్దకు నౌకరి అడగటానికి వెళతాడు. కానీ దొరికిందేమిటి. మనుష్యులపై ఎప్పుడైనా సాధువులు దయ చూపిస్తారు. సాధువులెవరికైనా ఇచ్చారంటే ఒకటే వస్తువు అది ఉల్లాసము. ఎటువంటి ఉల్లాసమంటే, మనుష్యుని అది సిద్ధాంతాలవైపు లాక్కోని వెళ్తుంది. ఎప్పుడైతే మనుష్యునికి సిద్ధాంతాల మత్తు వ్యాపిస్తుందో అపుడు అతని అయస్కాంతత్వము, ఆకర్షణ, అతని వాణి, అతని ప్రామాణికత ఎంత ఎత్తుకెదుగుతాయంటే





ప్రతి మనిషీ దగ్గరికి లాగబడతాడు. ప్రతి ఒక్కరూ సహాయం చేస్తారు. వివేకానందునికి గౌరవము, సహయోగము రెండూ లభించాయి. ఇది ఎవరు ఇచ్చారు – కాళికాదేవి. కాళీ ఎవరికైనా ఏదైనా ఇచ్చినట్లైతే అది ఇదే. ఒకవేళ ప్రపంచంలో మళ్ళీ రామకృష్ణుడు జన్మిస్తే, జీవిస్తే, ఈ విధమైన ఆశీర్వాదమే ఇస్తాడు. దానివలన మానవుని వ్యక్తిత్వం వికసిస్తూ పోతుంది. ఎప్పుడైతే వ్యక్తిత్వం వికసిస్తుందో మీరు కోరుకొనే సహయోగం వర్షిస్తుంది. సహయోగము అడగబడేది కాదు, వర్షిస్తుంది. మనుష్యుడు ఇస్తూ వుంటాడు. సహయోగం వస్తూ వుంటుంది. దేవత్వము ఎప్పుడైతే వస్తుందో అప్పుడు సహయోగం వర్షిస్తుంది. బాబా సాహేబ్ ఆమ్టే ఉదాహరణము మీ ముందు వున్నది. ఎవరైతే కుష్ఠరోగుల కొరకు, వికలాంగుల కొరకు తన సర్వస్వాన్ని అర్పించారో, ఇది ఏమిటి? సిద్ధాంతము, ఆదర్శము, వరదానము. ఇంతకంటే తక్కువలో ఎవరికీ లభించదు. ఇంతకంటే తక్కువలో ఎవరికైనా వరదానం లభించిందా, ఇంతకంటే తక్కువలో ఎవరికీ లభించదు. అడుక్కోవటం వలన ఎవరికీ లభించలేదు, భవిష్యత్తులో లభించదు.

దేవతలు ఒక పని చేస్తూ వుంటారు. ఏమి చేస్తారు? పూలు కురిపిస్తారు. రామాయణంలో కనీసం 50 సార్లైనా ఈ ప్రస్తావన వస్తుంది. దేవతలు పూలు కురిపించటం గురించి, పూలు కురిపిస్తారేంటే? సహయోగం కురిపిస్తారు. పూలు అని సహయోగాన్నంటారు. దేవత్వం ఏదైతే ప్రపంచంలో జీవించి వున్నదో జీవించే వుంటుంది. దేవత్వం మరణించేది కాదు. భూతాలు, సైతానులే మరణించకపోతే భగవంతుడెందుకు మరణిస్తాడు? మానవుడెందుకు మరణిస్తాడు? మానవుడు మానవుణ్ణి చూసి ఆకర్షితుడౌతాడు; భగవంతుడు భగవంతుణ్ణి చూసి, దేవుతలు దేవతల్ని చూసి ఆకర్షితులైతే, శ్రేష్ఠత్వానికి సహయోగం ఆకర్షితమౌతుంది. ఇప్పుడు కూడా ఇలాగే జరుగుతుంది. ముందు ముందు కూడా ఇలాగే జరుగుతుంది.

ఇచ్చట నేను దేవతల ప్రశంస చేస్తూ వున్నాను. దేవతలు మనిషి యొక్క 'నిజాయితీలోకి చొచ్చుకుపోతారు. అతని లోపల ఒక విధమైన ఆకాంక్ష. ఒక విధమైన ఉత్సాహం, ఒక విధమైన ఆవేదన కలిగిస్తారు. అన్ని వలలనూ; సాలెగూటి దారాలను త్రెంచుకొని సిద్ధాంతాలవైపు అగ్రగామి అయ్యేటట్లు మనిషిని బలపరుస్తారు. దేవతలంటే అలా వుంటారు. దేవతల వరదానమని దీన్నంటాము. మనుష్యుని లోపల ఎప్పుడైతే గుణ, కర్మ, స్వభావం యొక్క విశేషతలు ఉద్భవిస్తాయో అప్పుడు అతని ఉన్నతికి ద్వారాలు తెరుచుకున్నాయనేది విశ్వసించండి. ప్రపంచ చరిత్రలో ఇప్పటి వరకు ఎంత మందయితే వికసితులైనారో, ఏ క్షేత్రంలోనైనా సఫలత పొందారో ఎవరు గౌరవించబడ్డారో వారందరూ గుణాల ఆధారంగానే

అభివృద్ధి చెందారు. దేవతల వరదానం గుణముల, చింతన ఉత్కృష్టతయే.

ప్రపంచములోని మహాపురుషులలో ప్రతి సఫలుడైన వ్యక్తి యొక్క ఇతిహాసము ఈ విధంగానే వున్నది. అందరూ చిన్న చిన్న వంశములలోనే జన్మించారు. కొద్ది కొద్ది ఇళ్ళల్లో, పరిస్థితులతోనే జన్మించారు. కానీ ఉన్నతి యొక్క ఎత్తైన శిఖరాలను, అత్యున్నత స్థానాలను అధిగమిస్తూ ముందుకెళ్ళారు. ఎవరు చేరుకోగలిగారు? లాల్‌బహదూర్ శాస్త్రిని తీసుకోండి. వారి మీద దేవతానుగ్రహం వున్నది. దేవతల అనుగ్రహాన్ని ఎలా పరీక్షించాలి? అనుగ్రహం చూపారా? లేదా? అనుగ్రహించారనటానికి ఒక గుర్తు వున్నది. బాధ్యతాయుతంలా ప్రవర్తించగలుగటయే అది.

పూజ యొక్క అర్థమేమిటంటే – మానవీయ గుణాల వికాసము. మానవీయ కర్మల వికాసము, మానవీయ స్వభావ వికాసము. పూజవలన ఇది దొరుకుతుంది. అది దొరుకుతుంది అని మీరు ఏదైతే భావిస్తూ వచ్చారో. అదంతా తప్పుగా అర్థం చేసుకోవటం వలన ఉత్పన్నమైంది. పూజ వలన దయ, మర్యాద, నిజాయితీ లభిస్తాయి. మనుష్యునికి ఉన్నతమైన దృష్టికోణం లభిస్తుంది. ఒకవేళ పూజ తక్కువగా చేసివుంటే దారి తప్పి తిరుగుతూ వుంటారు. పూజ వలన లాభము ఇంతవరకు చరిత్రలో మనుష్యులకు ఎలా లభిస్తూ వచ్చిందో – మనకు కూడా ఆ విధంగా లభించాలనే, మన గుణ, కర్మ, స్వభావ వికాసం, భావనా వికాసం జరగాలి. దీని పేరే దేవత్వం. దేవత్వం ఒకవేళ మీ వద్దకు వస్తే మీ వద్దకు సాఫల్యాలు వస్తాయి. హిందూదేశ ఇతిహాసము వైపు దృష్టి సారించండి. ఆ పుటలలో ఆకర్షణీయంగా కనపడే వ్యక్తులు వారు తమ యోగ్యతల ఆధారంగా, కాక, తమ విశేషతల వలననే గొప్పవారయ్యారు. మహామహులు మాలవ్యాజీ ఉదాహరణ విన్నారా – వారు ఎటువంటి మహోన్నత వ్యక్తి. వారిమీద దేవతలు అనుగ్రహం కురిపించారు, సామాన్య వ్యక్తి మహావ్యక్తి అయ్యారు.

మిత్రులారా! భగవానుడు ప్రసన్నుడైనప్పుడు, మీరు అడిగేటటువంటి వస్తువులు ఇవ్వడు. మరి ఏ వస్తువులు ఇస్తాడు? దేనివలన మనుష్యుడు స్వశక్తిచేత నిలబడతాడో, నలువైపులా సఫలతలే లభిస్తూ పోతాయో – అటువంటి వస్తువునిస్తాడు. మహా పురుషులందరినీ చూడండి. దైవీ సహయోగం లభించనటువంటి వ్యక్తి ఎవరూ ప్రపంచపు తెరమీద కనపడలేదు. ఎవరికి మీరు దూరంగా ఉండదలచుకున్నారో, ఎవరిలో విశేషతలేమీ ఉత్పన్నం కాలేదో అటువంటి వ్యక్తిపేరు ఒకటి మీరు చెప్పండి – భగవంతుని సహకారం, జనతా సహకారం పొందినవారిలో ఏదైతే మనం సిద్ధాంతవాదం అంటున్నామో, ఆదర్శవాదం అంటున్నామో, ప్రపంచములోని ప్రతిభాగంలో వుండే వ్యక్తికీ ఎవరికి శ్రేయస్సు లభించిందో

**భగవంతుణ్ణి పొందటానికి విశ్వాసం కావాలి.**



వారికి ధనం కూడా లభించింది. ఎక్కడ మనుష్యునికి శ్రేయస్సు లభిస్తుందో అక్కడ వైభవం లభించకుండా ఉండజాలదు. సంత్‌లు పేదవారు కాదు. వారు ఉదారులు. ఏది లభిస్తుందో అది తినరు. దానిని ఇతరులకు తినిపిస్తారు. దీనినే దేవత్వమంటారు.

మనుష్యుని అంతరంగంలో యోగ్యత ఎప్పుడు వికసిస్తుందో బాహ్య సంపదలు అతనికి దగ్గరౌతూ వస్తాయి. ఉదాహరణ ఏమి చెప్పమంటారు – ప్రతి ఒక్క మహాపురుషుని జీవితమూ ఒక ఉదాహరణే. ప్రతి ఒక ఈశ్వరభక్తుని, ప్రతి ఒక సిద్ధాంతవాది జీవితం ఒక ఉదాహరణే. వారిని నేను దేవభక్తులంటాను. వారిని దేవోపాసకులని అంటాను. తమ గుణాల ఆధారంగా దేవతలను తమ వైపు ఆకర్షించుకొనేవారి సామర్థ్యాన్ని – సార్ధకమైన దేవభక్తిగా అంగీకరిస్తాను. మీ భాషలో చెప్పాలంటే దేవతలు ఎప్పుడు ప్రసన్నులౌతారో అప్పుడు దేవత్వ గుణాన్నిస్తారు, దేవత్వపు కర్మలనిస్తారు, దేవత్వపు స్వభావాన్నిస్తారు, దేవత్వపు చింతననిస్తారు. ఇది మీ భాషలో చెప్పాను. మా పరిభాష దీనికంటె భిన్నమైనది. మనుష్యుడు తన దేవత్వ గుణాల ఆధారంగా దేవతలను వత్తిడి చేయగల్గుతాడు అని నేను చెప్పగలను, తమకు సహాయం చేసేందుకు దేవతలను వివశులకు చేస్తారు. తమకు సహాయం చేయవలసిందే అని అడుగుతారు. అలాగే వారు సహాయం చేయవలసి వస్తుంది. భక్తుడు ఎంత శక్తివంతుడంటే, భగవంతునిపై వత్తిడి చేయగలుగుతాడు. మీరు మాకు ఇవ్వవలసి వున్నది అని చెబుతాడు. మాకు సహాయం ఎందుకు చేయరు? మాకు సహాయం చేయవలసిందే అని భగవంతునితో పోట్లాడటానికి సిద్ధమౌతాడు.

కామనలు కోరెవారెప్పుడూ భక్తులు కాలేరు. భక్త శబ్దంతోపాటు, భగవంతుని ఇచ్ఛలు నెరవేర్చే విషయం జోడించబడింది. “కామనల పూర్తి మీదికాదు, భగవంతునిది”. భక్తుని రక్షిస్తానని భగవంతుడు వ్రతం స్వీకరించాడు. ‘యోగక్షేమం వహామ్యహమ్’, యోగక్షేమములు వహిస్తానని భగవంతుడు వ్రతం తీసుకున్న విషయం నిజమే కానీ హవిస్సులు పూర్తిచేసే బాధ్యత ఆయన తీసుకోలేదు. మీ యోగక్షేమాలంటే అర్థం మీ శారీరక, మానసిక ఆవశ్యకతలను పూర్తిచేసే బాధ్యత స్వీకరించటం. హవిస్సుల కొరకు తృష్ణల కొరకు పరుగెత్తవద్దు. భగవంతుని ఠీవిలోనూ ఒక అహంభావమున్నది. భగవంతుని, భక్తుని మధ్య సంబంధం ఇలాగే వుంటూ వుంటుంది. భక్తులు అడగరు ఇస్తారు. భగవంతుడు మనిషికాదు. మనం తయారు చేశాము. భగవంతుడు వాస్తవానికి సిద్ధాంతాల యొక్క పేరు, ఆదర్శాల యొక్క పేరు, శ్రేష్ఠతల సముచ్చయం యొక్క పేరు సిద్ధాంతాల కొరకు, ఆదర్శాల కొరకు మనుష్యుని త్యాగము బలిదానము ఏదైతే ఉన్నదో అదే భగవానుని పట్ల భక్తి దీని పేరే దేవత్వం.

**భగవంతుణ్ణి పొందటానికి సమర్పణ కావాలి.**

ప్రామాణికత మనుష్యునికి ఎంత గొప్ప సంపద అంటే దాని వలన అతనికి ప్రజల సహయోగం లభిస్తుంది స్నేహం కురుస్తుంది, సమర్థన వర్షిస్తుంది. ఎక్కడైతే స్నేహము, సమర్ధన సహయోగం వర్షిస్తాయో అక్కడ ఏ వస్తువు కొరత ఉండదు. బుద్ధుని ప్రామాణికత వలన, సద్భావన వలన ఉదారత వలన ప్రజలు డబ్బు రాసులు పోశారు. గాంధీజీ ప్రామాణికత, సద్భావన, శ్రేష్ఠకర్మల గురించి నిమగ్నత, ఉదారత, లోకహితం వ్యక్తిగత జీవనంలో శ్రేష్ఠత, ప్రామాణికతతో ముందుకు వెళ్ళడం వలన భక్తుల శ్రేణిలో చేరిపోయారు. సమాజమంతా సహయోగమందించారు, దానమిచ్చారు. ఆయన ఆజ్ఞను పాలించారు. లక్షలాదిమంది ఆయన మాటపై జైళ్లకు వెళ్లారు. లక్షలాదిమంది గుండెలపై గుండు దెబ్బలు తిన్నారు. ఇదిసాధ్యమేనా? అవును. షరతు ఒక్కటే. మీరు ప్రకాశంవైపు వెళ్తూ వుంటే నీడ మీ వెంబడే వస్తుంది. మీరు నీడ వెంబడి వెళుతుంటే నీడ మీకంటే ముందే ఉంటూ వుంటుంది. దీని అర్థం మాయ. మీరు ప్రకాశం వైపు నడవండి. భగవంతునివైపు నడవడండి, ఆదర్శాల, సిద్ధాంతాల పేరే హనుమాన్, వీటి పేరే భగవాన్.

మిత్రులారా! ఏ హవిస్సుల పెత్తనం మీమీద వున్నదో, వాటినుండి ప్రక్కకు తప్పుకోండి. తృష్ణల నుండి తప్పుకోండి. ఉపాసన యొక్క ఉన్నతస్థానాన్ని అందుకోవటానికి కృషి చేయండి. దానివలన మీలోపల వ్యక్తిత్వంలో శ్రేష్ఠత వికసిస్తుంది. భక్తంటే ఇదే మీ లోపల శ్రేష్ఠత వికసిస్తే, నేను మీకు విశ్వాసాన్ని కలిగిస్తున్నాను. మీకు జనతా వరదానం లభిస్తుంది, ఆత్మ యొక్క వరదానం లభిస్తుంది, భగవంతుని వరదానం లభిస్తుంది.

మీరు నిజమైన వరదానం పొంది సంతృప్తి చెందవచ్చు. ఇంతవరకు భక్తులు దేనిని పొంది సంతృప్తి చెందారో నేను అదే మార్గంలో నడిచే ప్రయత్నం చేశాను. నా జీవితంలో ప్రత్యక్షరూపంలో భగవంతుని వరదానాలు చూశాను, పొందాను. ఎవరైతే ఈ శిబిరానికి వచ్చారో, వసంత పంచమికి వచ్చారో వారు ప్రేరణలు పొందినవాళ్ళని నేను కోరుకుంటున్నాను. మన శ్రేష్ఠత ఉజ్జ్వలము చేసుకొనేందుకు లోపల నుండి బయట నుండి ప్రేరణ లభించునట్లు మనపై భగవంతుడు దయజూచు గాక. ఒకవేళ మీకు అటువంటి ప్రేరణ లభిస్తే, ఫలితంగా మీరు పూర్తి తృప్తి పొందుతారు. మీరు ఇటువంటిదేదైనా ఉపలబ్ధి పొందితే మనదేశం ధన్యమౌతుంది. గాయత్రీ మాత ధన్యమౌతుంది. మనం ధన్యమౌతాము. ఈ శిబిరం ధన్యమౌతుంది. ఓం శాంతిః

## బాలుని కవిత

"కిస్మత్" అనే పత్రిక యొక్క సంపాదకుని ఉత్తరం 15సం॥ల బాలుడు శ్రీరామశర్మకు వచ్చింది. చిన్నపిల్లవానికి సంపాదకుని ఉత్తరం రావటం చూచి గ్రామంలోని ఒక యువకుడు





తెరిచి చూడగా అందులో ఒక కవిత గురించి వ్రాయబడి వుంది. సంపాదకుడు ఈ బాలునిచే వ్రాయబడి, ప్రచురింపబడిన ఒక కవిత గురించి వ్రాస్తూ, నీ కవిత ఒక చిన్నపిల్లవాడు వ్రాసినట్లు లేదు. సంవేదనల ప్రవాహం కదిలిన ఒక మహానుభావుడు వ్రాసినట్లుగా ఉన్నది అని వ్రాశాడు. వివేకానందుని గురించి హెర్బర్ట్ స్పెన్సర్ వ్రాసిన ఉత్తరం వలెనే ఈ ఉత్తరం కూడా ఉంది. అతడు త్వరలో ప్రపంచానికి ఒక ఆలోచకుని రూపంలో కనిపిస్తాడని, ఎన్నో వాడిపోయిన జీవితాలను చిగురింపజేస్తాడని హెర్బర్ట్ వ్రాశాడు. మామూలు వ్యక్తులకు అటువంటి పొగడ్తలు సాధ్యమేనా?

## రైతుపత్ని ద్వార లభించిన శిక్షణ

ఇంగ్లండు చరిత్రలో ఈయన పేరుకు చాల గౌరవముంది. ప్రజాక్షేమం కోసం అనేక సాహస కార్యాలను చేయటం వల్ల ఈయన మహాన్ ఆల్‌ఫ్రెడ్‌గా పిలువబడేవాడు. ప్రారంభంలో ఈయన ఒక సాధారణ రాజువలె తండ్రీ తాతలను అనుసరిస్తూ అంధ విశ్వాసాలలోను, విలాసాలలోను మునిగి జీవించేవాడు. ఒకనాడు ఈయన రాజ్యాన్ని పరాయి రాజులు, అపహరించి పదభ్రష్టుణ్ణి చేశారు. దిక్కు తోచక అటూ ఇటూ తిరిగే రాజుకు ఒక రైతు ఇంట్లో గిన్నెలు తోమటం, బట్టలు ఉతకడం, కాపలా కాయటం మొ॥ పనులు చేస్తూ మారు వేషంలో జీవించే గతి పట్టింది.

ఒకనాడు రైతు భార్య బయటకు వెళుతూ పొయ్యిపైన పప్పు ఉన్నది. దాని సంగతిని చూడుమని పనివానికి చెప్పింది. కాని ఆమె తిరిగి వచ్చేసరికి పాత్రలో పప్పు మాడిపోయింది. ఆమె కోపంతో అన్యమనస్కంగా కూర్చున్న పనివాడిని తిట్టిపోస్తూ "మూర్ఖుడా! నీ మీద కూడ ఆల్‌ఫ్రెడ్ నీడ పడి ఉంటుంది. లభించిన బాధ్యతలను ఏకాగ్రచిత్తంతో నిర్వర్తించలేనివాళ్ళకు అతని వలెనే వీధుల వెంట తిరిగే గతి పడుతుంది" అని గట్టిగా హెచ్చరించింది. ఆమెకు ఎవరితో మాట్లాడుతున్నదో తెలియదు. కాని ఆల్‌ఫ్రెడ్‌కు మాత్రం జీవితంలో తాను చేసిన తప్పు తెలిసి వచ్చింది. ఆ రోజు నుండి ఆమె ఏది చెప్పినా శ్రద్ధతో, నిష్ఠతో పనులు చేస్తూ తిరిగి తన ఆప్తులను, సహకారులను కలవడం మొదలు పెట్టాడు. క్రమంగా ధనాన్ని సంగ్రహించి, సేనను సంఘటిత పరచి శత్రువులపై ఆక్రమణ చేశాడు. తిరిగి తన రాజ్యాన్ని గెలుచుకున్నాడు. జీవితంలో ప్రతి సాధారణ సంఘటన ఉపయోగకరమైనదే. జాగ్రత్తగా గమనిస్తూ జీవితంలో అమలు పరచుకోగలుగుతూ ఉంటే అవే మహా మానవులుగా తీర్చి దిద్దుతాయి.

*ప్రజ్ఞా ప్రకరణం – శిశు నిర్మాణ ప్రకరణం*

# గాయత్రీ ఉపాసన

(1980 జూన్ 4వ తేదీ గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య ప్రవచనం)

గాయత్రీ మంత్రము మాతోపాటు.....

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహి ధియోయోనః ప్రచోదయాత్‌।

మిత్రులారా! మా 70 సంవత్సరాల సంపూర్ణ జీవనం ఒకే ఒక్క పనిలో నిమగ్నమైనది. అది భారతీయ ధర్మము, సంస్కృతి యొక్క ఆత్మను గురించి శోధన. భారతీయ ధర్మము మరియు సంస్కృతి యొక్క బీజము – గాయత్రీ మంత్రము. ఈ చిన్నదైన 24 అక్షరాల మంత్రములో జ్ఞానము, విజ్ఞానము నిండి వున్నది. దాని విస్తారములోనే భారతీయ తత్వజ్ఞానము, భారతీయ నృతత్వ విజ్ఞానము రెండూ నిలబెట్టబడి వున్నాయి. బ్రహ్మ తన నాలుగు ముఖాలతో నాలుగు పాదాల గాయత్రీ వ్యాఖ్యానాన్ని నాలుగు వేదాల రూపములో చేయటం జరిగింది. వేదాల నుంచి అనేకానేక ధర్మ గ్రంధాలు వుధ్భవించాయి . మన వద్ద ఏదైతే వున్నదో – దానికంతా మూలమైన వేళ్ళు గాయత్రి మంత్రరూపంలో చూడవచ్చు. అందుకే దీనిపేరు గురుమంత్రము. బీజమంత్రమనే పేరుతో గాయత్రీమంత్రమనే పేరుతో దీనినొక్క దానినే తెలుసుకుంటాము. గురుమంత్రమని దీనినే పిలవాలి. మొత్తము భారతీయ ధర్మము మరియు విజ్ఞానమును తెలుసుకునేందుకు దాని బీజాన్ని తెలుసుకోవటమే మంచిదని ప్రయత్నించాము. ఎలాగైతే విశ్వామిత్రుడు తపస్సు చేసి దీని రహస్యాన్ని బీజాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించాడో మా జీవితం మొత్తం ఈ ఒకే ఒక్క క్రియాకలాపంలో నిమగ్నమైనాము. మా మిగిలిన రాబోయే కాలం కూడా దీని శోధన, అన్వేషణ, పరీక్షణలోనే గడుపుటకు ప్రయత్నిస్తాము.

చాలా సమయం గడిచిపోయింది. ఈ విషయంలో మేము ఏ శోధన చేశామో, ఏమి తెలుసుకున్నామో దాని సారమేమిటో ఏ నిష్కర్షకు వచ్చామో అనేది తెలుసుకోవాలి యిప్పుడు ప్రజలు కోరుతున్నారు. ఇది సబబే. మా మహా ప్రయాణం యొక్క సమయం కూడా సమీపించబోతున్నది. కాబట్టి ప్రజలు యిలా అడగటం సరియైనదే. ప్రతివ్యక్తి యింత శోధన చెయ్యలేదు కదా. ప్రతివ్యక్తి యింత విషయం తెలుసుకోవటం కూడా సంభవం కాదు. “ఏం చెయ్యాలి? ఏం అర్థం చేసుకొన్నారు? ఏం తెలుసుకున్నారు? దేని వ్యాఖ్యాన స్వరూపంలో మొత్తం తత్వజ్ఞానాన్ని ఋషులు నిలబెట్టారో ఆ గాయత్రీ మంత్రము యొక్క జ్ఞానము మరియు విజ్ఞానము నేను మీకు ఈ రోజు చెప్పదలచుకొన్నాను.

గాయత్రిని త్రిపదా అని అంటారు. త్రిపద అంటే అర్థము మూడు చరణములున్నది,





మూడు పాదాలు కలిగినది. ఈ మూడు భాగాలు మనం తెలుసుకొంటే గాయత్రీ యొక్క జ్ఞానము, విజ్ఞానముల ఆధారశిల ఏమిటో మనం తెలుసుకోగలుగుతాం.

దీని ఒక భాగము విజ్ఞానమునకు సంబంధించినది. తత్వ దర్శనం, తపస్సు, సాధన, యోగాభ్యాసన, అనుష్ఠానము, జపము, ధ్యానము మొదలగునవన్నీ విజ్ఞాన పక్షము. దీని వలన శక్తి ఉద్భవిస్తుంది. గాయత్రీ మంత్రజపం చేస్తే ఉపాసన, ధ్యానము చేస్తే దానికేదైతే మహాత్మ్యము చెప్పబడివుందో ఆ లాభము కలుగుతుంది. ఫలానా కోరిక నెఱవేరుతుంది. ఇది ఎందుకు నెఱవేరుతుంది? ఎందురు నెఱవేరలేదు అనేది మనం యిప్పుడు తెలుసుకోవాలి. ఏదైనా విత్తనం మొలకెత్తించడానికి మూడు వస్తువులు అవసరమౌతాయి – భూమి అతని దగ్గర వుండాలి. భూమే కాక ఎరువు, నీరు కావాలి. ఒకవేళ ఈ మూడు అతని దగ్గర లేకపోతే అప్పుడు కష్టమౌతుంది.అప్పుడు బీజము మొలకెత్తుతుందా లేదా అనేది చెప్పలేము. గాయత్రీ మంత్రము విషయంలో కూడా ఈ మూడు కలిపినట్లైతే సరియైన పరిణామం సంభవమౌతుంది. ఈ మూడూ లోపించినట్లైతే సఫలత యొక్క అవకాశం తక్కువ అనే విషయం చెప్పవలసి వస్తుంది.

గాయత్రీ ఉపాసనకు సంబంధించి దీర్ఘకాలంగా మా అనుభవం ఏమిటంటే జపము చేసే పద్ధతి, కర్మకాండ అంతా సామాన్య పుస్తకాలలో వ్రాసినట్లే వున్నది, చిన్న వాళ్ళ దగ్గర నుండి పెద్దవాళ్ళ వరకు ఏదైతే చేశారో ఎవరు సఫలత పొందారు, ఎవరు సఫలత పొందలేదు అనేదానికి మూల కారణం ఆ మూడు తత్వాలను సమావేశ పరచకపోవటమే; నిజానికి ఏ ఉపాసనకైనా అవే ప్రాణము. ఉపాసనతో పాటు జోడించబడిన ఒక తథ్యము ఏమిటంటే అఖండ శ్రద్ధ వుండాలి. శ్రద్ధ తనంతట తానుగానే శక్తి కలిగియున్నది. అనేక శక్తులు వున్నాయి. విద్యుత్ శక్తి, ఆవిరిశక్తి, అగ్ని శక్తి వున్నది. రాళ్ళనుండి దేవతలు పుడతారు, చెట్ల నీడల్లోంచి భూతాలు పుడతాయి. త్రాడు నుండి పాము పుడుతుంది. ఇంకా ఏమేమో పుడతాయి. శ్రద్ధ ఆధారంతో మంత్రము, జపము, ఉపాసన మీద అఖండ విశ్వాసం, ప్రగాఢమైన నిష్ఠ, ఉన్నట్లైతే, మా అనుభవం ఏమిటంటే దాని చమత్కారము లాభము, లభించి తీరాలి. ఎవరైతే శ్రద్ధా విహీన ఉపాసనలు చేసి, కర్మకాండలు చేశారో, కేవలం నాలుకచివర జపం చేశారో, వ్రేళ్ళ సహాయంతో మాత్రమే మాల త్రిప్పారో, మనసులో మాత్రం శ్రద్ధను ఉత్పన్నం చేసుకోలేకపోయారో విశ్వాసం కలిగించుకోలేకపోయారో వారు వట్టి చేతులతో మాత్రమే ఉన్నారు. జపంతోపాటు అఖండ శ్రద్ధ విశ్వాసముతో ఉపాసన చేసినట్లైతే శుభపరిణామాలు కలుగుతాయి, ఉపాసన యొక్క సంపూర్ణ లాభం లభిస్తుంది. ఇది ఒక పక్షము.

రెండవది – పరిష్కృత వ్యక్తిత్వము, ఉపాసన సఫలం కావటానికి యిది నిరంతరం ఆవశ్యకమైనది. పరిష్కృత వ్యక్తిత్వమంటే వ్యక్తి శీలవంతుడు. లోకసేవకుడు, సదాచార సంపన్నుడు, సంయమి, తన వ్యక్తిగత జీవితం శ్రేష్టము, సమున్నతము చేసుకొనేవాడై వుండాలి. ఇప్పటి వరకు అటువంటి వ్యక్తులకే సఫలత లభించింది. ఏ సాధకులైతే జపము, ఉపాసన, కర్మకాండలతో పాటుగా తమ వ్యక్తిగత జీవనంలో శాలీనత, ఉదారత, శ్రేష్ఠత నింపుకున్నారో వారే ఆధ్యాత్మము యొక్క లాభాన్ని స్వయంగా పొందటం, యితరులకు యివ్వటము చేయగల్గారు. సంయమి, సదాచారియైన వ్యక్తి జపం ఏ జపం చేసినా, ఏ ఉపాసన చేసినా అది – తప్పక సఫలమవుతుంది. దురాచారి, దుష్టుడు, నీచుడు, పాపి పతితుడుయైన వ్యక్తి భగవంతుడ్ని స్మరించినా ఉపయోగం లేదు. భగవంతుడ్ని స్మరించిన పరిణామం ఏం కావాలంటే ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వము సరియైనది, శుద్ధమైనది కావాలి. ఒకవేళ వ్యక్తిని శుద్ధము సమున్నతము చేయుటలో రామనామం సఫలం కాకపోతే ఉపాసనా విధిలో చాలా పెద్దపొరపాటున్నదని గ్రహించాలి. నామంతోపాటు పనిచేయాల్సిన విషయం మరచిపోవటం జరిగింది. పరిష్కృత వ్యక్తిత్వమనేది గాయత్రీ ఉపాసనలో ఇంకే ఉపాసనలోనైనా రెండవ ముఖ్యమైన అంశంగా గుర్తుంచుకోవాలి.

మూడవది – ఇప్పటిదాకా మా అనుభవమేమిటంటే ఎప్పుడైతే వ్యక్తి యొక్క దృష్టికోణము మహత్వాకాంక్షలు ఉన్నతమైనప్పుడే ఉచ్ఛస్థరీయ జపము, ఉపాసనలు సఫలమవుతాయి. నీచమైన ఉద్దేశ్యము, నికృష్టమైన కామనలు ఉపాసనలతో ఉపాసనలు చేసినట్లైతే, దేవతలు కర్మకాండ విధి విధానం కంటే ముందు ఈ ఉపాసన యొక్క ఉద్దేశ్యము ఏమిటి అనేది తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. ఏ పని కొరకు యిది చేస్తున్నారు? ఏవైతే మనిషి తన కష్టము, పరిశ్రమతో పొందవలసి వున్నవో వాటిని ఏదో ఒక తేలికదారిలో పొందటానికి దేవతలను ఆశ్రయించి జోలె పట్టుకుంటే అప్పుడు దేవతలు అతడు దిగజారిన వ్యక్తియని, నీచమైన పనికి తమను ఆశ్రయించాడని తెలుసుకుంటారు. దేవతలు కూడా పనిలో నిమగ్నమైవుంటారు. దేవతలు సహాయం చేయాలనే అనుకుంటారు, కానీ సహాయం చేయడానికి ముందు చెయ్యబోయే సహాయం దేనికి ఉపయోగిస్తారనే విషయం ఆలోచిస్తారు. నీచమైన పనికి ఉపయోగిస్తారని అనుకుంటే పొరపాటున కూడా ఎవరికీ ఎన్నడూ సహాయం చెయ్యరు. ఉన్నత లక్ష్యాల కొరకు దేవతలు ఎల్లప్పుడూ సహాయం చేస్తారు.

ఉన్నతమైన దృష్టికోణం వున్నవారికే మంత్రశక్తి భగవంతునిశక్తి కేటాయించబడి వున్నది. ఎవరైతే ఉత్తమ కార్యము కొరకు, శ్రేష్ఠమైన కార్యము కొరకు భగవంతుని సేవ, సహాయం కోరారో వారికి అవి ఎల్లప్పుడూ లభిస్తూనే వున్నాయి. ఈ మూడు అంశాలను ప్రాణప్రణంగా

**యజ్ఞము వలన 3 శరీరాల రోగ నాశనము జరుగుతుందని మన శాస్త్రాలలో ఉల్లేఖించబడి వుంది. యజ్ఞపతి ద్వారా ఇది ప్రమాణితమైనది.**



ప్రయత్నం చేస్తూ వచ్చాను. మా గాయత్రీ ఉపాసన ప్రాణసంచారము అవుతూ వచ్చింది. ప్రాణసంచారం ఐతే ప్రతి వస్తువు ప్రాణవంతము చమత్కార పూరితము ఔతూంది, సఫలమవుతుంది. మేము మా వ్యక్తిగత జీవితంలో 24 లక్షల చొప్పున, 24 సంవత్సరాలు 24మహా పురశ్చరణలు చేశాము, జపము, అనుష్ఠానములు విధి పూర్వకముగా సంపన్నం చేశాము. నియమాలు, ఉపనియమాల పాలన చేశాము. మా ఉపాసన విధి విధానానికి, కర్మకాండలకు ఎంత ఎక్కువస్థానమున్నదో దానికంటే ఎక్కువ మేము ఆధ్యాత్మికతకు ప్రాణమనదగిన పై మూడు షరతులకు ప్రాముఖ్యమిచ్చామనేది గమనింపదగిన విషయం. అఖండ శ్రద్ధ, అచంచల విశ్వాసంతో గాయత్రీమాతను ఉపాసించాము. దాని పరిణామాలను పొందాము. సాధ్యమైనంత వరకు వ్యక్తిత్వ పరిష్కారానికి పూర్తి కృషి చేశాము. ఒక బ్రాహ్మణుడు మరియు ఒక భగవద్భక్తుడు ఎలా జీవించాలో శాయశక్తులా ప్రయత్నించాము. దానిలో సంపూర్ణమైన జాగ్రత్తలు తీసుకున్నాము. మమ్ము మేము చాకలి వలె ఉతికికొనుటలో దూదేకులవానివలె ఏకుకొనుటలో ముందు వెనుక ఆలోచించలేదు. మా ఉపాసన ఫలించటానికి, చమత్కారవంతం కావటానికి ఇదొక పెద్ద కారణం. ఉద్దేశ్యాలు ఎల్లప్పుడూ ఉన్నతంగానే ఉన్నాయి. పీడిత మానవతను పైకి లేపటానికి దేశం, ధర్మం సమాజం సంస్కృతిని సమున్నతం చేయటానికి మేము ఉపాసన చేశాము, అనుష్ఠానం చేశాము. భగవంతుణ్ణి ప్రార్థించాము. నేను ఏ నియతితో పనిచేస్తున్నానో భగవంతుడు చూశాడు. భగీరథుడి నియతి చూసి గంగాదేవి స్వర్గం నుండి భువికి రావటానికి సిద్ధపడింది. శంకర భగవానుడు అతనికి సహాయపడటానికి సిద్ధపడ్డారు. మా విషయంలో కూడా అలాగే జరిగింది. ఉన్నత ఉద్దేశ్యాలతో పయనించుటవలన దేవీశక్తుల యొక్క సంపూర్ణ సహాయం లభించింది. తమ ఉపాసనను సార్థకం చేసుకోవాలని కోరుకునే ఏ వ్యక్తియైనా ఈ మూడు విషయాలు పూర్తిగా ధ్యానంలో వుంచుకోవాలని మేము గట్టిగా కోరుతున్నాము.

బీజం మాత్రం విత్తి వూరుకోవటం సార్థకం కాదనే విషయం మనం చూస్తుంటాం. దాని నుండి పంటరాదు. పంట పొందాలనుకుంటే విత్తనం, భూమి, ఎరువులు, నీరు ఈ మూడు విషయాలు అవసరం. గురికొట్టడానికి తుపాకి, మందుగుండు గురిచేసేవాని అభ్యాసము ఈ మూడుంటేనే పని అవుతుంది. మూర్తి తయారు చెయ్యటానికి రాయి, ఉలి, బాడిశ, మూర్తి చేసేవాని కళాకారిత కావాలి. లేఖన కార్యము కొరకు కాగితము, సిరా మరియు చదువు ఈ మూడు కావాలి. కారు నడవటానికి కారు, పెట్రోలు, డ్రైవరు ఈ మూడు కావాలి. అదేవిధంగా ఉపాసనా చమత్కారాలు పొందాలనుకుంటే ఉచ్ఛస్థరీయ దృష్టికోణం, పరిష్కృత వ్యక్తిత్వం మరియు అఖండ శ్రద్ధా, విశ్వాసం కావాలి. ఈ

**యజ్ఞము వలన దేవతలు సంతుష్టులై లోకకళ్యాణము చేస్తారు.**

మూడింటితో ఎవరు ఉపాసన చేసినా లాభిస్తారని నిశ్చయపూర్వకంగా, విశ్వాస పూర్వకముగా మేము చెప్పుచున్నాము. వ్యక్తి స్వయంగా లాభాన్వితుడౌతాడు, సమర్థుడౌతాడు, శక్తి శాలియౌతాడు, శాంతి లభిస్తుంది. స్వర్గం ముక్తివంటి లాభాలు ప్రాప్తిస్తాయి, ఇతరులకు సేవా, సహాయం చేయటంలో సమర్థుడౌతాడు.

గాయత్రీ మంత్ర సంబంధంగా మేము యిదే ప్రయోగము, పరీక్ష జీవితాంతమూ చేస్తూ వచ్చాము. గాయత్రీ మంత్రము సత్యము, శక్తివంతమని అనుభవంలో పొందాము. ఎప్పటివరకు పై మూడు విషయాలతో కూడుకొని వుంటుందో అన్నీ అందులోనే వున్నాయి. ఉచ్ఛస్థరీయ దృష్టికోణము, అఖండ శ్రద్ధా - విశ్వాసం పరిష్కృత వ్యక్తిత్వము - యివి ఎవరు లభింపచేసుకుంటారో వారు సఫలత పొందుతారు, యిప్పటి వరకు గాయత్రీ ఉపాసనా సంబంధమైన మా అనుభవం యిదే. గాయత్రీ మంత్రము విషయములో మూడు విషయాలు ఏవైతే చెప్పబడ్డాయో - అవి పూర్ణతః సరియైనవి. గాయత్రిని కామధేనువని చెబుతారు. - ఇది వాస్తవమే. గాయత్రిని పారస్‌మణి అని అంటాము. దీన్ని స్పృశిస్తే వ్యక్తిత్వము బంగారమవుతుంది - ఇది కూడా నిజమే. గాయత్రిని అమృతమని అంటారు. దానిని పానం చేసి అజరులు, అమరులౌతారు - ఇది సత్యమే. ఇవన్నీ ఏ పరిస్థితులలో నిజమంటే గాయత్రీ రూపీ కామధేనువును తిప్పుకు రావాలి, మేపాలి, నీళ్ళు త్రాగించాలి, దాని రక్షణ బాధ్యతను చూడాలి. అవును మేపకపోతే, నీళ్ళు త్రాగించకపోతే - పాలు త్రాగాలనుకుంటే, అదెలా సంభవం? అవును త్రిప్పుకు రాకపోతే అదెలా సాధ్యం? ఆవు పాలు యిస్తుంది - ఇది నిజమే, కానీ పాలు పొందాలంటే పై మూడు పనులు తప్పనిసరి అనేది కూడా వాస్తవమే.

ఇప్పటిదాకా విజ్ఞానపక్షమైన విషయం చెప్పుకున్నాము. ఇక జ్ఞాన విషయం. నా 70సం॥ అనుభవమేమిటంటే గాయత్రీ మూడు పాదాలలో చరణాలలో 3 శిక్షణలు దాగివున్నాయి. వాటిని వ్యక్తిగతంగా సమావేశం చేసుకోగలిగినపుడు ఆధ్యాత్మం యొక్క రహస్యమంతా, తత్వజ్ఞానమంతా జీవితంలో సమావిష్ట మౌతుందనేది సంభవం. మూడు పక్షములు, త్రిపదాగాయత్రీ 1. ఆస్తికత, 2. ఆధ్యాత్మికత, 3. ధార్మికత ఈ మూడు కలిసి త్రివేణి సంగమమవుతుంది. ఈ మూడు ఏమిటి?

మొదటిది ఆస్తికత. ఆస్తికత అంటే ఈశ్వర విశ్వాసం, భజన, పూజ చాలామంది చేస్తుంటారు, కానీ ఈశ్వర విశ్వాసం అంటే సర్వత్రావ్యాపించివున్న భగవంతుణ్ణి న్యాయకారి, సర్వసమర్థుడు, కర్మఫలాన్ని యిచ్చేవాడు అని విశ్వసించాలి. భగవంతుడు సర్వవ్యాపి, సర్వత్రావున్నాడు అందరినీ చూస్తున్నాడు అని విశ్వసించగలిగితే మనం పాపకర్మచేయటం





సంభవించదు. మనం ప్రతిచోటా భగవంతుణ్ని చూస్తే ఆయన న్యాయం నిష్పక్షపాతము, నిరంతరం అక్షుణ్ణమని విశ్వసిస్తాము మనలను మనం రక్షించేకోలేము. అందువలన ఆస్తికుని మొదటి క్రియాకలాపం ఎలా వుండాలంటే మనకు కర్మఫలం లభిస్తుంది. భగవంతునికి భయపడాలి. ఎవరైతే భగవంతునికి భయపడతాడో అతడు మరెవ్వరికీ భయపడవలసిన అవసరం ఉండదు. అస్తికత శీలబద్ధత, సమాజ నిష్ఠకు మూలము. మనిషి ఎంత ధూర్తుడంటే అతడు ప్రభుత్వాన్ని మోసగిస్తాడు చట్టాలను మోసగిస్తాడు, కానీ ఈశ్వర విశ్వాసం అతని అంతఃకరణములలో ఉంటే ఆ విషయాల్ని ఎల్లప్పుడూ ధ్యానంలో ఉంచుకుంటాడు. మత్తగజంపై అంకుశం ఎలాపని చేస్తుందో, ఆస్తికత అనే అంకుశం ప్రతి మనిషిమీద పనిచేసి మనిషి నిజాయితీపరుడు కావటానికి ఉత్తముడు కావటానికి ప్రేరణ, ప్రకాశం యిస్తుంది.

ఈశ్వరుని యొక్క ఉపాసన అర్థంఏమిటంటే ఈశ్వరుడు మహోన్నతుడు అలాగే మహోన్నతి కొరకు మనం కూడా ప్రయత్నం చేయాలి. మనల్ని మనం భగవంతుడిలో ఐక్యం చేసుకోవాలి. ఈ విరాట్‌విశ్వం భగవానునిరూపం. మనం దీని సేవచేయాలి. ఈవిశ్వ ఉద్యానవనాన్ని సమున్నతంచేయుట కొరకు ప్రయత్నం చేస్తాం. ఎందుకంటే భగవంతుడు ప్రతి చోటా వ్యాపించి ఉన్నాడు. సర్వత్రా భగవంతుడు విద్యామానమై వున్నాడు. ఈ భావన వలన "ఆత్మవత్ సర్వభూతేషు" అనే భావన మనస్సులో ఉదయిస్తుంది. గంగానది ఏవిధంగా సమర్పణ చేసుకోవటానికి సముద్రం వైపు ఉరకలు వేస్తుందో అదే విధంగా ఆస్తికుడైన వ్యక్తి తనను తాను భగవంతునికి సమర్పించటానికి పరుగులెడతాడు. దీని అర్థం ఏమిటంటే భగవంతుడి కోరికలే ముఖ్యమౌతాయి. వ్యక్తిగత మహత్వా కాంక్షలు, వ్యక్తిగత కోరికలు భగవంతుడి భక్తిలో సమాప్తమౌతాయి. ఈశ్వరుని ఆజ్ఞలు ఈశ్వరుని సందేశం మనకు సర్వస్వమని నేర్పబడుతుంది. మన కోరికను భగవంతుని మీద రుద్దేబదులు బగవంతుని ఇచ్ఛను జీవితంలో ధరించాలి. ఆస్తికత అనే బీజాలు మనలోపల పోగుపడివున్నాయి. ఏ విధంగా వృక్షాన్ని అనుకొనివున్న లత, అల్లుకొని ఉన్నతమైన వృక్షమంత ఎత్తుగా వుంటుందో అదే విధంగా భగవంతుని ఎత్తుకు మనం కూడా ఎదుగుతాం. పతంగం పిల్లవాడిచేతిలో దారాన్నుంచి ఆకాశంలో ఎత్తుగా ఎగురుతూ పోతుంది. తోలుబొమ్మలు ఆడించేవానిచేతిలో బంధించబడుటవల్ల మంచి నృత్యము చేయగల్గుతాయి. అదే విధంగా ఈశ్వర విశ్వాసము శ్రద్ధను హృదయంగమం చేసుకొని మన జీవన దిశాధారను భగవంతుని చేతికి అప్పగించాలి. భగవంతుని ఆదేశాలే మన ఆకాంక్షలుగా భావిస్తే ఉచ్ఛస్థరీయ జీవనమవుతుంది. ఈలోకంలో శాంతి, పరలోకంలో సద్గతి మనకు లభిస్తుంది.

ఆస్తికత గాయత్రీమంత్ర విద్యలో మొదటి చరణమైతే దాని రెండవ చరణం ఆధ్యాత్మికత. ఆధ్యాత్మికత అర్థము ఆత్మావలంబన అనగా తననుతాను తెలుసుకోవటం. ఆత్మబోధ, "ఆత్మానవారే జ్ఞాతవ్య" మనల్ని మనం తెలుసుకోవటం వలన మనం బయటి ప్రపంచంలో వృథాగా సంచరించము. మన శ్రేష్ఠమైన ఆకాంక్షల పూర్తికి, దుఃఖకారణం తెలుసుకోవటానికి బయటవెదకటం మాని మన పరిస్థితులకు కారణం మనలోపలే వున్నదని తెలుసుకుందాము. మనల్ని మనం పరిష్కరించుకోవటానికి కృషిచేస్తాము. మన లోపల మనం స్వర్గాన్ని, నరకాన్ని అణచిపెట్టివుంచాము. మన మనఃస్థితిననుసరించే పరిస్థితులేర్పడతాయి. కస్తూరి మృగము సుగంధము కొరకు నలుదిక్కులా అన్వేషిస్తూ పరుగెత్తుతుంది. దాని నాభిదగ్గరే అదివున్నదని తెలుసుకున్న తర్వాత అటుయిటూ పరుగెత్తడం మానివేస్తుంది. పూలు వికసించగానే తుమ్మెదలువస్తాయి. కీటకాలు వస్తాయి కొండరాళ్ళమీద మేఘాలు వర్షిస్తాయి. కానీ ఎవరి ప్రాంగణంలో ఎంతపాత్ర ఉందో అంతేనీరు యిచ్చి వెళ్ళిపోతాయి కొండరాళ్ళమీద మేఘాలు వర్షిస్తాయి. కానీ గడ్డి మొక్క ఒక్కటికూడా మొలవదు. మంచిమార్కులు తెచ్చుకున్నవారికే స్కాలర్‌షిప్ వస్తుంది. ప్రపంచములో సౌందర్యము చాలావున్నది. మనకుకన్నులు లేకపోతే దాని ప్రయోజనం? ప్రపంచంలో సంగీత గాయకులు చాలామంది ఉన్నారు, శబ్దాలు చాలా వున్నాయి. మనకు చెవులు లేకపోతే ఆశబ్దాలకు అర్థమేమిటి? ప్రపంచంలో జ్ఞాన విజ్ఞానం చాలావుంది. కానీ మనకు మస్తిష్కం లేకపోతే దాని ప్రయోజనం? తమకు తాము సహాయముచేసుకునే వారికి భగవంతుడు సహాయం చేస్తాడు. అందువలన ఆధ్యాత్మికత సందేశమేమిటంటే ప్రతివ్యక్తి తనను తాను చూసుకోవాలి, తెలుసుకోవాలి, పరిష్కరించుకునేందుకు పరిపూర్ణ ప్రయత్నంచేయాలి, మనల్ని మనం ఎంతబాగుచేసుకుంటామో పరిస్థితులు అదే స్థాయిలో మనకు అనుకూలంగా మారుతాయి. ఈ సిద్ధాంతం గాయత్రీమంత్రం యొక్క రెండవచరణం.

గాయత్రీమంత్రం యొక్క మూడవచరణం ధార్మికత, ధార్మికతకు అర్థము కర్తవ్య పరాయణత, కర్తవ్యపాలన, కర్తృత్వము, కర్మ, ధర్మము యివన్నీ ఒకే విషయం. మనుష్యునికి పశువునకు మధ్య తేడా ఏమిటంటే పశువులు మర్యాదతో బంధించపడలేదు. మనుష్యుని పైన వేలాది బాధ్యతలు, నైతిక నియమాలు, బాధ్యతలు మోపడ్డాయి. బాధ్యతలను, కర్తవ్యాలను పూర్తిచేయుట మనుష్యుని కర్తవ్యం. శరీరం పట్ల మన కర్తవ్యమేమిటంటే దానిని మనం రోగరహితంగా ఉంచాలి. మస్తిష్కంపట్ల మన ధర్మం దానిలో అవాంఛనీయమైన ఆలోచనలు రాకుండా చూసుకోవాలి. కుటుంబంపట్ల మన కర్తవ్యం వారిని శీలవంతులుగా తయారు చేయడం. దేశము, ధర్మము, సమాజము సంస్కృతిపట్ల మనకర్తవ్యం వాటిని సమున్నతంగా





వుంచటం. లోభము మోహమ్నుండి మనల్ని మనం విడిపించుకొని మన జీవాత్మను ఉద్ధరించుకోవాలి. ఇది మన కర్తవ్యం. భగవంతుడు ఏ పనికొరకు మనల్ని ఈ ప్రపంచంలోకి పంపించాడో ఏ పని కొరకు మనుష్యయోనిలో జన్మించామో, ఆపనిని పూర్తి చేయుట మన కర్తవ్యం. ఈ మొత్తం కర్తవ్యాలనన్నీ మనం సరిగ్గా పూర్తి చేయలేకపోతే మనం ధార్మికులమని ఎలా పిలువబడతాం?

ధార్మికతకు అర్థం కర్తవ్యపాలన, మేము సంపూర్ణ జీవితంలో గాయత్రీ మంత్రం గురించి ఎంతైతే ఆలోచించామో, శాస్త్రాలను చదివామో, సత్సంగం చింతన మననం చేశామో దాని సారాంశము ఏమిటంటే చాలా ఎక్కువ జ్ఞానము, చాలా ఎక్కువ ధర్మము ఆధ్యాత్మికత దానిలో ఉన్నాయి. దాని సారములో మూడు విషయాలు దాగివున్నాయి. 1) ఆస్తికత అనగా ఈశ్వర విశ్వాసము 2) ఆధ్యాత్మికత అనగా ఆత్మబోధ. తననుతాను పరిష్కరించుకొని తన బాధ్యతలు స్వీకరించుట 3) ధార్మికత అనగా స్వావలంబన, పరాయణత. కర్తవ్య పరాయణుడు, స్వావలంబి, ఈశ్వరపరాయణుడైన ఏవ్యక్తియైనా గాయత్రీ ఉపాసకుడని చెప్పబడతాడు. గాయత్రీ మంత్రము యొక్క జ్ఞానపక్షము ద్వారా ఏ శాంతి, సద్గతి లభిస్తాయో వాటికి అధికారియౌతాడు. మా జీవితంలో వచ్చిన నిష్కర్ష యిదే; విజ్ఞానపక్షంలో మూడు ధారలు, జ్ఞానపక్షంలో మూడుధారలు ఎవరైతే ప్రాప్తించుకుంటారో గాయత్రీమంత్రం కృపతో వారు ఆస్థితిని పొంది ధన్యులౌతారు. మఱియు ఈ లోకంలోనే స్వర్గము ముక్తికి అధికారులౌతారు. ఇదే మా అనుభవం. ఇదే మా అభిప్రాయం, ఇదే మా విశ్వాసం.

## నిర్లక్ష్యాన్ని సహించను

మద్రాసులో ఒక చిన్నబాలుడు బాపూకి ప్రేమతో ఒక పెన్సిలు బహూకరించాడు. చాలాకాలంగా వ్రాసికుంటున్న ఆ పెన్సిలు ఒకరోజు మాయమైంది. గాంధీజీ మొత్తం గాలించాడు. దొరకలేదు. అందరు ఆశ్చర్యపోయారు. పిల్లవాని సద్భావనను నిర్లక్ష్యం చేయలేను. నేటి నా యీ బద్ధకమే రేపు వికృతరూపాన్ని దాల్చవచ్చు. ప్రేమపట్ల నిర్లక్ష్యం, బాధ్యతపట్ల బద్ధకం పనికిరాదు. రెండూ క్షమించరాని నేరాలే అన్నారు బాపూ.

చిన్నతనం నుండే పిల్లలకు ఈ సంస్కారాలు నేర్పాలి.

*ప్రజ్ఞా పురాణ కథలు – శిశు నిర్మాణం*

# గాయత్రీ జప సాధన

(గాయత్రీ తపో భూమిలో 1968 అక్టోబర్ సాధనా శిబిరంలో ఇచ్చిన ప్రవచనం)

గాయత్రీ మహామంత్రం మాతో-

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

సోదర సోదరీమణులారా !

ఇక్కడ గాయత్రీ తపో భూమిలో గాయత్రీమాత మందిరం ఉంది. ఇక్కడ గాయత్రీ మంత్రం సాధన చేయబడుతుంది. మంత్రం ఎంతో సార్ధకమైనది. సమర్ధవంతమైనది. దీని వలన ఎన్నో పనులు జరుగుతాయి. మంత్రం వినటంతోనే సర్పాలు కూడా విషాన్ని వదలి వేస్తాయి. భౌతిక ప్రపంచంలో యంత్రాలకు కూడా ఎంతో ప్రాముఖ్యం ఉంది. నేడు యంత్రాల వలనే పెద్ద పెద్ద పరిశ్రమలు మన దేశంలో నడుస్తున్నాయి. యంత్రాలకు కూడా ఒక పెద్ద చరిత్ర ఉంది. మన పూర్వీకులకు మంత్రాల ప్రాముఖ్యత తెలుసు. ఈ కారణం వలనే వారు మంత్రాలను ఉపయోగించారు. వాని ప్రాముఖ్యాన్ని ప్రజలకు వినిపించారు. మంత్రాలకు భౌతిక పరమైన మరియు ఆధ్యాత్మిక పరమైన ప్రాముఖ్యత ఉంది.

ఈ విషయం పై రాక్షసులకు, దేవతలకు ఒక వివాదం రేగింది. రాక్షసులు యంత్రాలే గొప్పవని చెప్తారు. వీరు భౌతికతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. దేవతలు మంత్రాలే గొప్పవని చెప్తారు. అంటే ఆధ్యాత్మికతయే గొప్పదని చెప్తారు. మంత్రం మనిషికి ఆలోచనను ఇస్తుంది. మంత్రం శాస్త్ర సంబంధమైన మహత్తు. నాలుక నుండి వెలువడే శబ్దం కంఠం, అంగిలి, దంతం అంటే ముఖంలో ఉన్న వివిధ భాగాల ద్వారా పలుకుతుంది. ఈ ఉచ్చారణ సమయంలో ముఖంలో ఏ భాగాల నుండి ధ్వని వస్తుందో ఆ భాగాల నుండి నాడీ తంతువుల ద్వారా శరీరంలోని వివిధ భాగాలకు ప్రసరిస్తుంది. వాస్తవానికి మంత్రానికి రెండు దశలున్నవి, యంత్రం మరి యొకటి మంత్రం. ఈ ప్రపంచంలో ఉన్న వస్తువులన్నీ నాశనం అయిపోయేవే. మనమందరం యంత్రాలమే. మనం తినటం - త్రాగటం అన్నీ యంత్రం వలె చేస్తాము. వాస్తవానికి ప్రపంచం అంతా గందరగోళంగా ఉంది. దీనినే వేరే రకంగా చెప్పాలి అంటే గందరగోళంతోనే ప్రపంచం ఏర్పడింది.





ఈ భూమిపై ఉన్నవన్నీ నాశనం అయపోయేవే. మనం చిన్న పిల్లల రూపంలో ఈ భూమిపైకి వచ్చాం. ఈ పిల్లవానికి 25-27 సంవత్సరాలు వచ్చేసరికి నవయువకునివలె తయారయ్యి అందంగా ఉంటాడు. అయితే 44-60 వచ్చే సరికి అతను అందంగా ఉండడు. వాస్తవానికి వస్తువులు మన్నిక కలవికావు. శరీరం యవ్వనంలో ఉన్నపుడు మీ భార్య మీకు ఠీవిగా అప్సరస వలె కనిపిస్తుంది. వయస్సు పెరిగిన తర్వాత ఆమె పనిమనిషి వలె కనిపిస్తుంది.

మనుషులు డబ్బుంటే సుఖశాంతులు లభిస్తాయని నమ్ముతారు. కాని అలా జరగదు. వారి దగ్గర డబ్బుంటే దొంగల భయం ఉంటుంది. బి.ఏ, ఎం.ఏ.,పాస్ అయితే పెద్ద పెద్ద ఉద్యోగం కోసం కలలు కంటారు. మన సుఖం అంతా కాల్పనిక సాగరంలో మునిగి ఉండి., ఇవి ఎప్పటికీ నెరవేరవు. మానవులు సమస్యలతోనే వస్తారు. సమస్యలతోనే జీవితం గడుపుతారు. ఆఖరికి సమస్యలతోనే, సమస్యల కోసమే జీవితాన్ని ముగిస్తారు. మనిషి కాల్పనిక సాగరంలో మునిగి ఉన్నాడు. శరీరం అంటే యంత్రం వలన మనిషికి కొద్దిపాటి శాంతి మాత్రమే లభిస్తుంది. కానీ అనంతమైన శాంతి లభించదు. ఒకవేళ మనిషికి శాంతి లభిస్తే అది మంత్రం వలనే లభిస్తుంది.

మంత్రం అంటే జపం చేసే పద్ధతి కాదు. ఆలోచన చేసే పద్ధతి. మనిషి ఈ మంత్రాల ద్వారా తన దుఃఖాలను సుఖాలుగా మార్చుకోగలుగుతాడు. మంత్రశక్తిని ఆశ్రయించక పోవటం వలన ఎక్కువ మంది కష్టాలలో మునిగిఉన్నారు. దుఃఖాలను దూరం చేసే శక్తినే 'మంత్రం' అని అంటారు. వీని వలన భౌతిక అవసరాలు కూడ పూర్తి అవుతాయి. ఒక వ్యక్తికి పాము కాటువేస్తే తాంత్రిక వేత్త వచ్చి మంత్రం పఠిస్తాడు. పాము వచ్చి విషం వెనక్కి తీసుకుంటుంది. ఆ వ్యక్తి స్వస్థతను పొందుతాడు. దీనిని మంత్రం యొక్క భౌతిక ప్రయోగం అంటారు.

ఆధ్యాత్మికక్షేత్రం చాలా విశాలమైనది. దీనిలో గాయత్రీ మంత్రం యొక్క శక్తి ఉత్కృష్టమైనది. ఇది మనిషి యొక్క బుద్ధిని వెలుగులోనికి తీసుకువస్తుంది. మంత్రం పఠించటం మొదలు పెట్టిన తరువాత అది మనిషిని దేవుడ్ని చేస్తుంది. గాయత్రీ మంత్రంలోని ప్రతి అక్షరం నందూ జ్ఞానం - విజ్ఞానం ఇమిడి ఉన్నాయి. ఇందులో రహస్య తత్వం ఇమిడి ఉన్నది. వేదము ఉపనిషత్తులు, దర్శనం, స్మృతులు, రామాయణం మొదలైన గ్రంథాలు వీని గురించి వివరంగా వర్ణించాయి.

గాయత్రిని వేదమాత అంటారు, నాలుగు వేదాలు గాయత్రీ పుత్రులు. బ్రహ్మ తన ఒక్కొక్క ముఖం నుండి గాయత్రీ ఒక్కొక్క చరణానికి వాఖ్యను చెప్పాడని శాస్త్రాల్లో ఉంది.

నాలుగు ముఖాలనుండి నాలుగు వేదాలను ఈ విధంగా రచించాడు.

ఓం భూర్భువః స్వః ఋగ్వేదం
తత్సవితుర్వరేణ్యం యజుర్వేదం
భర్గో దేవస్య ధీమహి సామ వేదం
ధియో యోనః ప్రచోదయాత్ అధర్వణవేదం

తరువాత ఈ వేదాల ద్వారా దర్శనం, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, స్మృతులు మొదలగునవి రచించబడినవి. గాయత్రీ మంత్రంలో ఉన్న ప్రతి అక్షరంలో ప్రపంచ విజ్ఞానం అంతా నిండి ఉన్నది. ఇందులోనే బంగారం తయారుచేసే విధానం కూడా ఉన్నది.

గాయత్రి మంత్రాన్ని ఉపాసించటం సర్వశ్రేష్ఠం. ఇందులో బుద్ధిని సన్మార్గంలో నడపమన్న ప్రార్ధన ఉంది. మనిషికి సద్బుద్ధి వస్తు భౌతికత ఆధ్యాత్మిక లాభాలు కలుగుతాయి. ఉపాసన అంటే దగ్గర కూర్చోవటం అని అర్ధం. అంటే భగవంతుని దగ్గర కూర్చోవటం అని అర్ధం. ఆవుదూడ ఆవు దగ్గరకు వెళ్ళకుండా పాలు త్రాగగలుగుతుందా? తల్లి వొడిలో కూర్చోకుంటే బిడ్డపాలు త్రాగగలుగుతుందా? అదే విధంగా భగవంతునికి సమీపంగా లేకుంటే ఆత్మ యొక్క ఆకలి ఏ విధంగా తీరుతుందీ? ఇదే మనుషులను తృప్తిపరచే ఉపాసనా పద్ధతి. మనిషి శరీరంలో ఏవిధంగా ప్రాణానికి ప్రాముఖ్యత ఉందో అదే విధంగా ఆత్మలో ఈశ్వరునికి ప్రాముఖ్యం ఉంది.

సాధకుడు భగవంతుని దగ్గరకు వెళ్ళినపుడు మాత్రమే తన వేదనలను భక్తిభావంతో విన్నవించుకోగలుగుతాడు. ఆ సమయంలో భగవంతుడు భక్తుని కోరికలను తీర్చగలుగుతాడు. అతని తృష్ణను వాసనలను, అహంకారమును అంతం చేస్తాడు. సాధకునికి శాశ్వత సంతోషం, మనోవికారములను శమింపచేయటం, బాధలను నివారించటం సుఖవంతం అయిన గృహస్థ జీవనం, గౌరవం మొదలైన లాభాలను పొందగలుగుతాడు. వీనితోపాటు దైవ అనుగ్రహం సేవాభావనలు మొదలగు ఆధ్యాత్మిక లాభాలను కూడా పొందుతాడు. దీని వలన అతడు నరుని రూపం నుండి నారాయణుని రూపంలోనికి మారతాడు.

నా దగ్గరకు ఏదో సమస్యలతో నిత్యం ఎవరో ఒకరు వస్తూ ఉంటారు. వారికి నేను గాయత్రీ ఉపాసన ద్వారా ఉపశమనం కలిగిస్తాను. ఒకసారి మ.ప్ర.కు చెందిన ప్రధానోపాధ్యాయిని వచ్చారు. ఆమెకు నిద్ర పట్టటం లేదని ఏడుస్తూ చెప్పారు. నేను ఆమెను సరిచేశాను. అప్పుడు అమెకు నిద్ర పట్టింది. ఒక పర్యాయం నాదగ్గరకు ఒక సేఠ్‌జీ వచ్చారు. అతనికి





ఇన్‌కంటేక్స్‌కు సంబంధించిన గొడవలు ఉన్నాయి. అతను ఇన్‌కంటాక్స్‌కు 10 లక్షలు ఇవ్వాలి. అతను బాధపడుతూ ఉన్నాడు. నా మాటలు విని అతను ఉపశమనం పొందాడు. నేను అతనికి 10 లక్షలు పోయినా మీ కింకా 22 లక్షలు ఉంటాయి కాదా, మీరు ఎందుకు బాధపడుతున్నారు అని చెప్పాను. మేము అతనికి గాయత్రి మంత్రం గురించి చెప్పి అతని బుద్ధిలో మార్పుని తీసుకొని వచ్చాం.

నాయనా! ఈ మంత్రం శక్తి మహోన్నతమైనది. మొదట సాధువుల వద్ద, మహాత్ముల వద్ద గాయత్రి మంత్రం యొక్క శక్తి ఉండేది. దీని వలన వీరు ప్రతిచోటా విజయం పొందేవారు. ఒకసారి సికందర్ హిమాలయాలకు వెళ్ళాడు. అక్కడ ఒక మహాత్ముని ఏదైనా కోరుకోమని చెప్పాడు. అప్పుడు ఆ మహాత్ముడు తమరు శక్తిశాలురు అయినట్లయితే వేడిమిని ఇవ్వమని కోరాడు. సికందర్ నిశ్శబ్దంగా నిలబడ్డాడు. అప్పుడు అతను మీలో ఆశక్తి లేకుంటే దూరంగా వెళ్ళిపోండి తూర్పు నుండి నేను వేడిమి తీసుకుంటున్నాను అన్నాడు. ఆ సాహసం గాయత్రీ మంత్రం వల్లనే వస్తుంది. దీనివల్లనే అతడు విశ్వవిజేత సికందర్‌ను కూడా ఓడించాడు.

గాయత్రీ మహామంత్రం మహత్వ పూర్వకమైనది. అది వారి హృదయంలోనికి ప్రవేశించగానే వారి అంతఃకవాటాలను తెరుచుకొని కాయకల్పం చేస్తుంది. ఇది 'ఆమ్రపాలి' అనే వ్యక్తిలోనికి ప్రవేశించింది. ఆమెను బుద్ధునికి శిష్యునిగా తయారు చేసింది. ఆమె తన శరీరమును, మనస్సును, ధనమును బుద్ధుని పాదాల వద్ద సమర్పించింది. ఒకసారి ఆమె బుద్ధుని వద్దకు వెళ్ళి 'మహాత్మా' నేను అశుద్ధురాలను, మీ శరణు కోరి వచ్చాను. మీరు నన్ను ఉద్ధరించగలరా? అని అడిగింది. బుద్ధ భగవానుడు ఆమెకు ఈ మంత్రం చెప్పి జపించుమని చెప్పాడు. ఒక వేశ్య తనను తాను మార్చుకోవాలి అని సంకల్పించింది. బుద్ధునికి ప్రముఖ శిష్యురాలయి "బుద్ధం శరణం గచ్ఛామి. సంఘం శరణం గచ్ఛామి' 'ధర్మం శరణం గచ్ఛామి" అంటూ కొన్ని కోట్ల మందికి బుద్ధుని సందేశం వినిపించింది. నాయనలారా! ఇదే గాయత్రీమంత్రం యొక్క శక్తి. దీని ద్వారా ఆలోచనలలో మార్పు వస్తుంది. దీని వలన సంతోషం కలుగుతుంది.

నిజానికి గాయత్రీ మంత్రం భగవంతునికి ఒక శ్రేష్ఠమైన ప్రార్ధన. దీని ద్వారా మనం హే! తేజోవంతుడైన పరమాత్మా! మేము నీ ప్రకాశాన్ని మా యందు ధరించాం మీరు మా బుద్ధిని సన్మార్గంలో పెట్టండి అని ప్రార్ధిస్తున్నాం.

బ్రహ్మ ద్వారా ప్రసాదింపబడిన ఈ గాయత్రీ మహామంత్రంను విజ్ఞులు ఉపయోగించటం ద్వారా తమ జీవితంలో సంతోషాన్ని ప్రేమను, నైతికతను సహయోగమును పొందారు.

ఇప్పుడు కూడా బలహీనులు ఈ మంత్రముపాసించి అభివృద్ధి దిశగా పయనిస్తున్నారు. గాయత్రీ మంత్రం వలన లాభం పొందటానికి కొంత సమయం పడుతుందన్న మాట నిజమే. ఈ మంత్రం ద్వారా అరచేతిలో వైకుంఠాన్ని మొలిపించలేం. మనిషిలో ఉన్న కల్మషం తొలగి పవిత్రత నిండిన తరువాత మంత్రం వలన లాభం ఉంటుంది.

గాయత్రీ సాధన యొక్క చమత్కారం వర్ణింపలేనిది. ఒకసారి అక్బర్ తన మంత్రి అయిన మాన్‌సింగ్‌ను పిలిచి ప్రయాగలో ఉన్న మన కోట 18 సార్లు కూలిపోయింది. అది సురక్షితంగా ఉండటానికి ఏదైనా ఉపాయం చెప్పుమని అడిగాడు. అక్బర్ ఆదేశం మేరకు మాన్‌సింగ్ గంగా తీరంపై తిరగసాగాడు. అక్కడ ఒక మహాత్ముడు తపస్సు చేయటం చూచి మాన్‌సింగ్ అతని వద్దకు వెళ్ళాడు. ఆ సమయంలో అతడు ధ్యానావస్థలో ఉన్నాడు. ఒక కొండచిలువ వచ్చి అతనిని మింగ్రివేయటానికి ప్రయత్నించింది. కానీ మ్రింగలేక పోయింది. కొంతసేపటికి అతని ధ్యానం అయిపోయింది. అతను తన తపోబలం వలన కొండచిలువ నుండి తనను తాను తప్పించుకోగలిగాడు. ఇదంతా చూసిన మాన్‌సింగ్ అతని పేరు దేవమురారి అని తెలుసుకోగలిగాడు. అతను మాన్‌సింగ్‌ను కుశల ప్రశ్నలు అడిగాడు. మాన్‌సింగ్ నేను అక్బరు మంత్రిని, మాన్‌సింగ్‌ను. ఒక క్లిష్ట సమస్య పరిష్కారానికై మీ దగ్గరకు వచ్చాను అని అన్నాడు. ఆ ముని "నిస్సంకోచంగా మీరు మీ సమస్యను చెప్పవచ్చు. పరిష్కార మార్గం సూచించటానికి నేను ప్రయత్నిస్తాను" అన్నాడు. మాన్‌సింగ్ "మహాత్మా! ప్రయాగలో కోటను మహారాజు గారు 18 సార్లు నిర్మించారు. కానీ ఏ దేవత శాపం వల్లనో ఏమో ఆ కోట అన్ని సార్లూ కూలిపోయింది" అన్నాడు. మహాత్ముడు కొంతసేపు మౌనంగా ధ్యానావస్థలో ఉండి తరువాత మాన్‌సింగ్ చేతిలో ఏదో పెట్టాడు. "మీరు దీనిని పునాదులపై వేయండి. తరువాత నిర్మాణం సాగించండి. అప్పుడు కోటకు ఏమీ కాదు" అని చెప్పాడు. మాన్‌సింగ్ చేతిలో పెట్టిన వస్తువు తులసిగుత్తి. దేవమురారి బాబా గాయత్రీ ఉపాసకులు. అతని గొప్పతనం లోకవిదితం. అందరూ అతని దగ్గరకు వచ్చేవారు. అతను తులసిగుత్తిని అందరకు ఇచ్చేవారు.

మంత్ర ప్రభావం చాలా గొప్పది. ఇందులో గాయత్రీ మంత్రం మరీ విలక్షణమైనది. ఈ మహాశక్తి వలన లాభం పొందిన వారు ధన్యులౌతారు. ఈ మంత్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సజ్జనత, వ్యక్తిత్వ వికాసం. ఈ సాధన వలన ప్రజలు ఋషులు తపస్వులు అవుతారు. వారి జీవితం కాయకల్పం చెందుతుంది. ఇందుకే నేను మిమ్మల్ని మధురలో ఉన్న సిద్ధపీఠానికి రమ్మని ఆహ్వానిస్తున్నాను. ఇక్కడ అఖండ జ్యోతి, 400 పుణ్యక్షేత్రాలు స్థాపించబడినవి. ఇక్కడ మేము గాయత్రీ అనుష్ఠానం చేయిస్తాం. ఎందుకంటే దీని వలన

**తపము ఆత్మోత్కర్ష యొక్క రెండవ మెట్టు.**



మీ పూర్వ జన్మలోని కుసంస్కారం తగ్గి, ఈ జన్మలో మీ గొప్పతనం అభివృద్ధి చెందుతుంది. మీలో ఉన్న కల్మషం తగ్గించి నూతన సంస్కారాన్ని పెంపొందిస్తాం. మిమ్ములను ఇక్కడకు పిలిచి యజ్ఞోపవీతం ధరింపచేస్తాం. ఇది గాయత్రికి ప్రతి రూపం వంటిది. గాయత్రీ మంత్రానికి ప్రతీక. రాయితో తయారు చేస్తే మనం ధరించలేము. ఈ సూత్రంలో శాస్త్రము కూడా ఉన్నది. ఈ సూత్రం ఆధ్యాత్మిక మాల రూపంలో ఎల్లప్పుడూ గుండెలపై ఉంటుంది. ఇది మనకు మార్గదర్శకత్వం వహిస్తుంది.

మీరు కూడా ఎల్లప్పుడూ గాయత్రీజపం చేయండి. మీరున్న ప్రదేశాల్లో పట్టణాల్లో ప్రజలను కూడా ప్రేరేపించండి. ఈ మంత్రం వలన మన భౌతిక ఆధ్యాత్మిక సమస్యలు పరిష్కరింపబడతాయి. ఎంత పెద్ద సమస్యలు అయినా పరిష్కరింపబడుతాయి. ఈ మంత్రం వలన కలిగే లాభాలు పురాణాల్లో అనేక కథలుగా మన ఋషులు వర్ణించారు.

ఒకానొక సమయంలో అనావృష్టి వలన కరువు ఏర్పడింది. సరోవరాలన్నీ ఎండి పోయాయి. పశుపక్ష్యాదులు మరణించసాగాయి. ప్రజలు ఆకలితో అలమటించసాగారు. ఆకలితో అనేక మంది మరణించారు. ప్రజలంతా గౌతమ ఋషి వద్దకు వెళ్ళారు, "రక్షించ మంటూ". అతను గాయత్రీ ఉపాసకుడు. ప్రజలంతా ఆయన ఆశ్రమానికి వెళ్ళి ఆయన కాళ్ళపై పడి తమ సమస్యలను వినిపించారు. గౌతమ ఋషి వారికి ఒక అక్షయ పాత్రను ఇచ్చి ఇది గాయత్రీమాత వలన సంప్రాప్తించింది. దీనిని తీసుకొని వెళ్ళండి, మీకు సమాధానం లభిస్తుంది అని అన్నారు.

కానీ చాలా మంది "మనం గాయత్రీ తపోభూమికి వచ్చాం, ఆచార్యుల వద్దకు వచ్చాం. అనుష్ఠానం చేశాం, జపం, తపస్సు, యాగం చేశాం. మేం ఏది కోరుకుంటే మాకు అది లభిస్తుంది" అని అనుకుంటారు కానీ ఈ ఆలోచన సరి అయినది కాదు. మీరు మీ పవిత్రతను పెంపొందించుకొనవలసిన అవసరం ఉంది, లేకుంటే ఆధ్యాత్మిక ప్రపంచంలో వికాసం సంభవించదు. ప్రముఖ ఋషులందరూ గాయత్రీ సాధన ద్వారా ఆత్మశోధన చేసుకున్నారు. యోగం, తపస్సు చేసి వారు తమను తాము తరింపచేసుకున్నారు. విత్తనం బావుండకపోతే చెట్టుకు ఆకారం రాదు. మీలో ఉన్న కల్మషాన్ని తొలగించుకోకుంటే నేను మీ కేమీ ఇవ్వలేను. ఆత్మశోధన కొరకే నేను మిమ్మల్ని గాయత్రీ తపోభూమికి పిలుస్తున్నాను.

చవిటి నేలపై ఏ విత్తనమూ మొలకెత్తదు. ఏ పంటా పండదు. ఇదే విధంగా భావనా రహితమైన ఉపాసన చేయటం వ్యర్థం. దీని వలన ఎటువంటి లాభమూ ఉండదు. మనిషిలో రాగం, ద్వేషం, అహంకారం కోపం మొదలైనవి నిండి ఉంటాయి. అవి పోగొట్టుకుంటే కాని గాయత్రీ మంత్రం వలన లాభం పొందలేరు. దీనిని వెలికితీసేది గురువే. గురువు

**తపము ద్వారా మనుష్యుడు స్వార్థము, సంకీర్ణతల నుండి వైదొలగుతాడు.**

అంటే ప్రకాశం. వెలుగును ఏర్పరిస్తే అంధకారం వెడలగొట్టబడుతుంది. విరజానందుడు దయానందుని యొక్క, రామకృష్ణ పరమహంస వివేకానందుని యొక్క, సమర్థరామదాసు ఛత్రపతి యొక్క మా గురువు గారు మా యొక్క అంధకారాన్ని దూరం చేశారు. గాయత్రీ మంత్రం వలన మేము పొందిన లాభం మీ కందరికీ తెలుసు.

మేము కూడా సమర్థులమే. మేము మీ అంధకారాన్ని తొలగించాలని వెలుగును మీలో నింపాలని అనుకుంటున్నాము. మీరు ఇక్కడకు వచ్చి కొంత తీసుకునే వెళ్ళవచ్చు. మీరు ఇక్కడ నుండి వెళ్ళి భగవంతుని కొరకు కొంత వరకు జీవించటం నేర్చుకోండి. కేవలం మీ పొట్ట కొరకే జీవించక జీవితాన్ని అభివృద్ధిలోనికి తీసుకొని వెళ్ళండి. దీని వలన మేం ఎంతో సంతోషిస్తాం. భగవంతుడు కూడా సంతోషిస్తాడు. మీ వ్యక్తిగత సమస్యపట్ల మేం పూర్తిగా శ్రద్ధవహిస్తాం. మేం వానిని దూరం చేస్తాం. మీరు నిశ్చితంగా ఉండండి.

ఈ రోజుకి ఇంతటితో సమాప్తం, ఓం శాంతి.

## పిల్లలకు జీవించడం నేర్పండి

గరుడపక్షి మేతకు పోతూ తన పిల్లల్ని వీపుపై కూర్చుండబెట్టుకుని తీసికొనిపోయేది. సాయంత్రానికి గూటికి తీసుకొని వచ్చేది. చాల రోజులు గడిచాయి. పిల్లలు స్వయంగా ఎగరలేకపోతున్నాయి. తల్లిపక్షి ఆలోచించింది. తన తప్పు తెలిసికొంది. పిల్లలను సోమరులుగా తయారు చేయగూడదు అనుకుంది. గూటికి తిరిగివస్తూ వస్తూ పిల్లల్ని వీపు పైనుండి క్రిందికి వదిలేసింది. క్రిందికి జారుతుండగానే పిల్లలకు ప్రాణభయంతో క్రొత్త స్ఫూర్తి కలిగించింది. రక్షించుకోవడానికి రెక్కల రెపరెపలాడించాయి. ఎగరడం వచ్చేసింది. ఎగురుకుంటూ గూటికి చేరుకున్నాయి. “అమ్మా! ఈ రోజు రెక్కలు రెపరెపలాడించకపోయినట్లైతే మేము చనిపోయేవాళ్ళం” అన్నారు దిగులుగా. తల్లి వాటిని ప్రేమతో దగ్గరకు తీసుకొంది. “బిడ్డలారా! మీకు జీవించడం నేర్పాలనే  అలా చేశాను. కష్టపడినా పరవాలేదు. బ్రతకడం నేర్చుకోవాలి. ఇది సృష్టి నియమం” అని చెపుతూ తన ముక్కుతో మరి మరి ముద్దాడింది.

*– ప్రజ్ఞా పురాణం – శిశు నిర్మాణం*

**తపస్వి యొక్క తేజస్సు ప్రపంచమంతా వ్యాప్తమౌతుంది.**

## నవరాత్రుల అనుష్ఠానం

(1971 ఏప్రిల్ 11వ తేదీన వసంత నవరాత్రుల సందర్భంగా పరమపూజ్య గురుదేవుల ప్రవచనం)

మిత్రులారా!

నవరాత్రులు పూర్తి కాబోతున్నాయి. కొంచెం ఆలోచించటం ప్రారంభించండి. ఈ తొమ్మిది రోజుల్లో ఎవరికోసం, మనమేమి చేశాము? ఈ రెండు ప్రశ్నలకూ జవాబును అన్వేషిస్తే మనకు లభించిందేమిటో తెలుస్తుంది. మీ రోజువారీ కార్యక్రమాలు ప్రతిదినం రాత్రి ప్రొద్దుపోయే వరకూ మేలుకొనటం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవటం. కాని మీ దినచర్యలో యిక్కడ చాలా మార్పు తీసుకురాబడింది. తెల్లవారుజామున మూడున్నర గంటలకే మీరంతా నిద్ర లేస్తున్నారు. లేచి తీరవలసిందే. స్నానం చేయుట యిష్టం లేకపోయినా చేసి తీరవలసిందే, అట్లే మీ పూర్వపు దినచర్యనంతటినీ అమూలాగ్రంగా మార్చివేశామన్నమాట.

మీరు ఎటువంటి ఆహారం తీసుకుంటున్నారో మాకు తెలియదుగదా! పులిహోర తినవచ్చు, అప్పడాలు తినవచ్చు, చట్నీలు తినవచ్చు. కాని యిక్కడ అదంతా బంద్. జిహ్వామీద నియంత్రణ తీసుకురాబడింది. యిక్కడ కాళ్ళు చేతులు కట్టివేసుకుని 27 మాలల గాయత్రీ మంత్రజపం చేసి తీరవలసిందే. సంకల్పం తీసుకున్న తర్వాత పూర్తి చెయ్యకపోతే గాయత్రీ మాతకు కోపం వస్తుంది, మీకు పాపం వస్తుంది. మీరు నరకానికి పోవాలి, అనుష్ఠానం అసంపూర్తిగా మిగిలిపోతుంది. ఈ విధంగా భయపెట్టి మీలో డిసిప్లిన్ పెంచబడింది. మీకు మంచి అలవాట్లు యిప్పుడు నేర్పించబడ్డాయి.

తొమ్మిది రోజులు సరిపోవా? అంటే సరిపోవు. దీనిని జీవితమంతా అభ్యసించాలి. ఈ శిబిరంలో పాల్గొన్న మీరు ఏమి నేర్చుకున్నా, నేర్చుకోకపోయినా ఒక్క విషయాన్ని మాత్రం గుర్తు పెట్టుకోండి. అది ఆధ్యాత్మిక పరిభాష. ఆధ్యాత్మమంటే “ది సైన్స్ ఆఫ్ ది సోల్” మిమ్మల్ని మీరు సరిదిద్దుకునే విద్య. మిమ్మల్ని మీరు సంబాళించుకునే విద్య. మిమ్మల్ని మీరు సమున్నతులను చేసుకునే విద్య. మీరు అర్థం చేసుకున్నదేమంటే, ఆధ్యాత్మికత అంటే దేవతలను బుట్టలో వేసుకోవటం, దేవతల జేబులు కొట్టడం, అంతే. కాని మీ ఆలోచన

**తపముద్వారా మనుష్యుని సోమరితనము, భయము, రోగము, చింత, దుర్విచారములు తొలగిపోతాయి.**

అంతా శుద్ధ తప్పు అని నేను నిరూపిస్తాను. ఎప్పటివరకు మీరు మూర్ఖత్వంతో, పనికిమాలిన పరిజ్ఞానంతో పిచ్చి తిరుగుడు తిరుగుతూ ఉంటారో అప్పటివరకూ మీ కర్మ, గతి అంతే. మీరు దేవతలను ఏ విధంగా భావిస్తున్నారు? పావురాళ్ళవలె, రెండు గింజలు విదిలించగానే పరిగెత్తుకు వస్తారనుకుంటున్నారా? వలపన్ని దాక్కుంటే వారు వచ్చి వలలో చిక్కుకుపోతారా? గింజలు వేసి, బియ్యంవేసి, నైవేద్యం పెట్టి, ధూపదీపాలు దేవతలకు ఎరచూపి, వలలో వేసుకుందామని చూస్తున్నారా! దానికి భజన అనే పేరు పెడతారా? దాని తపశ్చర్య. సాధన అని పిలుస్తారా! యోగాభ్యాస సిద్ధాంతమంటే యిదేనా? నేను మిమ్మల్ని అడుగుతున్నాను. సమాధానం చెప్పండి.

మీరు దేవతలంటే ఏమనుకుంటున్నారు? మీరు చీమలవంటివని భావిస్తున్నారు. గోధుమపిండి ఉండలు చేసి విసిరి వాటిని ఆకర్షించాలి. ధన్యులు మీరు. మీ వంటి దయార్ద్ర హృదయులు వేరెవరు? చేపను పట్టుకొని, సోదరీ నీకు స్వాగతం, నీకు కూర్చోటానికి సింహాసనం ఏర్పాటు చేస్తాం, హారతులిస్తాం, నీకు ఊరేగింపులు చేస్తాం అని చెప్పండి. ఈ విధంగా కబుర్లు చెప్తూ జీవితమంతా వంచనతో నింపుకుంటున్నారు. దేవతలంటే ఎవరు? చేపలు. దేవతలంటే పావురాలు. మీరెవరు? వేటగాళ్ళు. జాలరులు చేపలను పట్టి "మేము భజన చేస్తున్నాం, మేము భక్తులం అన్నట్లే, మేము ఆస్తికులం అంటున్నారా? నోరు ముయ్యండి! ఇటువంటి పిచ్చికూతలు మానండి! అది భజన అని మీరనుకుంటే, కాదని నేనంటున్నాను. మీ ఆలోచనలను సజావుగా సాగనివ్వండి. స్వభావాన్ని మార్చండి. అప్పుడే నేను వినిపిస్తాను.

మిత్రులారా! మీరు యిక్కడకు వచ్చినందుకు ఒక సిద్ధాంతాన్ని నోట్ చేసుకొని వెళ్ళండి. ఆధ్యాత్మం అంటే అర్థం తనను తాను సరిద్దుకోవటం సైన్స్ ఆఫ్ ది సోల్. అది ఆత్మను నిదురలేపే విజ్ఞానం. చమత్కారం, మాజిక్ సిద్ధులు యివేవి కాదు. తేలిక మాటలలో చెప్పాలంటే మిమ్ములను మీరు ఎందుకు సరిదిద్దుకోగలరు, అనే ప్రశిక్షణ యిచ్చే విద్య అది. ఎప్పుడైతే మిమ్ములను మీరు సరిద్దుకుంటారో, అప్పుడు మిమ్ములను అన్ని సమస్యలూ వాటంతట అవే వదలిపోతాయి. అన్నీ వదలిపోతాయి గాని ఒక సమస్య మిగిలిపోతుంది. మీ ఆరోగ్యం సరిగా ఉండదు గదా! ఆధ్మాత్మం యొక్క మర్మం తెలుసుకోండి, పదండి మీ ఆరోగ్యం చక్కబడుతుందో లేదో చూడండి. రోగాలను ఒకసారి నేను ప్రశ్నించాను. సోదరీ! నీవు పదే పదే తిరుగుతున్నావు? ఎవరిమీద దాడి చేద్దామని? ఎవరికి ఆరోగ్యం చెడగొడదామని? రోగం సమాధానమిచ్చింది "నన్ను ఎవరు ఆహ్వానిస్తే వారి వద్దకు పోతానని" మనుష్యులు తమ అసంయమంతో, మమ్ములను పదే పదే ఎలుగెత్తి పిలుస్తారు, చూశారా?

**తపస్వి తనకొరకు సమయము, ధనము పరిమితంగా వుంచుకొంటాడు.**



విన్నారా? రోగాలు ఎప్పుడూ పావురాల వద్దకు పోవు! కోతుల దగ్గరకు పోవు. మీ దగ్గరికి మాత్రం వస్తాయి. ఎందువల్ల? మీరు ఆహ్వానిస్తున్నారు గాబట్టి మీరు దైవీ ప్రకోపాలను ఆహ్వానిస్తే అవే వస్తాయి. సౌభాగ్యాన్ని పిలిస్తే అదే వస్తుంది. మేము రోగాలను పిలవం, దైవీ ప్రకోపాలను పిలవం, దౌర్భాగ్యాలను పిలవం, అంటే అవేవీ మీ జోలికి రావు. కాని, మీరు చేసే పనినిబట్టి, మీ ఆచరణనుబట్టి రోగాలు మీ వద్ద బైఠాయిస్తాయి. మీరు మీ నాలుకపై యింద్రియాల మీద నియంత్రణ సాధించండి. టైంటేబిల్ సరిదిద్దుకోండి. అప్పుడు చూడండి ఏం జరుగుతుందో? రోగాలు మీ దగ్గరికి కూడా రావు.

గాంధీజీ వయస్సు అప్పుడు ముప్పై యేళ్ళు. ఆంత్రములు (ప్రేవులు) ఎండిపోయినాయి. ప్రతిరోజూ ఎనీమా చేయవలసి వచ్చేది. అప్పుడాయన దక్షిణాఫ్రికాలో ఉన్నాడు. ఈ విధంగా ఉంటే నేను మరో ఐదు సం॥లు బ్రతుకుతానా అని అనుకొనేవారట. అలా జరగలేదు. నెమ్మదిగా అభ్యాసంతో ఆయన జీర్ణకోశం చక్కబడినది. ఎనీమాతో పని తీరింది. 70ఏళ్ళ వయస్సులో ఆయన చనిపోయే ముందు నేను 120 ఏళ్ళు బ్రతుకుతానని చెప్పారు. జిహ్వా చాపల్యాన్ని తగ్గించుకుంటే అన్నీ చక్కబడతాయి. దానికి కారణం వాతావరణం కాదు. జీవాణువులు కాదు. స్వయంగా మన జిహ్వా మాత్రమే బాధ్యత వహించాలి.

అటువంటిదే ఇంకొక ఉదాహరణ, ప్రకృతి నియమాలను పాటిస్తే ఆరోగ్యం చక్కబడుతుందనటానికి నిదర్శనం. చాందీరాం మంచి యౌవనంలో ఉండగా క్షయ వ్యాధి పీడితుడైనాడు. దగ్గుతో, కళ్ళెతోపాటు చారెడు రక్తం పడుతూ ఉండేది. ఎంతమంది డాక్టర్ల వద్దకు వెళ్ళినా అతడు జీవించడని చెప్పారు. ఒకరోజున ఒక సజ్జనుడు అతన్ని కలుసుకున్నాడు. నీవు జీవించాలనుకుంటే నేను చెప్పినట్లు చేయమన్నాడు. ఆయన చెప్పినది, నీవు నీపైన నీ నాలుకపైన నియంత్రణ కలిగి ఉండటం నేర్చుకోమని, ఆహార, విహారాలలో సంయమం పాటించమని, శరీరంతో శ్రమించు. నీ చుట్టూ నాలుగు వైపులా ప్రాణశక్తి అనే సముద్రం వ్యాపించి ఉన్నది. అందులో నుండి నీకు చేతనైనంత ప్రాణశక్తిని నీలోనికి ఆకర్షించుకో. అప్పుడేం జరుగుతుందో చూడు. ఏం జరిగింది! క్షయవ్యాధి పీడితుడైన చాందీరాం పహిల్వాన్ చాందీరాం అయినాడు.

మీలో ప్రతి ఒక్కరూ పహిల్వాన్ కావచ్చు. మీ బలహీనతలను సరిచేసుకోవచ్చు. మీ ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోవచ్చు. పరిస్థితులను మీకు అనుకూలంగా మార్చుకోవచ్చు. అశాంతిపూరితమైన ఈ ప్రపంచంలో కూడా ప్రశాంతంగా జీవించవచ్చు. దానికి చేయవలసిందేమిటి! ఇతరులలో తప్పులు మీకు చక్కగా కనిపిస్తాయి. మీలో లోటుపాట్లు, క్రమశిక్షణా రాహిత్యం మీకు కనిపించదు. మీపై మీరు నియంత్రణ సాధించటానికి ప్రయత్నం

**తపస్వి వున్నదంతా లోకకళ్యాణానికే వినియోగిస్తాడు.**

చేయరు. అందుకే నేను మీరెవరూ ఆధ్యాత్మవాదులు కారంటాను. మీరు అలవాట్లకు బానిసలైన బలహీనులని నిందిస్తాను.

ఈ నవరాత్రి అనుష్ఠానంలో మీకు నేర్పబడ్డ మూలభూత సిద్ధాంతాలను ఒక్కసారి సమీక్ష చేద్దాం. ఇక్కడ మిమ్ములను నేను దబాయించి, జడిపించి మరీ క్రమశిక్షణలో పెట్టాను. మీ ఆలోచనా ధోరణిలో మార్పు తెచ్చాను. విచ్చలవిడిగా, ఏదిపడితే అది తినే మీ ఆహారపు అలవాట్లను చక్కదిద్దాను. అన్నిటిలోనూ నియంత్రణ అలవడకపోతే మీ సమస్య ఒక్కటికూడా పరిష్కరింపబడదు. నేను సిద్ధపురుషుడననీ, వరాలివ్వగలవాడననీ, మీరేమి కష్టపడకుండానే, నేనే అన్నిటినీ చక్కదిద్దుతాననీ, మీ ఆలోచన. నిజమే. కాని తమకు తాము సహాయపడేవారికి మాత్రమే నేను సహాయం చేస్తాను. ఎవరికి వారు చక్కదిద్దుకుంటే నేను ముందంజ వేయిస్తాను. చమత్కారం అనేది తలనొప్పికి యాస్ప్రిన్ మాత్రవంటిది. మాత్ర వేసుకుంటే రోగం పూర్తిగా తగ్గదు. తగ్గినట్లు కనిపిస్తుంది. అలాగే మీ ఆహార విహారాలను చక్కదిద్దుకోనిదే మీకు స్వస్థత చిక్కదు. అవసరానికి తగిన సహాయం నేను యిస్తాను. కాని మీరు మీ ఆరోగ్యాన్ని లోపలనుండి చక్కదిద్దుకోవలసిందే. వరదానమూ, చమత్కారము మిమ్ములను పరాన్నభుక్కులుగా అసమర్థులుగా తయారు చేయటానికిగాదు. మీకు ఆసరా యివ్వటానికి మాత్రమే. మీ కాళ్ళమీద మీరు నిలబడేలా జేయగలగటానికి మాత్రమే.

నవరాత్రి అనుష్ఠానంలో ఈ ఆధ్యాత్మ మూలభూత సిద్ధాంతాన్నే మీకు నేర్పటానికి, మీ కాళ్ళపై మీరు నిలబడేలా చేయటానికి, శ్రమపడ్డాను. మీ ఆలోచనను, ప్రవర్తనను సరైన రీతిలో ఉంచుకోవటం నేర్చుకోవాలి. ఇప్పటివరకూ మీ జీవితం చాదస్తంగా గడిచిపోయింది. దాని నుండి మీరు ముక్తిని పొందాలి. మిమ్ములను మీరు క్రమశిక్షణలో ఉంచుకోవడం నేర్చుకోవాలి. అదే మీకు ఈ నవరాత్రి అనుష్ఠానంలో నేర్పింది. ఆహారం మితంగా తీసు కోవటం వల్ల నష్టం కలుగకపోగా గొప్ప లాభం కలుగుతుంది. అందువల్ల మీ అలవాట్లను మార్చి ఉపవాసం చేయటం నేర్పబడింది. అస్వాదువ్రతం నేర్పబడింది. ఆధ్యాత్మిక మార్గంలో పయనించటానికి యిది మొదటి అడుగు.

ఆహార సంయమం తరువాత మీరు ఆలోచనలపై సంయమనం పాటించాలి. బ్రహ్మ చర్యం పాటించాలి. మీరు ప్రతిదినం గాయత్రీ మాత పటం పెట్టుకుని హారతు లిచ్చేదెందుకు? ఆలోచించారా? పటం పెట్టుకోవడం ఎందుకో ఎప్పుడైనా ఆలోచించారా? ఆ చిత్రంలో మాత వయస్సు ఎంత ఉన్నట్లు కనిపిస్తుంది. ఇరవై సంవత్సరాలున్నట్లు కనిపిస్తుంది, 80 సంవత్సరాల వయస్సు కాదు. షోడశవర్ష ప్రాయంతో కనిపిస్తుంది. అసలు గాయత్రి వయస్సెంతో ఊహించగలరా? మీ గురువుగారి వయస్సు 80లో పడింది. ఆయన ఆరాధ్య





దేవత? సృష్టికి పూర్వం నుండి గాయత్రి ఉన్నది. కాని 16 సంవత్సరాల యువతిలాగానే కనిపిస్తుంది. కాని మీకు ఆ చిత్రపటంలో గాయత్రి, మాతవలె కనిపించాలి; యువతివలె కాదు. అంటే అంతటి సంయమం మీలో పెరగాలి. ప్రతి స్త్రీలోనూ మీకు తల్లి, చెల్లెలు కుమార్తె మాత్రమే కనిపించాలి, కాని వాస్తవాన్ని గమనించండి. స్త్రీలందరినీ మీరు కాముక దృష్టితో చూస్తున్నారు. ఆ దృష్టి మారితీరాలి, అంటే బ్రహ్మచర్యాన్ని శారీరకంగా మాత్రమే గాక మానసికంగా గూడా అభ్యసించాలి. అది మీకు నేర్పబడింది.

మీరు చెప్పవచ్చు, గురూజీ నేను బ్రహ్మచారినేనని. నేను ఒకసారి జైలుకు వెళ్ళాను. అప్పుడు నా భార్య యుక్త వయస్సులో ఉన్నది. నేను రెండున్నర సంవత్సరాలు దూరంగా ఉన్నాను. అంతమాత్రంతోనే నాకు బ్రహ్మవర్చస్సు వచ్చేసినట్లేనా? నాకు ఆశీర్వాదాన్ని, వరదానాన్ని యిచ్చే శక్తి వచ్చినట్లేనా? అవుననుకుంటే మీరు పిచ్చివాళ్ళు. రోగిష్టివాళ్ళు, నపుంసకులూ గూడా బ్రహ్మచారులేనా? కాదు కాదు. బ్రహ్మచర్యమంటే అది ఒక ఆలోచనా సరళి. మీ ఆలోచనలకు ప్రతీక. మీ జీవితంలో ఒక భాగంగా మారాలి. ఏ సంస్కారమైతే జన్మ జన్మాంతరాలుగా మీ వెంటనంటి వస్తున్నదో, వాటిలో ఒక రూపం, మీ చెడుదృష్టి, చెడు తలంపులు 84 లక్షల యోనులలో సంచరించేటప్పుడు ఒక కుక్కగా జీవించి ఉండవచ్చు. ఎదుగుతూ, ఎదుగుతూ చేతన మనిషిగా మారింది. కుక్కగా ఉన్నప్పుడు, మీ ఎదుటనున్న తల్లికీ, చెల్లికీ బేధం తెలియదు. ఆ తల్లివల్లనే కుక్క పిల్లల్ని కనటం లేదా, ఆ జన్మలో భేదం తెలియదు. మనకెందుకు తెలుస్తున్నది? మానవులం కనుక. సమాజ మర్యాదల యొక్క ముసుగు మన మీద పడింది గనుక. ఆ ముసుగును తొలగించి చూస్తే మీ మనస్సేమీ మారలేదు; యిప్పటికీ గుండెమీద చెయ్యి వేసుకొని కాదని చెప్పగలరా!

మిత్రులారా! దురాలోచనలను దూరం చేసుకోండి. ప్రవర్తనలో మార్పు తెచ్చుకోండి. మీ వద్ద సాధన సామగ్రి ఉన్నది, డబ్బులున్నాయి. వెండి బంగారాలున్నాయి. వాటిని సదుపయోగం చేయటం నేర్చుకోండి. కూడబెట్టవలసిన అవసరం ఏమున్నది? నాకేమీ అర్థం కావటం లేదు. డబ్బు ఖర్చుచేయటం గూడా నేను ఆధ్యాత్మిక దృష్టితోనే చూస్తాను. మీరు ధనాన్ని అపవ్యయం చేస్తున్నారు, దుర్వినియోగం చేస్తున్నారు. విలాసాలకు ఖర్చు చేస్తున్నారు. ఆధ్యాత్మిక దృష్టిలో నేను దానిని నేరంగా పరిగణిస్తాను. పిల్ల పెళ్ళికి కట్నానికీ జవాహరీకి ఖర్చు చేసి నేను ఆధ్యాత్మవాదినంటే సరిపోతుందా?

మనిషి ఆధ్యాత్మిక అంకుశాన్ని తనపై తాను ఉపయోగించుకుంటే ఒక ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కాగలుతారు. మీకు నెలకు రు. 500 వస్తే, మొత్తం సంసారానికి ఖర్చు పెట్టుకుంటారు. అదే విద్యాసాగర్ అయితే తన సంసారం ఖర్చు రు. 50/–తో సరిపెట్టుకొని,

రు. 450/- సమాజానికి ఖర్చు చేస్తాడు. దుఃఖితులను, దరిద్రులను ఆదుకుంటాడు. ఆయన వేలాదిమంది బీద విద్యార్థులను చదివించాడు. ఫీజు కట్టలేని వాళ్ళ ఫీజులు కట్టాడు. లాంతరులో కిరసనాయిలు లేకపోతే కొనిపెట్టాడు. దానినే నిజమైన ఆధ్యాత్మికతగా మనం తెలుసుకోవాలి. ఈనాడు ఆధ్యాత్మికత అంటే అర్థం లేకుండా పోయింది. కుహనా ఆధ్యాత్మిక వాదం పెచ్చు పెరిగిపోతున్నది. చమత్కారాలు చూపించి డబ్బు గుంజటం ఆధ్యాత్మికతగా పరిగణింపబడుతున్నది. లాటరీ కట్టటం, జేబులు కొట్టడంకన్న అది గొప్ప విషయం కాదు. అందుకు విరుద్ధంగా మీ మానసిక కాయకల్పం; ఆధ్యాత్మిక భావకల్పం జరిగిందంటే ఈ నవరాత్రి సాధన సఫలమైనట్లే.

ఈ మధ్యలో మీరు చేసిన జపసంఖ్యలో పదిశాతం అగ్నిహోత్రంలో ఆహుతులు వేయమన్నారు. అగ్నిహోత్రం అంటే ఒక కర్మకాండగా మాత్రమే మీరు భావిస్తున్నారు. అగ్నిహోత్రమంటే యజ్ఞ విజ్ఞానమే, అది ఒక పరంపర మాత్రమే గాక, దానికి వైజ్ఞానిక పృష్ఠభూమి ఉన్నది. యజ్ఞమంటే ఆత్మార్పణ, సేవ, భూదానయజ్ఞం, నేత్రదాన యజ్ఞం. యజ్ఞాలు వేయి విధాలు. వాటన్నిటికి అర్థం ఒకటే. లోకహితం కొరకు ఆహుతినీయటం, యజ్ఞం చెయ్యండి, పూర్ణాహూతి వేయండి. కాని లోకకళ్యాణాన్ని మరువవద్దు. సంస్కృతి యొక్క రక్షణ కొరకు, దేశము యొక్క మానవత్వము యొక్క ఆదర్శములు జీవించి ఉండేటందుకు, మీ శ్రమను ఆహుతినీయండి. మీ జ్ఞానాన్ని ఆహుతినీయండి. మీ పిల్లలకొరకు కూడబెట్టిన ప్రతి పైసాను, ఆహుతినీయండి. మీ విలాసాలను ఆహుతి చేయండి. అప్పుడు అది నిజమైన యజ్ఞం అవుతుంది. అపుడు మీరు నిజమైన ఆధ్యాత్మికవాదులు కాగలుగుతారు. అప్పుడు జరిగే చమత్కారం చూడండి. ఆనాడు నిజంగా భగవంతుణ్ణి చూస్తారు. అప్పుడు భగవంతుడే కుచేలునికి చేసినట్లు కాళ్ళు కడుగుతాడు, శబరి వద్ద వలె ఎంగిలి తింటాడు, బలి చక్రవర్తి వద్దవలె మూడడుగులు అడుక్కుంటాడు, గొల్లెతల వద్ద వలె వెన్న దొంగిలిస్తాడు.

భగవంతుడు పిలుస్తున్నాడు రండి. జేబులు ఖాళీ చేసుకోండి. వాటిని విత్తులుగా చల్లి పంట పండించుకోండి. నేను జీవితమంతా అదే చేశాను. మీకు గూడా నేర్పాలని వాంఛిస్తున్నాను. గాయత్రీ సాధనలో మీరు విన్న చమత్కారాలన్నీ మీకు లభించాలని ఆశీర్వదిస్తున్నాను.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః



# గురుపూర్ణిమ సందేశం

శ్రద్ధః ఆస్తికతకు ప్రాణం

27 జూలై, 1970 గురుపూర్ణిమ శాంతికుంజ్ పరిసరాలలో ఇవ్వబడిన ప్రవచనం.

గాయత్రి మంత్రం మాతో పాటు

*ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం*

*భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్*

సోదర సోదరీమణులారా! గురువు శక్తి మహోన్నతమైనది. గురువు బ్రహ్మ, గురువు విష్ణువు, గురువు మహేశ్వరుడు గురువు సాక్షాత్తూ పరబ్రహ్మ. మా గురువుగారు చాలా సమర్థులు. గాయత్రీమాతలో ఉన్న సమర్థత, చమత్కారము మా గురువుగారిలో కూడా ఉన్నవి. కొంతమంది నన్ను అడిగారు మీ గురువుగారు దేవుడా? అని, అది వేరే విషయం. లేకుంటే సామాన్య వ్యక్తికి అంత శక్తి ఉండటం అసంభవం. అయితే గురువు ఏ విధంగా సహాయం చేయగలుగుతాడు?

మిత్రులారా! ఈ సందర్భాన్ని ఎంతోమంది విశ్లేషించారు. శ్రద్ధ యొక్క చమత్కారం చాలా గొప్పది. శ్రద్ధ యొక్క చమత్కారంలో మీరాకోసం ఒక రాయి గోపాలునిగా మారింది. రామకృష్ణ పరమహంస కోసం ఓ రాయి మహాకాళిగా మారింది. రామకృష్ణ పరమహంస యొక్క దేవి ఎంత పెద్దది అంటే అది భూమి నుండి ఆకాశం వరకు కనిపిస్తుంది. దేవి వివేకానందునికి భక్తిని, శక్తిని ఇచ్చింది. వివేకానందుకు ఆ దేవిపట్ల శ్రద్ధ చూపించాడు. అందువలన అతడు భక్తిని, శక్తిని పొందగలిగాడు. రాతిముక్కలు కేవలం ప్రతీకలు. కానీ రామకృష్ణ పరమహంస శ్రద్ధ వలన దేవిగా మారింది. కాళీమాతగా మారింది. మీరాకు కూడా అటువంటి శ్రద్ధే ఉన్నది. అందువలననే రాయి కృష్ణునిగా మారింది. ఏకలవ్యునికి కూడా అటువంటి శ్రద్ధయే ఉన్నది. అందువలనే మట్టిబొమ్మ గురువు అయింది. దానివలన అతడు ఇతర శిష్యులకంటే, అర్జునుని కంటే కూడా ఎక్కువ లాభాన్ని పొందాడు. మట్టి విగ్రహం నుండి అతను పొందిన విజ్ఞానానికి సాటిలేదు. అతని ధనుర్విద్య మహోన్నతమైనది.

అది అతని గొప్పతనం. ఆ బోయబాలుడు, అసలు ద్రోణాచార్యునితో ఈ మట్టి విగ్రహమే తన గురువు అని చెప్పాడు. "అతని ద్వారానే నేను విద్య నేర్చుకున్నాను. దయచేసి మీరు తమ శిరస్సును ఈ ద్రోణాచార్యుని వద్ద వంచండి" అన్నాడు.

నిజానికి శ్రద్ధతో మనిషి మట్టితో వినాయకుని తయారు చేయగలడు. రాతితో

కాళిమాతను తయారు చేయగలడు. రాతితో శంకరుని తయారు చేయగలడు. చాలామంది 'నన్ను తరచుగా అడుగుతూ ఉంటారు. "మీకు నిరంతరం సహాయం చేసే వ్యక్తిని హిమాలయాలకు చెందిన వ్యక్తిని మీరు శ్రద్ధతో మలచుకున్నారా?" అని. నేను ఎవరికీ ఈ విషయమై సమాధానం చెప్పలేదు. కానీ నా శ్రద్ధను ఎక్కువ చేసుకునే ప్రయత్నం నేను ఎల్లప్పుడు చేస్తూనే ఉంటాను. ఎందుకంటే దీని వల్లనే నేను అధిక లాభాన్ని పొందాను. మా జీవితకాలంలో శ్రద్ధ వలన ఏమి పొందామో మీరందరూ దానిని చూడగలరు. నేను మా శ్రద్ధను అపరిమితమైనదిగా చేసుకున్నాను. దానిని నిరంతరం అభివృద్ధి పరుచుకోవటం లోనే నేను ఆనందాన్ని పొందుతున్నాను. నేను శ్రద్ధనే భగవంతునిగా చూస్తాను.

ఒక పర్యాయం నేను కొంతమందితో కలిసి పార్వతి పరమేశ్వరులను దర్శించుకోవటం కొరకు కైలాసానికి వెళ్ళాను. హిమాలయాలకు వెళ్ళిన తరువాత వారంతా కైలాసాన్ని, మానస సరోవరాన్ని దర్శించారు. తరువాత వెనుదిరిగారు. వారితో "నేను మీతో పాటూ శంకరుని దర్శించుకోవటానికి వచ్చాను. శంకరుని, పార్వతిని దర్శించుకున్న తరువాతే తిరిగి వస్తాను" అని చెప్పేను. నేను ఒక నెల అంతా మంచు కూడిన ఆ ప్రదేశంలో తిరిగాను. నేను తిరిగిన ప్రదేశంలో ఎక్కడా ఒక మసీదుకాని, ఒక గుడికానీ లేదు. ఒక నెలపాటు ఒక కంబళితో మంచుతో కూడిన కొండల్లో గుహల్లో తిరిగాను. ఒకరోజు కళ్ళెదురుగా ఒక చీకటి వలయం లాంటిది కనిపించింది. శంకరుడే వచ్చాడేమో అని మనస్సులో అనిపించింది. నేనుఅనుకున్నాను. "నేను కాస్త ఆగుతాను. మీరు కూడా కొంచెం ముందుకు రండి. మీరు దర్శనం ఇవ్వకపోతే కనీసం మీ పుత్రుడు గణేశుని అయినా పంపించండి. లేనట్లయితే అతని వాహనం అయిన మూషికాన్ని అయినా పంపించండి. మీరు దర్శనం ఇవ్వకపోతే మీ ప్రతినిధిని పంపించి అయినా మమ్మల్ని సంతోషపరచండి."

మిత్రులారా! ఈ విధంగా ఒక నెల గడిచిపోయింది. కానీ ఎవరి దర్శనమూ కాలేదు. శంకరుని వాహనం దర్శనం అయినా శిరస్సు వంచి తిరిగి వెళ్ళిపోదాం అని అనుకున్నాను. కానీ అది కూడా జరగలేదు. నంది కూడా రాలేదు. నాకు బాగా దుఃఖం వచ్చింది. నా ఆరోగ్యం కూడా పాడయిపోయింది. నేను తిరిగి వెళ్ళిపోదాం అని అనుకున్నాను. తిరుగు ప్రయాణంలో నేను నాస్తికునిగా ఇంటికి తిరిగివచ్చాను. మా యింటిలో ప్రతీ సంవత్సరం రామాయణం పఠించబడుతుంది. ఆ సంవత్సరం కూడా చదువబడింది. నేను నాస్తికుడిని అయిపోకుండా రామాయణం నన్ను కాపాడింది. నేడు మీ ఎదుట నేను ఒక ఆస్తికునివలె ఉన్నాను. మరియు ఆస్తికత గురించి మీకు చెప్తున్నాను.

రామాయణం నన్ను నాస్తికత నుండి ఎలా రక్షించింది? రామాయణంలో ఒక శ్లోకం





ఉంది అదే రామాయణ సారాంశం.

భవానీ శంకరౌ వందే శ్రద్ధా విశ్వాసరూపిణౌ

యాభ్యాం వినా స పశ్యంతి సిద్ధాః స్వాన్తస్థ మీశ్వరమ్

ఈ విధంగా తులసీదాస్ మృదువైన శబ్దాలతో పార్వతీ పరమేశ్వరులు ఎలా ఉన్నారో వర్ణించాడు. శ్రద్ధ విశ్వాస రూపాల్లో ఉండాలని చెప్పాడు. పార్వతిని శ్రద్ధగా, ఈశ్వరుని విశ్వాసంగా అభివర్ణించి తులసీదాస్, భగవంతుడు వ్యక్తి రూపంలో ఉండడని సున్నితమైన పదజాలంతో చెప్పాడు. భగవంతుడు అంటే ఒక సిద్ధాంతం యొక్క పేరు, ఆదర్శం యొక్క పేరు. వ్యక్తి శ్రద్ధయే - భవాని, వ్యక్తి విశ్వాసమే - శంకరుడు.

శ్రద్ధయే, వ్యక్తికి ప్రాణం. శ్రద్ధయే ఆస్తికతకు ప్రాణం. ఆధ్యాత్మికతను, చమత్కారానికి, ఆత్మసాక్షాత్కారానికి ప్రాణం శ్రద్ధ. శ్రద్ధ యొక్క చమత్కారం నా జీవితంలో సంభవించింది. 15సంllలకు మా గురువుగారి దర్శనం లభించింది. మార్గం కనిపించింది. ఆ సమయంలో నేనెంతో ఉద్వేగానికి లోనయ్యి, మా గురువుగారితో మీరు ఆజ్ఞనివ్వండి, దానిని నేను పాలిస్తాను, అని చెప్పాను. నేను ఎల్లప్పుడూ మీ ఆజ్ఞ శిరసావహిస్తాను. ప్రాణం పోయినా మాట పోదు. మీ ఆదేశాలను, మాటలను నేను పాటిస్తాను. మీరు నాకు గురువు, మార్గదర్శకులు మీరు ఆదేశం ఇవ్వండి. నేను పాటిస్తాను. నేను తుచ్ఛుడను కాను.

స్నేహితులారా 24 సంవత్సరాలు 24 మహాపురశ్చరణలు పూర్తి చేసిన తరువాత మా గురువుగారు నన్ను హిమాలయాలకు పిలిచారు. మీరు ఆదేశించండి. నేను పాటిస్తాను' అని అన్నాను. మీరు ఏ ఆదేశం ఇస్తే దానిని నేను పాటిస్తాను. నేను మిమ్ములను ప్రశ్నించను. మీరు నన్ను ఆదేశిస్తూ ఉండండి. నేను వాటిని పరిపాలిస్తూ ఉంటాను మా గురువుగారు అన్నారు. మీరు మమ్మల్ని అడగకపోతే మేము చెప్పము అని. ఆయన మొదటినుండీ నన్ను దేవతను చేస్తామని చెప్పారు. నిన్ను గొప్పవానిగా తయారు చేయాలని ఉంది అన్నారు. సాధారణ జీవితానికే నన్ను పరిమితం చేస్తామనీ, ఆ రెండింటి కొరకూ తాను ప్రయత్ని స్తున్నానని ఆయన చెప్పారు.

నేను గురుదేవ్ మీరు మా వద్దకు ఎందుకు వచ్చారు? అని అడిగాను ఆయన చెప్పారు. "నేను ఒక వేటకుక్కవలె చాలా రోజుల నుండీ తిరుగుతూ ఉన్నాను. నీ కొరకు అన్వేషిస్తూ ఉన్నాను. నువ్వు కనిపించగానే పట్టుకున్నాను, ఇదేవిధంగా వేటకుక్క వాసన చూసుకుంటూ ఇంటికి చేరుతుంది. హంతకులను, దొంగలను పట్టుకోవటంలో పోలీసులకు సహకరిస్తుంది. నేను అడిగాను. మీరు నాలో ఏం చూశారు?" అని. మేము నీలో శ్రద్ధ చూశాం అని అన్నారు. శ్రద్ధ లేని వ్యక్తి వద్దకు భగవంతుడు ఎలా వస్తాడు? శ్రద్ధ లేని సహజ కర్మకాండలు

అన్నీ ప్రాణ రహితమైనవి. దీని వలన ఎటువంటి లాభము మనిషికి ఉండదు. శ్రద్ధ లేకుండా చేసేవి అన్నీ బూటకమే. శ్రద్ధ లేకుంటే ఇవి అన్నీ అనవసరమే.

మా గురువుగారు చెప్పారు. వెతికి వెతికి శ్రద్ధ ఉన్న వ్యక్తిని పట్టుకున్నాను. శ్రద్ధ ఎవరికి ఉంటుందో అతనికి అన్నీ అందుబాటులో ఉంటాయి. శ్రద్ధలేని వ్యక్తికి ఏదీ అందదు. అతని ఆధ్యాత్మిక వికాసానికి ఎటువంటి మార్గమూ ఉండదు. నీలో శ్రద్ధ అనే బీజం ఉన్నదని నేను గుర్తించాను. దానిని సరియైన మార్గంలో పెడితే ఎన్నో పనులు చేయ గలుగుతాము. అందువలన నీకు సాధనను నేర్పిస్తాను. 'నీవు కేవలం సాధన మాత్రమే కాదు. ఆరుగంటల గాయత్రి జపం చెయ్యాలి. మజ్జిగ, జొన్నరొట్టెలు మాత్రమే తినమన్నారు'. అప్పుడు ఆయన 'నాయనా' వీనిని నేను ఒక ప్రతీకవలె చెప్పాను. నిన్ను నీవు మలచుకో. ప్రజలంతా దేనికి అయితే సంతోషపడతారో, దాని నుండి నిన్ను నీవు మళ్ళించుకో. ఎందుకంటే నీకు తెలుసో లేదో రుచులనుండియే చాలామంది జీవితాన్ని ప్రారంభిస్తారు. కామోద్రేకాలతో జీవితాన్ని ముగిస్తారు. వీని నుండి నిన్ను నువ్వు మళ్ళించుకోవాలని చెప్తున్నాను. నువ్వు మంచి పనులపై నీ దృష్టిని నిలుపు. నీ అభిరుచి అంతం చేసుకోవటం కొరకు నీకు కర్మకాండ గురించి చెప్పాను. ఈ రుచులు లోభం, మోహం వాసన తృష్ణ అవుతాయి. వీనిలో తిరిగే వ్యక్తి అల్పుడు. అతని శక్తి అంతరిస్తున్నది. అందుకే నీచేత కర్మకాండ జరిపిస్తున్నాను.

మేము నీకు ముందురోజే చెప్పేము. నిన్ను దేవతను చేస్తామని, అందుకే మేము నీచే సాధనలు చేయించాము. జొన్నరొట్టెలు తిన్నట్లుగా ఎవరికీ చెప్పవద్దు. వాల్మీకి మట్టి తినెను. నీవు జొన్నరొట్టెలు తినాలి. కానీ ఈ విషయం ఎవరికీ చెప్పవద్దు.

మా గురువుగారు చెప్పిన ఇంకొక విషయం దేనిద్వారా మనుష్యులకు సిద్ధులు లభిస్తాయి అనేది. ఆధ్యాత్మిక జీవనం వలన మనిషిలో ఉండే సంతోషం, ఆలోచనలు ఇవన్నీ మనిషిని నడిపిస్తాయి. మీరు ఇతరుల మాట వినకండి. అలా వింటే అభివృద్ధి చెందటం చాలా కష్టం. ఒక వేళ విన్నప్పటికీ వారి మార్గంలో నడవకండి.

ప్రజల పద్ధతి ఏమిటి? వివాహాది కార్యక్రమాలకు వారెంత ఖర్చు పెడుతున్నారు? ఆధ్యాత్మికవాదులు చాలా కఠోరంగా ఉండాలి. ఈ విషయమై గాంధీజీ 3 కోతుల కథ ఒకటి చెప్పారు. మీరు మిగతావారి మాటలు వినేకంటే చెవులు మూసుకోవటం మంచిది. మిగతావారంతా ఏం చెప్తున్నారో మీరు వినకండి. వారి పట్ల మీరు శ్రద్ధ వహించకండి. వారి సలహా మీరు వినేటట్లయితే మీరు అభివృద్ధి పథంలో ప్రయాణించలేరు.

మా గురువుగారు ఆదేశించిన మీదట శ్రద్ధను పెంపొందించుకోవటానికి రెండు

**ప్రేమ సహకారముతో పొంగి పొరలే కుటుంబమే భూమి మీద స్వర్గము.**



ఆదేశాలను ఆచరించాను. మొదటిది యోగి, తపస్వి ప్రతిపనికీ, ప్రతి విషయానికీ 'యస్' అని సమాధానం చెప్పాలనుకోడు. మొదట ఆలోచించి తరువాత పని చేయాలి. మీరు మీ భార్యతో, మిత్రులతో 'యస్' అని చెప్తే మీరు నష్టపోవచ్చు. మీరు చేయవలసిన రెండవ పని 'నో' అనటం నేర్చుకోండి. ఈ ఆదేశం మాకు మా గురువుగారు ఇచ్చారు. గురువుగారు ఇచ్చిన అన్ని ఆదేశాలను నేను పాటించాను. నేను ఎప్పుడూ నా బంధువుల మిత్రుల మాటలకు 'యస్' అని చెప్పలేదు. వాళ్ళు సినిమాకు రమ్మంటే మీరు 'యస్' అని చెప్పకండి. యోగులు తపస్వులు అగ్నిలో నిలబడి తపస్సు చేస్తూ ఉంటారు. ఎవరైతే తమలో ఉండే చెడును తొలగిస్తారో వారే ఆధ్యాత్మిక వాదులు. చెడుతో నిరంతరం ఆధ్యాత్మిక వాదులు పోరాడుతూనే ఉంటారు.

మిత్రులారా! ఇక్కడ ఉన్న 2,000 మందిలో కనీసం 200మందికి గాంధీ కాగల శక్తి ఉన్నది. చాలామంది సర్దార్ పటేల్, నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి కాగలరు. చాలామంది గురుగోవింద్‌సింగ్ కాగలరు. కానీ కాలేదు. దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి మనిషిలో ఉన్న చెడు, వీని గురించే నేను ఎల్లప్పుడూ చెప్తూ వున్నాను. అవి మన ఇంద్రియాలు. వాటితో 'నో' అని చెప్పండి. మీరు నా సలహా వినాలని, నేను చెప్పిన మార్గంలోనే నడవమని చెప్పను. మీరు నన్ను కష్ట పెట్టకూడదనుకుంటే మీరు ఆ మార్గంలో నడకకు సిద్ధం కండి.

మిత్రులారా! 15 సంవత్సరాల వయస్సు నుండి సుమారు 24 సంవత్సరాలు నేను ఒంటరిగా నిలబడవలసి వచ్చింది. మా బంధువులు నాకు విరోధులు అయినారు. తరువాత సనాతన వాదులు విరోధులు అయ్యారు. స్త్రీలు గాయత్రి చేయటం వల్ల వీరంతా నాకు విరోధము అయ్యారు. గాయత్రి కేవలం బ్రాహ్మణులకు మాత్రమే పరిమితం అని, వారనేవారు. కానీ అసలైన విరోధులు మా సంబంధీకులు. బంధువులు, వీరంతా నా సాహసాన్ని బలహీనం చెయ్యాలని యత్నించేవారు. వీరు అనేక సలహాలనిస్తూ నా ధైర్యాన్ని తగ్గించే ప్రయత్నం చేసేవారు. కానీ నేను వారి ఆదేశాలకు ఎప్పుడూ 'నో' అనే చెప్పాను.

మా గురువుగారు చెప్పినదానినే నేను ఆచరించాను. బిడ్డపుట్టగానే నాలుకద్వారా పాలరుచిని ఆస్వాదిస్తాడని మీకు తెలుసు. ఈ నాలుకను నియంత్రించటానికి నేను 24 సంIIలు జొన్నరొట్టెతో గడిపాను. ఉప్పు పంచదార అనేమిటి, అన్ని రుచులనూ వదులు కున్నాను. నాలుకను నియంత్రించటం మొదలు పెట్టాను. ఈ పద్ధతి మార్చుకోమని చాలా మంది నాకు సలహాల ఇచ్చేరు. వారి సలహా నాకవసరం లేదు అన్నాను. మా గురువుగారి మాట మాత్రమే వినాలని అందువల్లనే నాకు శుభం కలుగుతుందని నేను నిశ్చయించుకున్నాను. మిగతా వారందరికీ 'నో' చెప్పాలనుకున్నాను. నేను మిగిలిన వారికి

**ఆదర్శ రహిత ప్రయాస నావికుడు లేని నావ వంటిది.**

చెప్పేను. "నన్ను క్షమించండి, నన్ను నా మార్గంలో నడవనివ్వండి" అని.

మిత్రులారా ఈ విధంగా 24 సంవత్సరాలు గడిపాను. నేను ఎప్పుడు స్నేహితుల కొరత ఉన్నట్లుగా భావించలేదు. నాకు ఎప్పుడూ స్నేహితులు ఉండేవారు. దైవశక్తులు ఎప్పుడూ నాకు సహయోగము ప్రసాదించటానికి ఆత్రపడేవి. నా ప్రార్థన ఒక్కటే. మీరు మీ ఆలోచనలను మార్చుకోండి. భగవంతుని కృప మీపై వర్షిస్తుంది. మేఘాలు వర్షించినప్పుడు నీరు నదులలోనికి వెళ్ళి కలిసిపోవటం కోసం నదులను వెతుకుతూ ఉంటుంది. మా గురువుగారు కూడా ఈ విధంగానే నా వద్దకు వచ్చారు. గురువు – ఒక శక్తి, గురువు ఒక సిద్ధాంతం. గురువు ఒక ఆదర్శం. గురువు గురించి శాస్త్రం ఇలా చెప్తుంది. "గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణు గురురేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః". అయితే మీరు బ్రహ్మ కాగలరా? లేదు, ఎందుకు? మీరు ఒక పిల్లవానిని తయారు చేయండి. సరే! బ్రహ్మ సృష్టినంతటినీ నిర్మించాడు. కానీ మీరు ఏమీ నిర్మించలేకపోతున్నారు. నేను గురుతత్వాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాను. మీరు కూడా గురుతత్వాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి. ఆధ్యాత్మికానికి ఉన్న సామర్థ్యము, సిద్ధులు ఒక వ్యక్తి మార్గదర్శకత్వంపై ఆధారపడి ఉంటాయి. అదే గురువు. గురువు వ్యక్తి ప్రతిభకు, వికాసానికి కారణభూతుడు. చమత్కారం అంతా శ్రద్ధదే. నేను ఏదైతే పొందేనో, అది అంతా శ్రద్ధ వలన పొందినదే.

స్నేహితులారా! 24 సం॥ల వరకు అనుష్ఠానం చేసి నేను పొందిన ఫలమంతా శ్రద్ధ వలన పొందినదే. అంతేకాదు, ఇంకా నా శ్రద్ధ పెరిగింది. మా గురువుగారు గాయత్రీ మందిరం నిర్మించుమన్నారు. దాని కొరకు మేము నేల తీసుకున్నాం. అక్కడ ఒక తోట కూడా ఉన్నది. దానిని కొన్న దగ్గరనుండీ, నిర్మాణం వరకూ అన్ని పనులూ మా శ్రద్ధ వలనే పూర్తి అయ్యాయి. దేశం మూల మూలలనుండీ ఈ కార్యక్రమం కోసం మేము సహాయాన్ని పొందటం ప్రారంభించాం. మా సామర్థ్యం ముందు ఎలా ఉన్నప్పటికీ మా గురువుగారితో కలిసిన తరువాత అతని మార్గదర్శకత్వంతో అది పెరిగింది. మా దగ్గర ధనం ఎక్కువలేదని మా గురువుగారికి చెప్పాము. మా గురువుగారు చెప్పారు. "నీకు లేకుంటే ఏం మాకుందిగా" అని, నువ్వు పని ప్రారంభించు అన్నారు. మేము ఆ తోటను 6000/– రూ॥లకు కొన్నాము. అందులో ఒక భవనం కూడా ఉన్నది. మందిరం వలె ఒక నిర్మాణాన్ని నిర్మించాలి. ఒక బావి కూడా ఉంది. ఇతర సామాగ్రి ఏర్పాటు చేయమని గురువుగారు చెప్పారు. సహస్ర కుండముల గాయత్రీ మహాయజ్ఞములో 4లక్షల మంది నివసించటానికి, భోజనం చేయటానికి ఏర్పాటు చేయాలని చెప్పారు. నేను, మీరు ఇలా చెప్తూ వుంటే డబ్బెక్కడిది?

**భయముతో ఉత్పన్నమైన మౌనము పశుప్రవృత్తి**



అని అడిగాను. ఆయన చెప్పారు బడ్జెట్ గురించి. నువ్వేమీ ఆలోచించవద్దు. ఇది నా బడ్జెట్, ఐదు రోజుల వరకు 4,00,000 మంది భోజనం చేయగలరు.

ఒక్కొక్క భోజనానికి ఒక రూపాయి చొప్పున 2 లక్షల రూ॥ ఖర్చు అవుతాయి. రెండవ పర్యాయం 2 లక్షలు. ఈ విధంగా 4 లక్షలు భోజనానికి. యజ్ఞం మరియు ఇతర పనులకు కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. కానీ నీవు దీని గురించి ఆలోచించవద్దు. "నేను నా గురువుగారితో అన్నాను. నేను బ్రాహ్మణుడను మా తండ్రి తాతలు దక్షిణ రూపంలో 21 రూ॥ అడిగేవారు కానీ నేను ఎప్పుడూ ఎవరి దగ్గర చేయి చాచలేదు. ఎవరినీ ఏమీ అడగలేదు. ఈ విషయంలో నేను నోరు విప్పను. ఒకవేళ నన్ను రశీదు పుస్తకం తీసుకుని ఇంటింటికీ వెళ్ళమని మీరు చెప్తే ఆ పని నేను చేయలేను". ఆయన "నీ పని నువ్వు చేయి" అని అన్నారు.

నాయనలారా! 1958లో విరాట్ యజ్ఞానికి అన్ని పనులు జరిగిపోయాయి. అప్పటినుండీ నా మనోబలం పెరిగింది. నాకు సామర్థ్యం శక్తి ఉన్నాయన్న నమ్మకం కుదిరింది. గురువు పట్ల నా శ్రద్ధ అది. గురువుగారు ఒక వ్యక్తి, ఒక రాయి, కానీ ఏకలవ్యుని వలె నేను అతని భగవంతునిగా మలచుకున్నాను.

మీరు దేవిని పూజించినా, పాలు ఇచ్చినా, టీ ఇచ్చినా దేవి మీకు 'థాంక్యూ' చెప్పదు. నిశ్శబ్దంగా కూర్చుని ఉంటుంది. మీరు నమస్కారం పెట్టినా ఏమీ మాట్లాడదు. మీరు ఒక వ్యక్తికి నమస్కరిస్తే వెంటనే మీకు సమాధానం వస్తుంది. దేవి మీతో భోజనం చేయుమని చెప్పదు. అరటిపండు తిన్నప్పటికీ మీకు చెప్పదు. అది మీ శ్రద్ధ. దేవి తిన్నట్లుగా మీరు భావిస్తారు. నా శ్రద్ధ వలన దేవి దర్శన భాగ్యం లభించింది. నేను వెలిగించిన దీపం ఏమిటి? అగ్ని, కానీ మా శ్రద్ధ వేరే రకంగా ఆలోచిస్తుంది. నాకు దీపం ఎప్పుడు అగ్నిలా కనిపించదు. ఒక ప్రకాశం వలె జ్యోతివలె కనిపిస్తుంది. అదే నా శ్రద్ధ. ఈ శ్రద్ధ ఒక ప్రకాశం వలె. జ్యోతివలె కనిపిస్తుంది. ఈ శ్రద్ధ ఏం చేస్తుందో ఏమి చేయిస్తుందో ఎవరికీ తెలియదు. నేను దాని చమత్కారాన్ని చూపిస్తాను. అది మా సిద్ధులకు ప్రతీక, మా ప్రగతికి ప్రతీక.

మిత్రులారా! నేడు గురుపూర్ణిమ పర్వదినం. ఇది కేవలం శ్రద్ధకు సంబంధించినది. నన్ను దేవతగా తయారు చేస్తామని మా గురువుగారు నాకు చెప్పారు. నేను సమాజానికి ఏమి ఇచ్చాను, మీ ముఖం మీదనే ఎలా చెప్పగలను? నేను నా శరీరాన్ని విడిచిన తరువాత నేను ఏమిచ్చానో, మీరందరూ గుర్తు తెచ్చుకుంటారు. నేను వెళ్ళిపోయిన తరువాత మీరందరూ అనుకుంటారు. ఒక వ్యక్తి వచ్చాడని అతడు ప్రతి వ్యక్తికీ ప్రేమ, అభిమానాన్ని

**సంయమజన్య మౌనము సాధుత్వాన్ని తెలియజేస్తుంది.**

పంచి ఇచ్చాడని, ప్రేరణను ఇచ్చాడని మీరందరూ ఉదహరిస్తారు. దీనికి ఋజువు ఏమిటని మీరందరూ అంటారు. మీ ప్రేమంతా మరల నా దగ్గరకు తిరిగి వస్తుంది. అదే ఋజువు. మీరు నమ్మండి, నమ్మకపోండి, నా ప్రేమ వేల, లక్షల మంది వ్యక్తులపై ప్రసరించి అది తిరిగి నన్ను చేరుతోంది. ఇదంతా చూస్తుంటే నేను చెడ్డ ప్రపంచంలో లేనని, ప్రేమమయ ప్రపంచంలో ఉన్నానని, మంచి ప్రపంచంలో ఉన్నానని అనిపిస్తోంది. ఇటువంటి ప్రపంచం ప్రతి వ్యక్తికి అందాలని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను.

మీరందరూ ఎంతో దూరం నుండి నా దగ్గరకు వచ్చారు. మీరు ఏం తీసుకుని వచ్చారు? ప్రేమను తీసుకుని వచ్చారు. అభిమానాన్ని తీసుకుని వచ్చారు. ఎంత ధనం ఖర్చు పెట్టుకుని ఇక్కడకు వచ్చారు! మీరు మీ భార్య నగలు అమ్మి కూడా వచ్చి ఉంటారు. ఇంకా ఎంత కష్టపడ్డారో తెలియదు. ఇదంతా ఎందుకు, నాయనలారా! నా ప్రేమ, అభిమానం మిమ్మల్ని ఇక్కడవరకు లాక్కొని వచ్చాయి. నేను ప్రేమను ఇస్తాను. ఉత్సాహాన్నిస్తాను. మిమ్మల్ని పైకి తీసుకొని వస్తాను. పై నుండి క్రిందకి పడవేయటం నైసర్గిక గుణం, నేడు మనుష్యులు ఇలాగే క్రిందికి పడిపోతున్నారు. కానీ నేను ప్రతి వ్యక్తినీ క్రింది నుండి పైకి తీసుకుని వెళ్ళుతాను.

మీకందరికీ తెలుసు, పైకి తీసుకుని వెళ్ళటానికి ఎంతో శక్తి వినియోగింప బడుతుంది. గురుత్వాకర్షణ శక్తికి వ్యతిరేకంగా శక్తిని ఉపయోగించాలి. నేను వ్యక్తిని పైకి తీసుకుని రావటానికి ప్రయత్నించాను. లక్షల మందిని నేను బంతిలా, రాకెట్‌లా పైకి తీసుకుని వచ్చాను. ఇలా పైకి తీసుకుని వచ్చే శక్తిని నేను మా గురువుగారి వద్ద నుండి పొందాను. ఇది నా శ్రద్ధ యొక్క చమత్కారం.

ఆధ్యాత్మికత పేరిట మేము తమాషా చేయటం లేదు నాయనా! నేను గారడీ చేస్తున్నానా? మీ చేత ప్రశంసింపబడటం కానీ, మిమ్మల్ని ఆశ్చర్యపరచటం కానీ నా ఉద్దేశ్యం కాదు. ఆశ్చర్యపడటం పిల్లల లక్షణం. నేను గారడీ వాడిని కాను. మీరు చిన్నపిల్లలు కారు. ఇలా పైకి తీసుకురావటం, నా చమత్కారం. నా దగ్గర చాలా చమత్కారం ఉన్నది. మనుష్యుల కష్టాలను నేను దూరం చేశాను. మనుషులు ఇపుడు అలసిపోయి ఉన్నారు. ఓడిపోయి ఉన్నారు. మూర్ఛితులై ఉన్నారు. వారికిప్పుడు ప్రేమ కావాలి, అభిమానం కావాలి.

మిత్రులారా! నేను ప్రజలకు ధైర్యం ఇస్తున్నాను. సహాయాన్నిస్తున్నాను. భగవంతుడు నాకు ఏమి ఇచ్చాడో తెలియదు. కానీ నేను ఇతరులకొరకు నా జేబును ఎప్పుడూ ఖాళీ చేసుకుంటాను. నేను దేనినీ దోచుకోలేదు. ధనం, జ్ఞానం అన్నింటినీ నేను ఇతరులకు పంచి పెట్టడానికి ప్రయత్నించాను. నేను ఎల్లప్పుడూ నా జేబును, నా మెదడును ఖాళీ

**ఇతరులను కూడా సమర్థులుగా చేయగలవాడే సమర్థుడు.**



చేసుకుని నిద్రపోతున్నాను. నాకు గాఢంగా నిద్రపడుతుంది. మత్తుమందు వేసుకున్నవారు కూడా నేను నాలుగు గంటలు నిద్రపోయినట్లు నిద్రపోలేరు. నేను ఖాళీగా నిద్రపోతాను కాబట్టి అంత గాఢంగా నిద్రపోగలుగుతాను. నా జీవితాన్నంతటినీ వేరొకరికి అప్పగించేశాను. కాబట్టి నేను ఖాళీగా, గాఢంగా నిద్రపోగలుగుతాను.

నేను నా శక్తిని ఖాళీ చేసుకున్నప్పటికీ మరల నింపుకుంటున్నాను. ఈ విధంగా నేను ఇతరులకు సహాయపడుతున్నాను. దుఃఖితులకు సేద తీరుస్తున్నాను. వారి కన్నీటిని తుడుస్తున్నాను. “మీరు ఆచార్యుల వద్ద నుండి ఖాళీ చేతులతో వచ్చారేం? అని మీరు ఎవరిని అయినా అడగండి. అప్పుడు వారు” ఆచార్యుల వద్ద నుండి రిక్త హస్తాలతో ఎవరైనా వస్తారా? మేము గురువుగారి వద్ద నుండి ఎంతో లాభాన్ని తీసుకుని వచ్చాం అని సమాధానం ఇస్తారు. ఎవరైతే ఇవ్వటంలో సమర్థులో వారే దేవతలు కాగలుగుతారు. నేను నా గురువుగారి మార్గంలో ప్రయాణించి ఎంతో ఉపయోగాన్ని పొందాను. నన్ను దేవుడుని చేస్తామన్నారు మా గురువుగారు. అలాగే చేశారు. భగవంతుడు మమ్మల్ని చూడలేదు. కానీ నేను భగవంతుని చూశాను. అతడు నాతోనే తిరుగుతూ ఉన్నాడు.

భగవంతుని ద్వారా ఎన్నో పనులు జరుగుతాయి. యుగం మారుట కూడా భగవంతుని ద్వారానే జరుగుతుంది. ప్రజ్ఞావతారం కూడా అతనివలననే జరుగుతుంది. ఇది వ్యక్తి చేసే పని కాదు. ఒక వ్యక్తి చిన్న చిన్న యుద్ధాలను కూడా సరిగ్గా చేయలేడు. అతని వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకొనలేడు. నగరపాలకుడు కూడా తన పరిధిలో ఉన్న పనులను పూర్తిచేయలేడు. 25మంది వ్యక్తులు కలసి కూడా నగర వ్యవస్థను సంబాళించలేరు. జిల్లా డి.ఎమ్., యస్.పి. తన బాధ్యతలను పూర్తిగా నెరవేర్చలేడు. మరి ఇంతమంది యొక్క ఇంత మొత్తంలో ఉన్న సమస్యలను ఒక వ్యక్తి ఎలా తీర్చగలుగుతాడు? వాస్తవానికి వ్యక్తి నెరవేర్చలేని పనులను భగవంతుడు తన భుజస్కంధాలపై వేసుకుంటాడు. భగవంతుడు అంతః ప్రేరణ ప్రకాశము సువ్యవస్థ. ప్రేరణ మరియు ప్రకాశం వలన భగవంతుని పనులు జరుగుతున్నాయి. మా గురువుగారు నాకు నిత్య ప్రేరణనిస్తున్నారు. ఆయనే మాకు సహకారాన్ని అందిస్తున్నారు.

అయితే “మాకు కూడా అటువంటి గురువు లభిస్తారా?” అని మీరు అడగవచ్చు. అందరికీ అటువంటి గురువు లభిస్తారు. అయితే దీనికి ఒక షరతు ఉంది అది – శ్రద్ధ, మీకు నిత్యం ఉన్న మోసంపై విశ్వాసం ఉంది. కానీ శ్రద్ధపై లేదు. మాకు శ్రద్ధపై విశ్వాసం ఉంది. మా గురువుగారు రాయివలె ఉన్నా, హిమాలయాలలో ఉన్నా శ్రద్ధతో నేను వారిని చూశాను. పొందాను, వారు నాతో పాటే నడిచేవారు. మాట్లాడుతూ ఉండేవారు, నా

**శాంతితో కోపాన్ని , మంచితో చెడునీ, శౌర్యంతో దుష్టత్వాన్ని , సత్యంతో అసత్యాన్ని జయించు.**

సమస్యలను పరిష్కరించేవారు. మా గురువుగారు మమ్మల్ని ఏవిధంగా సమర్థులను చేశారో అలాగే నేను కూడా మిమ్మల్ని సమర్థులను చేయాలనుకుంటున్నాను. కానీ మీలో శ్రద్ధ లేదు. స్వామీ వివేకానందుడు తన శక్తిని, శ్రద్ధను స్వయంగా రామకృష్ణునికి అప్పగించాడు. నేను నా శక్తిని మీకు ఇచ్చి నిశ్చింతగా ఉండాలనుకుంటున్నాను.

మా గురువుగారు నాకు ఇలా చెప్పేరు. "మీలో శ్రద్ధ ఉన్నంత వరకూ మా సహకారం మీకు ఉంటుంది" అని. గురుపూర్ణిమ అయిన ఈ పుణ్యదినం నేను మీకు చెప్పేదేమిటంటే మీ ఆధ్యాత్మిక ఉన్నతి శ్రద్ధ వలన తప్పించి మరి దేని వలన కూడా సంభవించదు. నేను ఒక చుక్క ఔషధంతో కొన్ని వేలమంది అనారోగ్యాన్ని అంతం చేయగలుగుతాను. ఇది శ్రద్ధ యొక్క చమత్కారం. మా ఔషధంలో శ్రద్ధ ఉన్నది. అది అమృతం వలె పనిచేస్తుంది. నా జీవిత సాఫల్యానికి ఇదే కారణం. మా గురువుపట్ల ఆచార్యులపట్ల, భగవంతునిపట్ల, ఆస్తికతపట్ల నాకు అఖండితమైన శ్రద్ధ ఉన్నది. నేను ఎప్పుడూ వెనుతిరిగి చూడలేదు. నేను ఒంటరిగానే వెళ్ళాను. నాతో నా శ్రద్ధ, విశ్వాసం ఉన్నవి. వానితోనే నేను విజయం సాధించాను.

స్నేహితులారా! నేను ప్రతి పనియందు సఫలమౌతున్నాను. 6,000 గాయత్రీ పరివార్ శాఖలు నిర్మించాలని సంకల్పించాను. పూర్తిచేశాను. ముందు 24 గాయత్రీ శక్తి పీఠాలను నిర్మించాలని సంకల్పించాను. అది ఇపుడు 2400గా మారినది. నా వెనుక ఉన్న శక్తి మీకు తెలియదు. నేను ఏ పనిని, ఏ సంకల్పాన్నీ అసంపూర్తిగా వదిలివేయను. నా శ్రద్ధతో వానిని పూర్తిచేస్తాను. ఇది మా సాధు - బ్రాహ్మణ జీవన ఫలం. అది నేడు లోపించింది. నేడు సాధువులు లేరు. ఎక్కడా సాధువులు కనిపించటం లేదు. వారే ఉంటే మేము శక్తి పీఠములు నిర్మించవలసిన అవసరం ఏముంది? వారు గ్రామాలలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలిస్తారు. సామాజిక దుర్నీతిని దూరం చేయడంలో సాఫల్యం పొందుతారు. నేను సాధువుల కొరకు బ్రాహ్మణుల కొరకు ఒక క్రొత్త నిర్మాణాన్ని చేపడతాను.

మీరు నన్నొక వ్యక్తిగా వ్యవహరించకండి. శక్తిగా వ్యవహరించండి. ప్రతి పనీ సమయానుకూలంగా జరుగుతుంది. నేను ఒంటరిగా పనిచేయటం లేదు. నా ఐదు శక్తులు పని చేస్తున్నాయి. ఆదిమవాసుల సమస్యలను నేను నిర్మూలిస్తాను. సామాజిక దుర్నీతిని నేను ఎలా అంతరింపచేస్తానో మీరు చూస్తారు. రాబోయే రోజుల్లో మీరు నా చమత్కారాన్ని చూస్తారు. మన ప్రభుత్వం నిరక్షరాస్యతకు సమాధానం చెప్పలేదు. నేను దేశంలో అందరినీ అక్షరాస్యులుగా మారుస్తాను. నేను ఇప్పట్లో మరణించను.

నాయనలారా! ఈ సమస్యలకు పరిష్కారం కేవలం మనిషి మనస్సును మార్చడం వల్ల

**గొప్పదనాన్ని స్వీకరించినవాడే నిజమైన గొప్పవాడు.**



మాత్రమే సంభవిస్తుంది. రాబోవు రోజుల్లో అసంఖ్యాకమైన మనుష్యుల తత్వాలను నేను మారుస్తాను. నన్ను భగవంతునిగా మారుస్తామని మా గురువుగారు నాతో చెప్పారు. అంతే దానర్థం నన్ను పూజలు, ఉపాసనలకు మాత్రమే పరిమితం చేస్తామని కాదు. భగవంతుడు ఎలా అయితే మనుష్యులను మార్చుతాడో అలా మారుస్తామని. భగవంతుడు అడిగితే నన్ను నేను అందించుకోగలను.

మా గురువుగారు నాకు ఎప్పుడు అవసరం అయినా స్నేహితునివలె, వచ్చి సహాయం చేసేవారు. నేను శ్రద్ధ వలన అతనిని పొందాను. మా గురువుగారు సూక్ష్మరూపంలో ఉంటారు. మైక్రోస్కోప్ ద్వారా నేను అతనిని చూశాను. అతను మహోన్నతుడు. వారి శక్తి మహోన్నతం. మీరు కావాలి అనుకుంటే మీరు కూడా లాభాన్ని పొందగలరు. మీరు భగవంతుని మార్గంలో ప్రయాణిస్తే భగవంతుడు కూడా మీ మార్గంలో ప్రయాణిస్తాడు. అర్జునుడు భగవంతుని మార్గంలో ప్రయాణించాడు. భగవంతుడు కూడా అర్జునుని మార్గంలో ప్రయాణించాడు. నేను భగవంతుని మార్గంలో ప్రయాణించాను. నన్ను నేను భగవంతునికి అర్పించుకున్నాను. ఒకరితో ఒకరు అనే ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించటానికి ఇదే సరి అయిన పద్ధతి. మీ శ్రద్ధను వికసింపచేసుకోవాలి. గురుతత్వాన్ని శ్రద్ధాతత్వం అని అంటాము. ఇలా అయితే మీ జీవితం కూడా సిద్ధులను పొందుతుంది. వీని ద్వారా మీరు ఆత్మగౌరవాన్ని, ఆత్మశాంతిని పొందుతారు. మీరు సౌభాగ్యవంతులు అవుతారు. ఈ దినం మిమ్ము అదృష్టం వరిస్తుంది.

# అసత్యం చెప్పలేదు

ఆనాటి బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ విద్యాచంద్రరాయ్ బాల్యం నుండి మానవ సద్గుణాలను స్వీకరించే మహనీయుల్లో ఒకరుగా ఉండేవారు. సత్యం చెప్పటమనేది ఆయనకు తండ్రినుండి సంక్రమించిన వారసత్వం. ఒకసారి అతని అధ్యాపకుడు అబద్ధపు సాక్ష్యమిచ్చి మోటారు ప్రమాదంలో తనను నిర్దోషిగా నిరూపించమని రాయ్‌ని కోరాడు. కాని బాలుడు నిజమే చెప్తానని ఖచ్చితంగా చెప్పాడు. తాను చూచిన దానినే చెప్పాడు. అధ్యాపకునికి కోపం వచ్చింది. విద్యార్థిని పరీక్షలో తప్పించాడు. విద్యలో ఒక సంవత్సరం నష్టపోవలసి వచ్చింది. ఐనా అబద్ధం చెప్పనందుకు చాలా తృప్తిని అనుభవించాడు. ఆ సద్గుణం వల్లనే భవిష్యత్తులో గొప్ప డాక్టరయ్యాడు. గొప్ప రాజకీయ నాయకుడయ్యాడు.

తల్లిదండ్రులు బిడ్డలకు చక్కని సంస్కారాన్నందించాలి.

*–ప్రజ్ఞా పురాణం – శిశు నిర్మాణ ప్రకరణం*

**పరమేశ్వరుని ప్రేమ కేవలం సదాచారులకు, కర్తవ్య పరాయణులకే సురక్షితంగా ఉంటుంది.**

# గురుతత్వం యొక్క స్థానము - మహిమ

(1975 జూలై 20న ఇచ్చిన సందేశం)

గాయత్రీ మంత్రం మాతో పాటు చెప్పండి.

ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

సోదర సోదరీమణులారా!

ఈ ప్రపంచంలో మూడు శక్తులు ఉన్నాయి. ఈ మూడింటిపైనే జీవితం ఆధారపడి ఉంటుంది. మనం పొందే లాభం, సుఖం ఈ మూడింటిపైనే ఆధారపడి ఉంటాయి. మొదటి శక్తి శ్రమశక్తి. ఇది భగవంతునిచే మానవునికి ఈయబడినది. ఇది శరీరం లోపల ఉంటుంది. దీని వలన మనం ధనమును కీర్తిని పొందుతాం. ఈ నేల ఇంతకు ముందూ ఉన్నది ఇప్పుడూ ఉన్నది. కానీ ఇప్పుడు నేల నుండి బంగారం ఇతర ఖనిజాలు పూర్వం కంటే ఎక్కువ పొందగలుగుతున్నాం. పంటలు బాగా పండించ గలుగుతున్నాం. ఇంతకు ముందు కూడా ఈ సదుపాయములన్నీ మనకి ఉన్నాయి. కానీ ఇప్పుడు అధికంగా లబ్ధిని పొందుతున్నాం. ఇదంతా మానవుని శ్రమ ఫలితమే. ఇదంతా నాగరికతా పరిణామమే.

ఈ భూమిని పుట్టించిన బ్రహ్మదేవుడే చంద్రుని కూడా సృష్టించాడు. ఇక్కడా లోయలు ఉన్నాయి. అక్కడా ఉన్నాయి. కానీ శ్రమ వలన భూమి సమతలం చేయబడింది. నదులు నలుదిక్కుల నుండి ప్రవహిస్తాయి. వరదలు సంభవిస్తున్నాయి. రహదారులు మూసివేయబడుతున్నాయి. వివాహాది శుభకార్యములు ఆగిపోతున్నాయి. ఈ సమయం సుమారు నాలుగు నెలలు ఉంటుంది. వీనినే చాతుర్మాసం అంటారు. ఈ సమయంలో ఎక్కడ మనుషులు అక్కడ బంధింపబడిపోతారు. కానీ ఇప్పుడు మానవులు పడవలు తయారు చేసుకున్నారు. ఆనకట్టలు నిర్మించుకున్నారు. ఇదంతా మానవుని శ్రమ ఫలితమే. ఇప్పుడు ఎవరూ బంధించబడి ఉండటం లేదు. మానవులంతా శ్రమపైననే ఆధారపడి ఉన్నారు. మానవుని చెమటపైనే అతని సంపాదన ఆధారపడి ఉన్నది. మీరు డబ్బుకోసం ఎవరినీ బ్రతిమాలవలసిన అవసరం లేదు. ఎవరితో పోట్లాడవలసిన అవసరం లేదు. శ్రమ అనే దేవత మీకు సంపదనిస్తుంది. ఆ దేవతనే మీరు ఉపాసించండి. ఆరాధించండి.

మీరు సంపాదించిన సంపదను రక్షించవలసిన బాధ్యత మీకున్నది. మీరు శ్రమ యొక్క గొప్పతనమును అర్థం చేసుకుంటే, దానిని ఆజ్ఞాపించగలుగుతారు. దాని వలన మీరు సంతృప్తిని పొందుతారు. శ్రమవలన ఆరోగ్యం కూడా సిద్ధిస్తుంది. విద్య, కళ, నేర్పరితనం





లోక జ్ఞానం ఇవన్నీ శ్రమవల్లనే పొందగలుగుతాం. మీరు సంపదను పొందాలి అనుకుంటే, ఖర్చు పెట్టాలి అనుకుంటే శ్రమించే శక్తి మీ వద్ద ఉండాలి. శ్రమను సరిగ్గా వినియోగించాలి. ఇది మొదటిది.

రెండవది – జ్ఞానం. ఆలోచనా శక్తి. నాకు లభించిన సంతోషానికి మూలకారణం – జ్ఞానం. ఇది బయట నుండి రాదు. మన యందు ఉన్నది. మన మస్తిష్కం సంయమనంతో ఉంటే మనం ఎటువంటి పరిస్థితిలో అయినా సంతోషముగా వుండగలుగుతాం. దట్టమైన మేఘాలను చూసి ఒక వ్యక్తి అబ్బ! ఎంత నల్లని మేఘాలు వస్తున్నవి. ఇప్పుడు వర్షం కురుస్తుంది అనుకుంటాడు. రెండవ వ్యక్తి "ఎంత అందమైన మేఘాలు" అనుకుంటాడు.

గంగోత్రి నలువైపులా నిశ్శబ్దంగా ఉన్న భయంకరమైన అడవులు. రాళ్ల క్రింద సర్పాలు గాలి ఈల వేస్తున్న శబ్దం, ఎంత ధైర్యవంతులు అయినప్పటికీ భయపడే వాతావరణం. ఇంత భయానక వాతావరణంలో కూడా నేను వ్రాసిన ఏకాంతంలో సహచరులు మీరు చదివినట్లయితే మీకు తెలిసి ఉండేది. నన్ను మొదట గురువుగారు అక్కడకు రమ్మన్న విషయమే నాకు గుర్తు వస్తోంది. మీరు నా గదిలోనికి వెళ్ళి చూడండి. ప్రకృతికి సంబంధించిన చిత్రపటాలే మీకు కనిపిస్తాయి. మేఘాలలో, సెలయేర్లలో, వృక్షాలలో నేను ఆనందాన్ని వెతుక్కున్నాను. అక్కడ దేవతలు లేరు. కేవలం ప్రకృతికి సంబంధించిన దృశ్యాలే ఉన్నవి. నేను వానిని చూస్తూనే లోలోపల ఆనందం పొందుతూ ఉంటాను.

జీవితంలో ఆనందం ఎప్పుడూ లోపలి నుండే ఉద్భవిస్తుంది. మన ఆలోచనా విధానం సరి అయినది అయినట్లయితే మనం బాహ్యంగా ఎటువంటి పనులు చేసినప్పటికి మనం ఆనందమును అనుభవిస్తాం. మన పిల్లలను చూసినా, భార్యను చూసినా ఆనందపడతాం. మీరు రోడ్డుమీద జరిగే కలాపములను చూసికూడా ఆనందమును పొందటం నేర్చుకున్నట్లయితే మీ ఆలోచనా విధానం సరిగ్గా ఉన్నట్లే. మీరు స్వర్గం కావాలి అనుకుంటున్నారా? అయితే దానికోసం మీరు మరణించనవసరం లేదు. నేను మీకు స్వర్గం ఇస్తాను. స్వర్గం అనేది మన దృష్టికోణంలో ఉంది. కన్నులతో చూడటాన్ని దర్శనం అంటారు. దర్శనం అంటే దృష్టి. దర్శనం అంటే ఫిలాసఫీ. మనం ఏ విషయాన్ని అయినా లోతుగా తెలుసుకోవాలి అనుకుంటే దానిని దృష్టికోణం అంటారు. ఇదే దర్శనం. దేనిని అయినా లోతుగా పరిశీలిస్తే పరిశీలించిన వారి దృష్టి వికసిస్తుంది. మీరు పుస్తకమును చూశారు, చదివారు అయితే అందులో ఏం చూశారు? మీరు ఆ దృష్టికోణాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలిగారా?

దృష్టికోణం వికసిస్తే ఎటువంటి ఆనందం లభిస్తుందో, ఎటువంటి తన్మయత్వం

ఆవరిస్తుందో చూడండి. దారాసుభోస్ ఒకసారి మత్తులో మునిగిపోయి ఉంటాడు. అప్పుడు జేబున్నీసా ఇలా అడుగుతుంది. "నాన్నగారూ! ఈ రోజు ఏమైంది మీకు? మీరు ఎప్పుడూ మద్యం సేవించలేదు కదా! మరి ఈ మత్తు ఏమిటి?" అప్పుడు దారాసుభోస్ "అమ్మా! ఈ రోజు నేను హిందూ ఉపనిషత్తులు పఠించాను. నేలపై నా కాళ్ళు నిలవటం లేదు. జీవితం యొక్క అసలైన ఆనందం వానిలో ఉన్నది. ఈ మత్తు వాటి ప్రభావమే" అన్నాడు.

ఇదే అసలైన ఆనందం. మత్తు, స్వర్గం, ఆనందం అన్నీ మనలోనే ఉన్నవి. ఆలోచనా విధానాలలో ఒకటి - స్వర్గం. పుస్తకంలో ఏమున్నది? పుస్తకం అంతా అక్షరాలతో నిండి ఉంటుంది. ప్రతి విషయంపై లోతైన ప్రవేశమును కలిగి ఉండటం వలన ఆనందం లభిస్తుంది. అది ఆలోచనా పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. ఇదే విధంగా బంధనం, ముక్తి అంతా మన ఆలోచనా విధానంపై ఆధారపడి ఉంటుంది. మనం మన ఆలోచనలతో బంధించబడి ఉంటాం. మనం భగవంతుని బిడ్డలం. మన సంస్కారాన్ని మనం ఎలా బంధించుకోగలం? మన ఆలోచనల ద్వారానే మనం ముక్తిని పొందగులుగుతాం. మన నాభి వద్ద సువాసనా భరితం అయిన కస్తూరి గంధం దాగి ఉంటుంది. మనం దాని కోసం నలువైపులా వెదుకుతూ ఉంటాం. కానీ అది మనలోనే ఉంటుంది.

మీరు సుఖమును, సంతోషమును శాంతిని కోరుకుంటే మీ దృష్టి కోణమును మార్చుకోండి. ఆనందమును అందరికీ ఇవ్వండి. తల్లిదండ్రులకు, మిత్రులకు పంచిపెట్టండి. కర్ణుడు ప్రతిరోజు బంగారాన్ని దానం చేసేవాడు. మీకు అంత శక్తి లేదు. కానీ అంతకంటే విలువైన ఆనందాన్ని పంచి ఇవ్వగలరు. మీకు తెలుసో? లేదో? నేడు ప్రజలు సంతోషం కోసం తహతహలాడుతున్నారు. ఆనందం కొరకు వారు సినిమాలకు, క్లబ్బులకు రెస్టారెంట్లకు కేబరే డాన్సులకు వెళ్ళుచున్నారు. కానీ వారికి అక్కడ ఆనందం లభించటం లేదు. ఆనందం మన దృష్టికోణంలో ఉన్నది. దానినే నేను జ్ఞాన సంపద అని అన్నాను. జీవితంలో మనకు ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని మనం ఎంతోమంది వ్యక్తులతో సంబంధం ఏర్పరచుకుంటాం. అదే జ్ఞానం. ఎవరైతే ఆనందమును పంచి ఇస్తారో అటువంటివారు జ్ఞానులు అవుతారు. చదవటం, వ్రాయటం వీటిని జ్ఞానం అని అనరు. జ్ఞానం అంటే దృష్టికోణం, వ్యావహారిక బుద్ధి.

నేను మీకు రెండు శక్తుల గురించి చెప్పాను. మొదటిది శ్రమశక్తి, అది మీకు సంపదను, కీర్తిని ఇస్తుంది. రెండవది ఆలోచనా శక్తి. అది మానవుని యొక్క వ్యక్తిత్వం. ఇది కొందరికి తక్కువగా ఉంటుంది. కొందరికి ఎక్కువగా ఉంటుంది. ఎవరికి అయితే ఈ సామర్థ్యం ఉంటుందో వారు ఇతరులను కలుపుకోగలుగుతారు. వారి విలువ కోట్లలో ఉంటుంది.

**"జీవితం నిరాడంబరంగానూ, ఆశయాలు ఉన్నతంగానూ ఉండాలి."**



వారికి మనం పూలదండలు వేస్తాం. గొప్పవారికి చదవటం వ్రాయటం రానప్పటికీ వారు గొప్పవారే. హరిశ్చంద్రుడు, సప్తర్షులు, వ్యాసుడు, దధీచి, శంకరాచార్యుడు, గాంధీ, వివేకానందుడు మొదలగువారందరూ గొప్పవారే. వీరందరూ భారతచరిత్రలో స్థానం పొందారు.

వ్యక్తియొక్క విలువ అతని వ్యక్తిత్వంపైననే ఆధారపడి ఉంటుంది. వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి దేవతల అనుగ్రహం పొందటానికి పరిశ్రమిస్తాడు. వృక్షాలు తమ ఆకర్షణ శక్తి ద్వారా మేఘాలను ఆకర్షించి వర్షం కురిపించటానికి ప్రయత్నిస్తాయి. గొప్ప వ్యక్తులు తమ వ్యక్తిత్వం అనే అయస్కాంత శక్తి ద్వారా దేవతలను ఆకర్షిస్తారు. మీకు కూడా దేవుని అనుగ్రహం పొందాలి అనుకుంటే మీ వ్యక్తిత్వమును గొప్పగా మలచుకోండి. దైవ శక్తులు సమస్త బ్రహ్మాండమునందూ దాగి ఉన్నవి. వ్యక్తిని దైవంగా, మహాత్మునిగా, ఋషిగా మలచిన శక్తులు మన దగ్గరే ఉన్నాయి. వ్యక్తిత్వం అత్యంత విలువైన సంపద. దీనిని మీరు తప్పకుండా అర్థం చేసుకోవాలి. వ్యక్తిత్వం గౌరవాన్ని ఇస్తుంది. సహయోగమును ఇస్తుంది. గాంధీ గొప్పతనానికి కారణం అతని వ్యక్తిత్వమే.

వ్యక్తిత్వం శ్రద్ధ వలన వస్తుంది. శ్రద్ధ అంటే సిద్ధాంతము ఆదర్శముల పట్ల అకుంఠితమైన నమ్మకమే. వివేకానందుడు రామకృష్ణ పరమహంస శక్తిని పొందుటకు కారణం అతని వ్యక్తిత్వమే. గొప్ప వ్యక్తిత్వం కలవారికి సిద్ధ పురుషుల ఆశీస్సులు లభిస్తాయి.

ఎవరి ఆశీర్వాదములైనా కోరుకునే వారికి, భగవంతుని అనుగ్రహం కావాలి అనుకున్నవారికి నేను ఇచ్చే సలహా ఏమిటంటే మీరు మీ వ్యక్తిత్వాన్ని వికసింపచేసుకోండి. భగవంతుని కృపను పొందుటకు కల మార్గం శ్రద్ధ. శ్రద్ధ మట్టిని గురువుగా మారుస్తుంది. రాయిని దైవంగా మారుస్తుంది. ఏకలవ్యుడు మట్టితో ద్రోణాచార్యుని విగ్రహాన్ని తయారుచేసి ఆ మట్టి బొమ్మ నుండి విలువిద్యను నేర్చాడు. రామకృష్ణుడు కాళీమాత విగ్రహానికి భోజనం పెట్టాడు. ఆ విగ్రహం వద్దకు వెళ్ళి వివేకానందుడు ఉద్యోగం, ధనం అడగటం మరచి శక్తిని, భక్తిని ప్రసాదించమని అడిగెను. మీరు కావాలనుకుంటే విగ్రహాన్ని ఎవరివద్దనైనా కొనవచ్చు. కానీ విగ్రహానికి ప్రాణం శ్రద్ధ ద్వారానే పోయాలి. నేను భగవంతుని అవమానించటం లేదు. నేను ఐదు గాయత్రీ మాతలను రూపొందించాను. శ్రద్ధ ద్వారానే రాతితో భగవంతుని తయారు చేశాను. మీరా విషం తిన్నప్పటికీ బ్రతికిపోయింది భక్తి వల్లనే. గిరిధరుని చమత్కారం వల్లనే. విగ్రహంలో చమత్కారం ఎలా వస్తుంది? శ్రద్ధ వలన వస్తుంది. శ్రద్ధ వ్యక్తిలో భగవంతుని సృష్టిస్తుంది.

శ్రద్ధ యొక్క గొప్పతనమును తెలుసుకోవటమే గురుపూర్ణిమ పర్వదినం యొక్క ముఖ్య

**"జీవితాన్ని వీలైనంత ఉత్తమంగా చేయడమే నిజమైన మహాత్ముల లక్షణం."**

ఉద్దేశం. శ్రద్ధ వలన మన వ్యక్తిత్వం సరి అయిన మార్గంలో పయనిస్తుంది. నేను అంధశ్రద్ధను గురించి మాట్లాడటం లేదు. దాని వలన దేశానికి నష్టం కలుగుతుంది. శ్రద్ధ అంటే ఆదర్శముల పట్ల నిష్ఠ. ఋషులు, సాధువులు శ్రేష్ఠత పట్ల నిష్ఠ కలిగి ఉండటం మనం చూస్తూనే ఉన్నాం. మీరు నాలో చూసేది అంతా శ్రద్ధ యొక్క చమత్కారమే. నేటికి 55 సంవత్సరాల క్రితం మా గురుదేవుల శక్తి నా పూజామందిరంలోనికి ప్రవేశించింది. నేను తలవంచి చెప్పాను - మీరు ఆజ్ఞాపించండి, దానిని నేను పాలిస్తాను అని. క్రమశిక్షణ మరియు శ్రద్ధ ఈ రెండింటికి చెందిన పండుగ గురుపూర్ణిమ. క్రమశిక్షణ అంటే ఆదర్శానికి ప్రతీక. మీరు ఏం చెప్తారో అది చేయండి. శ్రద్ధ వల్లనే సిద్ధులు వస్తాయి. నేను గర్వంగా చెప్పటం లేదు. వినయంతో చెప్పుకుంటున్నాను. నాలోని శ్రద్ధ వలననే నాకు సిద్ధులు లభించినవి. గాయత్రీమాత కూడా శ్రద్ధలోనే ఉన్నది. మా గురువుగారు చెప్పారు. ఎప్పుడూ సమత్వంతో ఉండు సమస్యలు వస్తే ధైర్యంగా, నిదానంగా పరిష్కరించుకో అని. నేను 24 సంవత్సరములు తపస్సు చేశాను. నేను జొన్నరొట్టెలు తిన్నాను. నా తల్లి ఎంతో దుః ఖించినది. నేను తపస్సు చేసినంతకాలం ఆమె మిఠాయి ముక్క కూడా తినలేదు. ఈ తపస్సు వల్లనే గాయత్రీ చమత్కారం నాకు లభించింది.

మీరు కావాలి అనుకున్నది మీకు లభిస్తుంది కానీ నేను మీకు ఊరకే ఇవ్వాలి అనుకోవటం లేదు. ఎందుకంటే దాని వలన మీకు అపకారం జరుగుతుంది. అది నాకు ఇష్టం లేదు. మీరు నా మాట వింటే నేను మీకు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను. గురు శిష్యుల సంబంధం క్రమశిక్షణపై ఆధారపడి ఉంటుంది. సమర్ధ రామదాసు తన శిష్యుని పరీక్షించటానికి సింహం పాలు తీసుకురమ్మని చెప్పాడు. శివాజీ దృఢ సంకల్పం కలిగినవాడు. అతడు వెళ్ళి సింహం యొక్క పాలు తీసుకుని వచ్చి గురువుగారికి ఇచ్చెను. దిలీపుడు అనే రాజు ఆవులను మాయం చేస్తున్న సింహమును పట్టుకుని స్వయంగా తన గురువుగారికి అప్పగించెను. ఈ శక్తిని గురువు తన శిష్యునకు ప్రసాదిస్తాడు.

సిద్ధాంతములను, ఆదర్శములను స్థాపించుటనే శ్రద్ధ అంటారు. “భావే న విద్యతే దేవ తస్మాత్ భావో కారణమ్” అని భగవంతుడే చెప్పాడు. దైవం అంటే సిద్ధి. సిద్ధిని పొందాలి అన్నా ఆశీర్వాదం పొందాలి అన్నా దానికి ఆధారం శ్రద్ధ. దానిని అభివృద్ధి పరచుకోవటానికి ఆరంభించవలసిన దినం గురు పూర్ణిమ. భగవంతుడు పరిపాలకుడు. అతనికి మన శక్తిని అర్పిద్దాం. మంచి పని చేస్తే గురువు మనలను పొగుడుతాడు. తప్పు చేస్తే చీవాట్లు పెడతాడు. గురువు బ్రహ్మ, గురువు విష్ణు, గురువు మహేశ్వరుడు. గురువు భగవంతుని ప్రతినిధి. మానవులంతా తప్పు చేస్తారు. వానిని చూడకుండా మనం మంచిని పెంపొందించుకోవాలి.

**ధర్మము యొక్క మొదటి ఆధారము ఆస్తికత - ఈశ్వరునిపట్ల విశ్వాసము**



మీరు శ్రేష్టత పట్ల నమ్మకాన్ని పెంచుకోండి. ఇది ఒక వ్యాయామం, రిహార్సల్ వంటిది. దీనితో మనలో ఉన్న చేతనను జాగృత పరుద్దాం. ఇందుకు ప్రతీక యొక్క ఆవశ్యకత ఉన్నది.

మన శ్రద్ధకు తగిన ప్రతిఫలం మనకు తిరిగి వస్తుంది. ఒక శిష్యుడు తన గురువు పాదములను శ్రద్ధగా శుభ్రపరచి ఆ నీరు దుఃఖితులకు, పీడితులకు ఇచ్చెను. వారందరికీ మేలు జరిగింది. అప్పుడు ఆ గురువుగారు చమత్కారమును గుర్తించి తన కాళ్ళను నీటితో కడిగి ఇతరులకు ఇచ్చెను. కానీ ఫలితం ఏమీ కనపడలేదు. ఇద్దరు కడిగిన నీరూ ఒకటే. కానీ శ్రద్ధలోనే చమత్కారం ఉన్నది. అందుకే శిష్యుని నీరు అమృతం అయినది. రెండవది కేవలం కడిగిన నీరుగా మాత్రమే మిగిలినది. ఆధ్యాత్మిక జీవితానికి శ్రద్ధ ప్రాణం వంటిది, వెన్నెముక వంటిది. దేవునికి మీరు చేసే పూజలు ఫలితాన్ని ఇవ్వాలి అంటే శ్రద్ధను వికసింపచేసుకోండి. సాధన కేవలం ఒక పని మాత్రమే. అందులో శ్రద్ధ సమన్వయ పరచబడలేదు. మానవుడు ఆధ్యాత్మిక ఉపయోగములు పొందాలి అంటే అవి అన్నీ శ్రద్ధపైనే ఆధారపడి ఉన్నవి. మీలో ఉన్న శ్రద్ధ ఆధారంగానే మీరు పొందే ఫలితాలు ఉంటాయి. గురుపూర్ణిమ శ్రద్ధకు చెందిన పండుగ. నా జీవితంలో నేను పొందిన ప్రతి లాభమూ క్రమశిక్షణ వలన పొందినదే. వేదములను అనువదించటం నుండి బ్రహ్మవర్చస్సు నిర్మాణం, 4,000శక్తి పీఠాలను నిర్మించటం అన్ని దీనిపైనే ఆధారపడి ఉన్నవి. గురువుగారు నువ్వు చెయ్యి అని చెప్పేవారు. నేను సరే అనే వాడిని “కరిష్యే వచనం తవ” శ్రీకృష్ణుడు చెప్పిన గీతను విని అర్జునుడు “గీతాసారం” అంతా విన్నాను, ఇప్పుడు మీరేం చెప్తారో అది చేస్తాను అన్నాడు.

నేడు గురు పూర్ణిమ పర్వదినం. ఈ రోజు భగవంతుడు క్రొత్త అవతారం ధరిస్తాడు. ఎక్కడెక్కడ దుష్టత్వం ప్రబలుతుందో, అప్పుడు దేశకాల పరిస్థితులను బట్టి భగవంతుడు జన్మిస్తాడు. నేడు అందరి మనసులలో రాక్షసత్వం నిండి ఉన్నది. ఈ ఆలోచనలనే వికృతి అంటారు. నేటికి 2500 సంవత్సరములకు పూర్వం బుద్ధుని రూపంలో అవతరించింది. అవే ప్రజ్ఞ, వివేకం, ఆలోచనలు ఇప్పుడు వచ్చినవి. ఇవి మన ఆలోచనలను పరిష్కరిస్తాయి. భావ క్రాంతి రూపంలో వచ్చిన ఇది యుగశక్తి గాయత్రి. ఇది కేవలం భారతదేశానికే పరిమితం కాదు. సమస్త ప్రపంచమునకు చెందినది. నూతన ప్రపంచమునకు చెందిన మైక్రోఫిల్మ్ ఇందులో దాగి ఉన్నది. గాయత్రీ మంత్రం విశ్వమంత్రం. వ్యక్తిని మార్చే బీజం ఇందులో ఉన్నది. ఇప్పుడు నేను చెప్పినది అంతా మీకు అర్థమయినట్లయితే మీరు నాతో పాటు నవయుగం స్థాపించటంలో సహకరించండి. మీరు కోడిపుంజువలె ఉండండి.

**గాయత్రి మరియు యజ్ఞము భారతీయ సంస్కృతికి జననీ జనకులు**

కోడిపుంజు ప్రభాతవేళ కాగానే అరుస్తుంది. నవ ప్రభాతం వస్తోంది. క్రొత్త శకం వస్తోంది. యువశక్తి కాగానే అరుస్తుంది. నవ ప్రభాతం వస్తోంది. క్రొత్త శకం వస్తోంది. యువశక్తి అవతరిస్తుంది అని మీరు కూడా అందరికీ చాటి చెప్పండి. కొక్కొరకో.... ఇదే కోడిపుంజు చేసే పని. మనం నవయుగానికి స్వాగతం చెబుదాం.

నేను గాయత్రీ తత్వమును, ఈ యుగ దేవత విజ్ఞానమును మీకు చెప్పటానికి వచ్చాను. ఈ బ్రహ్మవిద్య ఇంటింటికీ చేరుట యందు మీ సహకారం నాకు కావాలి. యుగశక్తి అవతరించబోతుంది. దీనికి మీరూ సహకరించండి. మీరు సమయం ఇవ్వండి. ధనం ఇవ్వండి. మీ శ్రద్ధ పరిపక్వం కావటానికి మీరు ఏం చేయవలసి ఉంటుందో అది చేయండి. ఇంటింటికీ, మనిషి మనిషికీ గాయత్రీజ్ఞానం చేరుకోవాలి. ఈ గురుపూర్ణిమనాడు మనల్ని మనం పూర్తిగా అర్పించుకోవాలి. మీరు నా అభీష్టాన్ని నెరవేరుస్తారని అనుకుంటున్నాను. చివరగా ఒక్క విషయం ఏ శ్రద్ధ అయితే మాకు శుభం కలుగజేసిందో అదే శ్రద్ధ మీకు కూడా శుభం కలిగిస్తుంది. ఎందుకంటే శ్రద్ధకు అంత శక్తి ఉన్నది. మీకు అందరికీ శుభం జరగాలి. మీరంతా ఆరోగ్యంగా ఉండాలి. అంకితభావం మీ అందరిలో అభివృద్ధి పొందాలి.

సర్వే భవన్తు సుఖినః సర్వే సంతు నిరామయాః సర్వే భద్రాణి పశ్యంతు మాకశ్చిద్ దుః ఖ మాప్నుయాత్.

ఓం శాంతిః ఓం శాంతిః ఓం శాంతిః

## "మానవుడు దేవతగా మారే సందర్భాలు"

మహామానవుల కరుణ మానవులపైనే కాదు, ప్రతి ఒక్క ప్రాణిపై ప్రసరిస్తుంది. ఒకనాడు గురుదేవులు వరండాలో కూర్చుని వ్రాసుకుంటూ ఉండగా ఒక పిల్లి పావురాన్ని నోటకరుచుకొనిపోతూ ఉండటం కనిపించింది. పావురం కళ్ళు ప్రాణదానాన్ని దీనంగా కోరుతున్నాయి. పిల్లిని తరిమికొట్టి పావురం గాయానికి పసుపురాసి, దాణా, నీరుపెట్టి, ఎగరగల శక్తి వచ్చేంతవరకు కాపాడి పంపారు గురుదేవులు. అలాగే ఇంకొకసారి యమునానదికి వచ్చినపుడు ఒడ్డునున్న గురుదేవులకు ఒక కుక్క నీటిలో ప్రవహిస్తున్న ఇంటి కప్పుపై వణుకుతూ నిలబడి ఉండటం కనిపించింది. ఒక పడవవానిని పిలిచి 10రూ॥ ఇచ్చి దానిని పడవ ఎక్కించాలని చూశారు. కాని భయంతో కుక్క కదలలేదు. గురుదేవులు కప్పుపైకి ఎక్కి కుక్కని ఒడిలోకి తీసుకొని పడవలోకి తెచ్చి, ఒడ్డుకు తీసుకువచ్చారు. ఇటువంటి చిన్న చిన్న సందర్భాలే మానవులను దేవతలుగా, ఋషులుగా, భగవంతునిగా తయారు చేస్తాయి.

**స్వర్గము, ముక్తి యొక్క ఆనందము ఈ జీవితంలోనే సంభవం.**

# హనుమజ్జయంతి

(ఏప్రిల్ నెల మహావీరుని మరియు హనుమంతుని జయంతి. ఈ సందర్భంలో గురుదేవులు ఏప్రిల్ 6, 1974లో శాంతికుంజ్‌లో ఇచ్చిన ఉపన్యాసం చదవండి, చదివి ప్రేరణ పొందండి.)

గాయత్రీ మంత్రం మాతో పాటు

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

సోదర సోదరీమణులారా! ఈ రోజు మహావీరుని మరియు రామభక్తుడైన హనుమాన్ జన్మదినం. జైన మతమును స్థాపించిన మహావీరుడు జన్మించిన దినమే హనుమంతుడు జన్మించిన దినం కూడా. భగవంతుని భక్తుడు అయిన హనుమంతుడు కూడా ఈరోజే జన్మించాడు. ఆయన మనకు ఎంతో ప్రేరణను అందించాడు. ఈ రోజు ఎంత శుభదినం? మహావీరుడు రాజకుమారుడు. అతడు రాజకుమారుడుగా ఉండేకంటే సాధువుగా ఉంటే మంచిదని భావించాడు. అందుకని అతను సాధువుగానే జీవితం గడపాలి అనుకున్నాడు. ఎందుకంటే రాకుమారుని శక్తికంటే సాధువు శక్తి అపారం కదా. సమాజానికి సాధువు చేసే సేవ రాకుమారుడు చేయలేడు. ఇలా ఆలోచించి అతడు బుద్ధునివలె తన రాజ్యమును వదలి తపస్సునందు నిమగ్నమయ్యాడు. ఒకవేళ అతడు చేయాలి అనుకుంటే రాజుగా కూడా సమాజానికి సేవ చేయొచ్చు. కానీ రాజు యొక్క శక్తి పరిమితం. మతపరమైన శక్తి రాజు యొక్క శక్తికంటే చాలా ఎక్కువ. రాజుశక్తి కేవలం భౌతిక జీవనం పైనే ప్రభావం చూపిస్తుంది, కానీ మన ఆంతరంగిక జీవనమునందు ప్రవేశించలేదు.

స్నేహితులారా! హృదయమును ఎవరు శాసించగలరు? మతం మృదయమును శాసించగలుగుతుంది. భౌతిక విషయాలపై ప్రభుత్వం అధికారం చూపించగలుగు తుంది. ఎన్నో రోజుల క్రితం నేను రాజకీయాన్ని త్యజించి, ఆధ్యాత్మిక జీవనమునందు ప్రవేశించాను. కాంగ్రెస్‌లో ఉండగా చాలాసార్లు స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లాను తరువాత నన్ను చాలామంది అడిగారు. రాజకీయాన్ని వదలి వెళ్ళకపోయి ఉంటే మినిష్టర్ అయ్యి ఉండేవారు కదా అని. ప్రపంచం అంతా వారికి ఎంతో గౌరవం ఇస్తుంది కదా అని. అప్పుడు నేను వారికి చెప్పాను. రాజ్యాధికారం పరిమితం అయినది అని. ఇందులో ఒక వ్యక్తి ఒక ప్రాంతానికి మినిష్టర్ అయితే ఆ ప్రాంతమును మాత్రమే ప్రభావితం చేయగలుగుతాడు. దక్షిణ భారతదేశంలో ఒక ముఖ్యమంత్రి ఎవరో చెప్పండి. ఆ మంత్రి మీపై ఏమైనా

**పుష్పంవలె వికసిస్తే, చందనం వలె సుగంధితమైతే భగవంతుడు కూడా శిరస్సుపై ధరిస్తాడు.**

ప్రభావం చూపగలడా? ఉహు ఏమాత్రం ప్రభావితం చేయలేడు. కానీ దక్షిణ భారతదేశంలో నివసించే కేరళ నివాసి అయిన జగద్గురు భారతదేశం అంతా తిరిగి, 4 దేవాలయాలు స్థాపించారు. దేశమంతా అతనికి భక్తితో నమస్కరించింది. దీనిని బట్టి మనకు తెలుస్తుంది. ఆధ్యాత్మిక శక్తి ఏమిటో. ఇప్పటికీ నన్ను చాలామంది అడుగుతూ ఉంటారు. మీరు రాజశక్తికి ఎందుకు దూరం అయ్యారు అని. నాయనా రాజతంత్రం యొక్క గందరగోళం నాకు సంబంధం లేదు. మానవజీవితంలో రాజనీతి స్థానం ఏమిటో నాకు తెలుసు.

రాజనీతి మరియు వ్యక్తి ఇప్పుడు కలిసిపోయారు. రాజకీయాల వలన దలైలామా టిబెట్‌ను విడిచిపెట్టాడు. బుద్ధభగవానుని జన్మస్థలం టిబెట్. అక్కడ జన్మించిన తరువాత ఎక్కడెక్కడ తిరిగెనో ఎవరికీ తెలియదు. చైనాలో బౌద్ధ ధర్మం భారతదేశంలో కంటే ఎక్కువ వ్యాపించింది. బౌద్ధ మతస్థులు చైనాలోనే ఎక్కువ వ్యాపించి ఉన్నారు. నేటికీ అక్కడ ఎన్నో బౌద్ధ విహారాలున్నవి. చైనాలో ఉన్నన్ని బౌద్ధ గ్రంథాలు ప్రపంచంలో మరి ఎక్కడా లేవు. కానీ ఏమయ్యిందీ? చైనాలో బౌద్ధ ధర్మము అంతరించిపోయింది. ఇప్పుడు అక్కడ ఏ మతము లేదు. హిందూ ధర్మం, మహమ్మదీయ మతం, క్రైస్తవ మతం అన్నీ అంతరించిపోయాయి. ఇలా జరగటానికి కారణం మతం తన శక్తిని మరచిపోవటమే. రాజ్యశక్తిని తెలుసుకోవాలి అంటే వెనుకటి రోజుల్లో హిట్లర్ శాసనశక్తిని చూస్తే తెలుస్తుంది. అతడు చాలా కొద్ది రోజులలో నియంతృత్వ దేశంగా మార్చివేశాడు. రాజ్యశక్తి చాలా అధికారం కలది. దీనిని నేను తిరస్కరించటం లేదు. కానీ దీనినే మంచిగా చేయటంకొఱకు పైపై పనులు చేస్తే సరిపోదు. రాజ్యతంత్రం కేవలం శాసనాలు మాత్రమే చేయగలుగుతుంది. అసలైన శక్తి మత శక్తి మాత్రమే. రాజ్యతంత్రం శాసనాలు చేయగల శక్తి మాత్రమే కలిగి ఉంటుంది. కానీ దేశమంతటా ఉన్న సమస్యలను పరిష్కరించలేదు.

కేవలం శాసనాలు జారీ చేయటం ద్వారా మాత్రమే ఏ పనీ పూర్తి చేయలేం. అత్యాచారం ఆగిపోతుందా? శాసనాల వలన ఒక్క పాపం అయినా ఆగుతుందా? చెప్పండి. శాసనం వ్యక్తిపై అధికారం చెలాయించలేదు. వ్యక్తి అభిప్రాయాలను మార్చలేదు. వ్యక్తి అభిప్రాయాలను మార్చగలిగే శక్తి కేవలం ఆధ్యాత్మికతత్వానికే ఉన్నది. రాజ్యతంత్రం కంటే మతం గొప్పది. దీని శక్తి చాలా గొప్పది. సమస్యలను పరిష్కరించటంలో ప్రభావమును చూపించటంలో ఇది విజయం సాధిస్తుంది. మతం తప్పించి మానవునిపై మరి ఏ ఇతర అంకుశమూ పనిచేయదు. మతం ద్వారా, భగవంతుని ద్వారా మాత్రమే సమాజమును ప్రభావితం చేయగలము. మానవుని సరి అయిన మార్గములో నడిపించేది మతమే. శాసనాలు, చట్టాలు తయారు చేసినవారే తప్పులు చేయటం మనం నేటి సమాజంలో చూస్తూనే ఉన్నాం.

**ప్రపంచాన్నుండి ఎంతైతే తీసుకున్నావో కనీసం అంతైనా యివ్వడానికి ప్రయత్నించు.**



ఉచ్ఛస్థితిలో ఉన్నవారు నేడు దేశమును అపవిత్రం చేస్తూ ఉన్నారు. శాసనాలు వీరి అవినీతిని నిరోధించలేవు. శాసనాల వలన మనుష్యులు మంచిగా మారుతారు అన్న గ్యారంటీ ఏమీ లేదు. దైవశక్తి వల్లనే మనుష్యులు మారగలరు. రాజ్యశక్తి మనుష్యుల హృదయాలను శాసించలేదు. మానవ హృదయాలను శాసించే శక్తి కేవలం మతములో మాత్రమే ఉన్నది.

రాజకీయమును బాగుపరచటం కొరకు గాంధీజీ మాకు ఒక సలహా ఇచ్చారు. మనం కాంగ్రెస్‌ను ప్రజలసంస్థగా మార్చాలి. దీనిని ఎవరి ఆధీనంలో ఉంచాలి అనుకుంటామో వారిపై అంకుశం ఉంచాలి. అసలైన రాజ్యాధికారం ప్రజల వద్ద ఉంటుంది. ప్రజలలో ఉత్సాహం లేనట్టయితే, ప్రజలు ప్రధానపాత్రలుగ లేనట్లయితే, నాగరికతను అర్థం చేసుకోలేనట్టయితే, వారు క్రియాశీలురుగా లేనట్టయితే దాని పరిణామం ఎలా ఉంటుంది? ప్రజలు ఎలా ఉంటారో ప్రభుత్వం కూడా అలాగే ఉంటుంది. పాలు ఎలా ఉంటాయో మజ్జిగ కూడా అలాగే ఉంటాయి. ప్రజల ఆలోచనలకు తగ్గటుగానే గవర్నమెంటు కూడా ఏర్పడుతుంది. ప్రభుత్వాన్ని మార్చాలి అనుకుంటే ముందు ప్రజలు మారాలి. ప్రజలు మారితే అప్పుడు ప్రభుత్వం కూడా మారుతుంది.

గవర్నమెంటును ఏర్పరిచే బాధ్యత ఎవరిది? మీది, మాది, ఐదు సంవత్సరముల తరువాత అధికారమును మార్చవలసి వస్తే శాసనాలు మార్చవలసి వస్తే ఏం చేస్తాం? మన వద్ద కర్తవ్య నిష్ఠ లేకుంటే, మన మంచిపట్ల మనకు ధ్యాస లేనట్లయితే, అధికారం పట్ల సరియైన అవగాహన లేనట్లయితే అభ్యర్థి అనుభవం గురించి తెలియనట్లయితే ఎవరికి ఓటు వెయ్యాలి. ఎవరికి వేయకూడదు? అని తెలియనప్పుడు మనం స్వార్థంతో, ఎవరో ఒక వ్యక్తి జీపులో కూర్చుని వచ్చి మిఠాయిలు పంచి, మద్యం త్రాగించినట్లయితే ఆ వ్యక్తికి మన ఓటు వేసేస్తాం. మనం ఇలా వోట్లు వేస్తూ వుంటే మంచి ప్రభుత్వం మనకు ఎలా వస్తుంది? ఎప్పటికీ మనకు మంచి గవర్నమెంట్ రాదు. ప్రజలు తమ బాధ్యతను తెలుసుకోనట్లయితే ఎవరు డబ్బిస్తారో, ఎవరు భయపెడతారో ఎవరు కులం పేరు చెప్పి ఓట్లు వేయించుకోవాలని చూస్తారో వారికి ఓటు వేస్తారు. దీనివలన ఏమౌతుంది? దేశభక్తి లేనివారు, కర్తవ్య పరాయణత లేనివారు, బాధ్యత లేనివారు దేశాన్ని పరిపాలిస్తారు. అటువంటివారు తమ బాధ్యతను ఎలా నిర్వహిస్తారు? మంచి ప్రభుత్వం ఏర్పడాలంటే మంచి వ్యక్తులకు అధికారాన్ని ఇవ్వాలి. మంచి వ్యక్తులకు అధికారం ఇవ్వటానికి ఓటు అస్త్రం వంటిది. దేశం బావుండాలి. అంటే ప్రజలు మంచిగా ఉండాలి. భవిష్యత్తుకు బీజం మీరే వేయాలని తెలుసుకోండి.

చాలామంది నన్ను చాలాసార్లు అడిగారు. మీరు రాజకీయాలలోకి ఎందుకు వెళ్ళలేదు?

**మనుష్యుని కర్తవ్యమును మార్గదర్శనం చేసే శీలము యొక్క స్వరూపమే సభ్యత.**

అని. మిత్రులారా నేను రాజకీయాలలోనే ఉన్నాను. నేను అధికారమును బలవంతంగా చేజిక్కుంచుకునే రాజకీయాలలో లేను. అధికారమును బలవంతంగా చేజిక్కించుకున్న తరువాత వ్యక్తి గొప్ప పనులు ఏమీ చేయలేడు. ప్రజలు అతనికి అవకాశం ఇవ్వటానికి సిద్ధంగా ఉండరు. ప్రజలకు తమ కర్తవ్యం. అధికారం గురించి తెలియపరచక పోయినట్లయితే మంచి పార్టీ అధికారంలోనికి రాదు. ప్రజలు నిజాయితీగా ఉంటేనే పార్టీలు కూడా నిజాయితీగా ఉంటాయి. అప్పుడు తప్పు పనులు చేసే మంత్రిని అడ్డగించి, మీరు ఇటువంటి తప్పులు చేయకూడదు అని చెప్తారు. ఒకవేళ ప్రజలు నిజాయితీగా లేనట్లయితే, తమ అధికారాలను తెలుసుకోనట్లయితే ఏ పార్టీ వచ్చినా, ఏం చేసినా నిశ్చలంగా చూస్తూ, ఆ దుష్పరిణామాలను అనుభవిస్తూ ఉంటారు.

మిత్రులారా! నిజమైన శక్తి ప్రజల చేతిలో ఉన్నది. ప్రజలకంటే పెద్దరాక్షసుడు, క్రూరుడు, శక్తిశాలి మరెవరూ లేరు. ప్రజలదగ్గర ఉన్న శక్తి మరి ఎవరి దగ్గరా లేదు. ప్రజలు కావాలి అనుకుంటే ఎవరినైనా ఉన్నతాసనంపై కూర్చుండపెట్టగలరు. వద్దనుకుంటే గాలిలో కలిపేయగలరు. ప్రజల ధైర్య సాహసాల వలననే మనం స్వాతంత్ర్యం కొరకు పోరాడగలిగేం, ప్రజల ధైర్యం వల్లనే మనం గవర్నమెంటును ఏర్పరచి కాంగ్రెస్ పార్టీకి అధికారమును ఇచ్చాము. శక్తి ఎవరికి ఉన్నది? గాంధీజీకా? ఉహూ గాంధీజీకి కాదు. ప్రజలకు ఉంది. అధికారం చూపించే శక్తి ప్రజలకు ఉన్నది. కానీ తెలుసుకోకుంటే మన ప్రయత్నం అంతా వ్యర్థమైపోతుంది. ఇప్పటివరకు ఆ విషయం పట్ల శ్రద్ధ కనపరచటం లేదు. కేవలం పార్టీని ఎలా ఏర్పరచాలి, గవర్నమెంట్ ఎలా ఏర్పరచాలి, శాసనాలను ఎలా రూపొందించాలి, అధికారం ఎలా చెలాయించాలి అన్న విషయాలపట్లనే శ్రద్ధ కనపరుస్తున్నారు. స్నేహితులారా! ముందు ప్రజలతో సంబంధం ఏర్పరచుకోవాలి. ప్రజల మనఃస్థితి గతులు ఎలా ఉంటే అలాగే నడుస్తుంది. ప్రజల మనస్తత్వం మంచిగా లేకుంటే, సామాజిక బాధ్యతపట్ల జ్ఞానం లేకుంటే మంచి ప్రభుత్వం ఏర్పడదు.

ప్రజల కర్తవ్యమును, బాధ్యతను తెలియచెప్పటం, వారి అధికారాలను తెలియపరచటం, ఇతరుల కష్టనష్టములలో భాగం పంచుకొనటం, దేశ భవిష్యత్తులో భాగస్వామ్యం పంచుకొనటం ఇవన్నీ ఎవరి బాధ్యతలు? స్నేహితులారా! ఇది మతం యొక్క బాధ్యత. ఇది మా బాధ్యత. మీ బాధ్యత ప్రతి వ్యక్తి ఇందులో భాగం పంచుకుంటే దేశం అభివృద్ధి చెందుతుంది. శాసనాలు ఈ పని చేయలేవు. ప్రజలే చేయగలరు. ప్రజల నిజాయితీ జాగృతమయినట్లయితే అధికారులకు భయం ఏర్పడుతుంది. మనం కల్తీ ఆహారమును తీసుకున్నామా, కడుపు రాయిలా అయిపోతుంది. అప్పుడు పాలల్లో నీరు, మసాలలలో





మట్టి, బియ్యంలో రాళ్ళు కలపటం నిరోధిస్తాం. ప్రభుత్వం కొత్త శాసనాలను, నియమాలను రూపొందిస్తూ ఉంటుంది. ప్రజలు తమ రక్షణ కొఱకు క్రొత్త క్రొత్త పద్ధతులను కనిపెడుతూ ఉంటారు. మంచి దేశం ఏర్పడటం కోసం ప్రజలు మంచిగా ఉండటం అవసరం. సంపన్నులు, యజమానులు మంచి ప్రజలు కారు. ఎవరైతే తన బాధ్యతను కర్తవ్యమును తెలుసుకుంటారో వారే మంచి ప్రజలు. బాధ్యతను కర్తవ్యమును తెలుసుకోవటమే మతం యొక్క ఉద్దేశ్యం.

మతం మరియు ఆధ్యాత్మికం అంటే ప్రజల దృష్టిలో మరణం తరువాత మనం ఏ లోకానికి వెళ్తాం? ఆ లోకం ఎలా ఉంటుంది. స్వర్గం ఎక్కడ ఉంది? స్వర్గం పొడవు ఎంత, వెడల్పు ఎంత? మనకు తెలియదు. కేవలం జీవితం గురించి ఈ నేల గురించి మాత్రమే తెలుసు. మనకు ఈ భూమిపట్ల కల బాధ్యత గురించి తెలియాలి. మన కర్తవ్యం తెలియాలి. భగవాన్ మహావీరునికి ఇవే తెలుసు. వీటినే మనకు తెలియచెప్పారు. అతడు రాజ్యశక్తి కంటే మతశక్తి గొప్పది అని తెలుసుకుని దానిని అంగీకరించాడు. మతశక్తి ప్రజల మనస్సుపై అధికారం చూపిస్తుంది. మనస్సుపట్ల అధికారం చూపించే శక్తి కేవలం మతమునకు మాత్రమే ఉన్నది. అందుకే మహావీరుడు రాజ్యమును త్యజించాడు. రాజ్యమును త్యజించిన పిదప మతం గురించి ప్రతీ ప్రాంతమునకు తిరిగి, సౌజన్యం గురించి, నిజాయితీ గురించి, కర్తవ్యం గురించి ప్రజలకు తెలియపరచాడు. ప్రజలలో ధర్మం గురించిన ఆసక్తిని కలిగించాడు. మహావీరుడు చేసిన గొప్పసేవ ఇది. ఈ రోజునే జన్మించిన హనుమంతుడు మంత్రి కాలేదా? శ్రీరాముని ఆజ్ఞతో అతడు మినిస్టర్ కాగలడు. శ్రీరాముని మంత్రి కాగలడు కానీ కాలేదు. అతడు నాకంటే విద్యావంతులు చాలా మంది ఉన్నారు అని చెప్పాడు, కానీ కష్టమైన పనులు. కఠినం అయిన పనులు, త్యాగపూరితమైన పనులు ఎవరు చేస్తారు? హనుమంతుడు సేవ అనే మహత్కార్యంలో ఆరంభం నుండి అంతంవరకు నిమగ్నం అయ్యెను. శక్తి కంటే సేవ గొప్పది అని జనులు ఎప్పుడు తెలుసుకుంటారో అప్పుడు కేవలం రాజకీయపరంగానే కాదు. ఆర్థికపరంగా, సామాజిక పరంగా ఉన్నత శిఖరాలను చేరుకోగలం. అన్ని సమస్యలను పరిష్కరించుకోగలం. వ్యక్తి దృక్కోణంలోనే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుంది. మనకు సంబంధించిన అన్నింటినీ గవర్నమెంట్ చూసుకోగలదా? లేదు. మన ఆహారపానీయాలు సరిగా లేకుంటే, బ్రహ్మచర్యం పై మనకు సంయమనం లేకుంటే ఆహార విహారాలపై మనకు సంయమనం లేకుంటే, శుభ్రత, స్వచ్ఛత పట్ల మనకు జ్ఞానం లేకుంటే ఏ దేశంలో అయినా ప్రజల ఆరోగ్యం, రక్షణ పట్ల ప్రభుత్వం బాధ్యత వహించిందా? వహించదు. మనం ఏం తినాలి, ఏం చేయాలి, ఎలా ఉండాలి అన్నది

మనమే తెలుసుకోవాలి. ఇవి మనం తెలుసుకుంటే మనం ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ప్రతి విషయాన్ని గవర్నమెంటుకు ఫిర్యాదు చేయటం సరి అయినది కాదు. కొన్ని పనులు మనమే స్వయంగా చేసుకోవాలి.

ప్రజల శక్తి చాలా గొప్పది. వారిలో ఉన్న శక్తిని నేను జాగృత పరుస్తాను. మీ సమస్యలను మీరే పరిష్కరించుకోవాలి, మీరే పరిష్కరించుకోండి అని చెప్తాను. కేశవానంద స్వామి వలె ప్రతి వ్యక్తికీ మీకు నచ్చిన రీతిలో శిక్షణ పొందండి అని చెప్తాను. కేశవానంద స్వాములవారు 22 సంవత్సరముల వయస్సులో సాధువుగా మారి ప్రజలశక్తిని సంఘటిత పరచటంలో నిమగ్నం అయ్యారు. అతను ప్రతి గ్రామమునకు వెళ్ళి ప్రజలకు శిక్షణను ఇచ్చేవారు. ప్రతి ప్రదేశంలోనూ ప్రాథమిక పాఠశాల స్థాపించారు.

ఉపాధ్యాయులను నియమించారు, ఇంటింటి నుండి పిల్లలను తీసుకుని వచ్చి స్కూల్లో వేశారు. ఇంటింటి నుండి ధాన్యం తీసుకుని వచ్చి అధ్యాపకులకు నెల జీతం ఇచ్చేవారు. ఈ విధంగా ఎన్నో వ్యయ ప్రయాసలకు వోర్చి అనేక స్కూళ్ళు, కాలేజీలు స్థాపించారు. ఇదంతా ఒక రాజకీయనాయకుని వలన జరిగిన పని కాదు. ఒక సాధువు వలన జరిగిన పని.

స్నేహితులారా అయితే మనం ఏం చెయ్యాలి? కేశవానంద స్వామి వలెనే మనం కూడా అంతటి మహత్వపూర్ణమైన పని చేయాలి. కేశవానంద స్వామి కలెక్టర్ అయినట్లయితే ఇంతటి మహత్కార్యమును చేయగలిగేవారా! స్కూళ్ళు, కాలేజీలు స్థాపించి ప్రజలను స్వావలంబులుగా తయారు చేశాడు. ప్రజలను స్వావలంబులుగా మార్చటం కంటె స్కూళ్ళు, కాలేజీలు స్థాపించటం పెద్ద కష్టం ఏమీ కాదు. ప్రజలకు స్వావలంబులుగా మార్చటం అన్నింటికంటే పెద్ద పని. మనం ప్రతి ఇంటికి వెళ్ళి సమాజోన్నతి కొరకు ప్రయత్నించమని చెప్పాలి. దీనికొరకు గవర్నమెంట్‌పై ఆధారపడకూడదు. మీరు ప్రతిదినం 23 గంటలు మీ పనులు చేసుకుని 1 గంట మీ శ్రమను, కష్టమును సమాజం కొరకు ఎందుకు ఖర్చు చేయకూడదు? అలాగే, ఒక గంట సమాజం కొరకు దేశం కొఱకు వినియోగించటం పెద్ద పనేమీ కాదు. ఇందులో ఏం చేయగలం? 400 ఇండ్లున్న గ్రామంలో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి ఒక గంట సమాజం కొరకు, దేశం కొరకు వినియోగిస్తే? 400 గంటలు అంటే ఏడుగురు వ్యక్తుల పరిపూర్ణ శ్రమ. 7గురు వ్యక్తులు ఒకచోట కలిసి పరిశుభ్రత కొరకు స్కూలు నడపడం కొరకు నిలబడితే సంవత్సరంలో ఏం జరుగుతుంది?

ప్రజలలో ఈ శక్తిని నేను జాగృత పరుస్తాను. ప్రజల్లో కర్తవ్యమును ఉద్బోధిస్తాను. ఇంటింటికీ వెళ్ళి శుభ్రత గురించి చెప్తాను. ఆహార పానీయాల గురించి నివాసము గురించి





ఉద్బోధిస్తాను. మాలిన్యం గురించి, మురికి గురించి, నిరక్షరాస్యత గురించి చెప్పి వాటికి దూరంగా ఉండమని చెప్తాను.

అయితే గురువుగారూ ఆధ్యాత్మికత అంటే ఇదేనా? అవును నాయనా, ఇదే మతం, ఇదే ఆధ్యాత్మం. భక్తి అంటే ఇదే. దీనినే ప్రజలకు మనంనేర్పాలి. సమాజం పట్ల బాధ్యత ప్రతి ఒక్కరికీ నేర్పాలి.

హిందువులు ఒక రకంగా ఆలోచిస్తారు, ముస్లింలు మరొక రకంగా ఆలోచిస్తారు కదా అని మాత్రం అనకండి. ఒకరు మనం మరణించిన తరువాత మృత్యులోకమునకు వెళ్తాము అంటే మరొకరు మనం ఇక్కడ నిలబడి ఉండగా దేవదూత రాదు అని అంటారు (ఇది ముసల్మానుల క్రైస్తవుల ప్రకారం) మరొకరు పిండదానం చేసిన తర్వాత మృతునికి వెళ్తుంది అంటారు. ఇటువంటి విషయాలను అడగకండి. నిజమైన మతం అంటే ఏమిటి? అని అడగండి నాయనలారా! మానవుని బాధ్యతను ప్రభావితం చేసేదీ, కర్తవ్యం పట్ల జ్ఞానం కలిగించేదీ అసలైన మతం. ఈ మతనమును ఆధ్యాత్మికతను, భగవంతుని పట్ల భక్తినీ మరచిపోయినట్లయితే, పరిణామం ఎలా ఉంటుందంటే మనం బీదవారం అయిపోతాం, దీనంగా దుర్బలంగా, శిక్షణారహితంగా ఉంటాం. భక్తి, మతం, మన వద్ద ఉన్నట్లయితే అవిద్య, అశిక్షణ ఎలా దరిచేరతాయి? మీ గురించి నేను చెప్పటం లేదు, నా గురించి చెప్తున్నాను. నేడు పండితుల, సాధువుల, బాబాజీల సంఖ్య 56 లక్షల వరకూ ఉన్నది. గ్రామాలు ఎన్ని ఉన్నవి, ఏడు లక్షలు? ఒక్కొక్క గ్రామానికి 8మంది వస్తారు. ఒకవేళ మనం ఆ ధర్మము యొక్క మూలస్వరూపమును తీసుకుని ప్రతి గ్రామమునకు వెళ్ళినట్టయితే మనం దేశ సమస్యను పరిష్కరించలేమా? కేశవానందస్వామి ఒక్కరూ అనేక గ్రామముల నిరక్షరాస్యతా సమస్యను నిర్మూలించారు. అయితే మన సంఖ్య దానికంటే ఎన్నో రెట్లు అధికం. ఈ సమస్యను నేనే పరిష్కరించగలను. నేనే పరిష్కరిస్తాను. ప్రభుత్వం దీనిని పరిష్కరించలేదు. ప్రైమరీ స్కూల్ నడపటం కూడా కష్టమే. మనదేశం ఇందుకే వెనుకబడి ఉన్నది. ఇక్కడ నిరక్షరాస్యత అధికంగా ఉన్నది. దీనిని దూరం చేయటానికి ప్రజలను జాగృతపరచవలసిన అవసరం ఉన్నది. వారికి వారి కర్తవ్యం తెలియపరచవలసి ఉంది. వారితో చేతులు కలపాలి. ఇదే నా ఖురాన్, ఇదే నా గీత, నా దైవం ఇదే. ఇందుకోసం నేను చాలా చేశాను. ఈ రోజు మహావీరుని జన్మదినం. రాజకీయంతో మతమును కలపవలసిన అవసరం లేదు అని మీకు నేర్పించటానికి పిలిచాను. మనం ప్రజలలోనికి వెళ్ళి, మనం ఏ పని చేస్తామో, ప్రజలను పైకి తీసుకొని వస్తామో, ప్రజల ఆలోచనలను అభివృద్ధి పరుస్తామో, అది కొన్ని వేల ప్రభుత్వాలు కలసి కూడా చేయలేవు. ఇదే మహావీరుని

సందేశం. దీనిని నిర్వర్తించటానికే తన జీవితాన్ని అంకితం చేశాడు.

ఈ రోజే హనుమంతుని జన్మదినం కూడా, తన సేవ ఎక్కడ ఎప్పుడు అవసరం అవుతుందో, అక్కడకు వెళ్ళేవాడు. సీతాన్వేషణం కొరకు వంతెన నిర్మించవలసి వస్తే, అతను వంతెన నిర్మించటం కొరకు వెళ్ళాడు. రావణునితో యుద్ధం చేయవలసి వస్తే యుద్ధం చేయటానికి వెళ్ళాడు. పర్వతాన్ని తీసుకురావలసి వస్తే తీసుకుని రావటానికి వెళ్ళాడు. వైద్యుని అవసరం వస్తే కొండతో పాటు వైద్యుని తీసుకుని వచ్చాడు. హనుమంతుడు తన జీవితం అంతా సేవావృత్తితో గడిపాడు. అతను 'నాపని సేవ చేయటం, కష్టాలను తొలగించటం, అన్నాడు. రాజ్యశక్తి యొక్క సుఖం, వైభవం, సంతోషం, ఆనందం, ప్రలోభం వీటన్నింటినుండీ తనను తాను ఎల్లప్పుడూ దూరంగా ఉంచుకునేవాడు. అయితే హనుమంతుడు రాజకీయపరంగా ఎటువంటి సేవా చేయలేదా? అరె! రాజకీయపరంగా హనుమంతుని కంటె ఎవరు ఎక్కువ సేవ చేశారు? రావణుని తొలగించి విభీషణునికి రాజ్యం అప్పగించటంలో ప్రముఖ పాత్ర ఎవరు వహించారు? హనుమంతుడు, నలుడు, నీలుడు, అంగదుడు, జాంబవంతుడు వహించారు. వారు మమ్మల్ని మినిస్టర్ చేయండి అని అనలేదు. విభీషణుని రాజుగా చేయండి మేం సేవ చేస్తాం అన్నారు. వ్యవస్థను స్థాపించటం, సేవ చేయటం, స్నేహితులారా! ఇది చాలా పెద్ద పని. చాలాసార్లు నన్ను చాలామంది అడిగారు. మీరు రాజకీయాలలోనికి ఎందుకు ప్రవేశించలేదు? అని వారికి నేను చెప్పేది ఒక్కటే. నేను ఒక దశలో రాజకీయాలలో ఉన్నాను. అప్పటి రాజకీయం అంటే నాకు చాలా ఇష్టం. ఎప్పుడు? సేవయే పరమార్థంగా ఉన్నప్పుడు త్యాగమే పరమావధిగా ఉన్నప్పుడు, రాజకీయం కష్టాలను తొలగించగలిగినప్పుడు, స్వాతంత్ర్యం కొఱకు జైలుకు వెళ్ళి దెబ్బలు తిని ఉరితీయబడేటటువంటి రాజకీయం అంటే నాకు చాలా ఇష్టం.

మిత్రులారా! ఇప్పుడు రాజనీతి యొక్క రూపం మారిపోయింది. ఇప్పుడు అధికార దాహం, శక్తిపట్ల తృష్ణ అధికం అయిపోయింది. ఇందులో ఓట్లు అడగటం, ఇతరుల హక్కులను నిర్మూలించటం మాత్రమే ఉన్నది. అప్పుడు నేను రాజకీయాలను విడిచి పెట్టేశాను. తీసుకోవటానికి కుప్పలు కుప్పలుగా మనుషులు సిద్ధంగా ఉన్నారు. ఒక డబ్బాలో మొత్తం గుంపు అంతా చొచ్చుకు పోతున్నది. అందులో కూర్చోవటానికి ఏదైనా చేస్తారు. అటువంటప్పుడు నేను అక్కడకు ఎందుకు వెళ్ళాలి? అక్కడ ధర్మం ఏమీ లేదు, సేవ లేదు. ప్రజలు లేరు. కర్తవ్యమును చెప్పేవారు లేరు. మిత్రులారా! నేను వెళ్తాను మీరు కూడా రావాలి. నేడు రాజకీయాలలో అధికార దాహం అధికంగా ఉంది. దీనికి మీరు దూరంగా ఉండాలి. దేశమును అభివృద్ధి పరచటానికి ప్రయత్నించండి. మనం ప్రజల దగ్గరకు వెళ్ళాలి.

**స్నేహం నిద్రపోతే ద్వేషం పనిచేస్తుంది. ద్వేషాన్ని నిద్రపుచ్చి స్నేహానికి అవకాశం యివ్వాలి.**



వారిని ప్రేరేపించాలి. రాజనీతి లేదా దేశసేవ అంటే అంతకంటే ఎక్కువ ఏమీ లేదు. మిత్రులారా! మీరు సమాజంలోనికి వెళ్ళండి. ప్రజలవద్దకు వెళ్ళండి. వారికి కర్తవ్యమును తెలియజేయటం, బాధ్యతను గుర్తుచేయటం, సామాన్య మానవుడు గొప్ప వ్యక్తిగా తాయరు కావటం గురించి తెలియచెప్పాలి. తన దేశ బాధ్యతలకు వ్యతిరేకంగా ఏ వ్యక్తి అయినా ఎలా ఉండగలడు? మంచి సమాజాన్ని నిర్మించటం కొరకు గూండాయిజం మరియు ఇతర దుర్లక్షణాలకు విరుద్ధంగా ఎలా ఉండాలి అని శిక్షణ ఇవ్వటం నా మరియు మీ పని.

గుండాయిజం పోలీసుల వలన నిరోధించబడదు. దీనిని మీరు నేను నిరోధించగలం. ఎలా మరియు ఎప్పుడు? మనం జటాయువును ఉదాహరణగా తీసుకొనవచ్చు. ఒక క్రూరుడు ఒక పతివ్రతామూర్తి అయిన స్త్రీని దొంగిలించుకుని పోవటం జటాయువు చూశాడు. అటువంటి గుండాలు ఇప్పుడు కూడా ఉన్నారు. అలాంటి ప్రజా పీడితులతో మనం యుద్ధం చేయాలి. మన దగ్గర కత్తిలేదు. రావణుని దగ్గర ఉంది. కానీ మన దగ్గర ఆత్మబలం ఉన్నది. ఆత్మబలం గొప్పది – కత్తికాదు అని రావణునితో యుద్ధం చేస్తుంది. రావణుడు జటాయువు రెక్కలను కత్తిరించి వేసెను. జటాయువు గాయపడి నేలపై పడెను. రాముడు వచ్చి జటాయువును లేపి తన గుండెలపై, పెట్టుకుని నిన్ను స్వర్గానికి పంపించనక్కరలేదు, నేను కేవలం నా బాధ్యతను మాత్రమే నిర్వర్తించాను. అత్యాచారము, గుండాయిజం ఉంటే దానిని వ్యతిరేకించాలి. ప్రజలందరూ ఒకటై వ్యతిరేకిస్తే సమాజంలో గూండాయిజం అంతరించిపోతుంది.

ప్రజల సహకారం లేకుంటే దేశ సమస్యలను పరిష్కరించలేం. ప్రజల సహకారం లేకుంటే దేశ సమస్యలను పరిష్కరించలేం. ప్రజల సహకారమును ఎవరు మేలుకొలపగలరు? ప్రజల సహకారమును ప్రభుత్వం జాగృతపరచలేదు. మేము జాగృతపరచగలం. ఎలా అయితే పక్షికి రెండు రెక్కలు ఉంటాయో, ఆ విధంగా ఒక రెక్క రాజ్యశక్తి, రెండవది ధర్మశక్తి. దీనినే మనం జనశక్తి, లోకశక్తి అంటాం. లోకశక్తి ఎంత బావుంటే ప్రభుత్వం అంత మంచిగా ఉంటుంది. ఒకే రెక్కతో పక్షి ఎగరలేదు. రాజ్యశక్తితో పనిచేయుటకు ఎంతోమంది వ్యక్తులు ఉన్నారు. ధర్మశక్తిని నేను నిర్వహిస్తాను. ప్రజలకు బాధ్యతను, కర్తవ్యాన్ని గుర్తుచేయాలి. చేస్తాను. మీరు వానప్రస్థ శిక్షణను తీసుకొని ప్రజలకు దీని స్వరూపమును తెలియచెప్పండి. ఇదే నేను మీకు ఇప్పటివరకూ చెప్పింది. ఇక ముందు కూడా ఇదే చెప్తూ ఉంటాను. మతం అంటే బాధ్యతను మేలుకొలపటం. ఇటువంటి మతమును నేను ప్రతివ్యక్తికీ నేర్పుతాను. ఎందుకంటే ప్రతివ్యక్తి మంచివానిగా తయారైతే, ప్రతికుటుంబం మంచిగా మారితే, సమాజం, దేశం మంచిగా ఉంటుంది. మహావీరుడు

**పదవులు, ప్రతిష్ఠలు శాలీనతను ప్రకాశింపచేయగలవి మాత్రమే.**

రాజ్యమునకు తిలోదకాలిచ్చి ఆధ్యాత్మికతను స్వీకరించి సమాజంలో దైవమును మేలుకొలిపి ప్రజలకు ఆధ్యాత్మిక శక్తి గురించి తెలియపరచాడు.

బుద్ధ భగవానుడు కూడా రాజ్యమును త్యజించాడు. అతను ప్రతి గ్రామమునందు భగవంతుని మేలుకొలిపాడు. పరమేశ్వరుని మేలుకొల్పిన తదుపరి రాజ్యశక్తి ఎందుకు మంచిగా చేయలేదు? అశోకుని మొదలుకొని హర్షవర్ధనుని వరకు వందలకొద్ది మందిని అతను మంచిగా మార్చాడు. వశిష్ఠుడు ఆధ్యాత్మిక శక్తిని అనుసరించాడు. అతను రఘువంశీయులై అనేకమంది రాజులను మంచిగా మార్చలేదా? అవును! మార్చాడు. మహనీయులందరూ ఆధ్యాత్మిక శక్తినే అనుసరించారు. చాణుక్యుడు చంద్రగుప్తుని మంచిగా మార్చలేదా? మార్చాడు. సమర్థ రామదాసు శివాజీ మొదలగువారిని మంచిగా మార్చాడు. మేము కూడా ప్రభుత్వమును, ప్రజలను మంచిగా మారుస్తాము. ప్రజలను, ప్రభుత్వమును మంచిగా మార్చటానికి నేను, మీరు కలసి చేస్తున్న ఈ పని చాలా గొప్పది. ప్రజలు మారినట్లయితే ప్రభుత్వం తనకు తానుగా మారిపోతుంది.

ఇదే నా భావి సందేశం. ఇదే మహావీరుని సందేశం. మీరు రాజకీయాలలోనికి ఎందుకు ప్రవేశించలేదు అని నన్ను ప్రశ్నించే వారికి నేను పదే పదే చెప్పే సమాధానం ఏమిటంటే రాజనీతి యొక్క పరిధి చాలా చిన్నది. ఆధ్యాత్మిక పరిధి పెద్దది. రాజనీతి యొక్క శక్తి తక్కువ. దాని వైభవం తక్కువ. ఆధ్యాత్మికశక్తి చాలా గొప్పది. సామర్థ్యం గలది. నా దగ్గర వ్యక్తి శక్తి ఉన్నది. నా దగ్గర 46లక్షల మంది వ్యక్తులున్నారు. మిత్రులారా! ఏ వ్యక్తికీ 'నేను రాజకీయములలోనికి ప్రవేశిస్తే సేవ చేసే అవకాశం కలుగుతుంది. నాకు గౌరవం లభిస్తుంది, అన్న ఆలోచన రాకూడదు, ఆధ్యాత్మికపరంగా మనం చేసే సేవ రాజకీయపరంగా మనం చేసే సేవ కంటే గొప్పది, అందుకే నేను రాజకీయంలోనికి చేరకుండా, రాజకీయాలను విడిచి పెట్టి, ధార్మికశక్తిలోనికి అడుగుపెట్టాను. ఈ రోజు జన్మించిన మహావీరుని మరియు హనుమంతుని జీవితం నుంచి నాకు సమాధానం లభించింది. ఈ ఉపన్యాసం ద్వారా మీరు రాజకీయం కంటే ధార్మికనీతి గొప్పది అని తెలుసుకోవాలి. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

1988లో చలికాలం నవంబర్ మాసం. గురుదేవులు తమ గదిలో కూర్చుని శిష్యులతో దర్శన శాస్త్రాన్ని చర్చిస్తూ ఉండగా, ఒక శిష్యుడు – "గురూజీ మీరు ఎప్పటికీ మా మధ్యనే ఉంటారు కదా! చనిపోరుగా!" అన్నాడు. అతని మూర్ఖత్వానికి నవ్వుతూ – 'నేను చనిపోవటమేమిటి? నేను శాశ్వతుడను. శరీరం వరకు అయితే, ఈ కుర్తా విప్పి పారవేసినట్లే





దీన్ని కూడా విప్పి పారేస్తాను' అన్నారు. 'నేను మీ నుంచి దూరం కాను. శాంతికుంజ్‌లోనే ఉంటాను' అనేవారు. ఈనాడు వారు శరీరాన్ని కుర్తావలెనే విప్పి పారేశారు. శిష్యులకు మాత్రం 'నేను శాశ్వతుడను' అనే మాటపై నమ్మకం ఉంది. ఆయన ఇదివరకటి కన్నా ఎక్కువగా శాంతికుంజ్‌లో వ్యాపించి ఉన్నారు.

21వ శతాబ్దం – ఉజ్జ్వల భవిష్యత్తు

## స్వయంకృషి బాలుడు

ఫ్రాన్సులో గాయని మెలిథాన్ దగ్గరకు ఒక పేద బాలుడు జీర్ణ వస్త్రాలతో వచ్చి దీనంగా నిలబడ్డాడు. ఆమె హృదయం ద్రవించింది. ఆదరంతో దగ్గరకు తీసుకుని నీకేమి కావాలని ప్రశ్నించింది. బాలుడు వినయంతో నాపేరు పియరే. మా అమ్మకు జబ్బు చేసింది. వైద్యం చేయించటానికిగాని, ఆహారం ఇవ్వటానికిగాని నా వద్ద ఏమాత్రం పైసలు లేవు అని చెప్పి తల వంచుకున్నాడు. అయితే నీకు ఆర్థిక సహాయం కావాలి అంతేనా? అన్నది మెలిథాన్. పియరే కాదన్నాడు. ఆమె ఆశ్చర్యపోయింది. అయితే ఎందుకు వచ్చావు? అని ప్రశ్నించింది. బాలుడు వినయంగా బదులు చెప్పాడు.

"నా ప్రతిభనుగాని, శక్తిని గాని మీరు స్వీకరించి దానికి తగిన విలువ చెల్లించే ఏర్పాటు చేయండి. ఆ సొమ్ముతోనే అమ్మ కోలుకుంటుంది అని నా విశ్వాసం. ఉచితంగా స్వీకరించిన వాటివలన సత్ఫలితాలు రావు" అన్నాడు ఖచ్చితంగా, ఆమె తనలోని ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని వ్యక్తం కానీయకుండా సాధారణ శైలిలో "బొత్తిగా చిన్న పిల్లవాడివి. ఏం పని చేస్తావు?" అన్నది. బాలుడు మలినమైన జేబు నుండి ఒక కాగితాన్ని తీశాడు. "నేను ఒక చిన్న కవిత వ్రాశాను. మీరు గాయని కాబట్టి ఈ కవితను ఒక గాన సభలో పాడండి. మిమ్ములను సత్కరించి యిచ్చిన ధనాన్ని నాకు ఇవ్వండి" అన్నాడు. ఆ కాగితం ఆమె చేతిలో పెట్టాడు. మెలిథాన్ కన్నులు చెమర్చాయి. ఆ బాలుని దగ్గర కూర్చోబెట్టుకుని ఆతని కన్నులలోకి చూస్తూ ఆ సాయంత్రం సభలో జాలిగా పాడి వినిపించింది. వినేవారి కన్నులు కూడా నీటితో నిండిపోయాయి. ప్రజలు గొప్ప గొప్ప కానుకలను ఇచ్చి మెలిథానును ప్రశంసించారు. ఆమె ఆ సత్కారానికి అర్హుడు పియరే అని చెప్పి బాలుని పరిచయం చేసింది. వచ్చిన డబ్బును మొత్తం అతనికే ఇచ్చి తల్లి వద్దకు పంపివేసింది. బాలుడు తల్లికి వైద్యం చేయించుకున్నాడు.

ప్రజ్ఞా పురాణము – శిశు నిర్మాణ ప్రకరణం

# శక్తిపాతము - కుండలినీ జాగరణ

1978 ఫిబ్రవరి 12వ తేదీన వసంత పర్వం సందర్భాన శాంతికుంజ్‌లో చేసిన ప్రసంగపాఠం.

మిత్రులారా!

వసంత పంచమి ఉత్సాహభరితమైన పండుగ. ప్రేరణనిచ్చే శుభదినం. ప్రకాశాన్నందించే శుభదినం. వసంత ఋతువు ఉత్సాహాన్ని తీసుకవస్తుంది. ఉల్లసాన్ని తీసుకవస్తుంది. సమర్థగురు రామదాసు జీవితకాలంలో ఈ రోజులలోనే ఒక ఆలోచన వచ్చింది. జీవితాన్ని ఎందుకు సమర్థవంతంగా ఉపయోగించు కోకూడదు? మన జీవితాన్ని ఎందుకు సార్థకం చేసుకోలేకపోతున్నాం? ఒక వంక ఆయన వివాహానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమర్థ గురు రామదాసుకు, భార్య, భార్యకు పిల్లలు, ఆ పిల్లలకు పిల్లలు, వాళ్ళ పెళ్ళిళ్ళు, కాన్పులు యిదంతా ఒక సంకెలగా తోచింది. రెండవవైపు ఆయనకు ఆత్మనుండి సంకేతం అందింది పరమాత్మ నుండి సంకేతం అందింది, "నీ జీవితం యింత విలువలేనిది కాదు అది అమ్యూలమైనది. చాలా ప్రియమైనది. రా, నీకు యింకొక దారికి తలుపు తెరువబడుతుంది మహత్వంవైపుకు తీసుకుపోయేదారి అది" అని. సమర్థ గురుదేవులు ఆలోచనలో పడ్డారు. ఉల్లాసం వచ్చింది. ఉత్సాహం వచ్చింది అది ఆపటానికి గూడా శక్యంగానంత శక్తివంతమైన వెల్లువ. కిరీటం విసిరి పారేయడం వేరు. కంకణాన్ని విరగగొట్టి పారవేయటం వేరు. ఆ పిల్లవాడు పారిపోయాడు. ఎవరు? ఒక సాదా సీదా పిల్లవాడు! పరుగులు పెడుతూ పారిపోయి సమర్థగురు రామదాసుగా ఎదిగిపోయాడు.

ఇక్కడ నాలో ఉల్లాసం లోపలి నుండి వెల్లువలా పొంగి పొరలుతున్నప్పుడు దానిని ఎవరూ ఆపలేరు. వసంత ఋతువులో ఉల్లాసం తరలి వస్తుంది. బుద్ధ భగవానుని కథ గూడా అదే. ఒక వంక భార్య నిద్రపోతున్నది. ఒకవంక కుమారుడు నిద్రపోతున్నాడు. విశ్వమంతటా ప్రతిధ్వనిస్తున్న ఒక పిలుపు ఆయనకు వినబడింది; నీవు తెలివిగలవాడవని, నీవు ఆలోచనా శక్తి గలవాడవని, నీవు ధైర్యం, సాహసం గలవాడవని. నీవు యిద్దరికోసం మాత్రమే బ్రతుకు తున్నావా? భార్య కోసం, పిల్లవానికోసం బ్రతుకుతున్నావా? ఆ పని ఎవరైనా చేయగలరుగదా! అన్న అంతర్వాణిని విన్న మరుక్షణం ఆయన చర, చరా కదలిపోయారు. బుద్ధ భగవానుడుగా మారిపోయారు.

శంకరాచార్య స్వామిలో పెల్లుబికిన ఉల్లాసం గూడా ఈ ఋతువుకు సంబంధించినదే. శంకరుల తల్లి మా వాడు గొప్పవాడవుతాడని అంటుండేది. పెద్ద చదువులు చదివి గెజిటెడ్





ఆఫీసరు అవుతాడనీ, పెళ్ళయి కోడలు పిల్ల వస్తుందనీ, వాళ్ళ పిల్లలను ఆడిస్తాననీ ముచ్చటపడేది. అమ్మ పదే పదే అంటుండేది. "నేను చెప్పిన మాటలు వినకపోతే నరకానికి పోతావని" శంకరులనే వారు "సరే అమ్మవాట వినకపోతే నరకానికి పోతాను నరకానికీ, మహానరకానికి పోయినా సరే మంచి పనులు చేస్తాను". నా సంకల్పానికి విఘ్నంవస్తే ఆత్మ, పరమాత్మల మాట వినక ఎక్కడకు పోగలను? ఆలోచనలో పడ్డారు? ఎవరు? ఆదిశంకరులు.

అమ్మమాట లెక్కచేయరాదని శంకరులు నిశ్చయించారు. ఒకరోజున ఆయన నదిలో స్నానానికి పోయి, మునిగిపోతూ కేకలు పెట్టారు. అమ్మా నేనేం చేయను, నాకు మరణం ఆసన్నమయింది; శివుడు కనిపించి నేను సన్యాసం తీసుకుంటే నన్ను రక్షిస్తానన్నాడు. అని. పాపం, ఆతల్లి కడుపుతీపితో కేకలు పెట్టింది. నాయనా! నీవు బ్రతికి ఉంటే చాలు నిన్ను ఆ శంకరునికే అప్పగిస్తానని. వెంటనే శంకరులు నది ఒడ్డుకు ఈదుకు వచ్చారు. అమ్మా! యిప్పుడు నేను శంకర భగవానుని సొత్తుని, అన్నారు.

ఇటువంటి సంఘటనలు వసంత పర్వదినాన, ఎన్నో జరిగాయి అందులో ఒకటి నాకు సంబంధించినది. 55 సంవత్సరాల క్రిందట, వసంత పర్వ శుభదినాన, నా గురుదేవులు నా యింటికి వచ్చారు. నా సౌభాగ్యం నా ముంగిట వాలింది. వసంత పంచమి రోజున అందరికీ సౌభాగ్యం వస్తుంది. అందరికీ ఉల్లాసం వస్తుంది. ఒక తరంగం వస్తుంది. నా వద్దకు గూడా ఒక కెరటం వచ్చింది. ఆ శుభదినాన, నా గురుదేవుల రూపంలో, నా మాస్టర్ రూపంలో వచ్చింది. నా గురుదేవులు ప్రకాశరూపంతో వచ్చారు. మహా పురుషులెవరు వచ్చినా, ఏదో ఒకటి తీసుకువస్తారు. ఒక మహాశక్తి వచ్చినపుడు ఏదో ఒకటి తీసుకవస్తుంది. ఉత్త చేతులతో రారు వారెవరూ. నా గురువు కూడా, నా బాస్ కూడా, నా మాస్టర్ కూడా వసంత పంచమి రోజున సౌభాగ్యాన్ని తీసుకు వచ్చారు. దాన్ని మనం కలసి పంచుకుందాం. అదే సౌభాగ్యం మీ అందరికీ కలిగితే మీరంతా ధన్యులే. అటువంటి ఉల్లాసపు వెల్లువ వచ్చినపుడు ఏం జరుగుతుంది? ఆపటం కష్టమవుతుంది. మంట పైకి లేచేటప్పుడు అతి వేగంగా లేస్తుంది. ఏ మాత్రం అపధి ఉండదు. సమయం వచ్చినపుడు గాలివాన గూడా హఠాత్తుగా వస్తుంది. నా జీవితంలో గూడా అటువంటి తుఫాను వచ్చింది. నా గురుదేవులు వచ్చారు రాగానే ఆత్మ సాక్షాత్కారం చేయించారు. పూర్వ జన్మలను చూపించారు. వెళుతూ, రెండు వస్తువులనిచ్చి వెడుతున్నానన్నారు. ఆ రెండు వస్తువులను మనం శక్తి పాతమనీ, కుండలినీ జాగరణ అనీ అంటాం. రెండూ కొన్ని సెకన్లలో జరిగిపోయాయి. నా కనుల ముందు కొన్ని యితర వస్తువులు దర్శనమిచ్చాయి. నిషాలో ఉన్నవారికి మాత్రమే అవి

కొంచెం కనిపిస్తాయేమో, నాకు ప్రపంచమంతా మరోవిధంగా కనపడసాగింది.

శక్తిపాతం ఏ విధంగా చేశారు? శక్తిపాతం వల్ల ఏం జరుగుతుంది? శక్తిపాతమంటే మామాలూగా అనుకునే మాటలు. గురువు వద్ద నుండి కరెంటు ప్రవహిస్తుందనీ, అది శిష్యునిలో ప్రవేశిస్తుందనీ, అప్పుడు శిష్యుడు ఆపాదమస్తకం కంపించిపోతాడనీ! వాస్తవానికి అది శక్తిపాతం కానేకాదు. శారీరక శక్తిపాతం వల్ల ప్రయోజనం కలుగనే కలుగదు. శక్తిపాతమంటే చేతనాశక్తిపాతం. చేతనా శక్తిని ఉత్పన్నం చేసేది. చేతనా శక్తి భావనల రూపంలో, సంవేదనల రూపంలో కనిపిస్తుంది. శరీరంలో కుదుపు గూడా ఉండదు. దానికి చేతనతో, సాహసంతో మాత్రమే సంబంధం ఉంటుంది. చేతన యొక్క ఆ శక్తికి సాహసమని పేరు అప్పుడు సిద్ధాంతాలను, ఆదర్శాలను పట్టుకు వేలాడటానికి జీవితంలో పని పడుతుంది. దానికి చేపకు ఉన్నటువంటి సాహసం కావాలి. చేప ప్రవాహానికి ఎదురీదుతూ, ముందుకు పోతుంది. అది చేతనాశక్తి. అది సాహసం. ఆదర్శాలను జీవితంలో అలవరచుకోవటానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఎన్నో బలహీనతలు అడ్డుపడతాయి. లోభం, మోహం, వాతావరణం, మైత్రి, మిత్రులు అటువంటివి లక్షోపలక్షలు. ఇటువంటి బలహీనతలకు ఎదురొడ్డి చేప వలె, ధైర్యంగా ముందుకు సాగేవాడు ఆధ్యాత్మిక దృష్టిలో బలవంతుడు. నన్ను మా గురుదేవులు యిటువంటి శక్తివంతునిగా తయారుచేశారు. ఇరవై సంవత్సరాల వయస్సులోనే యిల్లు వదలి, వెళ్ళి కాంగ్రెసులో చేరిపోయాను. కొన్ని రోజులు కాంగ్రెసు కార్యాలు చక్కపెడుతూ, తరువాత జైలుకు వెళ్ళాను దీనినే ధైర్యమనీ, సాహసమనీ అంటారు. సిద్ధాంతాలకోసం, ఆదర్శాలకోసం మనిషిలో ఒక ఉన్మాదం పెల్లుబుకుతుంది. సామర్థ్యం వెలికి వస్తుంది. ఆదర్శవాది కాగలుగుతాడు. దీని పేరే శక్తిపాతం.

శక్తిపాతం ఏ విధంగా జరుగుతుందనటానికి మరో ఉదాహరణ. మీరాబాయి ఇంట్లో కూర్చుని ఏడుస్తున్నది. ఇంట్లో వాళ్ళంతా నీవు మన కుల గౌరవాన్ననుసరించి యింట్లోనుంచి బయటకు పోరాదని ఆంక్షలు విధించారు. మీరా గోస్వామి తులసీదాస్‌కు ఒక లేఖ ద్వారా తన బాధను వెల్లడించింది. తులసీదాస్ జవాబు వ్రాశారు. "పరిస్థితులు మారిపోతాయి. నీవు నీ మన స్థితిని మార్చుకో అప్పుడు పరిస్థితులు వాటంతట అవే చక్కబడతాయి' అని వ్రాస్తూ దాంతోబాటు ఒక కవితను గూడా వ్రాశారు.

"జాకే ప్రియనరామ వైదేహీ, తజియ తాహి కోటిబైరీ సమ యద్యపి పరమ సనేహీ" అని అది కవిత కాదు. శక్తిపాతం. శక్తిపాతాన్ని ఉదహరించటానికి ఆరెండు పంక్తులూ నాకు ఎంతో ఉపకరిస్తాయి. అవి చదవగానే నాలో ఉత్సాహం, సాహసం, పెల్లుబికి వస్తాయి. నాలో అపరిమితమైన శక్తి వస్తుంది. సిద్ధాంతాలను పాటించటంలో నాకు ఎదురైన

**మనం మేలుకొన్నప్పుడు నిద్రపోతున్నాం. నిద్రపోతున్నప్పుడు మేలు కొంటున్నాం.**



విరోధులలో శంకరాచార్యులు మహామండలేశ్వరులు, నా సన్నిహితులైన బంధుమిత్రులూ ఉన్నారు. బంగారు సంకెళ్ళను ఛేదించాను. జీవితాంతం నాకోసం, మీ కోసం సమాజంకోసం, సమస్త విశ్వకోసం, మహిళల అధికారంకోసం, ఒంటరిగానే ముందుకు చొచ్చుకుపోయాను. అవినీతితో పోరాడటం కోసం, యుగనిర్మాణ విచార క్రాంతి సూత్రపాతం చేశాను. ఈ దృష్టికోణంలో నేను రాజపుత్రుడిని. నాలో అంతటా పరశురాముని పద్ధతిలో రోమ రోమంలో శౌర్య సాహసాలు నిండి ఉన్నాయి. నేను మహామానవుడను. నా గురుదేవులు నాకిచ్చిన శక్తి పాతం. నాకు ధైర్య సాహసాల రూపంలో యిచ్చినది.

కుండలిని అంటే ఏమిటి? కుండలిని అంటే నేను కరుణ అంటాను. వివేకశీలత అంటాను. కరుణ అంటే యితరుల దుఃఖాన్నీ, బాధనీ చూచి భరించలేకపోవటం. వివేకమంటే పరిష్కారం కొరకు ఉన్నత మార్గాన్నాచరించటం. జపాన్ గాంధీగా పిలువబడే కాబాగా, తన జీవితకాలమంతా రోగులకు, వెనుకబడినవారికి, దరిద్రులకు, దీనులకు సేవచేశాడు. 24 గంటలూ ఆ సేవలోనే గడిపేవాడు. అదంతా జరిగింది కరుణవల్లనే. దీనినే నేను కుండలినీ జాగరణ అంటాను. దాని వల్ల మానవుని అంతరంగంలో కల్లోలం కలుగుతుంది. గగుర్పాటు కలుగుతుంది. ఒక వ్యధ కలుగుతుంది. భగవంతుడు ఒక వ్యక్తిలో ప్రవేశించినపుడు యిట్టి కరుణ పెల్లుబుకుతుంది. వ్యధ ఉద్భవిస్తుంది. భగవంతుడు మట్టిబొమ్మ కాదు. ఆయన ఒక చేతన. చేతనకు స్వరూపం ఉండదు. బ్రహ్మము చేతన. చేతన కేవలం సంవేదన. సంవేదన ఏవిధంగా కలుగుతుంది? వివేకశీలత రూపంలో, కరుణ రూపంలో కలుగుతుంది. ఆదర్శమానవుని అంతఃకరణ ఒక అయస్కాంతం వంటిది. అది యితరులవద్ద నుండి సానుభూతిని, ప్రజల నుండి సమర్థనను, భగవంతుని నుండి సహాయాన్ని ఈ మూడు వస్తువులనూ ఆకర్షించుకోగలుగుతుంది. కాగాబా వద్ద ఈ మాగ్నెట్ ఉన్నది. ఆయన దీనులకు సేవ చేయాలని సంకల్పించగానే, ఈ మూడు వస్తువులు ఆయనకు లభించాయి. మనిషి అంతరంగంలో కరుణ జాగృతం కాగానే, మహర్షికాగలడు, భారతదేశంలో ఋషుల ఇతిహాసాలన్నీ యిటువంటివే.

ఎవరికైనా, ఎప్పుడైతే కుండలిని జాగృతమవుతుందో, అప్పుడు బుద్ధి, సిద్ధులు వాటంతటవే వస్తాయి. చమత్కారాలు జరుగుతాయి. వాటిని అతడు చక్కగా వినియోగించి యితరులకు మేలు చేయగలడు. నా గురుదేవులు వచ్చారు. నా కుండలినిని జాగృతం చేస్తూవచ్చారు. నాకు లభించిన వివేకశీలతకు, కరణకు, బదులుతీర్చుకోవటానికి దానినంతటినీ ఖర్చు చేశాను. నాకు బదులుగా లభించినది తిరిగి, అపరిమితమైన సంతోషం, శాంతి ప్రసన్నత. నావద్దకు ఎవరైనా దుఃఖితులు, పీడితులు, కళ్ళనీళ్ళతో వస్తే ప్రాపంచిక

**సాహసించేవాడి వెనుకే అదృష్టం నడుస్తూ ఉంటుంది.**

దృష్టిలో వారికి తగినంత సహాయం చేయటం వల్ల నాకు ఎంతో సంతోషం కలుగుతుంది. శారీరక దౌర్బల్యం మొదలుకొని మానసిక దౌర్బల్యం వరకూ కలిగిన దుఃఖితులు, మానసిక దృష్టిలో బలహీనతలు వుండి పతితులైనవారు ఒకప్పుడు ధనికులై యిప్పుడు నిర్ధనులైనవారు నావద్దకు వచ్చి, సంతోషంతో తిరిగిపోతుంటే నాకు కలిగే ఆనందం వర్ణనాతీతం. ఇదంతా కుండలినీ చమత్కారమే.

ఈ రోజుల్లో నా మనస్సులో ఒకే ఒక వ్యధ మెదలుతున్నది. నావద్దకు వచ్చిన వారికి, నాకు లభించిన సౌభాగ్యంలో ఒక అంశ దొరికినా, వారికి పేరు, ప్రతిష్ఠ కలిగి అజరామరులు కాగలరు. చరిత్ర పుటలలో వారి పేర్లు లభింపబడతాయి. ప్రస్తుతం వారి జీవితంలో చుట్టుముడుతున్న సమస్యలు, ఆశాంతి, మటుమాయం కాగలవు. వారి సమస్యలను పరిష్కరించుకోవటమేగాక, వేలాది మంది యితరుల సమస్యలను గూడా పరిష్కరించగలుగుతారు. మీరు గురువుగారి వద్దకు వచ్చి కష్టాలు తీర్చమని అడగటం కాదు చేయవలసింది. గురువే మీ వద్దకు వచ్చి నాకు సహాయం చేయమని అడిగే స్థితికి మీరు ఎదగాలి. వివేకానందుని వద్దకు రామక్రిష్ణ పరమహంస వెళ్ళి నా యిక్కట్లు తీర్చమని అడిగాడు. నాదగ్గరకు నా గురుదేవులు వచ్చి నా కష్టాలను తీర్చమని అడిగారు. ఆయన యిలా అన్నారు. "ప్రపంచ స్వరూపం మారిపోవాలని నేను వాంఛిస్తున్నాను. చట్టం మారిపోవాలి. చట్రం మారిపోవాలి. ప్రపంచం కాయకల్పాన్ని పొందాలి". అది మీరొక్కరే చేయలేరా? నేను చేయలేను. మైక్ చేసే పని నాలుక చేయలేదు. రెండూ కలిస్తే వాణి ఎంత దూరమైనా వినిపిస్తుంది. నా గురుదేవులు వాక్కు అయితే నేను మైకుని. ఆయన విచారధారను విశ్వమంతటా వినిపించేలా వినిపిస్తాను. మీరు గూడా నాకువలెనే తయారుకావాలని నేను కోరుకుంటున్నాను. నా సమర్థతవలన నేను ఎన్నుకోబడ్డాను. మీరు గూడా యోగ్యతను సంపాదించుకోండి. అప్పుడు భగవానుని రెండు చేతులలోనూ ఉన్న శక్తిపాతం కుండలిని, మీకు గూడా లభిస్తాయి. అందుకు షరతు ఒక్కటే. మీరు యోగ్యతను, పాత్రతను సంపాదించుకొనండి. యోగ్యత లేకపోతే కష్టం. కుండలినీ జాగరణకు పాత్రత, శ్రద్ధ కలిగి ఉండాలనేది మొదటి షరతు.

ఈరోజు ఉన్నతాదర్శాలతో నిండిన నా జీవిత చరిత్రను (గురుదేవుల జీవిత చరిత్ర తెలుగులో ఆత్మకధ పేరుతో దొరుకుతుంది). చదువుతూ ఉండండి. ప్రతి వసంత పంచమికి నా అంతరంగంలో ఒక తరంగం ఉద్భవిస్తుంది ఒక వేదన ఉద్భవిస్తుంది. ఆ ఉత్సాహం, పొంగు, నా స్వార్ధంకోసం కాదు. సమాజం కోసం, లోకకల్యాణం కోసం, ధర్మంకోసం, సంస్కృతి కోసం, సేవకోసం. ఈ వసంతపర్వ శుభదినాన నాలో మూడు తరంగాలు

**మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా ఉన్నామో సమాజం చెబుతుంది.**



పొంగివచ్చాయి. మొదటిది, విశ్వమంతటా ఆస్తికతతో గూడిన వాతావరణం నిండి ఉండాలని. అస్తికతతో గూడిన వాతావరణం విస్తరించాలి. ఈశ్వరుని మాన్యతతోపాటు, అనేక సమస్యలు కలసివుంటాయి. ఈశ్వరుడు ఒక అంకుశం. ఆ అంకుశాన్ని మనం స్వీకరించాలి. కర్మఫల సిద్ధాంతాన్ని స్వీకరించాలి. ఒక సర్వోన్నత శక్తి నైతికశక్తి, ప్రపంచమంతటా పనిచేస్తున్నదన్న అనుభవం కలగాలి. దానితో అడుగు కలిపి నడిస్తే మనకు మంచి కలుగుతుంది. అదే ఆస్తికతా సిద్ధాంతం. దాన్ని వ్యాప్తి చేయడానికి మనం గాయత్రీ మందిరాలను నిర్మిస్తున్నాం. గాయత్రీ మాత అంటే అర్ధం, వివేకశీలత, కరుణ, పవిత్రత, శ్రద్ధ ఈ సద్గుణాలనన్నిటినీ వ్యాప్తి చేయటానికే ఇంటింటా మీ ఇళ్ళలో, బంధువుల ఇళ్ళల్లో గాయత్రీమాత చిత్రపటాన్ని పెట్టుకోమని నేనుకోరేది. ఇంటింటా, కుటుంబమంతటిలో ఆస్తికత యొక్క వాతావరణం నిండాలి.

గాయత్రీ, యజ్ఞపరంపర సజీవంగా ఉండాలని, నేను కోరుకుంటున్నాను. సంచార పుస్తకాలయాలతో మొదలుకుని, జ్ఞానరధాల వరకూ నడపటానికి రోజూ రెండు గంటల సమయాన్ని వినియోగించండి. ఈ రెండు గంటలూ భగవంతుని భజన చేసినట్లు. భజన అంటే అర్థం, భగవంతుని విచారధారను వ్యాప్తిచేయటం. మీరు గూడా కొంత సమయాన్ని గాయత్రీ పూజకు కేటాయించండి. నావద్దనుండి, నా గురుదేవులు సమయదానం కోరినట్లుగానే, మీ వద్దనుండి గూడా నేను సమయదానాన్ని కోరుతున్నాను. మీ సమయంలో కొంత భాగాన్ని ఆస్తికతను వ్యాప్తిచేయటానికి ఉపయోగించండి. కొంత త్యాగం చేసినపుడు మాత్రమే ప్రతిఫలం వస్తుంది.

ఈ మధ్యనే బ్రహ్మవర్చస్‌ను గురించి ప్రకటన చేయబడింది. బ్రహ్మవర్చస్ అనేది ఒక సిద్ధాంతం. మనుష్యుని అంతరంగంలో నిక్షిప్తమై ఉన్న, అనంతమైన శక్తిని నిద్రలేపాలి. అట్టి జాగరణకు తపస్సు కావాలి. తపస్సు చేయటం వల్లనే నేడు నాలోని నిద్రాణ శక్తులను జాగృతం చేశాను. తపస్సు చేయటం అంటే ఆహార విహారాదుల నుండి బ్రహ్మచర్యం వరకూ గల బాహ్య సాధనతో పాటు, అంతరాత్మను, చేతనను గూడా తపింపచేయాలి. తపసు&సతో శక్తులు కలుగుతాయి. మనుష్యునిలో దైవత్వం ఉదయిస్తుంది. అందుకు గాను, సామాన్య జీవనంలో ఆస్తికతను కలిగి ఉండి, బాహ్య జీవనంలో తపశ్చర్యను అవలంబించాలి. ఆస్తికత అంటే అర్ధం సత్ప్రవర్తన. తపశ్చర్య అంటే లోకహితము కొరకు, సిద్ధాంతముల కొరకు కష్టాలను సహించటం. తపస్సు ఎలా చేయాలనేది బ్రహ్మవర్చస్సులో నేర్పబడుతుంది. అది ఒక ప్రతీక, ఒక సింబల్. ఒక స్థానం. మనుష్యుని అంతరంగంలో దైవత్వం ఉదయించటం, ధరిత్రిపై స్వర్గం అవతరించటం అనేవి నా ప్రస్థానంలో రెండు

**ఉత్తరాలు దూరంగా ఉండేవారికి దగ్గరితనం అనుభవింప జేస్తాయి.**

మెట్లు. నా కుండలినీ, శక్తిపాతం ఈ రెండు ప్రయోజనాల కొరకే. తపస్సులో నిమగ్నం కావటం, ప్రజోపయోగం కొరకు జీవించటం అంటే మనుష్యునిలో దైవత్వం ఉదయించటమే.

ధరిత్రిపై స్వర్గావతరణ ఏమిటంటే, మంచి వాతావరణాన్నే స్వర్గం అంటారు. స్వర్గం వైకుంఠంలోనే లేదు. భూమి మీద గూడా ఉండవచ్చు. ఎక్కడ మంచి మనుష్యులు, ఉన్నతులు, నీతిమంతులు నిండి ఉంటారో, ఆ ప్రదేశమే స్వర్గం. ధరిత్రిపై స్వర్గాన్ని నిర్మించేటందుకు ముందు ఒక ప్రాంతాన్ని, ఒక గ్రామాన్ని ఎంచుకుని, దానిని త్యాగంచేసే, దేశ సేవ చేసే, సిద్ధాంతాలను విశ్వసించే, ఆచరించే, నవ్వుతూ, నవ్విస్తూ, శాంతితో ప్రేమతో అన్యోన్యంగా కలసి మెలసి జీవించే సముదాయంతో నింపాలని నా కోరిక. అందుకు నమూనాగా నేను గాయత్రీ నగర్ (శాంతికుంజ్)ను రూపొందించాను. నేను వాల్మీకి మహర్షిని. వాల్మీకి మహర్షి లవ, కుశులను తీర్చిదిద్దినట్లు, నేను బాల, బాలికలను తీర్చిదిద్దుతాను. మహిళల నందరను సీతామహాసాధ్వివలె, తపస్వినులుగా, గర్వించే తల్లులుగా తీర్చిదిద్దుతాను. గాయత్రీనగర్, బ్రహ్మవర్చస్, రెండూ వసంత పంచమి రోజునే స్థాపించబడ్డాయి. అస్తికత కొరకు, జ్ఞానయజ్ఞం కొరకు, విచారక్రాంతి కొరకు ఇది నమూనా.

తపశ్చర్య సిద్ధాంతాన్ని సజీవం చేయటానికి, జ్ఞాన, విజ్ఞానాల కొరకు బ్రహ్మవర్చస్. ఆస్తికతను సజీవం చేయటానికి, ధరిత్రిపై స్వర్గావతరణకు, త్యాగం, బలిదానం, సేవచేసేవారికోసం, గాయత్రీనగర్. ఇక్కడకు వచ్చే వారంతా నా వద్ద నుండి ప్రేమను, సంస్కారాన్ని, ప్రేరణను, ప్రకాశాన్ని, ఆదర్శాలను, పొందగలరు. నైమిశారణ్యంలో సూత, శౌనకుల సంవాదం జరుగుతుంటే బ్రాహ్మణులు వింటుంటారు. జ్ఞానాధ్యయనం జరుగుతుంది. లోకోపకారం జరుగుతుంది. అటువంటి వాతావరణాన్ని యిక్కడ వ్యాపింపజేయాలని మా కోరిక. అంతా స్నేహ సద్భావనలతో నిండి, ప్రేమను గూర్చి, సమాజ సేవ గురించి, ఇతరులను ఉద్ధరించడం గురించి మాట్లాడండి. ఈ నగరం భావి జీవితానికీ, భూతల స్వర్గానికి నమూనాగా ఉండాలని నా కోరిక. శాంతి పరమార్థాలు ఎక్కడ వుంటే అదే స్వర్గం. మీ ఉద్దేశాలు ఉన్నతంగా వుంటే, మీ జీవితంలో లోటు ఉండదు. పరాభావం కలుగదు. అభావం వుండదు. ఇది నాకు నా గురుదేవులు యిచ్చిన ఆశ్వాసన. దానినే మీకు నేను అందిస్తున్నాను.

నా యింకో కోరిక మిగిలిపోయింది. వసంత పర్వదినాన, మీ అందర్నీ పిలిచి, నా అంతరంగంలో దాగివున్న వ్యధను, కరుణను, జీవితాన్ని పవిత్రం చేయటానికి నేను పడే సంవేదనను, దేవత్వాన్ని వెలికితీసి, మీకు చూపాలి. మీకు ఈ వస్తువులు యిష్టమైతే చూడండి. చేతనైతే కొనుక్కొని తీసుకుపోండి. నా గురువునుండి నేను అనుగ్రహాన్ని కొనుక్కొ





న్నాను. మీరు గూడా నావద్ద నుండి అనుగ్రహాన్ని కొనుగోలుచేయండి. శాంతిని కొనండి. మహత్వాన్ని కొనండి. విశ్వంలో శ్రేష్ఠమైన ప్రతిదాన్నీ కొనండి. వాటినన్నిటినీ కొనుక్కుంటే మీరు ధన్యులవుతారు. కొనుక్కోవటానికి ఎక్కడికీ పోనవసరంలేదు. నా గురువుగారు నాకు యిచ్చినట్లు, శక్తిపాతాన్ని, కుండలినిని, మీరూ నావద్దనుండి పొందగలరు. దాని ఖరీదు మాత్రం పాత్రత, శ్రద్ధ, సచ్ఛీలము, సత్ప్రవర్తన, సద్విచారము, అంశదానం, సమయదానం, విచారక్రాంతికి దోహదం చేయడం, అఖండజ్యోతి, గాయత్రీ పరివార్ వంటి పత్రికలను, యుగసాహిత్యాన్ని చదవడం, చదివించడం, ప్రచారం చేయటం వంటివి.

1966లో ఒక కార్యక్రమంలో గురుదేవులు ప్రవాసానికి వెళ్ళారు. గ్రామంలో కార్యకర్తలు ఆయనను తమ ఇంటికి తీసుకువెళ్లారు. దర్శనానికి వచ్చిన అనేక మంది ప్రజలలో ప్రక్కింటి నవవివాహిత వధువు కూడా ఉన్నది. ఆమె ఒంటి నిండా అలంకరించిన నగలు చూచి గురుదేవులు ఎందుకు అన్ని నగలు ధరించావని అడగగా, ప్రక్కనే ఉన్న ఒక ప్రౌఢ నగలు ధరిస్తే స్త్రీ, సౌందర్యం ఇనుమడిస్తుందని అన్నది. గురుదేవులు భావావేశ పూరితులై "ఆ భ్రమలో ఉండటం వల్లనే స్త్రీలు నగలనే సంకెళ్లు ధరిస్తున్నారు. నిజానికి సుందరమైన పనులే సౌందరాన్ని పెంచుతాయి". అని చెప్తూ ఉండగా ఆయనలో ఈశ్వర చంద్ర విద్యాసాగర్ పోలిక కనిపించింది.

## స్వాభిమానం

స్కూలు చదువులు పూర్తిచేసి కాలేజీ చదువులో ప్రవేశించిన సుభాష్‌కు కాలేజీ అధ్యాపకుడైన సి.ఎఫ్. ఓటన్ తరచుగా భారతీయ జీవన విధానాన్ని హేళన చేస్తూ ఉండడం నచ్చలేదు. ఆ ఇంగ్లీషు అధ్యాపకుడు భారతీయుల పట్ల ఏహ్య భావాన్ని కల్గించటమే తన పరమ ధర్మంగా భావించేవాడు. బోసు ఆయనలో పరివర్తన కల్గించాలని సమయం కోసం చూస్తున్నాడు. ఒకరోజు యథాప్రకార శైలిలో ఆయన భారతీయులను కించపరుస్తూ పాఠాన్ని ప్రారంభించాడు. చివరకు భరించలేక పోయాడు. రక్తం తుక తుక ఉడికిపోతోంది. లేచి కొదమసింహంలా ఉపాధ్యాయుని ముందుకు ఉరికాడు. అంతే. గురువుగారి చెంపను ఛెళ్ళుమనిపించాడు, "భారతీయులు స్వాభిమానధనులు. దేశప్రేమ, పౌరుషం ఊపిరిగా జీవిస్తున్నవాళ్ళు. ఈ సత్యాన్ని విస్మరించి వారిని రెచ్చగొడితే ఫలితం ఇలాగే ఉంటుంది. జాగ్రత్త" అని గట్టిగా హెచ్చరించాడు. కాలేజీలోని మిగతా వారందరు అవాక్కై చూస్తుండి పోయారు.

# సాధన - సమర్పణ - వాతావరణం

(1972–73 లో శాంతికుంజ్ పరిసరప్రాంతంలో ఇవ్వబడిన ప్రవచనం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

మిత్రులారా! కొన్ని పనులు ఇతరులు చేయగలిగినవి, కొన్ని పనులు స్వయంగా చేయవలసినవి. రెండింటినీ కలిపితే పూర్ణత్వం సిద్ధిస్తుంది. కేవలం ఇతరులు చేయటం వల్లనే ఏ పనీ జరుగదు. కేవలం మనం మాత్రమే ఏ పనీ చేయలేం. రెండింటి సహకారం ఉంటేనే ఏ పని అయినా జరుగుతుంది. భోజనం వండి ఎవరైనా ఇస్తారు. భోజనం చాలా రుచిగా ఉంటుంది. పుష్టికరమైనది కూడా. కానీ దానిని తిని, జీర్ణం చేసుకోవలసింది మీరే. నోటిద్వారా దానిని తీసుకోవాలి, నమలాలి. అలా కాకుండా ఇతరులనోటితో తీసుకుని, మీ కడుపులో దానిని ఉంచి జీర్ణం చేసి మీ రక్తంలో కలపటం అంటే అది అసంభవం కదా! ఈ పని ఎటువంటి పరిస్థితిలో అయినా మీరే చెయ్యాలి. ఇతరులు మీకు వండిపెడతారు. కాని దానిని తిని జీర్ణం చేసుకోవలసిన బాధ్యత మీదే. మీకు వివాహం జరుగుతుంది. మీకు మంచిది, అనుకూలవతి అయిన భార్య లభిస్తుంది. ఆమెను మీకు ఎవరిచ్చారు? ఆమె తల్లిదండ్రులు ఎంతో కష్టపడి యోగ్యురాలిగా తయారు చేశారు. అక్కడితో వారి పని పూర్తి అయిపోయింది. కాని మీ పని మాత్రం మిగిలి ఉంది. ఆమె మీ ఇంటికి వచ్చిన తరువాత ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలి, ఆమె బాధ్యతను మీరు స్వీకరించాలి. ఒకవేళ మీరు ఆమె బాధ్యతలు స్వీకరించకపోయినట్లయితే, ఆమె తిండి, నీరు మొదలగు వాటి గురించి మీరు పట్టించుకోనట్లయితే, ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన దానమును మీరు నిరర్థక పరిచినట్లవుతుంది.

స్నేహితులారా! మనం తయారు చేసినవి అన్నీ చాలా అందంగా ఉండవచ్చు. గొప్పవిగా ఉండవచ్చు. కానీ మనం చేయాల్సిన పనిని మనమే చేయాలి. ఏం చేయాలి, మీ కోసం ఒక వాతావరణమును ఏర్పరచుట కొరకు మిమ్ములను శాంతికుంజ్‌కు పిలవటం జరిగింది.





ఇక్కడ చేసే పనులు మీరు మీ మీ ఇండ్లలో కూడా చేసుకొనవచ్చు. ఇక్కడ ఉన్న సదుపాయములు అక్కడ ఉండవా? ఇక్కడ చెప్పబడే నియమ నిబంధనలను మీరు మీ ఇంటి దగ్గర కూడా పాటించవచ్చు. ఎందుకు పాటించలేరు? ఇక్కడ చేసే జపాలు మీ ఇండ్లవద్ద చేయలేరా? తప్పకుండా చేయగలరు. ఇక్కడ చేస్తున్న నియమాలను పుస్తకాలలో చదివి మీ ఇంటిలో చేయవచ్చు. కానీ ఇక్కడే ఎందుకు చేయవలసి వస్తుంది? ఇక్కడ వాతావరణం అటువంటిది. ఇటువంటి వాతావరణమును ఏర్పరచటం కొరకు నేను చాలా కష్టపడ్డాను. మీరు ఈ వాతావరణం యొక్క గొప్పతనమును అర్థం చేసుకోండి.

ఒకసారి వశిష్ఠ మహర్షి రామునితో ఇలా అన్నాడు. "రామచంద్రా! వృద్ధాప్యం వచ్చేసింది భగవంతునిపై దృష్టిని కేంద్రీకరించాలి. రామచంద్రుడు "అయితే ఏం చెయ్యాలి" అని అడిగాడు. అప్పుడు వశిష్టుడు "ఇక్కడ ఎలా చెప్తాను. దాని కొరకు ఉపయుక్తమైన వాతావరణం ఉండాలి". అటువంటి వాతావరణం ఇక్కడ ఎక్కడ ఉంది? నువ్వు నివసించే ఈ అయోధ్య వాతావరణంలో అటువంటి అవకాశం లేదు. ఇక్కడ నీ కుటుంబం ఉంటుంది. బంధువులు ఉంటారు. రాజోద్యోగులు వస్తూ ఉంటారు. వాళ్ళంతా నీకు విసుగును కలిగిస్తూ ఉంటారు. ఇక్కడ ఆధ్యాత్మికత వికసించటానికి ఎటువంటి అవకాశం లేదు. నీవు అయోధ్యను విడిచి పెట్టెయ్యాలి. వీటన్నింటితో నీకు బంధం ఉన్నంతవరకూ భగవంతునిపైకి నీ మనసును కేంద్రీకరించలేవు. కాబట్టి నువ్వు ఇక్కడ నుండి వెళ్ళిపోవాలి. అప్పుడు రామచంద్రుడు "ఎక్కడికి వెళ్ళాలి" అని అడిగెను. వశిష్ఠుడు "మనకు దగ్గరలోనే ఆ ప్రాంతం ఉంది, అని చెప్పెను. వశిష్టుని గుహ హిమాలయాలపై ఉంది. అక్కడికి అతను ఆ నలుగురు అన్నదమ్ములనీ పిలిచెను. రామచంద్రుడు దేవ ప్రయాగ యందు నివసించెను. లక్ష్మణుడు కూడా అక్కడే వుండెను. ఇప్పుడు దానిని "లక్ష్మణ ఝూలా" అని అంటారు. భరతుడు ఋషికేశ్ నందు, శత్రుఘ్నుడు ముని ద్వీపమునందు ఉండెను. నలుగురు సోదరులు వేర్వేరు ప్రదేశాలలో నివసిస్తూ వశిష్ఠుడు సూచించిన మార్గమునందు శిక్షణ పొందారు. అయితే అయోధ్యలో ఏమిటి లోపం? హిమాలయాలలో ఉన్నటువంటి వాతావరణం అయోధ్యలో లేదు. వేల సంవత్సరాల నుండీ ఎంతోమంది అక్కడ తపస్సు చేస్తున్నారు. సాధన చేస్తున్నారు. అటువంటి సంస్కారవంతమైన వాతావరణం అయోధ్యలో ఎక్కడ ఉంది? అక్కడ ఎప్పుడూ రాజ్య వ్యవహారములు, గొడవలు దానాలు మొదలగునవి ఉంటాయి. కానీ తపస్సు యొక్క వాతావరణం ఉండదు. విశ్వామిత్రుడు, ఇతర అనేకమంది ఋషులు చేసిన తపస్సు వలన హిమాలయాలు ఎంతో ఉచ్ఛస్థితిని పొందినవి. వశిష్ఠమహర్షి ఆజ్ఞను శిరసావహించి శ్రీరామచంద్రుడు కూడా దేవప్రయాగకు వెళ్ళాడు. అయోధ్యలో ఉండేటప్పుడు వశిష్ఠుడు

కూడా రామచంద్రునికి ఆధ్యాత్మిక పరమైన సూచనలు ఇవ్వలేదు. కేవలం రాజ్య వ్యవహారాలలోనే సలహాలు ఇచ్చాడు. నలుగురు సోదరులతో వశిష్ఠుడు అక్కడే నివసించాడు.

కేవలం ఆధ్యాత్మిక జీవనంలోనే కాదు, సాంసారిక జీవనంలో కూడా వాతావరణం యొక్క ప్రాముఖ్యత ఉంది. మీకు సాంసారిక జీవన వ్యవహారాల గురించి తెలుసా? సాంసారిక జీవనంలో సరి అయిన వాతావరణం లేనట్లయితే ఎన్నో కష్టాలు ఏర్పడతాయి. సుగంధపూరితమైన చందన వృక్షాలు మైసూర్ నందూ, కేరళ నందూ మాత్రమే ఉంటాయి. ఇక్కడ ఉన్న చెట్లను తీసుకుని వెళ్ళి మరియొక ప్రదేశంలో నాటినట్లయితే అక్కడ చెట్లు పెరుగుతాయి. సుగంధం మాత్రం ఉండదు. అక్కడి సుగంధాన్ని ఇక్కడకు తీసుకురాలేమా? అదే వాతావరణం యొక్క ప్రాముఖ్యత. నాగపూర్ కమలాల గురించి భూసావల్ అరటిపండ్ల గురించి మీకు తెలుసా? తెలియదా? అక్కడ కమలా చెట్లనీ, అరటి చెట్లనీ ఇక్కడ వేసి చూడండి. ఆ రుచి, తీయదనం వీటికి వస్తుందా? ఊహూం! ఆ రుచిని పొందలేరు. కారణం, వాతావరణం, బెంగాల్ ప్రాంతీయులు సన్నగా ఉంటారు. పాదాలు చిన్నవిగా ఉంటాయి. తీర ప్రాంతాలలో ఉండేవారు పొడవుగా లావుగా ఉంటారు. వాళ్ళేం తింటారు? వాళ్ళు పప్పు, రొట్టె తింటారు. వాళ్ళంతా లావుగా, బెంగాల్ వాసులు అంత సన్నగా ఎందుకు ఉంటారు? ఇదంతా వాతావరణం వల్లనా?

ఈ సందర్భంలో నాకు ఒక పాత విషయం జ్ఞప్తికి వస్తోంది. శ్రావణ కుమారుడు తన తల్లిదండ్రులను భుజాలపై కూర్చుండబెట్టుకుని వారిని తీర్థయాత్రలకు తీసుకుని వెళ్ళాడు. ఉత్తరప్రదేశ్‌లో మీరట్ వద్ద ఒక ప్రదేశం ఉన్నది. అక్కడ శ్రవణుడు ఆగి ఈ విధంగా తన తల్లిదండ్రులతో అన్నాడు. 'మీ కళ్ళు పోయాయి, కానీ కాళ్ళు చేతులు సరిగ్గానే ఉన్నాయి కదా! మీరు కర్రల సహాయంతో నా వెనుకనే నడవచ్చు కదా! నా భుజాలపై కూర్చోవటం దేనికి?' అని. శ్రవణుని తల్లిదండ్రులు ఇది విని ఎంతో ఆశ్చర్యపడ్డారు. "నీ భుజాలపై మేము కూర్చోవటానికి కారణం మా కుమారుడు ప్రపంచంలోనే గొప్ప పుత్రునిగా పేరు పొందుతాడని, ప్రపంచమంతటికి మార్గదర్శకుడు అవుతాడని, అందరికీ ఉదాహరణగా నిలుస్తాడు అని మేం ఈ విధంగా కూర్చుంటున్నాం" అని అన్నారు. మరల ఇలా అన్నారు. "నీవు ఎలా చెబితే మేం అలానే చేస్తాం. ఈ రాత్రికి మేం ఇక్కడ ఉండం. ఇక్కడ నుండి మేం చాలా దూరం వెళ్ళాలి అనుకుంటున్నాం. ఈ ప్రదేశాన్ని ముందు దాటిపోవాలి అనుకుంటున్నాం". వారి మాటలు విన్న శ్రవణుడు ఆ ప్రదేశాన్ని దాటిపోయాడు. ఆ ప్రదేశాన్ని విడిచిపెట్టిన వెంటనే శ్రవణునికి ఎంతో ఆశ్చర్యం కలిగింది. ఏడుస్తూ ఇలా అన్నాడు. "నాన్నగారూ! మిమ్ములను నడవమని నేను ఎలా అనగలిగాను? నా అదృష్టాన్ని





జారవిడుచుకోవటమే కదా" దానికి శ్రవణుని తండ్రి, "నాయనా ఇందులో బాధపడవలసినది ఏమీ లేదు. ఈ ప్రదేశం అటువంటిది. ఇక్కడ మయుడు అను పేరు కల రాక్షసుడు ఉండేవాడు. అతడు ఇక్కడ తన తల్లిదండ్రులను చంపివేశాడు. ఆ సంస్కారం ఆ నేలపై పడినది. దాని ప్రభావం వల్లనే నీ మనసులోనికి అటువంటి ఆలోచన వచ్చింది. ఇప్పుడు మనం ఆ ప్రదేశం నుండి బయటపడ్డాం కనుక మరల మామూలుగా ఉన్నది" అన్నాడు.

వాతావరణం యొక్క ప్రభావం ఎటువంటిదో ఇప్పుడు నీకు అర్థం అయ్యింది అను కుంటాను. అందుకే మిమ్మల్ని హిమాలయ సమీప ప్రాంతాలకు పిలిచాను. హిమాలయాలు ఇక్కడినుండియే ప్రారంభం అవుతాయి. ఇది శివుని మరియు సప్తఋషుల స్థానం. స్వర్గం ఎక్కడ ఉంది? హిమాలయాలలో ఉన్న ఆ ప్రాంతమును 'నందన వనం' అంటారు. ఇక్కడే స్వర్గం ఉన్నది. గోముఖం కంటే ముందున్నది స్వర్గం నేలపైనే ఉన్నది. సుమేరు పర్వతం కూడా ఇక్కడే ఉన్నది. ఇక్కడే దేవతలు కూడా ఉంటారు. గొప్ప గొప్ప ఋషులందరూ సప్తఋషుల దగ్గర నుండీ సనకుడు, సనందుని వరకూ, నారదుని నుండీ ఆదిశంకరాచార్యుల వరకూ మహనీయు లందరూ ఇక్కడే సాధన చేశారు. అందువలననే హిమాలయాలకు తనదైన విశిష్టత ఉన్నది.

గంగయొక్క మహత్యం మీకు తెలుసా? లేదా? గంగ గురించి ప్రపంచమంతటికీ తెలుసు. భౌతిక పరంగా, ఆధ్యాత్మికపరంగా కూడా గంగ మహోత్కృష్టమైనది. మనం శాంతికుంజ్ స్థాపించిన దగ్గర గంగ ప్రవహిస్తూ ఉంది. ఈ స్థానం యొక్క మహత్యమును గురించి మా గురుదేవులు వర్ణిస్తూ ఇక్కడ సప్తఋషులకు సప్త గంగలు ఉండేవని చెప్పారు. రెండు గంగలు అదృశ్యం అయిపోయాయి. కానీ మిగిలిన అయిదు గంగలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. అదృశ్యం అయిపోయిన రెండు గంగలు ఎక్కడికి వెళ్ళాయి? ఆ స్థానంలోనే శాంతికుంజ్ నిర్మితమైనది. ఇక్కడ నుండి బయటకు ప్రవహిస్తూ ఉన్న ఒక ధారను బంధించి దానిని నేలపై ప్రవహింపచేశాం. ఇక్కడ గంగకు ఒక విశేషత ఉంది. హిమాలయ ద్వారం వద్ద శాంతికుంజ్ నిర్మించబడింది. ఇక్కడ సింహం, ఆవు కలిసిమెలిసి నివసిస్తూ ఉంటాయి. భారతదేశం అంతటా తిరిగినా కనిపించని వ్యక్తులు శాంతికుంజ్‌లో మీకు కనిపిస్తారు. అందుకే శాంతికుంజ్‌కు మిమ్మల్ని ఆహ్వానించాను.

అయితే గురువుగారూ! ఇంతటితో అయిపోయింది కదా! లేదు నాయనా! ఇంతటితో పూర్తి కాలేదు. దీనితోపాటు మీరు శ్రద్ధను అలవరచుకోవాలి. చేపలు పట్టువాడు నీటిలో తిరుగుతూ ఉంటాడు. అయితే అతనిలో శ్రద్ధ లేకుంటే ఏమీ ఉపయోగం ఉండదు. మీ పరిస్థితి కూడా అలాగే ఉంటుంది. శ్రద్ధ మరియు భక్తి లేకుంటే మంచి వాతావరణం

ఉన్నప్పటికీ ఉపయోగం ఉండదు. మనకు శ్రద్ధ ఉంటే గంగ మనను, మన పిల్లలను ఉద్ధరిస్తుంది శ్రద్ధ ఉంటే గంగ మనలను ఈ బాధల నుండి విముక్తి చేస్తుంది. శ్రద్ధ లేకుంటే గంగ కేవలం ఒక కాలువలా మామూలు నీరువలె ఉంటుంది. మీరు శ్రద్ధను పెంపొందించుకొనవలసిన అవసరం ఉంది. మీరు ఇక్కడ ఉండాలి అనుకుంటే దయచేసి మీ శ్రద్ధను మీరు అభివృద్ధి చేసుకోండి. సప్తఋషులలో ఒకరైన విశ్వామిత్రుడు గాయత్రిని గురించి తపస్సు చేసినది ఇక్కడే. విశ్వామిత్రుడు సప్తఋషులలో ఒకరు. విశ్వామిత్రుడు ఎక్కడ నివసించెను? అతని కుటీరం ఎక్కడ వుంది?ఇక్కడే ఉంది. ఇప్పుడు ఆ ప్రదేశంలో శాంతికుంజ్ ఉంది. ఇది విశ్వామిత్రుని ప్రదేశం.

వాతావరణానికి ఎంత ప్రభావం ఉందో మీకు తెలుసా? వర్షాకాలంలో గడ్డి పచ్చగా ఉంటుంది. వేసవిలో పసుపుగా మారుతుంది ఎందుకు? ఇసుక కూడా చూడగా చూడగా పసుపు రంగులోనికి మారుతుంది. వర్షాకాలంలో నలువైపులా పచ్చగా ఉంటుంది. మీరు ఎప్పుడైనా పొయ్యి దగ్గరగా కూర్చున్నారా? పొయ్యి వేడిగా ఉన్నట్లయితే దానికి సమీపంలో కూర్చున్న వారికి కూడా వేడిగా ఉంటుంది. మంచులో ఉన్నవారి శరీరం చల్లగా ఉంటుంది. మీకు కూడా అటువంటి అనుభవం ఎదురవుతుంది. ఇక్కడ వాతావరణం వలన మీరు పూర్తిగా లాభం పొందుతారు. దీనికొరకు శ్రద్ధ చాలా అవసరం. శ్రద్ధ మీలో లేకపోయినట్లయితే మీరు ఒక ఇల్లు చూసినా, క్వార్టర్ చూసినా, హోటల్ చూసినా, సత్రం చూసినా, ఆశ్రమం చూసినా ఒకటే. మీలో శ్రద్ధ ఉంటే అవే పుణ్యక్షేత్రాలు అవుతాయి. నేను దీనిని గాయత్రీ పుణ్యక్షేత్రంగా మలిచాను. పుణ్యక్షేత్రానికి ఉండవలసిన లక్షణాలన్నీ దీనికి ఉన్నాయి. ఇందులో నేను ఏ చిన్న లోపమూ చేయలేదు. దీనిని నేను చాలా గొప్ప పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాను.

రామచంద్రుడు పది అశ్వమేధ యజ్ఞాలు చేసెను. అందుకే దశాశ్వమేధ ప్రదేశం ఏర్పడింది. ప్రపంచంలో అనేక గొప్ప గొప్ప సంఘటనలు జరుగుతూ ఉంటాయి. గొప్ప గొప్ప ప్రదేశాలు ఉన్నాయి. ప్రకృతిలో గొప్ప సంఘటనలు జరిగే ప్రాంతాలు ప్రసిద్ధి చెందుతాయి. పుణ్యక్షేత్రం ఏర్పరచటం కొరకు ఆ నేలను సంస్కారవంతం చేయాలి. ప్రాచీన కాలములో ఋషులు గురుకులాలు ఏర్పరిచేవారు. ఆశ్రమాలు ఏర్పరిచేవారు. ఇక్కడ అనుష్ఠానాలు జరిగేవి. నేను కూడా అదే చేస్తున్నాను. ప్రతి సంవత్సరం నవరాత్రులందు 24 కోట్ల పురశ్చరణలు జరుగుతాయి. ప్రతిరోజూ తొమ్మిది కుండీలతో వేలమంది ఆహుతులతో యజ్ఞం చేస్తూ ఉంటారు. అఖండదీపం నిరంతరం వెలుగుతూ ఉంటుంది. అనేకమంది తపస్సు చేస్తూ ఉంటారు. అదృశ్యరూపంలో మా గురుదేవులు ఇక్కడికి వస్తారు.

**ఇతరులను ద్వేషించడమంటే, ఎలుక ఉన్నదని ఇల్లు తగలబెట్టుకోవడం లాంటిది.**



మీకు శ్రద్ధ ఉంటే గాయత్రీ మాత సాన్నిధ్యాన్ని అనుభవించగలరు. మా గురుదేవుల ప్రాణచేతన అణువణువుగా ఇక్కడ నిండి ఉంటుంది. ఇక్కడ ఉంటే తల్లి గర్భంలో ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందగలరు. కోడి తన గ్రుడ్లను పొదిగినట్లుగా మా గుండెల్లో మిమ్మల్ని పొదువుకుంటాం. అందుకే శ్రద్ధను పెంపొందించుకోమని మీకు చెప్తున్నాను. మీరు మీ శ్రద్ధను వదులుకొన్నట్లయితే ఈ వాతావరణం వలన మీకు ఏ లాభమూ ఉండదు. ఇక్కడికి స్కూటర్లు, కార్లు ఉన్నవాళ్ళు, మోతుబరులు వస్తారు. కానీ వారంతా ఖాళీ చేతులతో వెళ్ళిపోతారు. కారణం? శ్రద్ధ లేదు. శ్రద్ధ లేకుండా బాహ్య ఆడంబరాలు ఎన్ని ఉన్నా ఏ లాభమూ ఉండదు.

ఈ రోజు మీకు శ్రద్ధ అనే భావం గురించి బాగా చెప్పాలి అనుకుంటున్నాను. శాంతికుంజ్ నుండి మీరు లాభమును పొందాలి అనుకుంటే శ్రద్ధను మీరు విడిచిపెట్టకూడదు. శ్రద్ధను జాగృతపరిస్తే ఇక్కడ అణువణువునా అమృతం వర్షిస్తుంది. మీరా ఒక రాయిని తీసుకుని దానిని తన భర్తగా, భగవంతునిగా భావించింది. ఆమె శ్రద్ధ వలన ఆ రాయి సాక్షాత్తూ భగవంతునిగా మారింది. మీరా విషం త్రాగినా ఏమీ కాకుండా గోపాలుడు ఆమెను కాపాడాడు. ఆమెకు ఏ నష్టమూ జరగలేదు. ఇదంతా ఎలా జరిగింది? గోపాలుని వలన. గోపాలుడు ఎవరు? ఒక రాయి. ఉహూఁ! కాదు మీరా యొక్క శ్రద్ధ వలన ఆసక్తి వలన రాయి గోపాలునిగా మారింది. ఇప్పుడు ఆ రాయి అక్కడే ఉంది. మీరు వెళ్ళి చూస్తే అందులో మీకు ఎటువంటి చమత్కారమూ కనిపించదు. రాతిలో చమత్కారము ఏముంటుంది? శ్రద్ధకే రాతిని భగవంతునిగా మార్చే శక్తి ఉంటుంది. ఏకలవ్యుని గురించి మీరు విన్నారా? అతను బోయవాని కుమారుడు. అతడు మట్టితో ద్రోణాచార్యుని వద్ద ముఖా ముఖంగా విద్యనభ్యసించిన కౌరవ, పాండవులకంటే గొప్పవాడయ్యెను.

రామకృష్ణ పరమహంస కాళీమాత పరమభక్తుడు. కాళీమాతకు పెట్టిన ఆహారం రామకృష్ణ పరమహంస తినేస్తున్నాడని ప్రజలు రాణికి ఫిర్యాదు చేశారు. రాణీ రాసమణి ఒకరోజు అతనిని గమనించసాగింది. రామకృష్ణ పరమహంస కాళీమాతతో ఈ విధంగా మాట్లాడెను. "అమ్మా భోజనం చెయ్యండి" కాళికాదేవి ఏమీ మాట్లాడలేదు రామకృష్ణుడు మళ్ళీ ఈ విధంగా అన్నాడు. "ఓహో! ముందు కొడుకు తింటే తరువాత తల్లి తింటుంది" అంటూ తాను ముందుగా తిన్నాడు. సగం తిన్న తరువాత కాళికాదేవితో "అమ్మా! ఇప్పుడు మీరు తినండి" అన్నాడు. అపుడు విగ్రహం యొక్క చేయి ముందుకు సాగి పళ్ళెంలో ఉన్న భోజనం తీసుకొని తినుట రాణీరాసమణి చూసెను. భోజనం అంతా విగ్రహం తినేసింది. ఖాళీ పళ్ళెము తీసుకుని రామకృష్ణ పరమహంస బయటకు రాగా అప్పుడు రాణి అతని

**ఆత్మ అవసరాలలో ఒక్కటి కూడా డబ్బు తీర్చలేదు.**

పాదాలపై పడిపోయెను. "స్వామీ! మీరు సాక్షాత్తూ కాళికా స్వరూపులు అన్నది. అది నిజమే అతడు తన శ్రద్ధతో రాయిని కాళీమాతగా చేశాడు. కాళికాదేవిని ఉద్యోగము ఇప్పించవలసినదిగా ప్రార్థించమని వివేకానందునికి రామకృష్ణ పరమహంస సలహా ఇచ్చెను. వివేకానందుడు వెళ్ళి దర్శించెను. అది ఆకాశమంత ఎత్తు భారీకాయంతో ఉన్నది. అది ఎలా ప్రతిష్ఠించబడింది? ఆ విగ్రహాన్ని రామకృష్ణ పరమహంస శ్రద్ధతో ఏర్పరిచాడు. ఆ విగ్రహం ఇప్పుడు కూడా అక్కడ ఉంది. కానీ ఇప్పుడు అందులో పదును లేదు. ఆ విగ్రహం యొక్క బంగారు నాలుకను దొంగలు తీసుకుని పోయారు. కానీ రాయిని దైవంగా మార్చిన ఘనత రామకృష్ణునిదే.

కబీర్‌కి దీక్ష ఇవ్వటానికి రామానంద అంగీకరించలేదు. కబీర్ అతని ఇంటి మెట్లపై నిద్రించాడు. రామానందుడు చీకటిలో అతనిపై కాలు వేశాడు. "రామ-రామ" అనుకుంటూ వెనక్కి జరిగాడు. కబీర్ రామానందుడు తనకు దీక్షను ఇచ్చాడని చెప్పాడు. అప్పుడు రామానందుడు నేను నీకు దీక్షను ఇవ్వలేదు. ఎందుకు తప్పుగా మాట్లాడతావు? అన్నాడు. దానికి కబీర్ లేదు, లేదు, మీరు నేను నిద్రిస్తున్నప్పుడు కాలు వేశారు. మెట్లపై రామనామస్మరణం చేశారు" అన్నాడు. మీరు శ్రద్ధలో ఉన్న గొప్పతనమును తెలుసుకోండి. శ్రద్ధ లేకపోయినట్లయితే ఇక్కడ నుండి రిక్తహస్తాలతో వెళ్ళవలసి వస్తుంది. నేను పడ్డ కష్టమంతా నిరుపయోగం అవుతుంది. దయచేసి మీరు మీలో శ్రద్ధను మేలుకొలపండి. దానికి కావలసిన పరిపూర్ణమైన వాతావరణం ఇక్కడ ఉంది. మీరు మీ కర్తవ్యాన్ని నిర్వహించి, నేను మా కర్తవ్యాన్ని నిర్వహించినట్లయితే ఈ కల్పసాధన మీకు సౌభాగ్యాన్ని ఇస్తుందని నా నమ్మకం. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

గోవు ఉన్నచోట పుణ్యము ఎప్పటికీ నశించదు. దాని మలమూత్రములలో శాంతి, పుష్టి ఉన్నవి. స్వాహా, స్వధా, వషట్, హంతకార్ ఇవి నాలుగు గో ధనము.

గో స్పర్శ వలన రోగములు నష్టమవుతాయి. గోవులకు ఆహారం యిచ్చిన వారికి స్వర్గం లభిస్తుంది. గో ధూళితో బుద్ధి, సంపద అభివృద్ధి అవుతాయి.

బ్రాహ్మణులు, ఆవులు ఒకే కులము, రెండు విధాలైన పనులు, ఒకరు మంత్రము వశంలో ఉంచుకుంటారు. మరొకరు యజ్ఞ హవిస్సు (ఘృతం)ను.

**పనిచేయని వాడికి నమ్మకమున్నా ప్రయోజనం లేదు.**

# ఆత్మ శోధన, ఆత్మ శుద్ధి మరియు కాయకల్పం

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

సోదర సోదరీమణులారా!

మీరు మీ పాపాలను ప్రాయశ్చితం చేసుకోవాలి. ప్రాయశ్చితం ఎలా చేసుకోవాలి? మీకు కొన్ని జరిగిన సంఘటనలను చెప్తాను. ఆమ్రపాలి వందల కొలది వ్యక్తుల జీవితాలను నాశనము చేసింది. ఎంతో ధనం కొల్లగొట్టి చెడు మార్గంలో నడిచింది. తన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవటం కొరకు బుద్ధ భగవానుని శరణు కోరింది. బుద్ధ భగవానుడు శరణు ఇచ్చాడు. కానీ నువ్వు వెనుక చేసిన పాపాలను తొలగించుకోవాలి. ఆధ్యాత్మిక ఉన్నతికి ఒక మంత్రం లేదా జపము మాత్రమే చాలదు అని చెప్పాడు. అప్పుడు ఆమ్రపాలి ఇలా అన్నది. "సరే! నేను పాపం చేసి ఏ డబ్బునైతే సంపాదించానో, ఆ ధనమును ప్రపంచం కోసం వినియోగిస్తాను". ఆమె వద్ద కోట్ల కొలది ధనం ఉన్నది. ఆ ధనమంతటిని తీసుకుని వచ్చి బుద్ధుని పాదాల వద్ద ఉంచి చెప్పింది. "నేను ఎలా అయితే అనేకమందిని భ్రష్టు పట్టించానో మీరు అలాగే ఎంతోమందిని మంచి మార్గంలో పెట్టారు. మనుషులను మంచి మార్గంలో పెట్టటానికి మీరు ఈ ధనమును వినియోగించండి". బుద్ధుడు ఆమ్రపాలి ధనంతో బౌద్ధ విహారాన్ని నిర్మించి, అక్కడ పరివ్రాజకులకు శిక్షణ నిప్పించాడు. ఈ విధంగా అవినీతిగా సంపాదించిన ధనమును మంచికి వినియోగించి ప్రాయశ్చిత్తం చేసుకొన్నది.

ఇదే విధంగా ఇంకొక వ్యక్తి ఉన్నాడు. అతని పేరు అంగులీమాలుడు. అంగులీ మాలుడు తన జీవితంలో ఎన్నో హత్యలు చేశాడు. ఎంతో ధనమును కొల్లగొట్టాడు. అతను బుద్ధుని శిష్యునిగా చేరటానికి, మంత్రం అడగటానికి వచ్చాడు. బుద్ధుడు నవ్వుతూ అడిగాడు. "నీవు మంత్రం తెలుసుకుని స్వర్గానికి వెళ్ళాలి అనుకుంటున్నావా? అని. అప్పుడు అంగులీమాలుడు "అవును ప్రభూ! ఏదో ఒక మంత్రం జపిస్తే వైకుంఠానికి వెళతారని నేను విన్నాను" అని అన్నాడు. బుద్ధుడు నవ్వి, "నీకు ఇది చెప్పినవాడు పిచ్చివాడై ఉంటాడు. అది విన్న నీవు ఇంకా పిచ్చివాడవై ఉంటావు. కేవలం రామనామం జపించటం దీనికి ఒకటే మార్గం.

**ఎక్కువ విషయాల గురించికాక, విషయాల గురించి ఎక్కువ తెలియటం ఉపయోగం.**

మనం ఏ తప్పునైతే చేశామో, దానిని సరిదిద్దుకోవాలి. అవినీతితో సంపాదించిన ధనమును మంచిపనుల కోసం వినియోగించండి. అంతే! అతడు ఆ విధంగానే చేశాడు. అంగులీమాలుడు కోట్లకొలది రూపాయిలను అలాగే ఖర్చు చేశాడు. బౌద్ధ మత గ్రంథాలను ఇతర భాషలలో అనువదించటానికి, ఆ గ్రంథాలను ఇతర దేశాలకు పంపించడానికి ప్రయత్నించాడు. అంగులీమాలుడు తన ధనమునంతటినీ ఇందుకోసమే ఖర్చు చేశాడు.

మీరు ఎన్నో పాపాలు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. ఇంతమందిని హతమార్చిన వారికి, కేవలం డబ్బుతో ప్రాయశ్చిత్తం కలుగుతుందా! ఆమ్రపాలి సాధువుగా మారి స్వామి వివేకానందుని వలె ఆసియా అంతా జ్ఞానం గురించి, సత్కర్మల గురించి శిక్షణనివ్వటానికి తిరిగింది. ఈ విధంగా ఆమె ధనమునే కాకుండా తన సమయాన్ని, తన శ్రమను అందుకే వినియోగించింది. చెడు పనులు చేయటానికి, చెడ్డ జీవితం గడపటానికి ఆమె ఎటువంటి ఉత్సాహం చూపించెనో, అదే విధంగా తన భావి జీవితం పునీతం చేసుకోవటానికి కూడా వినియోగించింది. అప్పుడే ఆమ్రపాలి నిజమైన సాధువు అయింది. అంగులీమాలుడు కూడా అలాగే చేశాడు. అంగులీమాలుని వద్ద ఉన్న ధనమంతటినీ బౌద్ధ గ్రంథాలు ప్రపంచంలో ఉన్న అన్ని భాషలలోనికి అనువదించటానికి వినియోగించాడు. ప్రాయశ్చిత్తం అంటే తన సమయాన్ని శ్రమను, మిగిలిన జీవితమును మంచి పనుల కొరకు వినియోగించటమే. అతడు అలాగే చేశాడు. అంగులీమాలుడు సాధువు అయ్యాడు. ప్రపంచమంతా సాధువుగా తిరిగి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. ప్రాయశ్చిత్తమునకు ఇంతకంటే వేరొక పద్ధతి లేదు. కాబట్టి మీరు మీ సమయాన్నివ్వండి. సమయం ఇవ్వకుంటే, నష్టపరిహారం పూర్తి కాదు. ప్రాయశ్చిత్తం పరిహాసం అవుతుంది.

భగవంతుడు గ్రుడ్డివాడు కాదు. పాపం చేసిన వారు చేతులు, కాళ్ళు జోడించితే, ముక్కు మూసుకుంటే, పూజలు చేస్తే, పంచామృతాలు త్రాగితే పాపం నుండి విముక్తి పొందుతారా? ప్రపంచంలో నియమం, వ్యవస్థ ఉన్నాయి. పాపం చేయండి, ప్రార్థనలు చేయండి, షట్కర్మలు చేయండి, గంగలో మునకలేసి మరణించండి. కానీ పాపం అంటే భయం ఉందా? లేదా? మనసు ఆలోచించే విధానాలలో ఇది ఒకటి. అంతే తప్ప ఇంకేమీ కాదు.

ఇక్కడ మీచే చేయబడుతున్న కల్ప సాధనలో అన్నం, ఆహారం తగ్గించవలసి ఉంటుంది. భోజనమును నియంత్రించాలి. రుచులను తగ్గించుకోవాలి. ప్రాయశ్చిత్తం చేసుకోవటానికి మీరు ఒక క్రొత్త పనిని ప్రారంభించవచ్చును. అది – సమయదానం చేయటం.





సమయదానం కొరకు ఏం చేయాలి? పూర్వం దీనికొరకు తీర్థయాత్రలు చేసేవారు. ప్రాయశ్చిత్తం కొరకు తీర్థయాత్రలు మాత్రమే చేసేవారు.తీర్థయాత్ర అంటే ఏమిటి? ధర్మ ప్రచారం చేస్తూ పాదయాత్ర చేయటాన్నే తీర్థయాత్ర చేయటం అంటారు. తీర్థయాత్ర అంటే గ్రామ గ్రామానికి తిరగటం, ప్రతి ప్రదేశానికి వెళ్ళటం, ప్రజలకు మంచి ఉపదేశం ఇవ్వటం, ప్రాచీనకాలంలో గోహత్య చేసినవారు ఆవు తోకను ఒక కర్రకు కట్టి, ప్రతి గ్రామానికి పట్టుకుని తిరుగుతూ, “మా వలన ఈ గోవు వధించబడినది. మేము కళంకితులం. మాకు కళంకం వచ్చింది”, మేం తప్పు చేశాం. కానీ మీరు మాత్రం ఏ తప్పు చేయకండి. మేం కోపంతో ఆవును హత్య చేశాం. మీరు అలా చేయకండి” అని ఉపదేశమిస్తూ తమ తప్పును చెపుతూ తిరిగేవారు.

మీరు ప్రతీ ప్రదేశానికి వెళ్ళి తీర్థ యాత్ర రూపంలో పాదయాత్ర చేయండి. పాదయాత్ర రూపంలో ప్రతి గ్రామానికీ తిరగటం, పాదయాత్ర యొక్క ఒక రూపం. ఇప్పుడు ఎంతో ప్రాచుర్యంలో ఉత్తరప్రదేశ్‌లో ఒక అలవాటు ఉంది. శివరాత్రి రోజు ప్రజలు గంగానది నుండి గంగాజలాన్ని తీసుకొనివచ్చి ఏదైనా దేవాలయానికి అర్పిస్తారు. భుజాలపై కావడి పెట్టుకొని తీసుకుని వస్తారు. అలా వస్తూ ఉన్నప్పుడు మార్గమధ్యంలో మంచి మంచి పాటలు పాడుతూ ఉంటారు. ప్రతి బాటసారికీ మంచి శిక్షణ లభిస్తుంది. బాటసారి ఏ గ్రామంలోనికి ప్రవేశించినా మంచి మంచి పద్యాలు జ్ఞానానికి చెందినవి, భక్తికి సంబంధించినవి వైరాగ్యానికి సంబంధించినవి, కర్తవ్య పరాయణతకు సంబంధించినటువంటి పద్యాలు పాడుతూ ఉంటాడు. ఇక్కడ ధర్మోపదేశం జరుగుతుంది. పాదయాత్ర జరుగుతూ వుంటుంది. వీనితో పాటూ జనసంపర్కం కూడా జరుగుతుంది. ప్రజలతో సంబంధం ఒకటవది, పాదయాత్ర రెండవది, మత ప్రచారం మూడవది. ఈ మూడు కలిస్తే అసలైన పాదయాత్ర జరిగినట్లు. కొంతమంది దేశ విదేశాలు తిరుగుతూ ఉంటారు. వారు కేవలం చూడటం కోసమే వెళ్తారు. వారిలో దర్శించే ఉద్దేశ్యం ఉండదు. కేవలం చూడటమే వారి ఉద్దేశ్యం. వారు చూడటం కోసమే వెళితే బదరీనాథ్ అయినా, కేదారనాథ్ అయినా ఒకటే. మందిరాలలో ఉండే బొమ్మలను చూడటానికి వెళతారు. దర్శించే ఉద్దేశ్యం వారిలో ఎక్కడ ఉంది? దర్శించటానికి దృష్టి కావాలి. అర్జునుడు శ్రీకృష్ణుని “భగవద్రూపాన్ని” చూపించుమని అడిగాడు. అప్పుడు శ్రీకృష్ణుడు “ముందు నీవు దృష్టిని పొందాలి” అని అనెను. అప్పుడు అర్జునుడు “నేను బాగానే చూడగలుగుతున్నాను. నీవు భగవంతుడవు కాదు. నేను భగవంతుని చూడాలి అనుకుంటున్నాను. కానీ దృష్టి వికసిస్తేనే దర్శనం చేసుకోగలుగుతాం. శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి చూడటానికి దృష్టిని ఇచ్చాడు. ఎవరైతే చూడలేరో అటువంటివారు

దేశ ద్రిమ్మరులు అనబడతారు. దేశ ద్రిమ్మరితనం వలన ఏమిటి ఉపయోగం? ఇది కేవలం మనోరంజనం కోసమే. కలకత్తా, బొంబాయి కాదు, బదరీనాథ్ వచ్చినా, వీటి మధ్య తేడా ఏమీ ఉండదు. రెండింటిలోనూ తిరగటమే ముఖ్య ఉద్దేశ్యం అయితే తీర్థయాత్ర వలన పుణ్యం ఎలా వస్తుంది? తీర్థ యాత్రల వెనుక ఉద్దేశ్యం, పని ఈ రెండూ ఉంటాయి. క్రియ అంటే మత ప్రచారమునకు పాదయాత్ర సంలగ్నం చేయాలి. ధర్మప్రచారానికి పాదయాత్రను జోడిస్తే మీరు చేసే తీర్థయాత్రకు ప్రతిఫలం ఉంటుంది.

ప్రాచీన కాలంలో ఋషులు ఇలానే చేసేవారు. ఇంటింటిలో దైవాన్ని మేలుకొలిపేవారు. ప్రతి ఇంటి ముందు నిలబడి పాటలు పాడేవారు. ఒక్కరైతే ఒంటరిగా, ఇద్దరైతే ఇద్దరూ కలిసి – దీనినే పరమేశ్వరుని మేలుకొలపటం అంటారు. ఆ ఇంటిలో నివసించే వ్యక్తులు ఇంటినుండి బయటకు వచ్చి, మహాత్ములు చెప్పిన విషయాలు వినేవారు, పాటలు వినేవారు, ఉపదేశమును వినేవారు. దీనినే మేలు కొలపటం అంటారు. ఇంటింటికీ వెళ్ళి జనసమూహంతో సంబంధం పెట్టుకునేవారు. వారు మీ దగ్గరకు వస్తారా? లేదు, మీ దగ్గరకు రారు. మేకల వద్దకు పొలాలు ఎలా రాగలవు? చెప్పండి. పొలాల వద్ద అంత సామర్థ్యం ఉంటే ఎవరికోసమో ఎందుకు ఎదురుచూస్తాయి? మిత్రులారా! ఇంటింటికీ, మీరు వెళ్ళవలసి ఉంటుంది. వారు మీ దగ్గరకు ఎలా రాగలరు? గుర్రపుబండి విరిగిపోయింది, ఏక్సిడెంట్ జరిగిపోయింది. అప్పుడు మీరు ఇలా అంటారు. “రండి బాబూ రండి! వినతిప్రతాలు వ్రాయండి, డబ్బులివ్వండి, అప్పుడు మేం మీకు సహాయం చేస్తాం.” అంత సామర్థ్యం ఉంటే పాడుపడిన గుర్రపుబండిలో ఎందుకు వస్తాడు? ఇది మీరు తెలుసుకోవాలి. వరదలు వస్తాయి, దుర్ఘటనలు సంభవిస్తాయి, కష్టాలు వస్తాయి, భూకంపాలు వస్తాయి, అంటువ్యాధులు వస్తాయి. అప్పుడు బికారులు, దుఃఖితులు మా దగ్గరకు వస్తారు. వినతి పత్రాలు సమర్పిస్తారు.  మిమ్మల్ని ప్రార్థిస్తారు అని ఎదురు చూడరు. మీరు కూడా భాగాన్ని పంచుకోవాలి. గాలి అందరికీ ఒకేలా చేరుతుంది. సూర్యుని కిరణాలు ప్రతి వ్యక్తి వద్దకూ ఒకేలా చేరుకుంటాయి. ప్రతి వ్యక్తికీ వెలుగునీ, వేడిమినీ ఒకేలా ఇస్తాయి. మీరు కూడా సూర్యునివలె, గాలివలె, మేఘాలవలె, ఎక్కడైతే జ్ఞానం యొక్క అవసరం ఉంటుందో, అక్కడికి వెళ్ళండి.

ఈ అవసరం వెనుకబడిన వారికి ఉంటుంది. చదువుకున్న వారికి ఇంకా ఎక్కువ అవసరమే ఉంటుంది. నిరక్షరాస్యులు ఒక విధమైన నిష్ప్రయోజకులు. ఇద్దరి మధ్యా పెద్ద భేదం ఏమీ ఉండదు. చరిత్రపరంగా చూసినా, ఆలోచనాపరంగా చూసినా, సమాజం అంతా ఒకే త్రాటిపై నడుస్తుంది. ఇందులో పేద, గొప్ప అన్న భేదం చూపించటం చాలా





కష్టం. చదువుకున్నవారు, చదువులేనివారు అన్న భేదం చూపించటం కూడా కష్టం. చెడుతో సంబంధం ఏర్పరచుకోవటం, దుర్భావనలతో సహవాసం చేయటం వంటివి అందరికీ సమానమే. చదువుకున్నవారు ఎక్కువ సంపాదించవచ్చు. చదువులేనివారు తక్కువ సంపాదించవచ్చు. చదువులేనివారు తక్కువ చురుకుగా ఉండవచ్చు. చదువుకున్నవారికి పెద్ద పెద్ద ఇండ్లు, భవనాలు, ధనం ఉండవచ్చు. గ్రామీణులకు పాతబడిన, చినిగిపోయిన వస్త్రాలు ఉండవచ్చు. కానీ గుణాత్మకంగా అందరూ ఒకే స్థాయిలో ఉన్నారు. అందువలన ప్రతి వ్యక్తీ ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. అంటే తీర్థయాత్రలు చేయాలి. ఇంటింటికీ వెళ్ళి ప్రజలతో సంబంధం పెట్టుకోవాలి.

ప్రజలతో ఎందుకు సంబంధం ఏర్పరచుకోవాలి? మతమును, న్యాయమును రక్షించటం కోసం, ఆలోచనా వికాసం కోసం,  ఆదర్శమును పెంపొందింపచేయటం కొరకు, ఇంటింటికీ మీరు వెళతారు. ఎందుకు వెళతారు? భిక్ష అడగటానికా? కాదు మేము జన జాగృతం చేస్తాం అన్న ఉద్దేశ్యంతో మీరు ఇంటింటికీ, గ్రామ గ్రామానికీ వెళ్ళండి. తీర్థయాత్రలో ఉన్న ఉద్దేశ్యం ఇదే. కాలినడకన వెళ్ళటం వలన మార్గ మధ్యంలో ఎక్కువమంది తారసపడతారు. వారితో సంబంధం ఏర్పరచుకోవటం సాధ్యపడుతుంది.

మీరు కూడా అటువంటి తీర్థయాత్రలు చేయటానికి సిద్ధంగా ఉండండి. ఏ విధంగా అయితే ఎక్కువమందిని కలవగలం, మంచి ఉపదేశాలు ఇవ్వగలం, అని ఒక ప్రణాళికను ఏర్పరచుకోండి. దీనికి ఒక పద్ధతి ఉంది. అది సైకిల్‌పై యాత్ర. ఈ యాత్రకోసం మీరు మీ పడక బట్టలు తీసుకుని వెళ్ళవలసి వస్తుంది. వానిని సైకిల్‌పై పెట్టుకుని తీసుకుని వెళ్ళండి. ఇలా చేస్తే ప్రతీ ప్రదేశంలోనూ శిక్షణ ఇవ్వటానికి, ప్రజలను జాగృతపరచటానికి బాగా వీలవుతుంది. గోడలపై ఆదర్శ వాక్యాలు వ్రాయండి. దీనివలన మీరు ఎంతోమంది వ్యక్తులు, బాటసారులకు ప్రేరణ ఇవ్వగలరు.

ప్రాయశ్చిత్తమునకు మరియొక్క పద్ధతి ఉంది. దీనికొరకు ఏం చెయ్యాలి? రోడ్డు మీద నిలబడి వీధిగాయకుల చేత చేయబడే ఒక పద్ధతిని నేను ప్రవేశ పెట్టాను. అది ఒక్కడ శిబిరాలలో నేర్పబడుతుంది. మీరు కూడా అందులే జేరండి. గ్రామాలలో ఎక్కడైనా ఒక గుంపు ఉంటే మంచి భజన ప్రారంభించండి. దీనివలన ప్రజలలో ఒక రకమైన మేలుకొలుపు వస్తుంది. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు. మీరు ఎక్కడకు వెళ్ళి అయినా, ప్రజ్ఞాపురాణాలు చెప్పగలరు. చదువుకున్నవారు, చదువులేనివారు అన్న భేదాన్ని చూపించకండి. మీరు ఎవరికి చెప్పాలి, ఎవరికి చెప్పకూడదు అన్న జ్ఞానం యొక్క అవసరం ఉన్నది. కాబట్టి మీరు తీర్థయాత్రలు చేయటానికి నిర్ణయించుకోండి. మీకు వీలయినట్లయితే మీరు హరిద్వార్

రండి, మధుర రండి. ఈ రెండూ చాలా పెద్ద గాయత్రీ తీర్థాలు. దర్శనం కొరకే అయితే ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. కానీ వీనిలా ప్రేరణను కలిగించేవి ఇంకేవి లేవు. తీర్థాలకు వెళ్ళి ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు. ముండన సంస్కారం చేయిస్తున్నారు, తీర్థాలలో స్నానం చేస్తున్నారు, అక్కడకు వెళ్ళిగోదానం చేస్తున్నారు, బ్రాహ్మణులకు భోజనం పెట్టిస్తున్నారు, అయితే తీర్ధయాత్ర ఉద్దేశ్యం ఏమిటి? తీర్ధయాత్రవలన పాపం నశించబడుతుంది. ఎలా? మీరు ప్రజలతో సంబంధం ఏర్పరచుకోవాలి. దైవత్వాన్ని మేలుకొలపాలి. ఇంతేకాకుండా ఇంకా మీకు చాలా చెప్పబడినవి. ఆ సమయంలో మీరు ఏకాంతంలో ఉండి మీ పాపాలను ప్రాయశ్చిత్తం చేసుకోవటానికి సాధనలు చేయండి. ఉపాసనలు చేయండి.

ప్రాచీన కాలంలో తీర్థాలలో రెండు రకాల శిక్షణ ఉండేది. ఒకటి చిన్న పిల్లలకు శిక్షణ నిచ్చేది. దీనిని గురుకులం అనేవారు. గురుకులాలు అన్నీ తీర్థ స్థానాలలోనే నిర్మింపబడినవి. గురుకులాలు ఉన్నచోట తీర్థస్థానాలు ఏర్పడేవి. ప్రాచీనకాలంలో ఎక్కడ గురుకులం ఉండేదో అక్కడ స్కూల్ తెరువబడేది. రాజస్థాన్‌లో వనస్థలి విద్యాలయంను మనం తీర్థం అని అంటాం. బాబా సాహెబ్ ఆమ్టే వికలాంగుల చికిత్సాలయంను మనం తీర్థం అని అంటాం. తీర్థస్థానం ముందు ఏర్పడుతుందా? ఉహుఁ! మంచి వ్యక్తుల ద్వారా ఏర్పడిన దానిని, మంచి పనుల వలన ఏర్పడిన దానిని తీర్థస్థానం అంటారు.

మీరు హరిద్వార్‌ను తయారు చేయగలరు. సైకిల్‌పై మీరు గ్రామగ్రామానికి వెళ్ళండి. ప్రతి ఇంటివద్దా ఆగండి. గోడలపై మంచి వాక్యాలు వ్రాయండి, మంచి గీతాలు వినిపించండి. ప్రవచనం ఇవ్వడం. యజ్ఞం మొదలగు వానిని గురించి ఆలోచింపచేయండి. మీరు ఇవన్నీ చేసినట్లయితే, వీనిద్వారా ప్రజా జీవితంలోనికి ఒక నూతనోత్తేజం వస్తుంది. మీకు సేవచేయటానికి, శ్రమించటానికి, త్యాగం చేయటానికి, మార్గం చూపించటానికి అవకాశం ఉంటుంది. తీర్థయాత్ర వెనుక ఉన్న మీ ఉద్దేశ్యం పాత ఆలోచనలు, చెడ్డ ఆలోచనలను వదలివేయుట. తీర్థయాత్రలు తప్పకుండా చేయాలి. ముస్లిం మతంలో కూడా ఈపద్ధతి ఉన్నది. ప్రతి మహమ్మదీయుడూ తన జీవితంలో ఒక్కసారి అయినా మక్కాకు వెళ్ళాలి అనుకుంటాడు. హిందూ మతంలో కూడా అటువంటి ఆచారం ఉంది. కానీ ఉద్దేశపూర్వకంగా వెళితేనే తీర్థయాత్రకు ఫలితం ఉంటుంది. లేకపోతే ఫలితం ఉండదు.

మీరు ఏ తీర్థస్థానమునకు వెళ్ళినా కొద్దిరోజులు అక్కడ ఉండండి. సాధన చేయండి, తపస్సు చేయండి, ఉపాసన చేయండి, సత్సంగం చేయండి. వీటి వలన వెనుకటి కాలంలో మీలో ఉన్న ఏహ్యమైన ఆలోచనలు తొలగిపోయి ఉజ్జ్వలమైన భవిష్యత్తును పొందగలరు.





ఈ కార్యం వాతావరణంతో సంబంధం కలిగి ఉంది. ప్రాణదాయకమైన ప్రక్రియతో సంబంధం కలిగి ఉంది. తీర్థస్థానములలో ఈ సౌకర్యాలు అన్నీ ఉన్నవి. అందుకే ప్రజలు తీర్థయాత్రకు వెళ్ళేవారు. అక్కడే ఉండేవారు. మన ఇంటిలో కూడా అనుష్ఠానం చేయవచ్చు. కానీ మంచి వాతావరణంలో అనుష్ఠానం చేయటం ఒక పద్ధతి. వాతావరణానికి చాలా మహత్వం ఉంది. అందుకే ప్రాచీన కాలంలో తీర్థయాత్రలు చేయటానికి వాతావరణం కూడా చూసేవారు. ఋషుల సాన్నిధ్యం ఉండేలా చూసుకునేవారు. కల్పసాధన కొరకు మీరు వచ్చిన ఈ శిబిరం వాస్తవానికి తీర్థసేవా శిబిరం. దీనిని తీర్థసత్రం అని కూడా అంటారు. తీర్థాలలో ఒక రివాజు ఉంది. ఇప్పుడు కూడా అలా జరుగుతూనే ఉంది. ప్రయాగలో మాఘమాసం అంతా అక్కడ శిబిరాలలో యజ్ఞాలు జరుగుతాయి. ఒక నెల త్రివేణిలో కుటీరాలు వేసుకుని ఉంటారు. ఎవరూ బయటకు వెళ్ళటం కానీ, లోపలికి రావటం కానీ, ఇంటి గురించి ఆలోచించటంగాని చేయక ఒక నెలపాటు బైరాగులయ్యేవారు. ఇంటిలో ఉన్న వారితో 'ఇచటి విషయాల గురించి ఎటువంటి ఉత్తరాలు వ్రాయకండి, ఏ సమస్య వచ్చినా మీరే పరిష్కరించుకోండి, నా వరకూ తీసుకుని రావద్దు, నా కలలను విఘ్నం చేయవద్దు' అని చెప్పేవారు. ఇంటిలో వారు కూడా ఇది గుర్తు పెట్టుకునేవారు. మరీ అవసరం అయితే వారికి అవసరం అయిన వస్తువులు ఇమ్మని అడుగుతారు.

మీ చెడుగుణాలను సవరించుకోవటానికి మీరు కూడా ఇదే పద్ధతిని అనుసరించండి. మీరు సత్కరింపబడతారు. పూజ, ఉపాసన, జపం వంటి వానికంటే ఆత్మశోధన ఎంతో గొప్పది. ఎంతో విలువైనది. అందుకే మీరు దీనిపట్ల శ్రద్ధ వహించండి. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

మధ్యాహ్నం 3 1/2 గంటల సమయం. గురుదేవులు తమ గదిలో షేవింగ్ చేసుకుంటూ, కార్యకర్త ఒకతనితో మాట్లాడుతున్నారు. షేవింగ్ అవుతూనే కార్యకర్త ఆ వైపుకు ఉరికి ఆ సామాను కడిగి తెస్తానని అనగానే – అవునవును నాబదులు మొహం కూడా కడిగి వచ్చేటట్లున్నావు, అంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి సామాను కడిగి మొహం కడుక్కొని వచ్చారు. గురుదేవులు తర్వాత – "జబ్బుగా వున్నప్పుడు, ఆసహాయస్థితిలో ఉన్నప్పుడు తప్ప మరొకరి చేత సేవ చేయించుకోవటం అపరాధం అవుతుంది" అన్నారు.

# విజ్ఞానానికి ఆధ్యాత్మికతకు సమన్వయం ఎలా కుదురుతుంది?

(ఎమ్.జి.ఎమ్. మెడికల్ కాలేజ్, ఇండోర్ (మ.ప్ర.)లో బుద్ధి జీవుల సమక్షంలో మే, 1970లో ఇచ్చిన ఉపన్యాసం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

మిత్రులారా! వికాసక్రమంలో నేడు మనం ఏ స్థాయికి చేరుకున్నామో ఆలోచిద్దాం రండి. నేటికి 500 సంవత్సరాల క్రితం మనం ఈ రోజు సాధించిన విజ్ఞానం గురించి చెపితే ఆశ్చర్యపోయేవారు. రోడ్లపై, రైలు పట్టాలపై నడిచే రైళ్ళు, ఆకాశంలో ఎగిరే విమానాలు, పూర్వీకులకు ఎంతో ఆశ్చర్యం కలిగించే విషయం. ఢిల్లీ నుండి ఇండోర్‌లో ఉండే వ్యక్తితో మాట్లాడాలి. అంటే వారిద్దరూ ఏమంటారు? టెలివిజన్స్‌తో సహా ఇంకా ఏమేమి కనిపెడతారో తెలియదు. పూర్వం బాణాలతో యుద్ధం చేసుకునేవారు. ఆ సమయంలో వ్యక్తి శరీరంలోనికి బాణం దూసుకొని పోతే దానిని బయటకు తీయటం కోసం గుర్రం తోకకు తాడును కట్టి గుర్రమును పరిగెత్తిస్తేనే గాని బాణం శరీరం నుండి బయటకు వచ్చేది కాదు. ఆ వ్యక్తి బ్రతికితే బ్రతికేవాడు, మరణిస్తే మరణించేవాడు. పూర్వకాలం అలా ఉండేది. నేడు మెడికల్ సైన్స్, సర్జరీ సైన్స్ ఎంత చమత్కారం చేస్తుందో చూడండి. శరీర లోపలి భాగాలను చూడటం దగ్గర్నుండీ ఎన్నో చమత్కారాలను చేస్తుంది. ఇది మనిషి బుద్ధి యొక్క చమత్కారం, విజ్ఞానం యొక్క చమత్కారం. మనది వైజ్ఞానిక యుగం.

వెనుకటి శతాబ్దాలలో ఉన్న మనుషుల ప్రగతికి, నేటి మన ప్రగతికి ఎంతో అంతరం ఉన్నది. ఈ ప్రపంచం ఏర్పడి 10,00,000 సంవత్సరములు గడిచాయి. పూర్వకాలం కంటే నేడు మన ఎదుట ఎన్నో సుఖాలు ఉన్నాయి. టెక్నాలజీ నేడు ఎంతో అభివృద్ధి చెందింది. వెనుకటి రోజులు కావు. అవి ఇంతగా పతనం చెందిన రోజులు కూడా కాదు. నేడు పతనం చెందినంతగా పూర్వం మనుషులు పతనం చెందలేదు. శారీరక దృష్టితో చూసినా అంతే. ఈ శరీరం ఎంతో దుర్బలం. మనకు ఈ రోజు ఒక మైలు దూరం నడవటం కూడా కష్టమే. వాహనం మన దగ్గర లేకుంటే మనం ఎలా వెళ్ళగలం? మన





పూర్వీకులు ఎలా ఉండేవారు? మా తాతగారు పౌర్ణమి రోజున గంగానదిలో స్నానం చేయటానికి 40 మైళ్ళ వరకు నడిచేవారు. ఆయన యువకునిగా ఉన్నప్పుడు పౌర్ణమి రోజున గంగా స్నానం చేస్తాను అని ప్రతిజ్ఞ చేసారట. గంగానది మా గ్రామానికి 40 మైళ్ళ దూరంలో ఉన్నది. మా తాతగారు ప్రొద్దున్నే బయలుదేరి రాత్రి అయ్యేసరికి గంగానదికి చేరుకునేవారు. ప్రొద్దున్నే స్నానం చేసి సాయంత్రం అయ్యేసరికి ఇంటికి వచ్చేవారు. 80 మైళ్ళు రెండు రోజులలో ప్రయాణించటం మనకు చాలా కష్టం. మనం ఇప్పుడు అలా నడవలేం. శారీరక దృష్టికోణం నుండి చూస్తే మనం ఇప్పుడు దుర్బలులం అవుతూ ఉన్నాం.

దాంపత్య జీవితం సుఖ సంతోషాలకు కేంద్రస్థానం. ఒకరిపట్ల ఒకరు శ్రద్ధను, విశ్వాసాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు? రామాయణంలో ఒక సందర్భం ఉన్నది. హనుమంతుడు, లక్ష్మణుడు అశ్వమేధ యాగ అశ్వం కోసం వెదుకుతూ వచ్చినప్పుడు లవకుశులు వారిరువురినీ మీరెవరు? అని అడుగుతారు. నేను లక్ష్మణుడను, నేను హనుమంతుడను అని సమాధానం ఇస్తారు. అప్పుడు లవకుశులు మీరు మా అమ్మను ఒంటరిగా, అసహాయంగా అడవిలో వదిలి వెళ్ళినవారా? అని అంటారు. లక్ష్మణుడు తల వంచుకుంటాడు. అప్పుడు ఆ పిల్లలు మేము మీకు తగిన శాస్తి చేస్తాం అంటారు. లవకుశులు హనుమంతుని పట్టుకుని అతని తోకను చెట్టుకు కట్టేస్తారు. ఇద్దరినీ కట్టేసి వారి తల్లి వద్దకు తీసుకుని వెళతారు. వారు తల్లితో చెబుతారు. వీరు నిన్ను ఒంటరిగా వదలి వెళ్ళినవారు. ఇప్పుడు మేము వీరిని కట్టివేశాం అని అప్పుడు వారి తల్లి "లేదు నాయనా! ఇతడు మీ తండ్రిగారి సోదరుడు. మీ తండ్రిగారికి నా పట్ల ఎంతో ప్రేమ ఉన్నది. ఆయన నన్ను వనవాసంలో ఎందుకు విడిచి పెట్టేశారు? ప్రపంచ చరిత్రలో దాంపత్య జీవనం పట్ల నమ్మకం ఏర్పరచటానికి, మీ కంటే పెద్దవారిని అవమానించటం తప్పు". పూర్వం భార్యాభర్తలు ఎంత కష్టపడినప్పటికీ, పూర్వకాలపు దాంపత్యానికి నేటి కాలపు దాంపత్యం సరితూగలేదు. నేడు మానవులకు అందంపైన వ్యామోహం, ధన వ్యామోహం సెక్స్‌పైన వ్యామోహం, దాంపత్య జీవిత ఆదర్శాలను అందరూ మరచిపోతూ ఉన్నారు. ప్రతివ్యక్తి పెద్ద పెద్ద ప్రేమలేఖలు వ్రాస్తూ ఉన్నాడు. కానీ ఆరునెలల తరువాత తన దాంపత్య జీవితం బావుంటుంది అన్న నమ్మకం ఏ స్త్రీకి లేదు. పెద్ద పెద్ద ప్రేమలేఖలు వ్రాస్తున్నప్పటికీ ప్రతివ్యక్తి అశాంతిగానే ఉన్నాడు.

అమెరికా వంటి ధనిక దేశాలకు మన పిల్లలను పంపిస్తున్నాం. కానీ అక్కడ వాళ్ళేం నేర్చుకుంటారో మనకు తెలియదు. వాటిని అంతగా ప్రశంసించటం అనవసరం. అక్కడ దాంపత్య జీవితం చాలా జటిలంగా, క్లిష్టంగా ఉన్నది. వ్యక్తి మెదడంతా టెన్షన్‌తో నిండి ఉన్నది. రాత్రి యంతా వారు శాంతి లేకుండానే గడుపుతారు. నిద్రమాత్రతోనే రాత్రులు

గడుపుతారు. రక్తపోటు, గుండెవ్యాధులు మొదలైన ఇంకా మనకు తెలియని ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. ఏం తింటున్నారో తెలియటం లేదు. ఇంజనీరింగ్ కాలేజ్ ఉపాధ్యాయుడైన ఒక స్నేహితుడు ఉన్నాడు. అతడు మేము నీరు త్రాగం. పళ్ళరసాలే తీసుకుంటూ ఉంటాం. నీరు త్రాగవలసి వచ్చినపుడు పళ్ళ రసాలు త్రాగుతూ ఉంటాం అని చెప్పాడు. మొదట్లో మానవులు ఎండు రొట్టెలు తింటూ సుఖంగా, తీరికగా కాలం గడిపేవారు. కాని ఇప్పుడు మన దాంపత్య జీవితం ఎలా ఉంటుందో తెలియదు. మీ గృహస్థ జీవితంలో ఎటువంటి జ్వాలలు రేగుతాయో తెలుసుకోవటం లేదు. ఇప్పుడు శ్రావణ కుమారుడు కేవలం కథలలో మాత్రమే ఉన్నాడు. కావాలి అనుకుంటే మీరు చదవగలరు. శ్రావణకుమారుని చేసే అదృష్టం మీ ఇంట్లో మీకు ఎలాగూ కలగదు. మీరు రామాయణాన్ని పుస్తకాలలో మాత్రమే చూడాలి. మీ పిల్లలు రాముడు, సీతలా ఉండాలి అని అనుకోకండి. ఒక తండ్రికి ఐదుగురు పిల్లలు ఉంటే వాళ్ళు పెద్ద అయిన తరువాత ఏమౌతారో తెలియదు. మన సామాజిక జీవనం, దేశ జీవనం, ఆర్థిక జీవనం ఎంతో క్లిష్టంగా ఉన్నాయి. శాస్త్రీయంగా ఎంత ప్రగతిని సాధించినప్పటికీ, ఆర్థికంగా ఎంత అభివృద్ధిని పొందినప్పటికీ మానవత్వం మాత్రం ఒక గొప్ప సమస్యగా పరిణమించింది. దానిని మీరు అర్థం చేసుకోవాలి. దీనికి పరిష్కారం ఏమిటి అని మీరు ఆలోచించాలి.

మిత్రులారా! మీరు పీడితులకు బాధ్యత వహించటానికి ఇక్కడకు రావాలి. మీరు ప్రజల వ్యక్తిగత జీవితం. రాష్ట్రీయ జీవితం, సామాజిక జీవితం, ఆర్థిక జీవితాలలో ఉన్న క్లిష్టతను తొలగించాలి. వ్యక్తిగత జీవితాన్ని సామాజిక జీవితాన్ని వికసింపచేయటం పట్ల మీరు ప్రముఖ పాత్ర నిర్వహించాలి. ఈ బాధ్యతలను నిర్వర్తించటానికి ఎంతో కష్టపడాలి. నేడు దేశం ఎదుట, వ్యక్తి ఎదుట అనేక సమస్యలున్నాయి. అయితే వాటిని పరిష్కరించటానికి నేను మీకు ఒక చిన్న ఫార్ములా చెప్పదలచుకున్నాను. వ్యక్తి నిర్మాణం కొరకు, సమాజ నిర్మాణం కొరకు, దేశ నిర్మాణం కొరకు, చిక్కుబడి ఉన్న సమస్యలను పరిష్కరించటం కొరకు ఒక ఫార్ములా ఉంది. వ్యక్తి తనలోనికి తాను తొంగిచూడాలి. సమస్యా పరిష్కారం కొరకు ఏం చేయాలి? సమస్యకు పరిష్కారం బయట కాదు. నాలో ఆత్మ ఉన్నది. అదే ఉపన్యసిస్తూ ఉన్నది. అదే పుస్తకాలను వ్రాస్తూ ఉన్నది. సమాజ నవ నిర్మాణం అదే కావిస్తూ ఉన్నది. మీరు చూస్తున్న, మీకు బయటకు కనిపిస్తూ ఉన్న క్రియా కలాపాలన్నీ నా అంతరంగ చేతనలే. అనారోగ్యం అయినా, జ్వరం అయినా, దగ్గు అయినా బయట ఉన్నట్లు అనిపిస్తుంది. కాని అవి వస్తుతః అంతరంగంలోనే ఉద్భవిస్తాయి.

ఒక దేశానికి చెందిన సమస్యలు అయినా, రాష్ట్రానికి సంబంధించిన సమస్య అయినా,





వ్యక్తికి సంబంధించిన సమస్య అయినా అంతర్గతంగానే ఉద్భవిస్తుంది. నేను మిమ్ము ప్రార్థించేది ఒక్కటే. మీరు మీ సమస్యలకు పరిష్కారాన్ని అన్వేషిస్తే బయటకాదు. లోపల అన్వేషించండి. సమాజానికి చెందిన లేక వ్యక్తికి చెందిన సమస్యలకు చికిత్స బయట మాత్రమే చేస్తే సరిపోదు. కేవలం మందుల ద్వారా మాత్రమే అనారోగ్యం అంతరించదు. వ్యక్తి ఆరోగ్యం ఎలా బాగవుతుంది? అంతరంగ జీవనం బావుండకపోయినట్లయితే వ్యక్తి ఆరోగ్యం బాగుపడదు.

శాండో పేరు విన్నారా మీరు? శాండోనెట్ బనియన్లు తరచూ ధరింపబడుతూ ఉంటాయి. అతడు ఆ కాలంలో యూరప్‌లో ప్రసిద్ధి చెందిన వస్తాదు. అప్పట్లో శాండో పేరు మొదట ఉండేది. బాల్యంలో అతను తలనొప్పి, జలుబు మొదలగు వానితో తరచూ బాధపడుతూ ఉండేవాడు. తన తండ్రితో కలిసి ఒకసారి మ్యూజియం చూడటానికి వెళ్ళాడు. అక్కడ వస్తాదు చిత్రపటం చూసి తన తండ్రిని అడిగాడు. "నాన్నా! నేను కూడా వస్తాదును కావాలి అంటే ఏం చేయాలి? అని అడిగాడు. అప్పుడు తండ్రి, "నాయనా! శరీరం దృఢంగా ఉండటానికి ఎక్కువకాలం జీవించటానికి మూలం మనిషి తనకు తాను సన్నిహితంగా ఉండటం, కాని ఈ విషయాన్ని మనిషి మరచిపోతున్నాడు. ఒకవేళ మానవుడు ఈ విషయాలను గుర్తించినట్లయితే ఎంతో మేలైన ఆరోగ్యాన్ని పొందుతాడు. కాని మనం పశువు కంటే ఎక్కువ తింటూ ఉన్నాం. ఇంద్రియాలు మనకోసం పనిచేస్తూ ఉన్నాయి. మనం మన ఇంద్రియాలను ఎక్కువ కష్టపెడుతూ ఉంటాం. మెదడును అనేక ఆలోచనలతో, ఇతర ఇంద్రియాలను అనేక పనులతోను, మన ఆరోగ్యమును నియంత్రించే నెర్వస్ సిస్టమ్‌ను అస్తవ్యస్తం చేస్తూ ఉన్నాం. మనం ఈ మూడింటినీ మానివేస్తే ఎక్కువకాలం జీవించగలం. ఎవరైనా వస్తాదులు కాగలరు". అయితే నాన్నగారూ! మనం మందులు వాడే అవసరం ఉండదా?" లేదా నాయనా! మందులు కేవలం ఆరోగ్యము సరిచేయటానికి మాత్రమే ఇస్తారు. ఏ వ్యక్తికి అయినా దీర్ఘకాలిక జీవితాన్ని, దృఢత్వాన్ని మందులు ఇవ్వలేవు. శాండో వీటిని అనుసరించాడు. దీనినే నేను "ఆధ్యాత్మికత" అంటాను. వీటిని అనుసరించి అతను వస్తాదు అయ్యాడు.

మీరు దీనిని ఇంద్రియ నిగ్రహం అనండి. నన్ను "ఆధ్యాత్మికం" అననివ్వండి. ఇంద్రియ నిగ్రహం, మెదడు చేసే ఆలోచనల పట్ల నిగ్రహం, ఆహారం మొదలైన వాటిపట్ల నిగ్రహం సరిగ్గా పాటిస్తే వ్యక్తి ఆరోగ్యం బావుంటుంది. పూర్వకాలంలో డాక్టర్స్ ఉండేవారు కాదు. కొంతమంది మూలికలు, నిమ్మరసం, ఎండు మిరపకాయులు మొదలైనవానితో అనారోగ్యమును నయం చేసేవారు. ఇప్పుడు దేశానికి ఒక ఆరోగ్యమంత్రి కావాలి. నేను

మిమ్ము ప్రార్థించేది ఒక్కటే – హాస్పిటళ్ళు కట్టించండి, మెడికల్ సైన్స్‌లో రీసెర్చ్ చేయించండి. కాని వ్యక్తి ఆరోగ్యానికి మూలాధారం – ఇంద్రియ నిగ్రహం. దీనినే నేను ఆధ్యాత్మికత అంటాను. పూర్వీకులు ఇంద్రియ నిగ్రహం అంటారు. ఇంద్రియ నిగ్రహంను ప్రజలకు నేర్పించవలసి ఉన్నది. మంచి ఆరోగ్యం పొందాలి అంటే ఆహార విహారాల పట్ల మితం పాటించాలి. ఇంద్రియాలు, మెదడు మొదలగు వానితో సరి అయిన పద్ధతిలో పని చేయించాలి. మీలో ఎవరైనా ఆరోగ్యమంత్రి అవ్వవచ్చు. నేను చెప్పిన ఈ చిన్న విషయాన్ని మీరు జ్ఞాపకం ఉంచుకోండి.

మీకు నేను మరొక విషయం కూడా చెప్పాలి. ప్రతి వ్యక్తి వివాహం చేసుకునే ముందు తాను తన పిల్లల బాధ్యతను సక్రమంగా నిర్వర్తించగలనా అని వందసార్లు ఆలోచించుకోవాలి. మీ భార్యకు ప్రేమను, స్నేహాన్ని అందించగలరా? మీలో ఆ యోగ్యత ఉన్నదా? వ్యక్తి అంటే కేవలం శరీరం కాకుండా వేరొకటి ఉన్నది. దానినే జీవాత్మ అంటారు. అది ప్రేమకు దాసోహం అవుతుంది. ఒకటి, ఒకటి కలిస్తే పదకొండు అవుతుంది. రాముడు మరియు లక్ష్మణుడు కలిసి ఇద్దరు కాదు. పదకొండు, అయితే ఒకరికి మరొకరిపట్ల నమ్మకం, శ్రద్ధ ఉండాలి. ఎంత పేదవారైనా దాంపత్య జీవితంలో సుఖ సంతోషాలకు మూలకారణం ప్రేమ, నమ్మకం.

యూరప్‌లో ఒక పేద దంపతులు ఉండేవారు. వారి వివాహ దినం దగ్గర పడుతూ ఉంది. ఇద్దరూ ఒకరికి ఒకరు ఏదైనా ఇవ్వాలి అనుకున్నారు. కానీ ఎలా? భర్తకు ఎప్పటినుండియో ఒక ఆలోచన ఉన్నది. తన భార్యకు చాలా ఎక్కువ అందమైన జుత్తు ఉంది. దానికి బంగారు క్లిప్పు కొనాలి అని, భర్తకు ఒక గడియారం ఉన్నది. దానికి చైను కొనాలని భార్య అనుకున్నది. కానీ వారిద్దరి దగ్గరా డబ్బులేదు. భార్య ఒక వ్యాపారి దగ్గరకు వెళ్ళి తన జుట్టును అమ్మివేసి గడియారానికి చైను కొన్నది. భర్త గడియారం అమ్మివేసి క్లిప్పు కొన్నాడు. వివాహ దినం వచ్చింది. భర్త భార్యతో నేను నీకోసం బంగారం క్లిప్పు తీసుకొని వచ్చాను. నీ తలకు రుమాలు ఎందుకు కట్టుకున్నావు? అని అడిగెను. అప్పుడు భార్య నేను మీకోసం గడియారం చైను కొన్నాను, కానీ మీరు ఈ రోజు చేతికి రుమాలు కట్టుకున్నారు. ఎందుకు?" ఇద్దరు రుమాళ్ళు తొలగించుకొని చూసుకున్నారు. జుత్తు కత్తిరించబడి, ఖాళీ చేతితో ఉన్నారు. ఒకరి చేతిలో క్లిప్పు, ఒకరిచేతిలో చైను. ఇద్దరి కళ్ళల్లో ప్రేమ. ఒకరిపట్ల ఒకరికి విశ్వాసంతో కళ్ళు వర్షిస్తూ ఉన్నాయి. సోదరులారా! ఇటువంటి భావాలు ఉంటే దాంపత్య జీవితం స్వర్గం వలె ఉంటుంది.

కొంతకాలం క్రితం ఝాన్సీకి చెందిన ఒక సంఘటన. ఒక వ్యక్తికి వివాహం జరిగింది.





భార్య ఇంటికి వచ్చింది. మూడు నెలలు ఆమె ఆరోగ్యంగానే ఉంది. విధి వశాత్తూ తరువాత టి.బి. వచ్చింది. 22 సంవత్సరాలు ఆమె జీవించింది. ఒత్తిగిలి నిద్రపోవటం కూడా ఆమెకు కష్టంగానే ఉండేది. ఆమె భర్త ఆఫీసుకు వెళ్ళే ముందు తన భార్యకు స్నానం చేయించటం, దుస్తులు శుభ్రపరచటం, తల దువ్వటం, టీ త్రాగించటం, వంటచేయటం, సాయంత్రం అయిన తరువాత మరల ఇంటిపని అంతా చేయటం ఇలా తన సమయం అంతా ఆమెతోనే గడిపేవారు. స్నేహితులు నువ్వు సినిమాకు వెళ్ళవా? అని అడిగేవారు. అతడు నా భార్యకు అనారోగ్యంగా ఉంది. ఆమెకు నేను సేవ చేయాలి. ఇంతకంటే సంతోషం నాకెక్కడ లభిస్తుంది? సినిమాలో ఏం ఉంది? సినిమా చూస్తే సంతోషం కలుగుతుంది? కానీ నేను సినిమాలు చూస్తూ ఉంటే మా దాంపత్య జీవితం ఎలా బావుంటుంది? నా కర్తవ్య పరాయణత చూసిన ఆమె కళ్ళనుండి కారే నీటి బిందువులు నాకు ముత్యాలకంటే అధికంగా అనిపిస్తాయి. అది చూసి నా కళ్ళు కూడా ప్రేమతో వర్షిస్తాయి. స్వర్గం ఇక్కడ కాక మరెక్కడ ఉంటుంది?

స్నేహితులారా! కుటుంబ జీవితం సుఖప్రదంగా సాగాలి అంటే వివాహం చేసుకునేటప్పుడు భాగస్వామి గుణాలను చూడాలి. భాగస్వామి రూపం చూడకూడదు. గుణాన్ని, పనులను, స్వభావాన్ని చూస్తే పిల్లలు బాగా పెరగటానికి బోర్నవిటా మాత్రమే చాలదు, మంచి బట్టలు మాత్రమే చాలవుతుంది. స్కూళ్ళల్లో బందీగా చేస్తే చాలదు. అందులో వారు సభ్యతను, శిష్టాచారమును నేర్చుకుంటారు. కానీ భావాత్మక వికాసం ఎలా సంభవిస్తుంది?

తల్లిదండ్రులు కుటుంబంపై చూపించే ప్రేమ, ఒకరిపట్ల ఒకరు చూపించే ప్రేమ, వారి ప్రవర్తన పిల్లల్లో భావాత్మక వికాసాన్ని అభివృద్ధి చేస్తాయి. నేడు కుటుంబాలలో ఇది లోపించింది. అమెరికా, ఇంగ్లండ్ మొదలైన దేశాలలో పిల్లలను పెంచే ఓపికలేని తల్లిదండ్రులు చాలామంది ఉంటారు. వారు తమ పిల్లలను అనాథ శరణాలయాలలో పెట్టిస్తారు? ప్రభుత్వం వారికి బాగా చదువు చెప్పిస్తుంది. కానీ వారికి భావనాత్మక వికాసం ఉండదు. అందుకే ప్రభుత్వ అనాథాలయాలలో పెంచబడే పిల్లలు కవులు, రచయితలు కాలేరు. మహాపురుషులు కాలేరు. ఎక్కువమంది సైనికులు అవుతారు. వారు ప్రేమని పొందనివారు. పిల్లలకు ప్రేమను ఇవ్వాలి. బోర్నవిటా కాదు.

ప్రేమను మనం పిల్లలకు ఇస్తే వారు దేశ నిర్మాణానికి ఎంతగా ఉపయోగ పడతారో మీకు ఒక ఉదాహరణ చెప్తాను, వినోబాభావే తల్లి తన బిడ్డను, తన ప్రక్కింటివారి బిడ్డను పెంచింది. వినోబా భావే తల్లి ప్రక్కింటివారి బిడ్డకు నెయ్యివేసి, వేడి వేడి రొట్టెలు చేసేది.

తన బిడ్డకు సాదా రొట్టె చేసి పెట్టేది. వినోబా ఒక రోజు తల్లిని అడిగాడు. "అమ్మా! ఇద్దరం ఒకేలాంటి పిల్లలం కదా! మమ్మల్ని నువ్వెందుకు వేరు చేస్తున్నావు? ఒకటి వేడిగా చేస్తావు. ఒకటి చల్లగా చేస్తావు. ఒకదానిలో నెయ్యి వేస్తావు. ఒకదానిలో వెయ్యవు. ఈ తేడాకు కారణం ఏమిటి? మా ఇద్దరికీ ఒకేలాగ ఎందుకు ఇవ్వవు?" అప్పుడు తల్లి నాయనా! అతడు మన ప్రక్కింటివారి అబ్బాయి. అంటే భగవంతుని బిడ్డ అన్నమాట. నువ్వు నా కొడుకుని. నీ పట్ల నాకు ప్రేమ ఉంటుంది. ఆ అబ్బాయిపట్ల భగవంతుని బాధ్యత మిళితం అయి ఉంటుంది. ఎందుకంటే ఆ తల్లి తన కొడుకుని నా ఒడిలో ఉంచినది. భగవంతుని పుత్రుని పట్ల చూపించే బాధ్యత ఆ పుత్రుని పట్ల కూడా చూపించాలి. స్వార్ధంతో కాదు ప్రేమతో వినోబాను అతని తల్లి పెంచింది. వినోబాభావే తన చిన్నప్పుడు అతని తల్లి శనగలు విసురుతూ ఉన్నప్పుడు అక్కడకు వెళ్ళి నాకు ఆకలిగా ఉంది అంటూ శనగలు తినేవారని అతని జీవిత కథలో వ్రాసుకున్నారు. 'ఏ' విటమిన్, 'బి' విటమిన్, 'సి' విటమిన్లు అతను తినలేదు. అతను ప్రేమను పొందాడు. మీ దగ్గర ఆ ప్రేమ ఉంటేనే పిల్లలను కనండి. పిల్లల గురించి ఆలోచించండి. లేకపోతే వద్దు. ఏసుక్రీస్తుకి ఒక వ్యక్తి "మీరు భగవంతుని చూశారా?" అని అడిగాడు. "చూశాను" అని ఏసుక్రీస్తు చెప్పారు. అయితే నాకు చూపించగలరా? అని ఆ వ్యక్తి అడిగాడు. తప్పకుండా చూడండి" అని ఏసుక్రీస్తు ఒక చిన్నపిల్లవానిని తీసుకువచ్చి ఇతడే భగవంతుడు. ఇతని మనస్సు నిర్మలం. ఇతని భావాలు నిశ్చలమైనవి. కామ, క్రోధ, మద, మాత్సర్యం మొదలగు చెడు గుణములు లేనటువంటి వాడు, ఏ సజ్జనుడైతే ఈ చెడ్డ గుణములు నుండి రక్షించబడతాడో అతడు భగవంతుడు అవుతాడు.

పిల్లలను చూసుకోవటానికి కావలసిన శ్రద్ధ మన దగ్గర లేదు. పిల్లలు నాన్నగారు వస్తారు, కోతి, ఎలుగుబంటి, కుందేలు కథలు వినిపిస్తారు. ఒడిలోనికి తీసుకుంటారు. భుజాలపై కూర్చుండపెట్టుకుంటారు. మమ్మల్ని తిప్పుతారు అని పిల్లలు ఎదురు చూస్తారు. తండ్రి సైకిలు మీద వస్తాడు. పిల్లలు పరుగెత్తుకుంటూ వెళ్ళి నాన్నగారు వచ్చారు అంటూ అతని చొక్కాపట్టుకుని సంతోషంగా వ్రేలాడతారు. అతని బట్టలు మాసిపోతాయి. పిల్లలు భయపడి తల్లి ఒడిలో తలదాచుకుంటారు. తండ్రి అంటాడు,"ఈ దెయ్యాలను కాస్త చూడు. నేను సినిమాకు వెళ్ళాలి. క్లబ్బుకు వెళ్ళాలి" అని. ఈ పిల్లలు స్నేహాన్ని పొందలేరు. మరి వీరి అభివృద్ధి ఎలా ఉంటుంది? పిల్లలకు క్రమశిక్షణ లేనినాడు, చెప్పింది వినరు, పెద్దలను గౌరవించటం లేదు ఉపాధ్యాయులను బెదిరిస్తున్నారు. యూనివర్శిటీలలో తలలు పగుల గొట్టుకుంటున్నారు. వారు బాల్యం నుండీ ఇవే చూస్తున్నారు ఇవే నేర్చుకుంటున్నారు.





వీటిని నిరోధించే బాధ్యత అధ్యాపకులది, మాస్టర్లది కాదు. రాతి హృదయం ఉన్నవారు, కాముకులు. విలాసవంతులు పిల్లల బాధ్యతను స్వీకరించలేరు. భావి భారతదేశం మహాపురుషులతో అభివృద్ధి చెందాలి అంటే మన దేశం నాగరికంగా గొప్పది కావాలి అంటే, శక్తివంతం కావాలి అంటే ధనం సంపాదించటంతో సరిపోదు. మనుష్యులలో మంచి గుణాలు అభివృద్ధి చెందాలి. మంచి గుణాలు ఉంటే పేదవారు కూడా అమరులౌతారు. చిన్న చిన్న ఇండ్లలో జన్మించినవారు కూడా రారాజులు కాగలరు. ఉన్నతస్థాయిని పొందగలరు.

రాజస్థాన్‌లో హీరాలాల్ శాస్త్రి అనే 45 రూపాయల వేతనం కల ఒక సంస్కృత అధ్యాపకుడు ఉన్నాడు. 23 సంవత్సరాల వయస్సులో అతని భార్య మరణించింది. అతనిని ఇంకో వివాహం చేసుకోమని అంతా అన్నారు. అప్పుడు అతడు నేను ఇంకా మొదటి భార్యకే సేవ చేయలేదు. మీరు మరియొక వివాహం గురించి చెప్తున్నారు అని అతను ఉద్యోగం వదలి తన భార్య ఊరికి వెళ్ళి ఆ గ్రామానికి సేవ చేస్తాను అంటూ ఒక బాలికల పాఠశాలను ఏర్పరచాలన్న సంకల్పంతో ఒక చెట్టుకింద చదువు చెప్పటం ప్రారంభించాడు. కొంతమంది అతనిని చూసి నవ్వారు. అయినా అతడు తన ధృఢ సంకల్పమును విడనాడలేదు. ఇది చూసి గ్రామం అంతా ఆశ్చర్యపడి వారికి ఒక పూరి గుడిసెను ఇచ్చారు. అందులో పిల్లలు చదువుకునేవారు. దేశంకొరకు, గ్రామం కొరకు కష్టపడుతున్న అతడు సజ్జనుడుగా భగవంతునికి పరిచయం కాబడతాడు అని గ్రామస్థులంతా అనుకునేవారు. రూపాయలు, పైసలు, బంగారం, వెండి, సిమెంట్, లోహాలు మొదలగునవి అన్నింటినీ ప్రోగుచేసి ఇప్పుడు ఆ స్థానంలో వనస్థలి అనే విద్యాలయం నిర్మించబడింది. భారతదేశంలో మొదటి మహిళా విశ్వ విద్యాలయం అదే. ఓడలను నడిపించటం దగ్గర్నుండీ, స్కూటరు నడపటం వరకూ అన్ని ఈ విశ్వవిద్యాలయంలో నేర్పుతారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏర్పడిన మొదటి ప్రభుత్వానికి హీరాలాల్ ముఖ్యమంత్రి అయ్యాడు. ఒక వ్యక్తి వద్ద ఎంత ధనం ఉంది, అతను ఎంత విలాసవంతుడు అన్న విషయాలపై వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక వికాసం ఆధారపడి ఉండదు. ఇవి ప్రగతికి చిహ్నాలు కావు. వ్యక్తి యందలి ధైర్యం అతని ప్రగతికి ప్రతీక.

కొరియాలో యంగ్ అనే రైతు పేరు విన్నారా మీరు గాంధీజీ చిత్రపటాలు ఎలా అయితే మనం గోడకు తగిలించుకుంటామో, అలా దక్షిణ కొరియాలో యంగ్ చిత్ర పటాలు కూడా వ్రేలాడదీస్తారు. క్రొత్త పంటకాలానికి ముందు యంగ్‌ను పూజించి ఆ తరువాత ధాన్యమును ఉపయోగిస్తారు. 1721లో కొరియానందు కరువు సంభవించినది. ఆ సమయంలో ఎంతో మంది ప్రజలు ఆకలితో మరణించారు. ఒకరిని ఒకరు చంపుకుని

తినేవారు. యంగ్ తన పిల్లలను, భార్యను పిలిచి ఇలా చెప్పాడు. దేశంలో పదిహేను లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారు. మన దగ్గర ధాన్యం ఉన్నది. దీనిని మనం తింటే మనం బ్రతుకుతాం కానీ మళ్ళీ సంవత్సరానికి విత్తనాలు లేకుంటే కొరియాలో మనుష్యులంతా చనిపోతారు. కాబట్టి మనం ధాన్యం తినేబదులు వాటిని విత్తనాలుగా ఉంచుదాం. ధాన్యాన్ని సీలు చేసేసి ప్రభుత్వ బ్యాంకుకు అప్పగించారు. వర్షం పడ్డ తరువాత విత్తనాలు అవసరం అయితే వీనిని విప్పండి అని. భార్య, ప్లిలలు మొత్తం ఐదుగురూ ఆకలితో మరణించారు. వర్షములు పడిన తరువాత విత్తనాలు నాటారు. యంగ్ అక్కడ దేవుడు అయ్యాడు. ఎందుకంటె అతడు తన స్వార్థాన్ని త్యాగం చేశాడు.

ధనం ఉండటం గొప్పతనం కాదు. నేను ప్రజల మస్తిష్కమును మార్చాలి అనుకుంటున్నాను. దేశం గొప్పది కావాలి అంటే దేశం సమర్థవంతం అయినది కావాలి అంటే ముందు వ్యక్తి మారాలి. తన కుటుంబాన్ని మార్చాలి. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి? మనలో మనం కోర్కెలను, ఆకాంక్షలను మేలుకొలపకూడదు. గొప్పతనాన్ని పెంపొందించుకోవాలి. నేడు వ్యక్తిలో కోరికలు అధికం అవుతున్నాయి. ప్రతి వ్యక్తి తాను చాలా పెద్దవాడిని కావాలి అని, ధనవంతుడు కావాలి అనీ కోరుకుంటున్నాడు. ప్రతివ్యక్తి ధనధాన్యాలతో తులతూగాలని కోరుకుంటాడు. ధనంతోపాటు వ్యక్తిలో కొన్ని గొప్ప లక్షణాలు కూడా ఉండాలి. ఇంగ్లండుకు చెందిన నెల్సన్ వలె జపాన్ గాంధీ కాగాబా వలె ఉండాలి.

ఇంగ్లండ్ సైన్యంలో నెల్సన్ ఒక సైనికుడు కానీ అతడు తన దేశం యొక్క సైన్యం దీన పరిస్థితులలో ఉండటం చూసి తన పై అధికారుల వద్దకు వెళ్ళి ఇలా అన్నాడు. "సిపాయిలకు తుపాకులు చాలవు, సిపాయిలలో ఉత్సాహం, దేశభక్తి, మరణానికి అయినా సిద్ధపడే తత్వం విజయాన్ని ఇస్తాయి. ఆ పని నాకు అప్పగించండి. పై అధికారులకు కూడా అది నచ్చింది. నెల్సన్ ఈ శ్రద్ధ, దేశభక్తి, ఆవేశంతో యుద్ధం చేసెను. ఈ ఆవేశాన్ని నేను పాకిస్తాన్‌తో యుద్ధం చేసే భారతీయ సైనికులలో చూశాను. వారు ప్రాణాలు పోయేవరకూ ఎన్ని యుద్ధ ట్యాంకులు వస్తూ ఉన్నా వెనుకకు మరలకుండా యుద్ధం చేస్తూనే ఉన్నారు. నెల్సన్ కూడా అలాగే చేశాడు. అతడు తన ఛాతీకి బాంబులు కట్టుకుని శతృవుల ట్యాంకుల వద్దకు వెళ్ళాడు. ట్యాంకుల వద్ద వానిని ధ్వసం చేశాడు. కానీ టాంకులు కూడా బాంబుల శబ్దానికి ధ్వంసమయ్యాయి. గాయల వలన నెల్సన్ నిలబడలేక ఒక చెట్టుకు తనను తాను కట్టివేసుకుని తన సైన్యానికి మార్గం చూపించేవాడు. శరీరం నుండి రక్తం కారుతూ ఉంటే అతడు కందకం త్రవ్వటంలో లీనమై ఉండేవాడు. ఇంగ్లండ్ విజయం సాధించింది అన్న శుభవార్త విన్న వెంటనే అతడు "ఇప్పుడు మరణం అంటే నాకు భయం లేదు. ఆనందంగా





నేను మరణిస్తాను. ఇప్పుడు నేను శాంతిగా మరణిస్తున్నాను" అంటూ కన్ను మూశాడు.

ఇదే విధంగా కాగాబా రోగులకు, భిక్షకులకు, సోమరులను, త్రాగుబోతులను మార్చటం కొరకు, కుష్టురోగుల కొరకు తన జీవితాన్ని అంకితం చేశాడు. భారతదేశంలో గాంధీజీ చిత్రపటాలు ఎలా అయితే అన్ని ప్రదేశాలలోను లభిస్తాయో అలాగే జపాన్ అన్ని ఇండ్లలోను కాగాబా చిత్రపటాలు లభిస్తాయి. భారతదేశంలో చిన్నపిల్లవానికి కూడా ఎలా గాంధీజీ పేరు తెలుసో అలా జపాన్‌లో కూడా ప్రతీవారికి కాగాబా పేరు తెలుసు. కాగాబా పేరు అజరం, అమరం. ఇంగ్లండ్‌లో నెల్సన్ పట్ల అందరూ కృతజ్ఞతా భావం చూపిస్తారు. జపాన్‌లో కాగాబా పట్ల, కొరియాలో యంగ్‌పట్ల కృతజ్ఞత చూపిస్తారు. మహనీయత అంటే ఇదే.

సోదరులారా! మనం మన కోరికలను మరచిపోవాలి. మనుష్యులలో ఉన్నతమైన భావనలు, గొప్ప ఉద్దేశ్యాలు వికసింపచేయాలి. ధనవంతులయిపోవాలి అన్న భావనలు ఉండకూడదు. కారణం ధనం వ్యక్తిలో వ్యసనాలు పెంపొందింప చేస్తుంది. వారి పిల్లలను దొంగలుగా తయారు చేస్తుంది. వ్యక్తిని అనారోగ్యవంతునిగా తయారు చేస్తుంది. సమాజానికి చెడు చేస్తుంది. దీనిని మీరు, తెలుసుకోవాలి.

ఏ దేశం కూడా డబ్బువలననే కేవలం, పేద, గొప్ప దేశం కాలేదు. ఫ్రాన్సుకు చాలా ధనం ఉంది. నలువైపుల వైభవం, విలాసిత ఉన్నవి. ఎంత దృఢంగా నిర్మించబడి ఉన్నప్పటికీ, హిట్లర్ వలన మూడు రోజులలో అల్లకల్లోలం చేయబడింది. ఫ్రాన్స్ నాగరికతను గొప్పది అని అంటారు. పారిస్ ప్రపంచంలో స్వర్గం అని అంటారు. అయితే ఇతర దేశాల నుండి తన దేశాన్ని రక్షించుకునే శక్తి పారిస్‌కు ఎందుకు లేదు? రష్యన్లు, బ్రిటన్లు దేశం కొరకు యుద్ధం చేస్తూ ఉంటారు. అయితే ఫ్రాన్సు వారి పరాజయానికి కారణం ఏమిటి? ఫ్రాన్సువారికి భోగభాగ్యాలపట్ల ఆసక్తి ఎక్కువ.

సంపన్నత వలన ఏ దేశం కానీ, వ్యక్తికానీ గొప్పది కాలేదు. దేశ సమస్యలను సంపన్నత పరిష్కరించలేదు. దీనిని మీరు గుర్తించండి, మెడికల్ కాలేజీలో చదివే విద్యార్థులలో వేదోక్త విధిని కలిగించాలి అంటే, జగద్గురు శంకరాచార్యుని తయారు చేయాలి అంటే మీరు చేయవలసిన పని ఒకటి ఉన్నది. ప్రతి సాధువుకూ, బాబాకు సిద్ధాంతాలను ఆధ్యాత్మికతను అనుసరించమని చెప్పాలి. ఆధ్యాత్మికతను అనుసరించడం అంటే గడ్డం పెంచటం, నుదుట తిలకం దిద్దటం కాదు. ధర్మచింతన మాత్రము చాలదు. ధర్మనీతి గురించి ఆలోచించాలి. భారతదేశంలో 7లక్షల గ్రామాలు ఉన్నాయి. 56లక్షల మంది సాధువులు ఉన్నారు. ఒక

గ్రామానికి 8మంది వెళితే ఆ చిన్న గ్రామాన్ని బాగుపరచగలరు. అసంఖ్యాకమైన సమస్యలను, చెడులను నిర్మూలించగలరు. కానీ వారికి ఆధ్యాత్మిక చేతన గురించి తెలియదు. ఒకవేళ వారు ఆ విధంగా చేసినట్లయితే మన శరీరం ఏ స్థాయి నుండి ఏ స్థాయికి వెళుతుందో తెలియదు. ఆధ్యాత్మిక యొక్క ఈ సూత్రమును నేను సేవ, సహాయం అంటాను. కర్తవ్యపరాయణత అంటాను.

మీరు ధర్మపరమైన, ఆధ్యాత్మికపరమైన పని చేయాలి అనుకుంటే మీరు బుద్ధునివలె ఇలా చెప్పండి. మా స్వర్గం పేదవారి మధ్య ఉన్నది, దుఃఖితుల మధ్య ఉన్నది, సేవ మధ్య ఉన్నది అని. బుద్ధునితో మీరు స్వర్గానికి వెళతారా అని అడిగితే అతడు నాకు స్వర్గానికి వెళ్ళవలసిన అవసరం లేదు. స్వర్గంలో ఉన్న ఆనందం కంటే దీనుల దుఃఖితుల మధ్య పీడితుల మధ్య, అజ్ఞానుల మధ్య వెయ్యి రెట్లు ఆనందం లభిస్తుంది. నేను వారికి సేవ చేస్తాను. ప్రపంచంలో ఉన్న మానవులందరినీ స్వర్గానికి పంపించటానికి ప్రయత్నిస్తాను.

ఈ రోజులలో వ్యక్తి జీవితంలో ఎన్నో సమస్యలున్నాయి. దేశంలో ఎన్నో సమస్యలున్నాయి. అంతర్జాతీయంగా ఎన్నో సమస్యలున్నాయి. యుద్ధ ఛాయలు నలువైపులా అలముకుంటున్నాయి. ప్రతి వ్యక్తి మరొకవ్యక్తి రక్తం త్రాగుతున్నాడు. ఒకరిని ఒకరు శత్రువుగా పరిగణిస్తున్నారు. ఒకవేళ అంతర్జాతీయ బాధ్యతలు మీపైన ఉన్నట్లయితే యుద్ధాన్ని మనస్సు నుండి తొలగించండి. దేశాన్ని ముక్కలు చేయటాన్ని నిరసించండి. మంచి వాని మనస్సు దేశ విభజనకు అంగీకరించదు. మనుష్యుల మధ్య భేదాభిప్రాయాలు ఉంటే వానిని ప్రేమతో పరిష్కరించగలం కానీ యుద్ధంతో కాదు. ఇద్దరు మంచి వ్యక్తులు సోదరులు అయితే ఇద్దరికీ ఒకరిపై ఒకరికి ప్రేమ ఉండాలి. ఒకరికొరకు ఒకరు త్యాగం చేసుకోవాలి. ఇలా ఉంటే మంన యుద్ధం నుండి రక్షింపబడతాం. అన్ని సమస్యలు పరిష్కరించబడతాయి. నేడు ఒక దేశం మరొక దేశాన్ని భయపెడుతోంది. దీనిని మనం ప్రేమతో మాత్రమే నివారించగలం. ఇప్పుడు ఏ జ్ఞానం ఏ సంపదతో యుద్ధట్యాంకును తయారు చేశామో వాటితో మనం ట్రాక్టరును తయారు చేయగలం. ఏ విజ్ఞానం అయితే నేడు మెషీన్‌గన్‌ను తయారు చేస్తుందో, ఆ విజ్ఞానంతో నీటి పంపులను తయారు చేయగలం. ఏ విజ్ఞానం, ఏ శక్తి అయితే ఒకరిని ఒకరు చంపే, ఒకరితో ఒకరు కొట్టుకొనే జ్ఞానాన్ని ఇస్తుందో అది ఒకరి పట్ల ఒకరికి ప్రేమను జనింప చేస్తుంది. వ్యక్తి మనస్సులో ప్రేమ ఉంటే ప్రపంచమంతా తన కుటుంబంవలె భావిస్తాడు. దీని వలన వేల వేల సంవత్సరాలు ప్రపంచం సుఖశాంతులతో ఉంటుంది.

స్నేహితులారా! ఒకవేళ అలా కానట్లయితే నేను మీకు ఒక సూత్రం చెబుతాను. బర్ట్రెండ్





రసెల్ మాటలలో యుద్ధాలు మొదట బాణాలతో, ధనస్సులతో జరిగేవి. తరువాత తుపాకులతో తరువాత బాంబులతో జరుగుతున్నవి. ఇక ఇప్పుడు ఇటుకలు, రాళ్లు ఉపయోగిస్తున్నారు యుద్ధం చేయటానికి ఈ తెలివి, ఈ విజ్ఞానం ఇవన్నీ ప్రశంసించ తగ్గవే. ఈ టెక్నాలజీ గురించి నేను మీకు ముందు నుండి చెప్పేది ఏమిటంటే ఇవన్నీ అల్పమైనవి. ఈ విజ్ఞానాన్ని పెంపొందింపచేయటానికి, ఈ టెక్నాలజీ యొక్క లాభ నష్టాలను అర్థం చేసుకొని, మత్తగజంపై అంకుశం ఉపయోగించాలి. సర్కస్‌లో సింహాన్ని ఆడించడానికి రింగ్‌మాస్టర్ హంటర్ ఉపయోగిస్తాడు. మత్తగజంపై అంకుశాన్ని ఉపయోగించి దాని దిశను ఎలా నిర్ధారిస్తామో మంచి జీవితాన్ని గడపటానికి భౌతిక నివాసానికి, ఆర్థిక వికాసానికి ఆధ్యాత్మికత అనే అంకుశాన్ని ఉపయోగించాలి.

పిల్లలూ! భవిష్యత్తులో మీపై ఎన్నో బాధ్యతలు మోపబడతాయి. వానినే మీరు నిర్వర్తించవలసి ఉంటుంది. మీరు ఎన్నో సమస్యలను పరిష్కరించాలి. నేను ముసలివాడిని అయిపోయాను. ఎప్పుడు తీరానికి చేరుకుంటానో తెలియదు. కానీ మీకు ఒక చిన్న ఫార్ములా చెప్పి వెళ్ళిపోవాలి అనుకుంటున్నాను. ప్రపంచంలో ప్రతి సమస్యకు దేశంలో ప్రతి సమస్యకు సమాధానం ఒకటే. అది మనిషిలో మానవత్వాన్ని మేలుకొలపాలి. మంచితనాన్ని జీవింపచేయాలి. భౌతిక వికాసంతో సహా మహనీయతను వికసింపచేయాలి. దీనినే నేను ఆధ్యాత్మిక వికాసం అంటాను. దీనిని మీరు సాధుత్వం అనండి, హుందాతనం అనండి, ధర్మనీతి అనండి, ఏమైనా అనండి. మీరే పదాలను అయినా ఉపయోగించండి. నేను దీనిని ఆధ్యాత్మికత అంటాను. ఈ మహనీయతను, కర్తవ్యపరాయణతను, మనుష్యులలో జీవింపచేయాలి. సమాజంలో మంచిదశను సుస్థిరపరచినట్లయితే పరిపూర్ణమైన ఆనందాన్ని పొందగలం.

సుఖభోగాలను ప్రసాదించే ఈ భౌతిక విజ్ఞానానికి ధన్యవాదాలు. భౌతిక ప్రగతికి ధన్యవాదాలు. ఈ టెక్నాలజీకి ధన్యవాదాలు. కానీ ఇవన్నీ ఎంత వరకూ అసంపూర్ణమైనవిగా ఉంటాయో, అంతవరకు వీటికి ఉన్న మరొక పక్షమును వికసింపచేయలేం. మహత్వపూర్ణమైన రెండవ పక్షమును మర్చిపోకూదదు. దీనినే నేను ఆధ్యాత్మికత అంటాను. ఇవన్నీ మీకు చెప్పటానికి మీ వద్దకు వచ్చాను. నాపై సమాజ నవ నిర్మాణ బాధ్యత ఉన్నది. ఆ బాధ్యతను మీరు కూడా నిర్వర్తించవలసి ఉన్నది. మీరు దీనికి ఉపయోగపడతారని, మీ దేశానికి, మానవజాతికి, విశ్వానికి మహోన్నతమైన సేవ చేయటంలో మీరు సమర్థులవుతారని నా నమ్మకం. నా ఉపన్యాసమును వినుటకు మీ విలువైన కాలాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

ఓం శాంతి.

# బ్రహ్మవర్చస్ శోధ్ సంస్థాన్ ప్రారంభోత్సవ ఉద్బోధ

(ఈ సంచికలో గురుదేవులు బ్రహ్మవర్చస్ శోధ్ శిబిరాల సందర్భంగా 23, నవంబర్ 1979లో చేసిన ఉద్బోధ యథాతథంగా ఇవ్వబడింది.)

మానవులకు భగవంతుడిచ్చినన్ని వరాలు జంతువులకు ఇవ్వలేదు. సామాన్య ప్రాణులకు పొట్టనింపుకోవటం, సంతానాన్ని వృద్ధి చేయటం తప్ప మరొకటి తెలియదు. ఆలోచనా పరిధి ఈ జంతువులలో కొంతవరకే పరిమితమై ఉంటుంది. అంతకు మించిన చేతన వాటిలో ఉండదు. మానవునికి అన్యప్రాణులను మించి ఏ వరాలు లభించాయి? శరీరాన్ని ఎంతో గొప్ప కౌశలంతో తయారు చేశారు. చేతులనే తీసుకుంటే, ఇంతగా ఉపయోగపడే మరొక అంగాన్ని ఇతర ప్రాణులలో చూడలేము. ఇక మెదడు గురించి చెప్పేదేముంది? కళ్ళు, కాళ్ళు ఇతర అంగాలు ఎంత అద్భుతంగా తయారు చేయబడ్డాయి? ఈ శరీరాన్ని ధారణ చేయగల వరాన్ని ఇచ్చినందుకు భగవంతుని అనుగ్రహం పూర్తిగా మనపై ఉన్నదనుకోవచ్చు.

కొన్ని ఇతర విషయాలు భగవంతుడు వాటిని, పాత్రత (అర్హత)ను బట్టి కొందరికి యిస్తూ ఉంటాడు. మీ పాత్రత పెరుగుతూ ఉంటే, భగవంతుడు ఇచ్చే నాలుగు వరాలు లభిస్తూ ఉంటాయి.

అందులో మొదటిది ఋతము - అంటే నిర్భయం శాలీనత, అంతః ప్రేరణ. ఈ ఋతము లభించిన వ్యక్తి తనను తాను ఉద్ధరించుకొని, సమాజ సముద్ధరణకు కృషి చేస్తాడు. ఇది సాధారణంగా బ్రాహ్మణుడు అనే వానికి లభిస్తుంది. అతని నియమం। "వయంరాష్ట్రేజాగృయామ పురోహితా', 'బ్రాహ్మణులు, పురోహితులు, సాధువులు, ఋషులు అనబడే మేము, 'రాష్ట్రే' దేశాన్నంతటినీ, ప్రజలను మానవతను, 'జాగృయామ', జాగృతంగా ఉంచుతాము. ఈ బాధ్యత కేవల మానవజాతిలోని బ్రాహ్మణ వర్గానికి ఇవ్వబడింది. బ్రాహ్మణుడు, దేవతలు ఒక్కటే. అతడు ఇతర వ్యక్తులకన్నా ఉన్నతంగా ఆలోచిస్తాడు. లక్ష్యం ఉన్నతంగా ఉంటుంది. "ఋతుం చ సత్యం చ విద్యా తపస్యో ద్విజాయతా" - ఋతం నుంచి సత్యము, సత్యము నుంచి తపము ఉత్పన్నం అవుతాయి. తపస్సు నుంచి వచ్చే వేడివల్ల దినము, రాత్రి పుడుతున్నాయి. తద్వారానే ఈ వ్యవస్థ. అనుగ్రహం లభించినవారు తమను తాము ఉద్ధరించుకొని, విశ్వమంతటిని ఉద్ధరిస్తారు.

రెండవ వరము రెండవ వర్గం వారికి లభిస్తుంది, దాని పేరు శౌర్యము, సాహసము. మూడవది సాధన. నాల్గవది శ్రమ. వర్ణాశ్రమ వ్యవస్థ ప్రకారం ఇదే నాలుగు రకాల





వర్గీకరణ. భగవంతుడు పరాక్రమం ఇచ్చిన వర్గం తమ పనిని తాము చేయాలి. కొలంబస్‌లాగా, నెపోలియన్, సికందర్ లాగా ప్రపంచానికి సేవ చేయాలి. ఆధ్యాత్మిక జగత్తులో ఫర్హాద్ నుంచి మీరా వరకు, వివేకానందుని నుంచి దయానందుని వరకు చేసిన సాహసాలు చేయాలి. అద్భుతాలు చేసే సాహసికులే క్షత్రియులు. మూడవవర్గం వద్ద సంపద ఉంటుంది. నాల్గవ వర్గం శ్రామికులది. తమ చెమట చిందించి ప్రపంచాన్ని సుభిక్షం చేయగల వారిది. ఆదికాలంలో ప్రపంచం ఎలా ఉండి ఉంటుంది? ఎగుడు దిగుడుగా, అయోమయంగా ఉన్న దానిని అప్పుడున్న ఒకే ఒక్క మానవుడు ఎంతో శ్రమపడి భూమిని సమతలం చేసి ఉంటాడు. ఇతర జంతుజాలమును మచ్చిక చేసి ఉంటాడు. ధాన్యం పండించి ఉంటాడు శ్రమ అనే వరం లభించిన మానవుడు ఎంతో ఉన్నతుడు. శక్తి ఉన్నవాడే కాక, శక్తిలేనివారు కూడా శ్రమ చేయగలగాలి. ఆ వరం అందరికీ లభించాలి.

మానవుని బుద్ధి యొక్క శ్రేష్ఠమైన భాగం ఋతము. ఇది లభించిన మానవుని బుద్ధి, విద్య ప్రజ్ఞ సార్ధకమవుతాయి. వారిలో కొందరికి భగవంతుడు విద్య నేర్పి, నా వద్ద కూర్చోబెట్టాడు. స్వాతి చినుకుపడినట్లు మీలో శ్రద్ధాబీజం పడితేమీరు ఋషులవుతారు. మహా మనీషులవుతారు. కాని బుద్ధిని ఎంతో వ్యర్థం చేస్తున్నారు. బుద్ధికి విలువ కట్టి బజారులో అమ్ముతున్నాము. అటువంటప్పుడు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ మన ముందుకు వచ్చి బుద్ధిని అమ్మగా వచ్చిన దానిని ఎక్కడ ఖర్చు చేయాలో చెబుతాడు. ఆయనకు ఆనాడు లభించే వేతనంలో 50 రూ॥లు మాత్రం తనకోసం ఖర్చుచేసి, మిగిలిన దానిని ఇతర ప్రజా సేవాకార్యాలలో నియోగించేవాడు. తనచుట్టుప్రక్కలందరికీ అలాగే చేయమని చెప్పేవాడు. మీ ధనం కూడా అలాగే ఖర్చు కావాలి. ఆయనలో ఆర్ద్రత ఉంది. అదే ఋతము. అందులో మీ విద్యకు సార్థకత దాగి ఉంది. మీ విద్య ఏమిటి? లాయర్, అయితే ఏం చేస్తారు? పొద్దుటి నుంచి రాత్రి వరకు అబద్ధాలు చెబుతారు. అలాంటి సంపాదన చాలా అసహ్యాకరమైనది. బుద్ధిని అమ్మి, దేశాన్ని, ధర్మాన్ని, మానవతను భగవంతుని మోసం చేసే సంపాదన మనం విసర్జించాలి. దానికి నిప్పు పెట్టాలి. బ్రాహ్మణునికి అది సిగ్గుచేటు. భగవంతుని వరాన్ని సక్రమంగా వినియోగించాలి. ఇతరులు బుద్ధిని ఎలాగైనా గాని ఉపయోగించనీ, బ్రాహ్మణుడనేవాడు బుద్ధిని ఉపయోగించే సమయంలో సమాజాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. లేనప్పుడు అతడు బ్రహ్మారాక్షసుడవుతాడు. మీరు బ్రహ్మారాక్షసులు కావద్దు. చేతనను జాగృతం చేసుకోండి.

బ్రాహ్మణులు మేలుకోవాలని యుగం పిలుస్తోంది. మీరెవరు? కాయస్థులా? ఇది కులాల చర్చకాదు. ఇక్కడ ఆలోచనా పరంపరదృష్టితో చూద్దాము. మనిషికి తన కర్తవ్యాన్ని, బాధ్యతలను

గుర్తు చేసే పరంపర ఇది.మీరు అందులో ఉన్నారు. లేకుండా మాతో ఎలా కలుస్తారు? మీ లోపల ఋతము దాగి వుంది. మనచుట్టూ ఉన్న ఆలోచనా క్షేత్రాన్ని వెతికి, ఆధ్యాత్మికతను వెలికితీయాలి. సైన్స్‌ను వెతకాలి. అయితే అదేమంత తేలిక కాదు. బుద్ధి ఈనాడు ఎంతో సంకీర్ణమై పోయింది. బుద్ధిపై పేరుకుపోయిన విషపు పొరను తొలగించాలంటే లేసర్ బీమ్స్ వంటి సాధనాలు కావాలి. వేదాంతం, నీతిశాస్త్రం, మనోవిజ్ఞానం నేర్వాలంటే ఎంతో కష్టపడాలి. తర్వాత ధర్మశాస్త్రాలలో ఉన్నటువంటి ధర్మాన్ని వెతకాలి. భారతప్రజలలో ధర్మం ఉంది. కొందరు ధర్మాన్ని లెక్క చేయరు. వారికే నిజానికి ధర్మం అర్థం అయి ఉంటుందనుకుంటాను. ధర్మం కోసం మనం ధార్మికతను, ధర్మనిష్టను, కర్తవ్య పరాయణతను ప్రతిపాదిస్తాము. దీనికి బుద్ధివాదం సహాయం కావాలి. కాని తర్కమనేదాన్ని ఆపాము. ధర్మం తలెత్తితే ఆపటం కష్టమవుతుంది.

నిజానికి తర్కం కావాలసిందే. ఎందువలన? అందులో సత్యాన్ని వెతికి తీసే సామర్థ్యం ఉంది కనుక. దానిని ఆపకపోతే ఎంతైనా చేయగలదు. సంస్కృతంలో ఒక పుస్తకం ఉంది. ఎం.ఏ.లో చదివస్తారు. పేరు 'న్యాయ కుసుమాంజలి'. దానిలో వాదన ఎలా ఉంటుంది. తీర్పు ఎటువైపు ఇస్తారు? అనేవి ఉన్నాయి. ఒక అధ్యాయంలో ఒక వ్యక్తి భగవంతుడు ఉన్నాడని, మరొక వ్యక్తి లేడని వాదిస్తాడు. ఎంతో వాదన జరుగుతుంది. అలా తర్కం నేర్పుతారు. తీర్పు ఎటైనా ఇవ్వచ్చు. అలాగే బుద్ధియొక్క అనేక రూపాలను పట్టుకోవాలి. దాని మాతృకను పట్టుకోవాలి.

రిసర్చ్ అంటే రెండు విషయాలు గుర్తుకొస్తాయి. ఈ రోజుల్లో రోడ్డుమీద అనేక బోర్డులు కనిపిస్తాయి. ఒకటి 'యోగా' రెండోది 'రిసర్చ్'. యోగా నేర్పటం అనేది చాలా తేలికై పోయింది. ఆశ్రమాల్లో యోగా నేర్పే వారిని దాని అర్థం అడగండి. సర్వాంగాసనం లేదా డీప్ బ్రీతింగ్ లేక మెడిటేషన్ అంటారు. మెడిటేషన్ అనేది బుద్ధిని కేంద్రీకృతం చేయటమే అయితే తుపాకీ పేల్చటం ప్రాక్టీసు చేసేవారిలో కూడ ఉంటుంది. కాని యోగా వేరు. మెడిటేషను వేరు అంటారు. అలాగే రిసర్చ్ సెంటర్స్ కూడా ఎక్కడ చూస్తే అక్కడ వున్నాయి. కానీ ఉపయోగం లేనివి.

అలాగే "మేధావివర్గం" అనేది అర్థం మార్చుకొని ఉంది. దానిని సరిచేయండి. 'మేధావివర్గం'తో సంబంధం ఉన్న ప్రతివ్యక్తి బిజీగా ఉన్నానంటాడు. మొత్తం రెండు గంటలు కాలేజీలో చదివి వచ్చి బిజీగా ఉన్నామంటారు. వంకలు పెట్టే లక్షణమే అది.

ఋతమును పొంది ఉన్నందువల్ల మీపై ఉన్న బాధ్యతను నెరవేర్చాలి. ప్రజ్ఞా విస్తరణ చేయాలి. భగవంతునికి మీరు ఋణపడి ఉన్నారు. సమయాన్ని మర్చిపోయి కర్తవ్య





నిర్వహణలో నిమగ్నులు కావాలి. యుగ అనుసంధానము, మానవ ధర్మ అన్వేషణ, విజ్ఞానం, ఆధ్యాత్మిక పరిశోధన విషయాలలో తీవ్రంగా ఆలోచించదలచిన పక్షంలో సముద్ర మథనం చేయాలి. దేవతలు, అసురులు ఒకప్పుడు చేశారు. దేవతలంటే ఆలోచన, శ్రద్ధ, సద్భావన, ఆదర్శము. దైత్యులనగా శక్తుల, పురుషార్థముల, వైభవముల, పదార్థ విజ్ఞాన శక్తుల కలయిక. కచ్ఛపావతారమెత్తిన విష్ణువు మందరాచలము క్రింద ఉండగా, శేషనాగు త్రాడుగా సముద్రాన్ని మథిస్తే ముందు కాలకూటము, ఆపైన 14 రత్నాలు వెలికి వచ్చాయి. వాటిలో అమృతము, లక్ష్మి ఉన్నాయి. మనము చేయబోయే పనిని కూడా సముద్ర మథనంతో పోల్చవచ్చు.

సముద్రం చాలా విశాలము. మన ఆలోచనా పరికరాలతో సముద్రంలో లోతుకు దిగి, వెతికితే ఎన్నో అమూల్య రత్నాలు లభిస్తాయి. మీ బుద్ధిని సక్రమంగా ఉపయోగించి, సమయదానమిచ్చి బుద్ధి జీవులమవుతామని ప్రమాణం చేయండి. విజ్ఞానం, ఆధ్యాత్మికత రెండూ కావాలి. రాబోవు తరాన్ని మహామానవుల తరంగా చేయాలంటే మనతరం ఎంతో కృషి చేయాలి. మిమ్మల్ని మీరు త్యాగం చేయండి. భోగవిలాసలతో ఎంతో సమయాన్ని వ్యర్థం చేశారు. ఇక జ్ఞాన ప్రవాహాన్ని మీతో తీసుకువెళ్ళి, సమాజమంతా ప్రవహింపజేయండి ఇప్పుడు మీరు ఈపనిని అత్యవసరంగా చేయాలి.

ఓం శాంతి

పాపం మొదట ఆకర్షణతో మొదలై సులభంగా ఉంటుంది. తర్వాత ఆనందం యొక్క ఆభాస కలిగించి అనివార్యం అనిపిస్తుంది. క్రమంగా నీరసింపజేసి, చివరికి సర్వనాశనం చేసి వెళ్ళిపోతుంది.

పని మధ్యలో వదలివేయవద్దు. ప్రారంభించవద్దు. ప్రారంభిస్తే పూర్తిచెయ్యి. కొద్దిగా చేసినా పూర్తి మనస్సుతో చేస్తే సత్ఫలితాలన్నిస్తుంది. ఏదైతే సరిగ్గా నిర్వహించబడదో దాని వలన పశ్చాత్తాపము, అవహేళన మిగులుతాయి.

ఇప్పుడు నేను జితేంద్రియుడను లోభ మోహాలను వదిలివేసి, కేవలం పరబ్రహ్మలో మనస్సు లగ్నం చేస్తాను. ఎవరైతే బ్రహ్మను పొందుతారో వారికన్నీ ప్రాప్తించినట్లే. ఎంత విచారకరమైన విషయం! నేను ఇంత కాలమూ లోభము, అహంకారములతో పోగొట్టు కొన్నాను, ఇప్పుడు నాకు తెలిసివచ్చింది. యోగం మినహా మరేదీ జీవనంలో పరమ సుఖకరం కాదు.

– మార్కండేయ పురాణం

# పుణ్యక్షేత్ర నివాసం - బ్రహ్మచర్యం

(పరమపూజ్య గురుదేవులు 1972జూలైలో శాంతికుంజ్ పరిసర ప్రాంతంలో ఇచ్చిన ప్రవచనం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

సోదర సోదరీ మణులారా! పుణ్యక్షేత్రం అన్నశబ్దం గుర్తురాగానే ఎంత ఆనందం అనిపిస్తుంది? ఎంత సంతోషం కలుగుతుంది? ప్రాచీన కాలంలో ప్రజలు పుణ్యక్షేత్రాలను సందర్శించటంలో ఎంతో ఆనందం పొందేవారు. అక్కడకు వెళ్ళిన తరువాత ప్రజలు తమ కల్మషాన్ని, మాలిన్యాన్ని ఎలా రూపుమాపగలిగేవారు? గంగ గురించి నాకు ఎక్కువగా తెలియదు. ఆ నీటిలో స్నానం చేసి పునీతులు అవుతారో లేదో నాకు తెలియదు. కానీ నేను జ్ఞానగంగను గురించి చెప్పగలను. ఆ జ్ఞాన గంగలో, ఆ పుణ్యక్షేత్రంలో మీ సమస్తమూ మీరు శుభ్రపరచుకోగలరు. అందుకే మీరు అక్కడ ఉపాసన చేయండి. సాధన చేయండి. ఉపాసన సాధనలతో పాటు మీ సమస్యల యొక్క పరిష్కారానికి మీరు అక్కడ ఉంటే, ఋషులను సందర్శించటం వలన మీరు ఒక మార్గాన్ని అన్వేషించగలరు. ఆ మార్గాలలో ఒకటి మీరు ఇప్పటివరకు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోవటం ఎలా? మిత్రులారా! దీనికి మీరు మీ గుణంలో పనిలో స్వభావంలో మర్యాదను అణకువను చేర్చండి. దీని నిమిత్తం మీరు చేసే పనులు మీ పవిత్రను పెంపొందించగలవా? జపం వలన పవిత్రత రాదు. రామాయణం చదివితేవచ్చే పవిత్రత చాలా తక్కువ. మంచి ఆలోచనలతోపాటూ కొన్ని పుణ్యకార్యాలు కూడా చేయాలి. ఆలోచనలు, పని రెండూ కలిస్తేనే ఏదైనా సంభవిస్తుంది. వాస్తవానికి ఆధ్యాత్మికం అంటే పవిత్రత, పవిత్రత అంటే జ్ఞానమూ, కర్మ రెండింటి యొక్క సమన్వయం. జ్ఞానం నుండి పూజ, సత్సంగం స్వాధ్యాయం ఉద్భవిస్తాయి. ఇది జ్ఞానపక్షము. ఎందులో సేవ ఉంటుందో, పరోపకారం ఉంటుందో, పుణ్యకార్యాలు ఉంటాయో, జన కల్యాణం ఉంటుందో, దానిని కర్మపక్షం అంటారు. ఈ రెండింటినీ మీరు కలిపితే మీ పని పూర్తి అవుతుంది. రెండు విద్యుత్ తీగలను కలిపితేనే కరెంటు వస్తుంది. మీరు జ్ఞానం మరియు కర్మ రెండింటినీ కలిపితేనే మీ ఉపాసన పూర్తి అవుతుంది. ఆధ్యాతికం యొక్క ఈ చమత్కారం మీరు తెలుసుకోవాలి అనుకుంటే శాస్త్రాలలో వీనిని గురించి చర్చించబడి ఉన్నది.





నిన్న మీకు పుణ్యక్షేత్రాల మహత్యం గురించి చెప్తూ మీకు ఎక్కడైనా పుణ్యక్షేత్రాలు తటస్థిస్తే, అక్కడ నివసించే అదృష్టం మీకు కలిగితే మీరు ఈ పని చేయండి అని చెప్పాను. శాంతికుంజ్‌లో గాయత్రీ పుణ్యక్షేత్రంలో ఉండేటట్లయితే మీరు మీ సమయాన్ని క్రమబద్ధం చేసుకోండి. దీనికి ఒక పద్ధతి ఉంది. ఉదయం లేచిన దగ్గర నుండీ సాయంత్రం నిద్రపోయే వరకూ ఒక టైంటేబుల్ ఏర్పరచుకోండి. ఈ టైంటేబుల్ అంతా మీ నడవడిక ఎలా ఉండాలని, మీ క్రమశిక్షణ ఎలా ఉండాలని అన్న దానిని గురించి మీరు సంయమనంతో ఎలా వ్యవహరించాలి? మీరు తపస్వివలె ఎలా జీవితాన్ని గడపాలి? మీ దినచర్య ఎలా ఉండాలి? అన్నది తెలుపుతుంది. దీనిని భంగపరిస్తే మీరు జీవితాన్ని సఫలం చేసుకోలేరు. శస్త్రచికిత్స ఎక్కడైనా చేయవచ్చు. కానీ శానిటోరియంలో డాక్టర్లు ఉంటారు. వాతావరణం అనుకూలంగా ఉంటుంది, వాతావరణం ఉపయుక్తంగా ఉంటుంది. అక్కడ ఉంటే వ్యక్తులు త్వరగా బాగవుతారు. ప్రాచీన కాలంలో పిల్లలు గురుకులంలో ఉండి పొందినవి అన్నీ ఈ శానిటోరియంలో పొందగలరు. పెద్ద వయస్సులో వ్యక్తులు అరణ్యాలు వెళతారు. ఆరణ్యకాలు పెద్ద వయస్సులో ఉన్నవారి సేవ సాధనల నిమిత్తమై ఉన్నవి. బుద్ధుడు అనేక ఆరామాలు, విహారాలూ ఏర్పరిచాడు, అక్కడ లోకసేవ అంటే ఇష్టపడే వ్యక్తులకు శిక్షణ ఇవ్వబడేది, దీనినే "ఆరణ్యకం" అని అంటారు. ఆరణ్యకం అనండి, బౌద్ధ విహారం అనండి, పేరులోనూ, శబ్దంలోనూ ఏముంది? అటువంటి ప్రదేశాలు ఎక్కడ ఉన్నా, అక్కడ వ్యక్తులు ఆత్మసాధన చేయవలసి ఉంటుంది. పుణ్యక్షేత్రాలకు వెళ్ళటం, విగ్రహాలను చూడటం, కానుకలు వేయటం, అటూఇటూ తిరగటం...ఇదంతా ప్రజల అజ్ఞానం. మీరు ఈ జంజాటానికి దూరంగా ఉండి, తీర్థయాత్రలు చేయటంలో అసలు ఉద్దేశ్యాన్ని గుర్తించండి. తీర్థయాత్ర చేయటంలో అసలు ఉద్దేశ్యం ఏమిటంటే, మీరు ఎంతసేపు పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారో అంతసేపూ మిమ్మల్ని మీరు సరిదిద్దుకోవటానికి ప్రయత్నించాలి. గతంలో చేసిన తప్పులను విశ్లేషించుకుంటూ భావి జీవితాన్ని నిర్మించుకోవాలి. భవిష్యత్తులో మనం ఏం చేయాలి అనుకున్నా దాని కొరకు వర్తమానంలో తపస్సు చేయాలి. వర్తమానంలో తపస్సు చేయటం అంటే భావిజీవితాన్ని నిర్ధారించుకోవటం అని అర్థం అలా చేసినట్లయితే మీ పుణ్యక్షేత్ర సందర్శనం సఫలం అయినట్లే.

మీరు ఇక్కడకు వచ్చారు. అయితే ఈ కల్పసాధన శిబిరం వృద్ధులను యువకులుగా మార్చటానికి కాదు. మీ అంతరంగమును శుభ్రపరచుకోవటానికి మీరు ఇక్కడకు వచ్చారు. మీరు మీ సమాయాన్ని అంతటినీ స్వాధ్యాయం కొరకు ఉపయోగించండి. పూజ కొరకు, మంచి విషయాలు ఆలోచించటం కొరకు వినియోగించండి. పూజ కొరకు, మంచి

విషయాలను ఆలోచించటం కొరకు వినియోగించండి. గంగా తీరమునకు వెళ్ళి ఉండండి. ఇలా మీరు మీ సమయాన్ని వినియోగిస్తే మీకు ఇష్టం లేనివి జరగడానికి ఎక్కడా అవకాశం ఉండదు. ఇలాంటి పుణ్యక్షేత్రాన్నే నేను ఏర్పరిచాను. మాంధాత సహాయంతో జగద్గురు శంకరాచార్యులు నాలుగు పుణ్యక్షేత్రములను నిర్మించాడు. ఆయన గొప్ప పుణ్యక్షేత్రములను నిర్మించాలి అనుకున్నారు. అందువలన నిర్మించగలిగారు. బుద్ధభగవానుడు కూడా ఎన్నో పుణ్యక్షేత్రాలను నిర్మించాడు ఎక్కడ? భారతదేశమంతటా నిర్మించాడు. మహావీరుడు కూడా ఇలాగే చేశాడు. సమర్థరామదాసు కూడా ఇలాగే చేశాడు. సమర్థరామదాసు మహారాష్ట్రలో ప్రతిగ్రామాన్ని సందర్శించి, లెక్కలేనన్ని హనుమంతుని గుడులు కట్టించాడు. ఎలా? మట్టిగోడలతో పూరిగుడిసెలను నిర్మించాడు. హనుమంతుని మందిరాన్ని ఎలా నిర్మించాడు? ఊరిలో అక్కడక్కడా పడివున్నరాళ్ళ ముక్కలతో, స్థానికంగా ఉన్న శిల్పులతో ఆంజనేయుని విగ్రహాన్ని చెక్కించాడు. దానినే ప్రజలు పూజిస్తూ ఉన్నారు.

ప్రస్తుతకాలపు దోషం ఏమిటంటే మన మందిరాలలో కేవలం పూజలు మాత్రమే జరుగుతున్నాయి. జరగాలి కూడా. కానీ మిగతా సమయాన్ని ఇతర కార్యక్రమాలకు వినియోగించాలి. సమర్థ గురు రామదాసు ప్రతీ ప్రదేశంలో మహావీరుని మందిరంతో పాటూ వ్యాయమశాలను కూడా ఏర్పరిచాడు. ఆరోగ్యం కోసం, క్రమశిక్షణ కోసం అతడు వ్యాయమశాలను నిర్మించాడు. ఇది కూడా ఒకరకమైన విద్యాలయమే. పిల్లలు, పెద్దలు, స్త్రీలు కూడా విద్యపట్ల కుతూహలాన్ని ఏర్పరచుకుంటారు. అక్కడకు వెళ్ళి అక్కడ ఉన్న పూజారిదగ్గర విద్య నేర్చుకుంటారు. ఇవి కాకుండా రాత్రి తరగతులు కూడా ఉంటాయి. తరగతి అంటే – ప్రాచీనకాలపు చారిత్రాత్మక సంఘటనలు విని ఇప్పటి సమస్యలకు పరిష్కారం కనుగొనటం, కథ అంటే పుక్కిటి పురాణాలు కాదు. శ్రీకృష్ణునికి పదహారువేల ఎనిమిదిమంది భార్యలు ఉన్నారు. వారికి ఒక్కొక్కరికి ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు. ఇవన్నీ పనికిరాని విషయాలు. వీటిలో అర్థం లేదు. వీటి వలన ఎటువంటి ఉపయోగం లేదు. శంకరుడు వినాయకుని శిరస్సు ఖండించి, ఏనుగు తలను అతికించాడు. దీని ఉద్దేశ్యం ఏమిటి? ఇది పురాణం కాదు. సత్సంగం కాదు. కథ వెనుక ఒక లక్ష్యం ఉండాలి. ఒక ఉద్దేశ్యం ఉండాలి. ప్రాచీనకాలంలో సమర్థగురు రామదాసు 'దాసబోధ' కథలు ప్రతి మహావీరుని మందిరంలోనూ ఉంచాడు. అతను ఒక నూతన శాస్త్రమును రూపొందించవలసి వచ్చింది. నూతన వేదాన్ని రూపొందించవలసి వచ్చింది. ఆ చెత్తచెదారం నుండి ఏం పొందగలరు? ఏమీ పొందలేం. మనసు పాడవటం, దుఃఖం రావటం, మన సమయం, ఇతరుల సమయం ఖర్చవటం తప్పించి ఆ కథలలో ఏముంది? అందుకే అతనే కొన్ని





కథలను రూపొందించాడు. సామర్థ్యం అందులో నుండే వచ్చింది. ఆయుధాలు అందులో నుండే వచ్చినవి. మహావీరుని మందిరం నుండే వాళ్ళు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారు.

నేడు కూడా అదే పునరావృతం అవుతుంది. నేను ముందు రెండు దేవస్థానాలు నిర్మించాను. ఒకటి మధురలో, ఇంకొకటి ఇక్కడ. ఒకటి స్వాధ్యాయం కోసం, ఇంకొకటి శిక్షణ కోసం. జగద్గురు శంకరాచార్యులు నాలుగు పుణ్యక్షేత్రాలు నిర్మించాడు. సమర్థ రామదాసు 2,000 మందిరాలను నిర్మించాడు. గాయత్రీ శక్తిపీఠం పేరుతో 2,400 మందిరములు నిర్మించబడినవి. ఇంకా ఎక్కువ నిర్మించబడుతున్నవి. అయితే గాయత్రీ పుణ్యక్షేత్రాలను కేవలం మందిరాలుగా మాత్రమే కాకుండా శిక్షణాలయాలుగా నిర్మించే ప్రయత్నం చేస్తున్నాం. అక్కడ శిక్షణ యివ్వబడుతుంది. సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇక్కడ గాయత్రీ పుణ్యక్షేత్రం నిర్మించటంలో ఉన్న ముఖ్యోద్దేశ్యం ఇదే. మీరు కూడా ఇటువంటి పుణ్యక్షేత్రాలు నిర్మించటానికి ప్రయత్నించండి. తీర్థయాత్రలు చేయటం చాలా మంచిది. తీర్థయాత్రలు చేయటంలో మీరు మీ సమయాన్ని వినియోగించండి. ఒకవేళ పుణ్యక్షేత్రాలు లేకుంటే మీరు ఎక్కడకి వెళ్ళగలరు? పుణ్యక్షేత్రాలు ఎక్కడ ఉన్నాయి. మీకు ఎక్కడైనా కనిపిస్తాయా? ప్రాచీన కాలంలో జరిగిన సంఘటనలను వీనికి జోడించాలి. కానీ అవి మనకు సజీవంగా కనిపించవు. ప్రజలకు మార్గం చూపించేవారు కానీ, వారిచేత సాధన చేయించే వాళ్ళుకాని, ఋషులు కానీ, పుణ్యక్షేత్రాలూ కానీ, అరణ్యకాలు కానీ మనకు ఎక్కడా కనిపించవు. కాబట్టి మీరు ఒక పని చేయండి. మీరు తీర్థయాత్రలు చేసేటప్పుడు అక్కడ పుణ్యక్షేత్రాలను స్థాపించటంలో సహకరించండి. పుణ్యక్షేత్రాలలో అంతరించిన వారసత్వాన్ని పునఃస్థాపితం చేయండి. ఎవరైనా వచ్చి పుణ్యక్షేత్రాలు ఎక్కడ ఉన్నాయి అని వెతికినపుడు మీరు చూపిస్తే ఎలా ఉంటుంది. నేడు పుణ్యక్షేత్రాల స్థానంలో పెద్ద పెద్ద మందిరాలు ఏర్పడ్డాయి. వాటిపై ఆధారపడి ఎంతో మంది తమ కడుపు నింపుకుంటున్నారు. తగవులాడుకుంటున్నారు. పుణ్యక్షేత్రాల వాతావరణం, గుణం, కర్మఉద్దేశ్యం, లక్ష్యం అన్నీ అదృశ్యం అయిపోయాయి. మునకలు వేయండి, విగ్రహాలు చూడండి, కానుకలు వేయండి; మందిరాలను చూడండి. ఇవి కాకుండా పుణ్యక్షేత్రాలలో ఇంకేమైనా ఉందా? లేదు. అసలు విషయం వేరే ఉంది. అందులో జ్ఞానగంగ ప్రవహిస్తుంది. ఎక్కడ అయితే ప్రేరణ లభిస్తుందో, మార్గం లభిస్తుందో, మంచి భావాలను పెంపొందింప చేయగలగుతామో, వ్యక్తిని పరిపూర్ణుడుగా చేయగలుగుతామో, అటువంటి పుణ్యక్షేత్రాలను స్థాపించవలసి ఉన్నది. అందుకే నేను పుణ్యక్షేత్రాలను స్థాపించాను. మీరు కూడా పుణ్యక్షేత్రాలను

స్థాపించటంలో సహకరించండి. ఎక్కడ పుణ్యక్షేత్రాలు నిర్మించబడతాయో, వాటికి మీ సహకారాన్నివ్వండి. ఎక్కడ పుణ్యక్షేత్రాలు ఉండవో అక్కడ పుణ్యక్షేత్రాలను నిర్మించండి.

ఇక్కడ గాయత్రీ పుణ్యక్షేత్రంలో శిక్షణను ఇప్పించే ఏర్పాట్లు ఉండాలి. ఇక్కడ పిల్లలకు, పెద్దలకు, స్త్రీలకు పాఠశాలలు ఉండాలి. ఇక్కడ ప్రాణాయామం ఆసనాలకు ఒక కేంద్రం ఉండాలి. ఇక్కడ వనమూలికలు ఉపయోగించే చికిత్సాలయం ఉండాలి. ఇవన్నీ ఉంటే దానిని పుణ్యక్షేత్రం అని అనవచ్చు. తీర్థయాత్రలకు ఎవరైనా వెళ్ళాలి అనుకుంటే వాళ్ళకు పుణ్యక్షేత్రాలు ఎక్కడ ఉన్నాయో తెలుసా? వాళ్ళు ఎక్కడికి వెళతారు? అక్కడకు వెళ్ళి ఏం చేస్తారు? విహార స్థలాలకు ఎంత మంది వస్తారో మీరు చూశారా? కొంతమంది ఊటీ వెళతారు. కొంత మంది డార్జిలింగ్ వెళతారు. కొంత మంది కోటలను చూడటానికి వెళతారు. కొంత మంది విహారానికి ఢిల్లీ వెళతారు. కొంత మంది బాంబే వెళతారు. మీరు కూడా వెళ్ళండి. దేవస్థానాలకు వెళ్ళండి. ఏమీ తేడా ఉండదు. తేడా ఉండాలి అంటే పుణ్యక్షేత్రాలను నిర్మించవలసి ఉంది. నేను ఈ దిశలో నడిచాను. మీరు కూడా నాతో చేయి కలపండి నేను కొంత ప్రయత్నించాను. మీరు కొంత సహకరించండి. సహకరించగలరా? తప్పకుండా సహకరించగలరు. మీ దగ్గర డబ్బు లేకుంటే ప్రక్కవారిని అడగవచ్చు. ఇతరులు తీర్థయాత్ర చేసే అవకాశాన్నివ్వండి. అలా అయితే మీరు చాలా పెద్ద పని చేసినట్లే. మాంధాత వలె పుణ్యక్షేత్రాలు స్థాపించాలి అంటే మీరు ప్రయత్నించాలి. మీ పద్ధతిలో మీరు చేయగలరు కూడా.

శిధిలావస్థలో ఉన్న మందిరాలను పునర్జీవింప చేయటానికి ఏం చేయాలి? వానిని ప్రాయశ్చిత్తంలో సమ్మిళితం చేయండి. ప్రాయశ్చిత్తం చేయటానికి ఒక పద్ధతి ఉంది. ఎక్కడ శక్తి పీఠాలు నిర్మించబడతాయో, అక్కడి వాతావరణాన్ని స్పందింపచేయండి. ఆ వాతావరణాన్ని మేలుకొలపండి. ఎక్కడ పుణ్యక్షేత్రాలు ఉండవో, అక్కడకు వెళ్ళి మీ శ్రద్ధతో, మీ సేవా భావనతో ఆ ప్రదేశన్ని పుణ్యక్షేత్రంగా మార్చండి. పుణ్యక్షేత్రాలకు ఒక ప్రత్యేకమైన వాతావరణం ఉంటుంది. వాతావరణాన్ని ఏర్పరచటం నౌకర్ల పని కాదు. ఉద్యోగుల పని కాదు. పూజారుల పని కాదు. ప్రాణవంతుల పని. మీరు వీని గురించి తెలుసుకోవాలి. ఈ కాయకల్ప చికిత్సలో కల్ప సాధనకు వస్తారు. ప్రాణవంతులు లేకుంటే మీరు ఏం పొందగలరు? కష్టములను ఎలా పోగొట్టుకోగలరు? ప్రతి ఒక్కరూ ప్రసాదం కోసం, మాల కోసం తిరుగుతూ ఉంటారు. కానీ త్యాగం ఎవరు చేస్తారు? ఎవరు ఆకలితో ఉంటారు? మీరు ఆధ్యాత్మికతను గురించి తెలుసుకోవాలి. సమయదానం చేయటానికి మీరు ఒక ప్రదేశాన్ని ఎన్నుకోవాలి. అది శక్తి పీఠం. అన్ని ప్రదేశాలు తిరిగి ప్రచారం





చేయటం కాకుండా, మీ సమీపంలో ఉన్న శక్తిపీఠం వద్దకు వెళ్ళి అక్కడ కొంతకాలం ఉండి సమయదానం చేయండి. ఇది కూడా ప్రాయశ్చిత్తమే. ఇలా మీరు చేస్తే మీరు తీర్థ యాత్రల ఫలితాన్ని పొందగలరు. కాబట్టి దీనికి మీరు సిద్ధం కండి.

ఇంకా ఏం చేస్తారు? పుణ్యక్షేత్రాలను దేశవిదేశాలలో స్థాపించాలి అన్నది, నా కోరిక. మీరు నాతో చేయికలపండి. మీరు మీ సహకారమును అందివ్వండి. మీ సహకారముతో నేను ఏం సాధించగలనో చూడండి. మీరు మీ సహకారాన్ని రెండు విధాలుగా ఇవ్వగలరు. పుణ్యక్షేత్రాలలో దానం చేస్తారు. ఆర్థిక సహకారం ఉంటుంది. బ్రాహ్మణులకు భోజనం ఉంటుంది. ముందు ప్రజలు తీర్థయాత్రలకు వెళ్ళేవారు తిరిగి ఇంటికి వచ్చి జపం చేయించేవారు. దానం చేసేవారు. అయితే దానం అంటే ఏమిటి? వాస్తవానికి ఇది సమయదానం యొక్క రెండవరూపం. సమయదానం ఎవరు చేయలేరో వారు అర్థదానం చేయగలరు. సమయదానం, అర్థదానం కూడా చేయగలిగితే చాలా మంచిది. ఒకవేళ అలా చేయలేకపోతే ఇతరుల సమయాన్ని కొనగలిగితే కొనండి. ఇక్కడ గాయత్రీ పరివార్‌లో కొన్నివేల మంది ఉన్నారు. సేవ చేయాలన్న ఉద్దేశ్యం ఉంది. కానీ ఏం చేస్తున్నారు. గృహస్థ సంబంధమైన బాధ్యతలు వారికి ఉన్నాయి. బట్టలు లేకుండా, ఇతర అవసరాలు లేకుండా ఏ పనీ జరగదు. బట్టలు తమ ఇండ్ల నుండి తీసుకువచ్చేవారూ, భోజనం తమ ఇండ్లనుండి తీసుకువచ్చేవారూ, పిల్లల యోగక్షేమాలు తమ ఇంటి నుండే చూసుకునేవారు, చాలా తక్కువ, ఎక్కువ మందికి కడుపు నింపుకోవటానికి అన్నం కావాలి. ఈ విధంగా ఎంతో మంది సమాజసేవకులు, లోకసేవకులు తయారు కాలేకపోతున్నారు. వారికి ఉదర పోషణకై నేను ఎలాంటి ఏర్పాటూ చేయలేను. వారి వస్త్రాలకు నేను ఎలాంటి ఏర్పాటూ చేయలేను. వారి పిల్లలకు నేను రొట్టెలు ఇవ్వలేను. అందుకే కొన్నివేల, లక్షల కార్యకర్తలు నాకు కావలసినప్పటికీ, వారికి సరి అయిన సౌకర్యాలు సమకూర్చలేని కారణంగా నేను వారిని పిలవలేకపోతున్నాను. మీరు మీ ఖర్చులలో కొంత దానం చేయండి. ఇదే ప్రాయశ్చిత్తం.

తీర్థయాత్రలలో మునుగుట, జపం చేయటం ఇవన్నీ అవసరం లేదు. పంచామృతం త్రాగనవసరం లేదు. మందిరాలను దర్శించవలసిన అవసరం కూడా లేదు. అసలు విషయం ఆలోచించండి. పిల్లి మెడలో గంట కట్టండి. మీరు కొంచెం చేయండి. సేవ గురించి ఆలోచించండి. ఉదారంగా ఉండండి. కష్ట పడండి. చేసి చూపించండి. దోషాలు రూపు మాపటానికి పుణ్యక్షేత్రాలు గురించి చెప్పాను. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

# యుగనిర్మాణం, ప్రజ్ఞా అభియాన్

1972 ఫిబ్రవరి 15 వసంతపంచమి పుణ్యదినమున గురుదేవులు చేసిన ప్రవచనం యొక్క ఉత్తరార్థం ఇది. ఇందులో యుగనిర్మాణం, ప్రజ్ఞా అభియాన్ మొదలగువాని గురించి చెప్పబడింది.

స్నేహితులారా! బ్రహ్మవర్చస్సు శిక్షణ మొదటిభాగంలో మిమ్ములను ఒక గొప్ప వ్యక్తిగా తయారు చేయాలి అనుకున్నాను. దాని పేరు – "తపస్వి", తపస్వి అని ఎవరిని అంటారు? ఎవరు అయితే తమ వ్యక్తిగత జీవితమును సరి అయిన మార్గంలో మలచుకుంటారో అటువంటి వారిని తపస్వి అంటారు. వారికి మరియొక పేరు – బ్రాహ్మణుడు. బ్రాహ్మణుడు అని ఎవరిని అంటారు? బ్రాహ్మణ అనేది ఒక వంశం పేరు కాదు. కులం పేరు కాదు. జాతి పేరు కాదు. ఇది ఒక వర్గం పేరు. ఎవరు అయితే తమ మనస్సును తమ వశములో ఉంచుకుంటారో, సిద్ధాంతపరమైన జీవితమును గడుపుతారో అటువంటివారిని బ్రాహ్మణులు అంటారు. బ్రాహ్మణత్వం మిమ్ములను సంస్కారవంతులుగా తయారుచేస్తుంది సరి అయిన పంథాలో నడిపిస్తుంది.

తపస్వి అని ఎవరిని అంటారు? సత్పురుషులను తపస్వి అంటారు. సత్పురుషుడు అని ఎవరిని అంటారు? వెన్నకు వేడి తగిలితే ఎలా కరిగిపోతుందో, అలా ఇతరుల సమస్యలకు, బాధలకు ఏ వ్యక్తి అయితే కరిగిపోతారో అటువంటి వ్యక్తిని సత్పురుషుడు అని అంటారు. సత్పురుషుడు శోకింపడు. పతనమునకు, బాధలకు శోకమునకు గల కారణములను దూరం చేయటానికి ప్రయత్నిస్తాడు. శ్రీరామచంద్రుడు తపస్వివలె తన జీవితమును గడిపెను. ఒక సారి శ్రీరాముడు ఋషుల ఎముకల గుట్టను ఒక చోట చూచి దుఃఖించెను. తపస్వులకు దుఃఖం వస్తుంది. కష్టాలలో ఉన్నవారికి వారు సహాయం చేయాలి అనుకుంటారు. శ్రీరామ చంద్రుడు ఋషుల ఎముకల గుట్టను చూచి "ఈ భూమిపై రాక్షసులు లేకుండా చేస్తాను. అలా చేయలేకపోతే నేనే మరణిస్తాను." అని శపథం చేశాడు. చేయండి లేకుంటే మరణిం చండి. స్నేహితులారాః ఇంత సాహసం ఎవరికైతే ఉంటుందో అటువంటి వారే తపస్సు చేయటానికి, కష్టపడటానికి సిద్ధంగా ఉంటారు. అటువంటి వారినే తపస్వులని అంటారు.

తపస్వి ఎలా అవుతాడు? దీపపు స్థంభము ఏ విధంగా అయితే నడి సముద్రంలో ఏకాకిలా నిలిచి ఉంటుంది, స్థంభం పై దీపం ఎలా మంచు కురిసినా వర్షం పడినా నిరం తరం వెలుగుతుందో తపస్వి ఆ విధంగా ఉంటాడు. దీపం ఏ చెబుతుంది? నావికులకు నావను ఇటువైపు త్రిప్పండి, అటువైపు వెళ్ళకండి. అక్కడ రాళ్ళు ఉన్నాయి. అపాయం





పొంచి ఉన్నది. వేరొక మార్గం వైపు వెళ్ళండి. అని చెబుతుంది. తపస్వికూడా ఒక రకమైన దీపపు స్థంభం. అతడు ఎన్ని కష్టాలలో ఉన్నప్పటికీ ధైర్యంగా నిలబడతాడు. అతనికి సినిమాలు చూసే అవకాశం ఉండదు. ఏదీ తినే అవకాశం, త్రాగే అవకాశం ఉండదు. స్నేహితులు ఎవరూ ఉండరు. ఆడుకోవటానికి చదరంగం వంటివి ఏమీ ఉండవు. అతను ఒంటరిగా నిలబడతాడు. అటువంటి వ్యక్తిని తపస్వి అంటారు. ఇతరులకు సహాయం చేయాలి అన్న కోరిక, భగవంతుని ఇచ్ఛానుసారం ప్రవర్తించాలి అన్న వాంఛ అతనిలో ఉంటాయి. భగవంతుడు సృష్టించిన అనేక వస్తువులు ఏ విధంగా అయితే పరులకు ఉపయోగపడుతున్నాయో అదే విధంగా నేను కూడా ఇతరులకు సహాయపడవలెనని అనుకుంటారు. దేవదూతలు ఏ పనులు చేస్తారో ఆ పనులను తాను కూడా చేయాలి అనుకుంటాడు. సముద్రపు నీటిని మేఘాలు ఆకర్షించి ఎండిపోతున్న భూములపై వర్షింపచేస్తాయి. సమాజమునకు దుఃఖితుల కొరకు, పతితుల కొరకు తమను తాము అర్పించుకొనే వారిని తపస్వి అని అంటారు.

ఈ నేల, ఆకాశం, ఈ ప్రపంచం దేవత్వముతో నిండి ఉన్నది. నేలపైకి ఒకసారి దృష్టి సారించి చూస్తే ఇక్కడ తపస్వులకు ఏమీ కొరత లేదు అని తెలుస్తుంది. ఈ నేలపై పంటలు పండుతాయి, గడ్డి మొలుస్తుంది. పూలు పూస్తాయి. నేల తనలో నుండి బంగారాన్ని, వెండిని, ఇతర రసాయనాలను ఇస్తుంది. ఇది ఏమిటి? తపస్వుల వల్లనే ఈ ప్రపంచం జీవిస్తుంది. ఈ ప్రపంచంలో అందం, ఆనందం, మంచితనం అన్నీ తపస్వి వలననే జీవిస్తున్నవి. తపస్వి అంటే ఎవరు? మానవుడు కూడా తపస్వి కాగలడు. ప్రపంచంలో మంచి దశలన్నీ తపస్వుల వల్లనే వస్తున్నవి. ఒక్కసారి చెట్లవైపు మీ దృష్టిని సారించండి. అవి నిరంతరం ఫలాలను ఇస్తూనే ఉంటాయి. ఆకులు జంతువులకు ఆహారంగా ఉంటాయి. తమ నీడలో పక్షులకు ఆశ్రయాన్నిస్తాయి. తమ ఫలాలను నేలపైకి విసరివేస్తాయి. అవి ఏమిటి? అవి తపస్వులు.

ఇంతటితో అయిపోలేదు. నదులు నిరంతరం ప్రవహిస్తూ దాహంతో అలమటించే వారి దాహమును తీరుస్తాయి. పక్షులకు నీటినిస్తాయి. పొలాలకు నీటినిస్తాయి. ఒక తల్లి తపస్విని. తన రక్తమును, మాంసమును, ఎముకలను, తన బిడ్డకు ఇచ్చి, తన ఎర్రని రక్తమును కూడా తెల్లని పాలగా మార్చి తన బిడ్డకు ఇస్తుంది. ఆమె ఎవరు? తపస్విని. మీరు ఎటువంటి వెల చెల్లించలేక పోయినప్పటికి తన ప్రేమవలన తనను తాను అర్పించుకుంటుంది. తపస్సుకు ప్రతిరూపం అమ్మ. మీరు మీ దృష్టిని కేంద్రీకరిస్తే ఇంకొక తపస్విని కనిపిస్తుంది. ఆమె మీ ధర్మపత్ని. ఇరవై నాలుగు గంటలూ పనిచేస్తూ ఉండే

వ్యక్తి. ప్రేమను పంచేవ్యక్తి, శ్రమపడే వ్యక్తి సేవచేసే వ్యక్తి, తన కోరికలను మీ కోసం అర్పించే వ్యక్తి. మీరు తిట్టే తిట్లను భరించే వ్యక్తి. ఆమె ఎవరు? ఆమె తపస్విని. ఒకవేళ ఆమె తపస్విని కాకుంటే ఈ ప్రపంచం రాక్షసులతో నిండిపోయి ఉండేది, వ్యక్తులు పిశాచాల్లా తయారయ్యి ఉండేవారు. అందువలన తల్లి, ధర్మపత్ని, ఈనేల, వృక్షాలు, మేఘాలు, గడ్డి అన్నీ తపస్వులే. తపస్వి ఎప్పుడూ లోకహితం కొరకు, దేశం కొరకు, మంచి పనుల కొరకు తన జీవితాన్ని వెచ్చిస్తాడు.

తపస్వి తన కోసం కాకుండా ఇతరుల కొరకు కష్టపడతాడు. అయితే ఎవరి కొరకు కష్టపడతాడు అది మీరు తెలుసుకోవాలి. మా తల్లిగారు ఏకాదశిరోజు ఉపవాసం ఉంటారు. ఆ రోజు ఆమె ఏమీ తీసుకోదు మరుసటిరోజు ద్వాదశి. ఆ రోజు మమ్మల్ని అందర్నీ పిలిచి పిండి, పప్పు, బియ్యం, నెయ్యి మొదలగు సామాగ్రి అంతా ఇచ్చి ఆలయంలో ఇమ్మని చెప్పేవారు. మేం ఆలయంలో ఇచ్చి వచ్చిన తరువాతే ఆమె ఆహారం తీసుకునేవారు. అంటే దాని అర్థం ఏమిటి? ఆమె తపస్విని. తన శక్తిని మంచి పనుల కొరకు ఉపయోగిస్తారు. ఉపవాసం ఎందుకు చేస్తారు? ఉపవాసం వలన మిగిలిన దానిని మంచి పనుల కొరకు ఉపయోగిస్తారు. దాని పేరు తపస్సు. తపస్వి సాక్షాత్ దేవతా స్వరూపం. వారు తాము స్వయంగా కష్టాలను అనుభవించి తమ పుణ్యం చేత, తపస్సు చేత తమ శక్తిచేత అనేకమంది నావను దాటిస్తారు. అసంఖ్యాకుల నావను దాటించటానికి నేను ఒక క్రొత్త తరమును తయారుచేస్తాను. ఎలా తయారు చేస్తాను? మానవుల మోహమును, దృష్టికోణమును మార్చే ఆలోచనలను, కార్యపద్ధతులను, విచారణాశక్తిని రూపొందించాను. నీవు గొప్ప వ్యక్తిగా జీవించు. అడవి మనుషుల వలె, పశువుల వలె, క్రిమి కీటకాల వలె మాత్రం జీవించవద్దు. ప్రతి వ్యక్తి చెవులు పట్టుకొని మీరు క్రొత్తయుగమునకు నాంది పలుకవలెనని, సిద్ధాంతముల కొరకు, ఆదర్శముల కొరకు, లోకహితం కొరకు జీవించాలి అని చెప్పాలి.

అటువంటి వ్యక్తులను రూపొందించటం కొరకు నేను బ్రహ్మవర్చస్సును ఏర్పాటు చేశాను. ఇందులో మనస్సులో ఉన్న మాలిన్యమును రూపు మాపటానికి ఉపాసనలు కూడా చేయిస్తాం. మనలో భగవంతుడు నిద్రిస్తూ ఉన్నాడు. దేవతలు నిద్రపోతూ ఉన్నారు. మనలో శక్తులు, సిద్ధాంతాలు, చమత్కారం నిద్రపోతూ ఉన్నవి. మనలో ఆనందం నిద్రపోతూ ఉన్నది. మనలో శివుడు నిద్రపోతూ ఉన్నాడు. సౌందర్యం నిద్రిస్తూ ఉన్నది. మనలో కళ నిద్రపోతూనే ఉన్నది. అన్నీ నిద్రిస్తూనే ఉన్నాయి. మనలో ఉన్న పిశాచాలన్నిటినీ తొలగించి మనలో దేవతలను మేలుకొలపాలి. ఈ పనులను చేయటానికి నేను బ్రహ్మవర్చస్సును ఏర్పరిచాను. ఇక్కడ నుండి నేను ఒక కార్యపద్ధతిని ఏర్పరిచాను. క్రొత్తశకమును ఆహ్వానిం





చటం కొరకు ఒక ఫ్యాక్టరీ ఆవశ్యకత ఎంతయినా ఉన్నది. అందుకే బ్రహ్మవర్చస్సు స్థాపించబడినది. వ్యక్తి నిర్మాణం కొరకు, కుటుంబ నిర్మాణం కొరకు, సమాజ నిర్మాణం కొరకు నేను పని చేశాను. వ్యక్తి నిర్మాణం కొరకు నేను బ్రహ్మవర్చస్సును ఏర్పాటు చేశాను. మానవుని మహనీయునిగా, తపస్విగా, మనస్విగా తయారుచేయుటకు, మానవునిలో దైవత్వమును ఉదయింప చేయుటకే వ్యక్తి నిర్మాణం. వ్యక్తి ఏవిధంగా మారాలి అన్నది మా ఈ చిన్న ఆశ్రమం అయిన బ్రహ్మవర్చస్సులో ఆరంభం అవుతుంది. మీరు దీని భవిష్యత్తును చూడండి. దీని వెనుక ఉన్న గొప్పతనమును చూడండి. దీని ప్రతీకను చూడండి. నూతన శకమును ఆరంభించటం కొరకు నూతన వ్యక్తులను తయారుచేస్తాను. అందుకే మిమ్మల్ని ఇక్కడకు పిలవటమైనది. యుగశక్తిని ఏర్పరచటం కొరకు, ఆధ్యాత్మిక శక్తిని ఏర్పరచటం కొరకు మిమ్ములను ఇక్కడకు పిలవటం జరిగింది నేను మనుష్యులలో ఉదారతను, కరుణను, సేవాప్రవృత్తిని పుట్టిస్తాను. వ్యక్తులలో ఉన్న పిశాచాలు ధనమును, మోహమును కాంక్షిస్తాయి. ఇవి మనస్సులోనికి సిద్ధాంతాలను, ఆదర్శాలను, కరుణను, సేవను ప్రవేశించనీయవు. భజన చేయాలి అనుకున్నా, మందిరంలోనికి వెళ్ళాలి అనుకున్నా అవి వెళ్ళనీయవు.

మిత్రులారా! నేను మనుష్యులను మార్చాలి అనుకుంటున్నాను. దీనికి మీ సహాయం కోరుకుంటున్నాను. అయితే మీరు ఏం చేయాలి? దీని కొరకు మీరు మీ జీవన క్రమంలో కొద్దిగా మార్పులు చేయాలి. మీ జీవితంలో భగవంతుని భాగస్వామిని చేయాలి. ఈ విషయం నేను మీకు చాలా సార్లు చెప్పాను. మీరు బ్యాంకులో భాగస్వాములు అయినట్లయితే మీ పనులు బాగా జరుగుతాయి సంపన్నులం కావటానికి, ధనవంతులం కావటానికి మన జీవితంలో కొంతభాగం మీ కొరకు, మరికొంత భాగం భగవంతుని కొరకు ఖర్చు చేయాలి అని మీకు చాలా సార్లు చెప్పాను. మీరు మీ సమయంలో మీ తెలివిలో మీ శక్తిలో, మీ ప్రతిభలో, మీ ధనంలో కొంత భాగమును భగవంతుని పని కోసం కేటాయించండి.

స్నేహితులారా! మానవులను శ్రేష్ఠులుగా మార్చటానికి, సుఖజీవులుగా మార్చటానికి, సమున్నతులుగా మార్చటానికి, నవయుగము కొరకు బ్రహ్మవర్చస్సును ఆరంభించాను. వ్యక్తి నిర్మాణం నా ధ్యేయం. బ్రహ్మవర్చస్సు రూపకల్పనల వెనక నా ఉద్దేశం-యుగశక్తి, ఆధ్యాత్మిక శక్తి ఉదయింపచేయటం, వ్యక్తిని తపస్విగా మార్చటం వీటి ద్వారా మానవుడు తన జీవిత నౌకను దాటాలి.

రెండవది - ప్రజ్ఞా మందిరం. దీని కొరకు చెప్పటానికే నేను మిమ్మల్ని పిలిచాను. ఎవరికి ప్రజ్ఞా మందిరం? సావిత్రీ జ్ఞాన మందిరం. గురువుగారూ! గాయత్రీ విగ్రహం ఒకటి ఉంది కదా! మరొకటి ఎందుకు? నాయనా! ఇది విగ్రహం కాదు. ఇది ప్రజ్ఞా

మందిరం. ప్రజ్ఞా మందిరం సర్వశ్రేష్టం అయినదిగా పరిగణించబడుతుంది. ప్రజ్ఞ కంటే గొప్పది మరేమీ లేదు. "నహి జ్ఞానేన సదృశసవిత్రుమహి విద్యతే" అందువలననే మనం భగవంతుని ప్రజ్ఞా రూపంలో పూజిస్తాం. "ప్రజ్ఞ" అని దేనిని అంటారు? దూరదృష్టిని ప్రజ్ఞ అంటారు. తెలివి మన దగ్గర ఉంటుంది. కానీ ప్రజ్ఞ లేదు. వివేకం లేదు. తెలివి అంటే ఏమిటి? ప్రజ్ఞ అంటే ఏమిటి? తెలివి అంటే కొందరు బి.ఏ, ఎం.ఏ.పాస్ అవుతారు. కానీ వారికి రేపు ఏం అవుతుందో తెలియదు. ప్రజ్ఞా వంతులు ఎవరు? వ్యవసాయదారుడు. అతడు ఈ రోజు నష్టపోతాడు. ఆరు నెలల తరువాత లాభం పొందుతాడు. విద్యార్థి ప్రజ్ఞావంతుడు అవుతాడు. పది, పదిహేను సంవత్సరాలు చదివిన తరువాత గెజిటెడ్ ఆఫీసర్ అవుతాడు. దుకాణదారుడు ప్రజ్ఞావంతుడు అవుతాడు. ఎవరు ఎక్కువ దూరం ఆలోచించగలుగుతారో అటువంటి వారిని ప్రజ్ఞావంతులు అని అంటారు. సిద్ధాంతవాదులను ప్రజ్ఞావంతులు అంటారు. ఎవరు చిన్న చిన్న స్వార్థాల కోసం భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటారో అటువంటివారిని తెలివికలవారు అంటారు. వినాశానికి మూలకారణం - తెలివి.

తెలివైనవారు ఎలా అవుతారు? తెలివైనవారు ఎలా అవుతారు అంటే మీలాగ. మీరు చాలా తెలవి కలవారు. మీ తెలివి వలన మీరేంచేయగలుగుతున్నారు. కాకి వలె మీరు ఏమీ చేయలేరు. కాకి చాలా తెలివైనది. మనిషి తెలివితేటలు పడుగుపేకలు నేయునట్లు వ్యర్థం అయిపోతున్నవి. నాయనా! ఇటువంటి తెలివి స్థానంలో నేను ఒక నూతన శక్తిని పెంపొందించాలి అనుకుంటున్నాను. దాని పేరే ప్రజ్ఞ. నేను శిరస్సు వంచి ప్రజ్ఞాదేవికి నమస్కారం చేశాను. ప్రజ్ఞకు దేవి ఎవరు? గాయత్రీ మాత. గాయత్రీ మాత ఎవరు? ప్రజ్ఞ..ప్రజ్ఞ అని దేనిని అంటారు. దూరదృష్టిని, వివేకమును, న్యాయదృష్టిని ప్రజ్ఞ అంటారు. ఈ గాయత్రీ మాతను నేను సాధన చేశాను. అయితే గాయత్రీ మాత అంటే అరచేతిలో డబ్బును ఉంచేదా? కాదు ఆమె రూపాయిలను ఇచ్చేది కాదు. మిత్రులారా! వస్తుతః గాయత్రి అంటే శ్రద్ధ. ప్రజ్ఞ. నేను ఈ ప్రజ్ఞను స్థాపిస్తాను. ఇంకా ప్రతి ఒక్కరితోను చెప్తాను. మీరు ప్రజ్ఞ ఎదుట శిరస్సు వంచండి అని.

నేను ఏమి స్థాపించానో దాని పేరు - శ్రద్ధ. నేను శ్రద్ధను స్థాపించాను. శ్రద్ధ అంటే ఏమిటి? శ్రేష్ఠత పట్ల ఉండే ఇష్టం. దానినే శ్రద్ధ అంటారు. శ్రద్ధ మనుష్యులలో ఉంటుంది. శ్రద్ధ కల వ్యక్తి దీనికొరకు త్యాగం చేస్తాడు, కష్టపడతారు. నేను స్థాపించిన దేవి పేరు ఏమిటి? - శ్రద్ధ ఆమె. ఎవరు? స్త్రీ యొక్క గొప్పతనమును నేను స్థాపించాను. స్త్రీకి గొప్పతనం ఎలా వస్తుంది? సత్యం, శివం, సుదరం ఈ మూడింటికి ప్రతీక స్త్రీ. స్త్రీ మీ కుమార్తె రూపంలో, మీ ధర్మపత్ని రూపంలో, మీ తల్లి రూపంలో ఉన్నది.





శ్రద్ధ స్త్రీ పట్ల సద్భావమును జాగృతపరుస్తుంది. స్త్రీపట్ల శ్రద్ధను, నమ్మకాన్ని, గౌరవమును, ఆదరమును ఉత్పన్నం చేయటానికి నేను గాయత్రీమాతను స్త్రీవలె ఏర్పరిచాను. అయితే మీరు పురుషునివలె కూడా తయారు చేశారా అంటే అవును పురుషునివలె కూడా ఏర్పరిచాను. ఎందుకంటే బ్రహ్మశక్తి, బ్రహ్మ మరియు గాయత్రి రెండు శక్తులూ ఒకటే. సరస్వతి, లక్ష్మి, విష్ణువు ఒక్కటే, పార్వతీ శంకరులు ఇరువురూ ఒక్కరే. అందువలన నేను స్త్రీ గొప్పతనమును పెంపొందించాను. స్త్రీ పవిత్రతకు, కరుణకు, కళకు, సౌందర్యమునకు తపశ్చర్యకు నమస్కరించాను. నేను దీనిని స్థాపించాను.

దేశమంతటా నేను ప్రజ్ఞా మందిరాలను స్థాపించాను. ప్రజ్ఞామందిరం ద్వారా మనం ఏం చేస్తాం? మనం ప్రజ్ఞా మందిరం ద్వారా ఒక నూతన సమాజాన్ని స్థాపిస్తాం. అయితే నూతన సమాజమునకు ఆధారం ఏమిటి? చెప్పండి. అన్నిటికీ ఒక మేనిఫెస్టో ఉన్నది. నూతన సమాజం నిర్మించటానికి మనం వ్యక్తి ఆలోచనలను మార్చవలసిన అవసరం ఉంది. మనం ప్రతివ్యక్తి మనసును మార్చుదాం. మనసు మార్చితే ఏమౌతుంది? మనసు మారితే వ్యక్తి సమస్యలు, సామాజిక పరిస్థితులు రెండూ మారతాయి. నేను మీకు ఎన్నోసార్లు చెప్పాను. వ్యక్తిగత సమస్యలకు సమాజంలో ఉండే అసంఖ్యాకమైన సమస్యలకు ఈ సమస్యలన్నిటికి ఒకే కారణం - అది వ్యక్తి మనస్సు. వ్యక్తి మనస్సు కుళ్ళిపోయినట్లయితే అందులో క్రిములు, ఈగలు, దోమలు పుట్టుకువస్తాయి. దుర్వాసన జనిస్తుంది. మీరు పరిసరాలు శుభ్రం చేస్తే దోమలు ప్రవేశించవు. మన ఆలోచనలలో ఉన్న మాలిన్యం వలన సమాజంలో అసంఖ్యాకమైన పరిస్థితులు ఉద్భవిస్తున్నాయి. రాష్ట్రీయ, సామాజిక, కుటుంబ హుందాతనం సమాజ నిర్మాణం కొరకు సజ్జనత్వం, మంచితనం, మర్యాద, హుందాతనం పెంపొందించాలి. నూతన సమాజం వీనిపైననే ఆధారపడి ఉన్నది.

మిత్రులారా! గాయత్రీమాత ఏమిటి? ఆమె గౌరవము, సజ్జనత్వము, హుందాతనమునకు దేవి. రాజహంస ఆమె వాహనం. రాజహంస ఇరువది నాలుగు గంటలూ తిరుగుతూ ఉంటుంది. ఏవి నీరు, ఏవి పాలు అన్న వివేకమును కలిగి ఉంటుంది. రాజహంస, కేవలం ముత్యాలను మాత్రమే తింటుంది. కీటకాలను తినదు. లేదు గురువుగారూ! హంస కీటకాలను తింటుంది. అవును నాయనా! హంస కీటకాలను తింటుంది. కానీ గాయత్రీమాత యొక్క రాజహంస వేరు, నేను గాయత్రి ఉపాసకులలో రాజహంస ప్రవృత్తిని జనింపచేయాలి అనుకుంటున్నాను. గాయత్రి పేరు సావిత్రి. గురువుగారూ! మీరు సిద్ధాంతాలను ప్రతిపాదిస్తున్నారు దేనిని గూర్చి. దేవుని గూర్చి మీరు ఎప్పుడూ చెప్పరు? దేవుని వలన ఏమి ఉపయోగం ఉండదా? ఉంటుంది. కానీ దేవతలు సిద్ధాంతాలు, ఆదర్శములు. మనిషి

గొప్పతనం - మానవుని గుణం శ్రేష్టత అవుతుంది. కొండపై గుడిలో కూర్చున్నది, దైవం కాదు ఢాకినీ, భూతం కాదు దేవి. మీ దేవికి, నా దేవికి భేదం ఉన్నది. నా దైవం దైవత్వము పట్ల నమ్మకం, సంకల్పం వీనితోనే నేను ప్రజ్ఞా మందిరాన్ని నిర్మించాను. అయితే మీరు ఈ మందిరంలో నుండి గాయత్రీ ఉపాసన అందరికీ నేర్పిస్తారా? లేదు నాయనా! ఇది ఒక ప్రతీక నేను దీనిని విస్తరించాలి అనుకుంటున్నాను.

ప్రజ్ఞా విస్తారం కొరకు నేను చాలా పనులు చేశాను. నేను మిమ్ము అందుకు పిలిచాను. ప్రజల మనస్సును మార్చటం కోసం ఎన్నో పనులు చేతిలోనికి తీసుకోవలసి వస్తుంది. వ్యక్తులలో వివేకాన్ని కలిగించటానికి సిద్ధాంతాలపట్ల ఆదర్శముల పట్ల సరి అయిన అవగాహనను ఏర్పరచటానికి మీరు రెండు పనులు చేయాలి. ఒకటి ప్రజలను మీ దగ్గరకు పిలవాలి. ఇంకా రెండవది ప్రజల వద్దకు మీరు వెళ్ళాలి. ఇది గాయత్రి మాతకు మీరు చేసే అన్ని సేవల కంటె ముఖ్యమైన సేవ. అయితే మరి భజన? అవును భజన కూడా చేయాలి. నేను కూడా భజన చేస్తాను. కానీ అంతటితో పని పూర్తికాదు. భజనతో పాటూ దానిని సంతృప్తి పరచవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. దీని కొరకు మీరు జ్ఞాన రథాన్ని నడపండి అని నేను మిమ్ములను వత్తిడి పెడుతున్నాను. జ్ఞాన రథం ఎలా ఉంటుంది? జ్ఞాన రథం జగన్నాథ రథం వలె ఉంటుంది. బృందావనంలో పాండురంగని మందిరం ఒకటి ఉంది. ఆ మందిరం నుండి రథం యాత్రకు బయలుదేరి ఇంటింటికీ వెళ్తుంది. వృద్ధులు, పసివారు మందిరానికి వెళ్ళలేరు. వారి కొరకు భగవంతుని రథంపై కూర్చుండబెట్టి ఇంటింటికీ తీసుకువెళ్ళి చెప్తారు.

అయ్యా! మీరు పాండురంగని కోవలెకు రాలేరు కదా! ఇప్పుడు మేం భగవంతుని మీ ఇంటివద్దకు తీసుకుని వచ్చాం మీరు దర్శనం చేసుకోండి" అని.

నవయుగం కొరకు, జ్ఞాన యజ్ఞం కొరకు మేఘాలవలె తీర్థయాత్రల వలె ఇంటింటికి సాహిత్యమును తీసుకుని వెళ్ధాం. చదవటం, వ్రాయటం రానివారి కోసం మన దగ్గర ఒక సాధనం ఉంది. అది వాక్కు. మనం వాక్కుతో ఇంటింటికి వెళ్ళి పరమేశ్వరుని మేలుకొలపాలి. ప్రాచీన కాలంలో తీర్థయాత్ర ఇందుకొరకే చేసేవారు. పాదయాత్రలలో ధర్మప్రచారము, జ్ఞాన ప్రచారము తప్ప మరి ఏ ఇతర ఉద్దేశ్యమూ లేదు. మతం అంటే మంచి జ్ఞానము, మంచి ఆలోచనలు. మంచి ఆలోచనలను వ్యాప్తి చెందించటం కొరకు ఇంటింటికీ వెళ్ళవలసి ఉన్నది. అయితే ఇది ఏమిటి? దీనినే గాయత్రీ మాత ప్రచారం అని నేను అంటాను. పాండిత్యమును, విజ్ఞానమును ప్రచారము చేయుటకు ఇంటింటికీ వెళ్ళటం కష్టం అప్పుడు ప్రజలందరినీ ఒక దగ్గర సమావేశపరచి తక్కువ సమయంలో ఎక్కువమందికి విజ్ఞానము





ప్రచారం చేయగలం అయితే మీరు ఏం చెప్తారు? నాయనా! నేను గాయత్రీ మంత్రమును మాత్రమే 24 గంటలూ చెప్తాను. లేదు గురువుగారూ! మీరు ప్రవచనం చెప్తారు. లేదు నాయనా! నేను ప్రవచనం ఇవ్వను. కేవలం గాయత్రీ మంత్రమును మాత్రమే చెప్తాను. నా నోటి నుండి మరి ఏ ఇతర శబ్దమూ వెలువడదు. నా జీవితం అంతా గాయత్రీ దేవికి అంకితం. అందుకే నేను గాయత్రి తప్ప మరి ఏ ఇతర శబ్దమును ఉచ్ఛరించను. ఒక స్వామీజీ కేవలం ఒకే ఒక శబ్దమును ఉచ్చరించేవారు. అది -

"శ్రీకృష్ణ శరణం మమ". ఇదే విధంగా మరియొక స్వామీజీ ఉండేవారు. "హరే రామ - హరే కృష్ణ" తప్పించి మరి ఏ ఇతర శబ్దమును పలికేవారు కాదు. నేను గాయత్రీ మంత్రం మినహా మరే శబ్దం ఉచ్చరించను.

గాయత్రి మంత్రం యొక్క అర్థం ఏమిటి? గాయత్రీ మంత్రం అర్థం అవాంఛనీయమైన దానికి విరుద్ధంగా సంఘర్షించటం. గాయత్రీ మంత్రమందు 'భర్గో' అని వున్నది అంటే అవాంఛనీయ తత్వమునకు వ్యతిరేకంగా సంఘర్షణ చేయటం. జ్ఞాన యజ్ఞ మంటే ఏమిటి? శ్రద్ధను, శ్రేష్ఠతను జనింప చేయుటయే జ్ఞాన యజ్ఞం. మీరు, నేనూ చేయవలసిన పని ఇదే. చాలా పనులు చేయటం కొరకు నేను మిమ్ములను పిలిచాను. అవన్నీ ఏమిటి? నాయనా! గాయత్రీ మంత్ర ఉపాసన తప్పించి మరేమీ కాదు. మాలను త్రిప్పుతూ మంత్రం ఉచ్చరించటం ఉపాసన కాదు. మంచి ఆలోచనలను, మంచి భావనలను వికసింప చేయటమే గాయత్రీ మంత్రమును ఉపాసించటం అవుతుంది. గాయత్రీ మహామంత్రమును ఉపాసిస్తాను, జపిస్తాను. 16 గంటలు పనిచేస్తాను. దంత ధావనం చేసేటప్పుడు, స్నానం చేసేటప్పుడు, తినేటప్పుడు, త్రాగేటప్పుడు, నిద్రించే సమయంలో అన్ని వేళలా గాయత్రీ మంత్రమును ఉపాసిస్తూనే ఉంటాను. మంచి ఆలోచనలను వ్యాప్తి చేయటం, జన జాగృతి, ప్రజలలో పరివర్తన ఇవన్నీ చేయవలసిన కార్యక్రమాలు.

బ్రహ్మ వర్చస్సులో మేము గాయత్రీ మంత్ర ఉపాసన, గాయత్రీ మంత్ర దర్శనం, గాయత్రీ మంత్ర గొప్పతనం, జీవితమునందు గాయత్రీ మంత్రమును ప్రవేశింపచేయుట నేర్పిస్తాము. ప్రపంచమంతటా నేను గాయత్రీ మంత్రమును వ్యాప్తి చేస్తాను. నలువైపులా నేను విస్తరింపచేస్తాను. గాయత్రి మంత్రమందు నిష్ఠను, ప్రేరణను, దిశను, కల్పనను ప్రతి ఒక్కరి హృదయంలోనికి ప్రవేశింపచేస్తాను. గాయత్రీ మంత్రమును సార్వజనీనమైనదిగా చేస్తాను. గాయత్రీ మాతను ఇంటింటికీ తీసుకుని వెళతాను. జ్ఞానరథమును నడిపించటం నుండి సమ్మేళనం వరకూ నేను చేసే పనులన్నీ గాయత్రిని ఇంటింటికి తీసుకుని వెళ్ళడం కొరకే. మా సంస్థ రాజకీయ సంస్థ కాదు. మనుష్యులలో శ్రద్ధ, సత్ప్రేరణ, సత్ప్రవృత్తి

జనింపచేయటమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఇందు కొరకే ప్రాంతీయ సమ్మేళనాలు జరపాలని మీకు చెప్పాను. ప్రాంతీయ సమ్మేళనాలలో నేను గాయత్రీ మాత యొక్క మంచి ఆలోచనలను గురించి ప్రచారం చేస్తాను. దీని కొరకు నేను ఎవరికి అయితే పంపిస్తానో వారు నా మాటలను పలకాలి, నా వాణిని పలకాలి, మాలాగా మాట్లాడాలి. నూతన సమాజ నిర్మాణం కొరకు, భావ విస్తరణ కొరకు, ప్రజ్ఞా మందిరాలను వ్యాప్తి చేస్తాము. ఇది కేవలం ప్రారంభం మాత్రమే.

స్నేహితులారా! గాయత్రి పరివార్ ఒక కుటుంబం. కుటుంబం నిర్మించటానికి ఒక ప్రణాళిక ఉన్నది. కుటుంబమును ఏ విధంగా నిర్మించాలి! దీని గురించి నేను ఒక పర్యాయం "లార్జర్ ఫ్యామిలీ" అని ఒక వ్యాసం ముద్రించాను. అందులో ఇల్లు - కుటుంబం ఎలా తయారు చేయాలి. కుటుంబం - సమాజం ఎలా నిర్మించాలి అన్న విషయాలు చెప్పబడినవి. గాయత్రీ పరివారం, యుగ నిర్మాణం పరివారం, అఖండజ్యోతి పరివారం మొదలైనవి నాకు చాలా ఇష్టమైన శబ్దాలు. నాయనా! ఇది మన కుటుంబం. ఇందులో స్వర్గం అవతరిస్తుంది. స్వర్గం మొట్ట మొదట ఎక్కడ జనించింది? కుటుంబంలో జనించింది. తరువాత అక్కడ నుండి వ్యక్తులలో వ్యాపించింది. తరువాత సమాజానికి విస్తరించింది. స్వర్గ వాతావరణంలో ఉండే కుటుంబమనే గనిలో నర రత్నములు జనిస్తాయి. గురుకులం కుటుంబం అయినట్లయితే అక్కడే ఉద్భవిస్తాయి. కుటుంబం కానట్లయితే అక్కడ కూడా జనించవు. పరివారం ఎలా ఏర్పడుతుంది? పరివారమును ఎవరు నడిపిస్తారు? పరివారమును ఏర్పరిచేది, నడిపించేది ఒక్కరే. అది - స్త్రీ. స్త్రీ వద్ద ఉన్న శక్తి తెలివి కాదు హృదయం. స్త్రీ వద్ద తెలివి ఎక్కువగా లేనప్పటికీ హృదయతత్వం అధికంగా ఉన్నది. శారీరక శక్తి కూడా తక్కువే. అయినప్పటికీ స్త్రీలో శ్రద్ధ ఎక్కువ. మనిషిలో మానవత్వం వికసించటానికి శ్రద్ధ ఎంతో ఉపయోగపడుతుంది.

నేడు కుటుంబ వ్యవస్థ అంతరించిపోయింది. కేవలం స్త్రీ - పురుషుడు అంటే. వివాహం ఎందుకు జరుగుతుంది? ఒక ఇంటికోసం. ప్రేమకోసం కాదు. ప్రేమ అని దేనిని అంటారు. ప్రేమ అన్నది బయట ప్రపంచంలో ఉండదు. శ్రద్ధలో కూడా ఉండదు. సహయోగమందు కూడా ఉండదు. కుటుంబ వ్యవస్థ అంతరించిపోయినది. కుటుంబం ఎలా ఉండాలి? దీని కొరకు నేను ఒక క్రొత్త ప్రయోగం చేయదలచి నా కుటుంబీకులను కార్యకర్తలను పిలిచి చెప్పాను, నేను వారందరికీ శిక్షణ ఇస్తాను అని. అయితే గురువుగారూ! మీరు సాధువు కదా! అవును నాయనా! నేను సాధువునే. అందుకే నేను శిక్షణను ఇవ్వగలను. శ్రీరామచంద్రుని భార్య, పిల్లలకు వాల్మీకి మహర్షి ఎంత చక్కటి శిక్షణను ఇచ్చాడు? అలా ఇంకెవరూ





యీయలేరు. లవుడు, కుశుడు, సీత పొందిన సుఖశాంతులను మరి ఎవరూ పొందలేరు. ఈ పని కేవలం సాధువు మాత్రమే చేయగలడు. కుటుంబ నిర్మాణం కొరకు ఒక ప్రయోగశాలను నిర్మించాను. దానిపేరు గాయత్రీ నగర్. ఇందులో స్త్రీని ఎలా తీర్చిదిద్దాలి అని శిక్షణను ఇస్తాను. లార్జర్ ఫ్యామిలీ సిస్టమ్‌ను ఎలా తయారు చేయాలి? యిందుకొరకు 100 క్వార్టర్స్ ఉన్న 100 కుటుంబాలు కల ఒక ప్రయోగశాలను ఏర్పరిచాను. మీరు కూడా మీ ఇంటిలో లార్జర్ ఫ్యామిలీ, కుటుంబ నిర్మాణ ప్రక్రియను చేపట్టండి.

మీ కుటుంబ నిర్మాణంకొరకు మీరు ఏం చెయ్యాలి? దీని కొరకు నేను ఒక ప్రణాళికను రూపొందించాను. మీరు మీ సభ్యులలో ఆస్తికతను, ధర్మమును, శ్రద్ధను కలిగించడానికి ప్రయత్నించాలి. దీనికి మీరు ఓ ఇంటిని గాయత్రీమాత యొక్క చిత్రపటము, భగవంతుని చిత్రపటాలు పెట్టండి. బల్లపై పెడితే మంచిదే. ఒకవేళ స్థలం తక్కువ ఉన్నట్లయితే పిల్లలకు అందకుండా గోడకు తగిలించండి. గాయత్రికి నమస్కరించకుండా ఏమీ తినకూడదు అన్న నియమాన్ని ఏర్పరచుకోండి. రెండు నిమిషాలు లేదా ఐదు నిమిషాలు గాయత్రి జపం చేయండి. ఒకవేళ మీకు అంత సమయం లేనట్లయితే చెప్పులు లేని కాళ్ళతో, చేతులు జోడించి, తలవంచండి. ఐదుసార్లు గాయత్రీ మంత్రమును జపించండి. గాయత్రీదేవిని ధ్యానించండి. భక్తిని పెంపొందించటానికి ఇది ప్రారంభం. గాయత్రీ మంత్రం సార్వజనీనం కావటానికి, నూతన ప్రపంచాన్ని నిర్మించటానికి ఒక ఆధారం కావాలి. రాబోయే రోజులలో ఉపాసకులు అందరూ గాయత్రీ ఉపాసకులే. మీరు ఇప్పటి నుండి మీ ఇంటిలో అటువంటి భక్తిని పెంపొందించాలి. ఆ భక్తిని మీ ఇరుగు పొరుగు వారిలో వ్యాప్తి చేయాలి.

మీకు చెప్పాల్సినది ఇంకొకటి ఉన్నది. అది యజ్ఞం. ప్రతి ఇంటిలో యజ్ఞం చేయటం చాలా సులభం. దీనిని స్త్రీలు కూడా చేయగలరు. మీరు నాకు సహాయం చేయాలని నేను ప్రార్థిస్తున్నాను. మీరు యజ్ఞము గాయత్రీ మాత పూజ చేయలేనట్లయితే మీ ఇంటిలో స్త్రీలను ప్రోత్సహించండి. ఇలా చేసినట్లయితే యజ్ఞ పరంపర కొనసాగుతుంది. దీనికొరకు వంట చేసే సమయంలో పొయ్యి నుండి కొంచెం నిప్పును తీసుకుని అందులో రెండుచుక్కల నెయ్యి ఆహుతి వలె వేయండి. ఇప్పుడు రొట్టె ఐదు ముక్కలు చేసి ఆ ముక్కలందు కొంచెం నెయ్యి, బెల్లం వేసి స్వాహా చెపుతూ గాయత్రీ మంత్రం పఠిస్తూ ఐదు పర్యాయములు అగ్నికి సమర్పించాలి. ప్రారంభములో అరచేతిలో నీరు తీసుకుని గాయత్రీ మంత్రం జపిస్తూ అగ్నికి నలువైపులా జల్లాలి. రెండు చుక్కలు ముందు, మరియు రెండు చుక్కలు ఆఖరులో నెయ్యివేసి ఒక చుక్క పూర్ణాహుతి సమయమునందు వేయాలి. ప్రారంభంలో అగ్నిని ప్రజ్వలింపచేయు మంత్రం "ఓం అగ్నేనయ సుపథా రాయె'. ఇప్పుడు మీకు యజ్ఞంతో

తయారు చేయబడిన భోజనం లభిస్తుంది.

మీరు పెద్ద యజ్ఞమును చేయలేనట్లయితే ఏమీ పరవాలేదు. కనీసం ప్రతీకను మాత్రం జరిపించండి, ప్రతీకను జీవింపచేయండి. దానితో నేను చాలా చేయగలను. సమయం వస్తే ఈ ప్రతీకనే నేను పెద్దదిగా చేయగలను. మీరు మీ ఇంటిలో యజ్ఞాలను జరిపించండి. స్త్రీలు వంట చేసేటప్పుడు గాయత్రీ మంత్రమును జపించాలి. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చే సమయంలో గాయత్రీ మంత్రమును జపించాలి. అప్పుడు ఆ అన్నం, ఆ పాలు, ఆహారం అన్నీ మీలో, మీ పిల్లలలో క్రొత్త బుద్ధిని జనించేటట్లు చేస్తాయి. చూస్తే ఇవి చాలా చిన్నవిగా ఉన్నట్లు కనిపిస్తాయి. కానీ వీటి పరిణామాలు అసాధారణంగా ఉంటాయి. మీరు ఈ చిన్నపని చేయండి. అప్పుడు చూడండి, ఫలితం ఎలా ఉంటుందో? నేను మీపై పెద్ద బరువులు మోపాలి అనుకోవటం లేదు. చిన్నవారిపై పెద్దభారం మోపితే కష్టము. మీరు ముందు ఒక అడుగు వేయండి. దానిని పెద్దది చేయండి. ప్రతి ఉదయం, సాయంత్రం గాయత్రీ మాతకు సామూహికంగా ప్రార్థన చేసి ఇద్దరు వ్యక్తులు సామూహిక హారతి ఇచ్చినట్లయితే చాలా మంచిది. లేకుంటే ఉదయం లేదా సాయంత్రం ఒకసారి సామూహికంగా గాయత్రీ మాతకు తప్పనిసరిగా హారతి ఇవ్వండి. ప్రార్థనలు సామూహికంగా చేయండి. ఇందువలన ఏర్పడిన వాతావరణం వ్యక్తిని కదిలిస్తుంది. ఈ పరంపర మీ ఇంటిలో కూడా అమలు చేయండి. ఇది కేవలం ఒక ఇంటికి పరిమితం కాదు. ఇరుగు పొరుగు నందు సమాజము నందు భక్తిపూర్వకమయిన వాతావరణం ఏర్పడటానికి ఉపకరిస్తుంది. నవయుగం తీసుకుని రావటానికి, నూతన సమాజమును ఏర్పరచటం కొరకు ఆధ్యాత్మిక శక్తిని జనింప చేయటం అనివార్యం. దీని కొరకు మీరు, నేను కలసి పని చేయటం అవసరం.

ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతిః

ఈస్ట్ ఆఫ్రికా వెళ్ళటానికి ఆయన (గురుదేవులు) ఓడలో ప్రయాణం చేస్తున్నారు. సముద్ర ప్రయాణం అలవాటులేని వారికి అది కష్టతరమే. అయితే భారతీయ సభ్యత, సంస్కృతులను ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో వారు కష్టాలను చెక్కచేయక రచనా వ్యాసంగాలను కొనసాగిస్తూ ఉన్నారు. ఇంతలో 'స్వాహిలి' అనే ఆఫ్రికన్ భాషను నేర్చిన వ్యక్తి ఓడలో ఉన్నట్లు తెలిసింది. నేర్చుకోవాలనే సంకల్పం మనసులోకి రావటంతో గురుదేవులు కేవలం 9 రోజుల్లో ఆ భాషపై అధికారాన్ని సంపాదించారు. ఇంతటి ఏకాగ్రత, తీవ్రగతి ఎవరికి సాధ్యం? అక్కడికి వెళ్ళి గురుదేవులు వారి భాషలోనే వారితో మాట్లాడారు.



# నారీ జాగరణ

19 సెప్టెంబరు 1975లో శాంతికుంజ్‌లో యిచ్చిన ప్రవచనం

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

దేవీ స్వరూపులారా! సోదరులారా! భగవాన్ బుద్ధుడు ధర్మచక్రం ద్వారా తమ ఆందోళన నిర్వహించాడు. ఇదేమిటి? ధర్మచక్రాన్ని త్రిప్పటమే. భగవాన్ బుద్ధుని ఈ ఆందోళనను సామ్రాట్ అశోకుడు ముందుకు తీసుకు వెళ్ళాడు. మన జాతీయ పతాకంలో కనపడే అశోకచక్రం ధర్మచక్ర ప్రవర్తనకు చిహ్నం. ఆగిపోయిన ప్రవాహాలు భగవాన్ బుద్ధుడు తిరిగి ప్రవహింపచేశాడు, జాగృతము చేశాడు. పునరుద్ధరించాడు. చెరువు నీరు నిల్వ ఉండి చెడిపోతాయి. నది నీరు ప్రవహిస్తూ ఉంటాయి. నది యొక్క ధార చిన్నదైనప్పటికి ప్రవహిస్తున్నంత కాలం అదిచెడిపోదు. చెఱువు ఎంత పెద్దదైనప్పటికి దాని నీరు చెడిపోవుట మొదలవుతుంది. అదే విధంగా మనుష్యుడు కూడా ప్రగతివైపు ప్రయాణించాలి. తన లోపాల గురించి మనిషి పదే పదే ఆలోచించాలి. ఈ రకంగా చేసినప్పుడే మనిషి స్వభావం సరిగ్గా ఉంటుంది. గడిచిన రోజులలో మన వలన ఏయే తప్పులు జరిగినవో ఈ రోజు మనం ఆలోచించాలి. మనం తప్పులు చేశామా? అయితే వాటిని సరిచేసుకోవలసిన అవసరం వుంది. ఇది ధర్మచక్ర ప్రవర్తక దినం. ప్రాతఃకాలీన సూర్యోదయంతో అంధకారం సమాప్తమైన దినం. ఈ రోజు మన కార్యకలాపాల గురించి క్రొత్త దృష్టికోణంలో ఆలోచించాలి.

ఒక ఆలోచన నాకు కలుగుతున్నది. మీకు కూడా ఈ ఆలోచన రావటం అవసరం. బండియొక్క రెండు చక్రాలలో ఒకటి చిన్నదైనది. ఈ స్థితిలో బండి ముందుకు ఎలా వెళుతుంది? బండి ముందుకు వెళ్ళలేదు. ఫలానా రోడ్డు మీద బస్సు తిరుగబడిందని మనం వింటూ ఉంటాం. ఆ దుర్ఘటన జరిగింది. ఒక చక్రానికి పంచరు అగుట వలన అది రెండవ దానికంటె చిన్నదవుతుంది. అలాకాగానే మొత్తం బరువు దానిమీద పడి సంతులనం చెడి బస్సు తిరుగబడుతుంది. అనేకసార్లు డ్రైవరు కండక్టరు చనిపోతారు, ఖరీదైన బస్సు ముక్కలు ముక్కలైపోతుంది. కొద్దిపాటి అశ్రద్ధ వలన ఇదంతా సంభవిస్తుంది. దీని కారణంగా యజమానికి డ్రైవరు ఇంటిలోని వారికి అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి.

అదేవిధంగా గృహస్థ జీవితం అనే బండికి రెండు చక్రాలుంటాయి. ఒక దానిపేరు పురుషుడు, రెండవదాని పేరు స్త్రీ. వీళ్ళిద్దరూ వేరు వేరు కాదు. మీరు అర్ధనారీశ్వరుని

చిత్రం చూసే ఉంటారు. సగం శరీరం శంకరుడు, సగం శరీరం పార్వతి. సగం శరీరంలో రాధ సగం శరీరంలో కృష్ణుడు – మూర్తులు చేయబడుతూ ఉంటాయి. సగం సీత సగం రాముడు ఉంటారు. అనేకచోట్ల తిరునాళ్ళలో ఈ మూర్తులను చూడవచ్చు. మీ ఇంటిలో పెట్టుకొని కూడా ఉండి ఉండవచ్చు. దీని అర్థమేమిటంటే, రెండు అంగములు సమానము. రెండు అంగములు కలిసి మెలసి ఉన్నాయి. రెండంగములు సమాన మహత్యము కలిగి ఉన్నాయి. మనుష్యుని రెండు చేతులు సమానముగా ఉంటాయి. గాంధీజీ కుడిచేయి అలసిపోయినప్పుడు ఎడమ చేతితో వ్రాస్తూ ఉండేవారు. అదేవిధంగా చర్ఖా నడిపేవారు. కుడిచేతితో సమానంగా ఎడమచేతితో త్వరగా వేగంగా పని చేసేవారిని అనేకమందిని మేము చూశాము. అదేవిధంగా మన రెండు కళ్ళు సమానమే. వీటిలో ఒకటి యజమాని మరొకటి సేవకుడు కాదు. వీటిలో ఒకటి హిందూ, మరొకటి ముస్లిం కాదు, ఒకేజాతికి చెందినవి. మనకు రెండు కాళ్ళు ఉన్నాయి. ఒకటి పెద్దది, ఒకటి చిన్నదిగా లేవు. ఒకవేళ ఒక కాలు పెద్దది ఒక కాలు చిన్నదిగా ఉంటే మన నడక కష్టతరమవుతుంది. అయినప్పుడు స్త్రీ, పురుషుల మధ్య భేదమెందుకు? శరీరంలోని రెండు అంగాలవలె వారిరువురూ సమానమే. అందువలన ఇద్దరూ కలసి మెలసి అడుగులో అడుగు కలిపి, భుజంతో భుజం కలిపి నడువవలసి ఉన్నది. అప్పుడే మన ప్రగతి సంభవం. ప్రాచీనకాలపు ఇతిహాసాన్ని తీసిచూస్తే మనకు ఎక్కడా ఏ విధమైన తేడా కన్పించదు. ఒకసారి దేవతలు రాజా దశరథున్ని యుద్ధంలో సహాయానికి పిలిచారు. ఆహ్వానం పొందిన దశరథుడు సహాయ పడటానికి వెళ్ళాడు. ఆయన రాణి కైకేయి కూడా వెంబడి వెళ్ళింది. ఆమె ధనుర్బాణాలు ప్రయోగించుటలో అశ్వచాలనంలో నిపుణురాలు. ఆ దేవాసుర సంగ్రామంలో దశరథుని రథచక్రం సీల ఊడిపోయి రథం ఊగిపోతూ వుంది. దశరథునికి ఏ మాత్రము తెలియనివ్వకుండానే ఈ వీరాంగన తన చేతివ్రేలు ఆ రథచక్రములో ఉంచి యుద్ధము ముగిసిందాకా అలాగే ఉన్నది. వాస్తవానికి ఆమె ఏ విధంగానైనా రాజా దశరథుని కంటే తక్కువ కాదు, సమానురాలైన యోధురాలు, వీరవనిత, వీరమాత, రణనీతిలో కూడా నిపుణురాలైన శక్తిశాలి మహిళ.

ఒకసారి కృష్ణార్జునుల మధ్య యుద్ధం జరగిందని ఒక కావ్యంలో వ్రాసి ఉన్నది. అది నిజమో అబద్ధమో తెలియదు. ఆ యుద్ధ సమయంలో అర్జునుని రథ సారథి ద్రౌపది. ఇద్దరూ యుద్ధము చేయుటలో సమానమైన యోధులే. రాణి లక్ష్మీబాయి, రాణి దుర్గాబాయి పేర్లు మనకు తెలుసు. వారిని మనం మరచిపోలేము. యుద్ధ విషయంలోనే కాదు, విద్య, జ్ఞానములలో కూడా నరులకంటె నారీలోకం ఏమీ తీసిపోలేదు. ఏ రంగంలో కూడా





వెనుకబడి లేదు. రాజా జనకుని సభలో గార్గి, యాజ్ఞవల్క్యుల మధ్య సంవాదం జరిగింది. ప్రశ్నోత్తరాల క్రమంలో గార్గి యాజ్ఞవల్క్యుని ప్రశ్న తర్వాత ప్రశ్న అడుగుతూ ఉంటే చెమటలు పట్టి దిమ్మ తిరిగిపోయాడు. దానితో క్రోధితుడైన యాజ్ఞవల్క్యుడు నీవు ఇలా ప్రశ్న మీద ప్రశ్న అడుగుతూ పోతే నీకు శాపమిస్తాను, నీ తల నేలరాలి పోతుంది అని అంటాడు. గార్గి ఇలా అన్నది – "అయిపోయిందా? మీ జ్ఞానము శిరస్సు ఖండించే వరకే పరిమితమై పోయిందా? ఋషివరా! మీరు నా ప్రశ్నలకు సమాధానమివ్వండి, మౌన మెందుకు వహించారు?" మిత్రులారా! నేను చెప్పదలచుకొన్నిది, యాజ్ఞవల్క్యుడు ఏ విధంగా విద్వాం సుడో అదే విధమైన విదుషీమణి గార్గి. మనం ప్రాచీన ఇతిహాసం చూస్తే వేదమంత్రముల ద్రష్టలుగా మహిళలు ఉన్నారని మనకు తెలియ వస్తుంది. సప్త ఋషులలో మహిళయైన అనసూయ ఎంత సమర్థురాలంటే సప్తఋషులకు కూడా నేతృత్వం వహిస్తూ ఉండేది.

మేము ఎంతని చెప్పగలం? ప్రాచీన కాలం నాటి ధర్మ సంస్కృతి యొక్క ఇతిహాసం పరికిస్తే వారి జ్ఞానం ఎంత మహోన్నతమో మీకే తెలుస్తుంది. నరనారులలో ఏవిధమైన అంతరం లేదు. జాగ్రత్తగా పరిశీలిస్తే మనకే బోధపడుతుంది. సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక, ధార్మిక వీరత్వము, కుటుంబము ఏ రంగములో కూడా వారు వెనుకబడి లేరు. బండి యొక్క రెండు చక్రములు సమానంగా ఉన్నాయి. పట్టాలపైన బండి సరిగ్గా నడుస్తూ ఉండేది. మనం ఆ రోజులలో ప్రగతి పథం పైన నిరంతరం పురోగమిస్తూ ఉండేవారము. కాని మన సమయము, మన దౌర్భాగ్యము ఎవరో మనకు ఇదంతా నేర్పారు. ఏమేమి చేయుటకు మనలకు బలహీనులుగా చేశారో? మనం మన గౌరవమయ భూతకాలంలోకి వెళితే భారతీయ సంస్కృతి, ధర్మములో స్త్రీని ఎల్లవేళలా శక్తి స్వరూపిణి, భగవతిగా అంగీకరించి, స్తుతిస్తూ ఉండేవారు.

యా దేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా ।

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥

నారి మన తల్లి మరియు మన ధర్మపత్ని కూడా. ఆమే తయారు చేసింది. ఒకవేళ ఆమె ఉండి ఉండకపోతే అడవులలో ఫకీరులాగా, బికారిలాగా తిరుగుతూ ఉండి ఉండేవారము. మనకు మహత్వమేమీ ఉండేది కాదు. మత్తులో పడి ఉండేవారము. ఏ మందిరంలోనో కీర్తనలు, భజనలు పాడుకుంటూ ఉండేవారము. మన ధర్మపత్ని మనకోసం ఒక గూడు తయారు చేసింది. మనం అలసిపోయి అక్కడ విశ్రాంతి తీసుకుంటాము. ఒకవేళ అది ఉండి ఉండకపోతే మనం ఎక్కడికి వెళ్ళవలసి వచ్చేదో, మనం ఎలా పాట్లుపడుతూ తిరిగేవారమో.

మిత్రులారా! నారి మన కుమార్తె ఆమె మాలో, మీలో సౌజన్యము, స్నేహము నింపుతుంది. మన కన్నులలో పవిత్రతను నింపి దానిని ప్రాణవంతం చేస్తుంది. మనకు సోదరి ఉండి ఉండకపోతే, మనకు ఇతర స్త్రీలకు మధ్య ఆడ కుక్క, మగ కుక్కల మధ్య ఉన్నటువంటి సంబంధమే ఉండేది. మనిషి మర్యాద శాలీనతలను ఉల్లంఘించి ఉండేవాడు. మనం ఈ ప్రపంచంలో సంస్కారవంతులుగా జీవించేందుకు మన సోదరి అంకుశాన్ని ఉపయోగిస్తుంది. పరమ పవిత్రతా మూర్తియైన మన కుమార్తె, మర్యాద శాలీనతకు ప్రతీకయైన మన సోదరి, గూడుకట్టే మన ధర్మపత్ని, మన సహయోగి, వీర యోధురాలు, అర్థాంగిని మనం ఎవరి కడుపులో నవమాసములు పెరిగామో ఆ తల్లి, ఆమె గర్భములో తొమ్మిది నెలలు కాళ్ళు చాపుకున్నాము. ఆమె రొమ్ములనుండి పాలు త్రాగాము. ఆమెను మనం ఎలా మరచిపోతాము. వాస్తవానికి మనం నారిని జనని, పత్ని, సోదరి, కుమార్తె ఏ రూపంలో చూచినప్పటికి ప్రతి రూపంలో ఆమె త్యాగము, తపస్సు, క్షమ, కరుణ మరియు దయ యొక్క మూర్తిగానే కన్పిస్తుంది. ఎవరి కారణంగా మనకు మనుష్యులయ్యే గౌరవం ప్రాప్తించిందో ఆమె పూజ్యురాలు. భారతీయ సంస్కృతి, ధర్మములో ఆమెకు ఎంతో మహత్వ పూర్ణ స్థానమున్నది కానీ ఓ భగవంతుడా! నేడు ఆమె దుస్థితి చూస్తే మాకు ఏడ్పు వస్తుంది. హే భగవాన్ ఆమె పరిస్థితి ఎలా అయింది! నారి యొక్క దయనీయ రూపం చూస్తే మాకు ఎంతో దుఃఖము, ఎంతో కష్టము కలుగుతుంది. నేడు దీనికంతకు ఆమె అలవాటు పడిపోయింది.

అభ్యాసం గురించి ఏం చెప్పమంటారు? రోమ్‌లో ఖైదీలను చీకటి కొట్లలో ఉంచేవారు. విడుదల చేసిన తర్వాత వారు పిచ్చివారి వలె, సూర్య ప్రకాశం మాకు అక్కరలేదు అని కేకలు వేస్తూ ఉండేవారు. “మేము బయటికి వెళ్ళము, మాకు అంధకారములోనే బాగున్నది. ఓ భగవంతుడా మేము ఎల్లప్పుడూ అంధకారములో ఉండేటట్లు చెయ్యి, మా చూపు పోకుండా వుంటుంది” అని ప్రార్థిస్తూ ఉండేవారు. ఇదేవిధంగా నేడు సమాజము, కుటుంబము, వ్యక్తి అంతర్గత పరిస్థితి తయారై స్త్రీ, పురుషుల మధ్య ఏ విధమైన తేడా కనపడుట లేదు. స్త్రీలు వంట చేస్తారు. మేము బయట పొలాలలో కర్మాగారాలలో పనిచేస్తున్నాము, దీనిలో ఆలోచించవలసినది ఏమున్నది? దీనిని గురించి చెప్పుట కష్టము. మిమ్ములను స్త్రీగా మారిస్తే అప్పుడు మీకు బోధపడుతుంది. మంత్రదండం త్రిప్పి మిమ్ము స్త్రీగా మారిస్తే, గడ్డం మీసాలు పోయి పొడవాటి శిరోజాలు ఉంటే, ఒకొక్కళ్ళకు ముగ్గురు, నలుగురు పిల్లలు ఉంటే, మీరు ఇంటి నుండి బయటకు వెళ్ళకూడదని ఆదేశించబడితే, ఎవరినైనా తోడు తీసుకునే మీరు బయటకు వెళ్ళాల్సి వస్తే అప్పుడు మీరు అంటారు.





“గురూజీ మేము చచ్చిపోతాము, మమ్ములను ఇలా దండించవద్దు”. “మేము ఆఫీసు నుంచి వస్తాము, సినిమా చూడటానికి వెళతాము, ఇంటి చెరసాలలోనే ఉండటం ఎలా వీలవుతుంది. ఇది మాకు చాలా కష్టం కలిగిస్తుంది.” సరే సరే కొంత కాకపోతే కొంత ఇలా చెయ్యండి. ప్రతి మనిషి రేపటి నుండి కనీసం ముసుగు ధరించి ఆఫీసుకు లేదా బజారుకు వెళ్ళాలి. ఏ మనిషీ ఇలా వుండలేడని మీరు అనవచ్చు. వాస్తవానికి ఇది సత్యమే. ఈ విధమైన ఆచారం మానవ మాత్రులకు తగినది కాదు.

నాయనలారా! ఏ బంధనాన్ని జంతువు కూడా సహించదో దానిని మనిషికి విధిస్తే దానిని ఎలా సహిస్తాడు? జంతువులు నోరు విప్పి దారిలో నడుస్తూ అరుస్తూ ఉంటాయి. కానీ మన భార్యను నోరు విప్పకూడదని అంటే, మనం కొట్టినా చంపినా ఏమీ అనకూడదు, అరవనైనా కూడదు, ఇదెలా సాధ్యం? ఆమె సోదరునితో తండ్రితో చెప్పితే, ఎందుకు చెప్పావని ఆమెను తిట్టిపోస్తారు. మాటి మాటికి మనం మగవాళ్ళమని, ఆమె స్త్రీ అని తెలియచెబుతుంటాము. అందుకని ఆమె సోదరులకు చెప్పకూడదు. మనం చెప్పింది చెప్పినట్లు చేయాలి. ముసుగు ఆచారం, అమ్మాయికి అబ్బాయికి మధ్య వ్యత్యాసం పాటించుట, విద్యను నిరాకరించుట – ఎక్కడి నుండి ఊడి పడ్డాయో, వీటి ఫలితంగా స్త్రీ పరిస్థితి దయనీయంగా అయింది. భగవంతుడు ఒకవేళ మిమ్ములను అమ్మాయిగా మీ చెల్లెలిని అబ్బాయిగా మారిస్తే, ఇంటికి వచ్చిన తరువాత మీకు గేదెపాలు యివ్వకపోతే మీ మనఃస్థితి ఎలా ఉంటుంది? ఆడపిల్లలు పాలు త్రాగకూడదు. త్రాగితే మీసాలు వస్తాయి అని మీ అమ్మ అంటే ఎలా వుంటుందో ఊహించడానికి ప్రయత్నించండి. నేను పాలు త్రాగాను, నా మీసాలు తీసివేయించవద్దు. నాయనలారా! ఒకే తల్లి గర్భం నుండి పుట్టిన ఇద్దరు పిల్లలలో ఒకరిని చదివేందుకు స్కూలుకు పంపించి, రెండోవారిని పంపించరు. ఒకరికి మన ఆస్తిలో వాటా యిస్తాము. రెండోవారిని పాలలో పడిన ఈగలాగ తీసి పారవేస్తాము. మన సమాజంలో యిదేమి దుస్థితి? మగ పిల్లవాడికి పెళ్ళిలో డబ్బు తీసుకుంటాము. ఆడపిల్ల పెళ్ళికి సమాజంలో వాళ్ళంటారు, “ఈ చచ్చిన ఆవును తీసుకు వెళ్ళటానికి మేము సిద్ధంగా లేము. ఒకవేళ మా యివ్వదలచుకొంటే దీని తద్దినానికి, తిండికి మీరు డబ్బు యివ్వవలసి ఉంటుంది”. అప్పుడు మనం అంటాము, మా పిల్ల మూగ, చెవిటి, గుడ్డిది కాదు. మీ యింటిలో గుప్పెడు మెతుకులు తింటుంది. చినిగిన పాతబట్టలు ధరిస్తుంది. మీ ఇంటి పనంతా చేసి ఋణం తీర్చుకొంటుంది. మీరు మమ్ము డబ్బు ఎందుకు అడుగుతున్నారు? మీ ఇల్లు శుభ్రం చేయుట, వంటపని, పిల్లల్ని కనే పని కాపలా మనిషి పని, చేసి గుప్పెడు మెతుకులేగా తినేది? మీరు డబ్బు దేనికి అడుగుతున్నారు?

ఏ అమ్మాయి బి.ఎ. యం.ఎ. చదివించి, యోగ్యురాలిగా చేయబడిందో, ఆ అమ్మాయి తండ్రిని డబ్బు అడుగుతున్నారు. మీకు సిగ్గు వేయటం లేదా? తిరస్కారం!

మీకు తెలుసా? మా ఆశ్రమంలో వంటచేస్తున్న మహిళకు మేము భోజనం పెడుతున్నాము, బట్టలు యిస్తున్నాము. అనారోగ్యం వస్తే మందులు యిప్పిస్తున్నాము, అంతేగాక ప్రతీనెల వారి పేరుతో 60 రూపాయలు బ్యాంకులో జమ చేస్తున్నాము. నాయనాలా! మీకు ఈ మాత్రం తెలియాలి. కేవలం వంట చేసినందుకే ఇంత యివ్వవలసి వుంటే ఇంటిలోని స్త్రీలకు ఎంత చెల్లించితే సరిపోతుంది? వారికి ఎక్కువ యివ్వాలి, ఎందుకంటే వారు ఊడ్చేపని చేస్తారు. బట్టలు ఉతుకుతారు. మీకు మరొక విషయం చెబుతాము. మేము గాయత్రీ తపోభూమిలో ఉండే రోజుల్లో, చుట్టుప్రక్కల ఆవాసాలు ఉండేవి కాదు, దానితో దొంగలు పడుతూ ఉండేవారు. మేము ఒక ముసలి కాపలా మనిషిని పెట్టాము, అతనికి నెలకు 50రూ. యిస్తూ వచ్చాము. ఇప్పుడు మేము అడుగుతున్నాము. మీ స్త్రీ కాపలా పనిచేస్తుందా? అవునండి, మీరు ఉదయం ఆఫీసుకు వెళ్ళిపోతే, మీరు దుకాణాలకు వెళ్ళిపోతే ఒక్కోసారి ఎక్కువ పని ఉంటే ఎప్పుడో రాత్రికి ఇంటికి చేరుకుంటారు. ఆమె పగలంతా ఇంటిని జాగ్రత్తగా ఉంచుతుంది. అలాగే రాత్రి కూడా. నెలకు 50రూ.లు చొప్పున పగలు, రాత్రికి కలిపి వందరూపాయలు బయటకు తీయండి. ఒకవేళ ఆమె లేకపోతే మీరు వెళ్ళిపోతే దొంగలు పడి తాళాలు పగులగొట్టి సామానంతా దోచేస్తారు. దానితో పాటు వంటచేసినందుకు, బట్టలు ఉతికినందుకు, పిల్లలను కన్నందుకు, గృహనిర్వహణకు ఈ విధంగా మొత్తం లెక్కగట్టి యివ్వండి. ఆమె ఆత్మ విషయం గాకుండా, ఇప్పటిదాకా మీరు వేలకు వేలు అడుగుతున్నారు. ఇదేమిటి అని ఈ విషయం గురించి మీరు ఆలోచించాలి.

మిత్రులారా! ఇది అవినీతి, భ్రష్టాచారము దుష్టత, అత్యాచారం. ఏ రోజు ఇవి సమాజంలో అంగాలుగా మారుతాయో ఆ రోజున సమాజం సర్వనాశనమైపోతుంది మనుష్యత్వము విలువంటూ మిగులదు. ఆ సమాజము నశిస్తుంది, వికసించదు, ఫలించదు. వేల సంవత్సరాలు బానిసలుగా చేసి ముస్లి శాసకులు పాలించారు. ఇంత దుష్పరిపాలన ప్రపంచంలో ఎప్పుడూ జరుగలేదు; ఇన్ని అత్యాచారాలు ఏ కాలంలోనూ జరిగి ఉండవు. గ్రామాలకు గ్రామాలు పట్టణాలకు పట్టణాలు స్త్రీలు పురుషులు పిల్లలతో సహా తుడిచివేశారు. ఇవి కేవలం హిందూస్థానంపైనే జరిగినవి. దీనికి కారణం మనమే. మనం ఇప్పటివరకు మన సగం అవయవంపైనే నేరం చేశాము. ఈ నేరం జంతువులపైన చేస్తే,కోళ్ళపైన చేస్తే అది మరొక సంగతి, కానీ ఈ జ్ఞానులు తమ కుమార్తెలు, అక్క చెల్లెళ్ళు, తల్లి, ధర్మపత్నినే





తినివేశారు, రోజూ వారు ప్రాణం పోగొట్టుకుంటూ వున్నారు. మనం కట్నం ఎక్కువ యివ్వవలసి వస్తుందని కుమార్తెలను చదివించుటకు యిష్టపడుట లేదు.

సామాజిక అత్యాచారం గురించి ఏమని చెప్పమంటారు? మా తండ్రిగారు మరణించినపుడు మాకు జ్ఞాపకం, మా యింటికి మహా బ్రాహ్మణుడు వచ్చాడు. ఆయన భోజనం చేసిన తరువాత యిలా చెప్పాడు. మా నోరు నింపండి అని నోరు తెరచి ఉంచారు. అందరూ ఆయన నోటిలో డబ్బులు వేయుట ప్రారంభించారు. ఆ చౌకరోజులోనే సుమారు నలభై ఏభై రూపాయలు నోటికి లభించాయి. ఆ రోజులలో ఆయనకే ప్రఖ్యాతి ఉండేది. ఈ రోజున కట్నం అడిగే నికృష్ట వ్యక్తులను ఆ మహా బ్రాహ్మణుడితో పోలుస్తున్నారు. ఇంటిలో శోక వాతావరణం వుంటే డబ్బు గురించి వత్తిడి చేయటానికి అతనికి బిడియమేమీ లేదు. సమాజంలో స్త్రీలు విద్య నుండి ఇంటిలోని అధికారాల నుండి వంచించబడటమే కాక పైగా కట్నం కూడా అడుగబడుతున్నది. వాస్తవమేమంటే వారిని మౌలిక అధికారాల నుంచి కూడా వంచించి వేశాము. దీని వలన సమాజమేమవుతుందో మనం ఎప్పుడూ ఆలోచించలేదు. అన్ని సంస్థలు, ప్రభుత్వము ప్రతి మనిషి తన ప్రాథమిక హక్కుల విషయంలో స్వతంత్రుడు అని ఘోషిస్తున్నాయి. అయినప్పటికి మనం స్త్రీలను ఈ హక్కుల నుండి ఎందుకు వంచించాము? ఈ మూల ప్రశ్న మన అందరి ఎదుట ఉన్నది.

మేము మిమ్ము కన్యాదానం చేస్తారా? అని అడుగుతాము. ఎందుకు? ఇదేమన్నా అమ్మే సామానా, ముసలివాడితో బేరసారాలాడి అమ్మటానికి, ఇది సంపత్తి కాదు మనిషి. భారత రాజ్యాంగములో స్త్రీ పురుషుల మౌలిక అధికారము ఒకటే, మాననీయ అధికారాలు ఒకటే అని అంగీకరించబడినది. ఇద్దరూ మనుష్యులే, అందుకే ఇద్దరికీ సమాన అధికారాలు లభించినవి. మేము స్త్రీ పురుషుల మధ్య భిన్నతను అంగీకరించము అని భారత రాజ్యాంగము ప్రకటించి ఉన్నది. మేము ఇద్దరూ సమానమని అంగీకరిస్తాము. ఇద్దరూ మనుష్యులేనని అంగీకరిస్తాము. ఇద్దరూ స్వతంత్రులని అంగీకరిస్తాము. ఇద్దరి స్వేచ్ఛ సహకారము పట్ల విశ్వాసం ఉన్నది.ఒకరు మరొకరి ఆస్తిగానీ జాగీరుగానీ కాజాలరు కాని మన వ్యవహారములో ఇదెందుకు వచ్చింది? నేటికీ స్త్రీ మనకు గుదిబండగా ఉన్నది. భారంగా ఉన్నది. నేడు సహాయకారిగా లేదు. ఆమెతండ్రి చదివించలేదు. మనం చదువుకోనివ్వటం లేదు. ఆమె వికాసం కొరకు ఎవరూ కృషి చేయనే లేదు. ఆమె స్వావలంబి కాదు. ఆమె పరిశ్రమ నిర్వహించజాలదు. వ్యవసాయము, ఉద్యోగము చేయకూడదు, ఆమె నలుగురైదురుగు పిల్లల తల్లి. ఆమె ఏం చేయగల్గుతుంది?

మనది గుమస్తా ఉద్యోగం. మన జీతం రెండు మూడు వందలు ఉండవచ్చు. మనం

ఆ స్థితిలో చనిపోతే నలుగురైదుగురు పిల్లల తల్లియైన ఆ భార్య పరిస్థితి ఏమిటి? బావగారు మరిది పిల్లల పాలన, పోషణ చూసే రోజులు కూడా ఉంటూ ఉండేవి. మా అక్క, చెల్లెలి పోషణ నేను చూస్తాను అని చెప్పే అన్నయ్యలు కూడా గతంలో ఉంటూ ఉండేవారు. కానీ నేడు పరిస్థితి మారిపోయింది. నేడు ఒక్కళ్ళు కూడా సహయోగి, సహాయకుడు కాలేకపోతున్నారు. ఇది కలియుగం. ఇది 1975వ సంవత్సరం. సోదరుడు తన సోదరుడి రక్తం త్రాగేందుకు సిద్ధం. అన్నయ్యను చంపేసిన తరువాత వదినకు విషం ఇవ్వవచ్చు. పిల్లలు అనాథలైపోతే వారి పొలం కూడా మనకే దక్కుతుంది. ఇది మన ఆశ. వారి డబ్బు, నగలు మనకు లభించాలి. వదినను నీవెవతవే అని గెంటివేస్తారు. మా అన్నయ్య సంపాదనలో నాకు హక్కు వుంది. ఈ ఐదుగురు పిల్లల పరిస్థితి ఏమిటి? ఆమె పుట్టింటికి వెళితే, ఇలా చెబుతారు. తిరిగి వెనక్కి వెళ్ళు, మరిది, బావగార్ల అంట్లు కడుగు. మనం ధర్మపత్ని, అర్ధాంగి అని పిలిచే స్త్రీల పరిస్థితి యిది. మనకు ఏమన్నా బాధ్యత ఉన్నదా లేదా? మనం బట్టలు భోజనం ఎరవేసి నిశ్చింతగా ఉంటున్నాము. మీరు బి.ఏ. అయివుంటే మీ భార్య మెట్రిక్ అయితే ఆమెను చదివించేందుకు కృషి చేయండి. ఎక్కువమంది పిల్లలను పుట్టించి ఆమె ఆరోగ్యం చెడగొట్టవద్దు. ఆమె పాలిట హంతకులు కావద్దు. మీరు మానవులు మానవత్వం గురించి మాట్లాడండి. ఈ సమస్యను గంభీరంగా ఆలోచించండి.

మహాత్మాగాంధీ దక్షిణాఫ్రికా వెళ్ళారు. అక్కడ తెల్లవాళ్ళు, నల్లవాళ్ళు మధ్య వ్యత్యాసం పాటిస్తూ ఉండేవారు. నల్లవాళ్ళలో ఎక్కువమంది హిందుస్థానీయులే. వారిపట్ల తెల్లవాళ్ళు అనుచితంగా వ్యవహరిస్తూ ఉండేవారు. వారి స్కూళ్ళు బయలు వేరుగా ఉండేవి. తెల్లవారు నల్లవారిని నీచంగా చూచేవారు. గాంధీజీ అక్కడ సత్యాగ్రహం ప్రారంభించారు. మేమూ మానవులమే, తెల్లవారి వలెనే మాకూ అవకాశాలు లభించాలి. మాకూ మా హక్కులు లభించాలి. ఈ నలుపు తేడాను యు.యన్.ఓ తిరస్కరించింది. రంగు కారణంగా ఎవరూ గొప్ప, తక్కువ కాబోరు. కర్తవ్య కర్మల కారణంగానే ఎక్కువ, తక్కువ అవుతారు. మంచిపని చేస్తే మీకు గౌరవం లభించవచ్చు. చెడ్డపని చేస్తే మీరు అవమానించబడవచ్చు. వంశము, జాతిని బట్టి మిమ్ము మీరు గొప్పగా ఊహించుకోకూడదు. మీ తండ్రులు తాతలు బ్రాహ్మణులు కావచ్చు. ఆ కర్తవ్య కర్మలు చేయకపోవుట వలన మీరు బ్రాహ్మణులు కాలేరు. తెల్లవాళ్ళు నల్లవాళ్ళ మధ్య అంతరం ఉండకూడదని గాంధీజీ అన్నారు. అయితే ముందు భారతదేశంలో ఆ భేదభావాన్ని సమాప్తం చేయండి అని వారన్నారు.

మిత్రులారా! స్త్రీలు కూడా మానవులే, వారికి కూడా యజ్ఞోపవీతము, హవనము, యజ్ఞము, గాయత్రీ ఉపాసనకు అధికారం ఉండాలి. దీన్ని గురించి నేను ఇంతవరకు





యుద్ధం చేశాను. ఇక ముందు కూడా చేస్తాను. అంధకార యుగములో జన్మించిన తండ్రులు తాతల విషయం నాకు తెలియదు. మధ్యకాలంలో స్త్రీల పట్ల అనేక రకాల నిర్బంధాలు విధించారు. దానికి ముందు ప్రాచీన కాలపు సమయం అది ప్రగతి సమయం వంటిది. ఆ సమయంలో వారికి పూర్తి గౌరవమున్నది. వారు లక్ష్మీనారాయణ, సీతారాములు, రాధాశ్యామ్‌లుగా విరాజిల్లారు. శివునికి ముందే శక్తిని పూజించేవారు. మనం సరస్వతీ దేవి పండుగ వసంతపంచమి, లక్ష్మీదేవి పండుగ దీపావళి, దుర్గాదేవి పండుగ దశహరా జరుపుకుంటాము, గాయత్రీ జయంతిని గంగా దశహరా పేరుతో, ఇదేమిటి? ఇది స్త్రీల పట్ల గౌరవము. ప్రాచీనకాలంలో ఇరువురూ ఒకరినొకరు గౌరవించుకొనేవారు. భుజంతో భుజం కలిపి నడిచేవారు. ప్రతి స్త్రీతో పాటు దేవి అని జోడించేవారు. మేము వీరిని భగవంతుని శక్తి స్వరూపంగా భావిస్తున్నాము. శాస్త్రములలో స్త్రీని భగవత్ స్వరూపంగా అంగీకరించారు. అందుకే అన్ని పూజోపచారాలు, నవరాత్రులలో మనం నవవిధ దేవీపూజ చేస్తాము.

మధ్యకాలంలో తండ్రులు, తాతలు మీలో ఏ మాన్యతలు కలిగించారో అవి వస్తుతః అజ్ఞానము, అంధకార యుగముల నుండి సంక్రమించినవే. ఒకసామెత ఉండేది. లాఠీ ఎవరిదో గేదె వారిది. అది కూడా మాకు తెలుసు. పెద్ద చేప, చిన్న చేపను తింటుంది. ఇది ఆటవిక న్యాయం. స్త్రీలను ఎత్తుకువెళ్ళే వారి మధ్య పోరాటం జరిగేది, అహంకార పూర్తికోసం యిది జరిగేది. తలా తోకా లేనిఈ పోరాటాలు సామంతవాదులు, జమీందారులు ఠాకూర్ల కాలం నాటివి. వీరి సామ్రాజ్యం హిందూస్థానంలోనే కాక బయట కూడా వ్యాపించింది. ఆ రోజులలో దోపిడీ గాండ్రు రెండు వస్తువులు దోచుకునేవారు. మీకు తెలియకపోవచ్చు. ఈజిప్టు పిరమిడ్స్‌లో 30 లక్షల మంది బానిసల రక్తం చిందించారు. బానిసలలో వోపిక ఉన్నంత కాలం వారిని ఉపయోగించుకొనేవారు. ముసలివాళ్ళు అసమర్థులు కాగానే వారిని చంపివేసేవారు.

దోపిడీలో రెండవదశ, ఎక్కడ యవ్వనవతులు కన్పించినా వారిని దొంగలించేవారు, అపహరించేవారు. ధనవంతులు, జమిందారులు తమ వద్ద వందమంది, వెయ్యిమంది స్త్రీలను ఉంచుకొనేవారు. ఈ పరిస్థితులలో అక్కడ తిరుగుబాటు వస్తుందా రాదా మీరు ఊహించుకోవచ్చును. వారు ఆ స్త్రీలను నిర్బంధాలలో ఉంచారు.

ముఖానికి బురఖా వేసి అదుపు చేశారు. మీకు తెలియకపోవచ్చు, స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో హైదరాబాదు రాజు నిజాము భార్యలమని 750మంది ముందుకు వచ్చారు. మీరు ఆలోచించి చూడండి ఇద్దరు భార్యలున్న చోట రక్తపాతం జరుగుతుంటే 750మంది

వున్నచోట రక్తపాతం జరుగకపోతే ఏం జరుగుతంది? ఈ కారణంగా వారిని బంధించారు. తద్వారా వారు తిరుగుబాటు చేయకుండా ఉంటారని, విషం యిచ్చినా యివ్వవచ్చు, ద్వేషం అహంకార వశంలో ఏదైనా చేయవచ్చు. వారి కన్నీళ్ళు ఇరుగు పొరుగు వారికి, సోదరునికి, తండ్రికి కనపడకూడదని మేలి ముసుగు వేశారు, ఎవరూ సానుభూతి చూపించకుండా. ముసల్మానులు మన దేశం వచ్చినప్పటి మాట, ఆ రోజులలో బహుపత్ని సాంప్రదాయం ప్రారంభించారు. తరువాత హిందువులలో కూడా అది వ్యాపించింది.

ఆ రోజులలో కొంతమంది పండితులు కూడా శ్రీకృష్ణునికి 16,608 మంది భార్యలు ఉండగా మీకెందుకు ఉండకూడదని ప్రోత్సహించేవారు. మీరు కనీసం 1600 మందినైనా ఉంచుకోవచ్చును. ఇటువంటి విపరీతాన్ని మధ్యకాలంలో పండాలు పురోహితులు వ్యాపింపజేసి స్త్రీల పట్ల ఘోర అపరాధం చేశారు. జనకుని వందమంది రాణుల గురించి పట్టపు రాణుల గురించి వారు చెబుతూండేవారు. దశరథుని రాణుల గురించి గుర్తు చేస్తూ వుండేవారు, ఎవరైతే దోపిడీ చేసి స్త్రీలను తెచ్చారో బంధించి అంగీకరించవచ్చు అని. ఈ దోపిడీదారుల నుండి యవ్వనవతులను రక్షించుట కోసమే తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేయుట ప్రారంభించారు. 16 సంవత్సరాలకే వారు తల్లులు అయ్యేవారు. స్త్రీ బలహీనురాలయ్యేది, కాని తల్లిదండ్రులు తమ కుమార్తె ఎలా ఉన్నప్పటికీ, కనీసం జీవించి ఉన్నదని సంతోషించేవారు. కనీసం ఏ దొంగా దోపిడీదారుడు తీసుకువెళ్ళడు. ఆ రోజులలో ప్రజలు చేసిన దానిని ఆపత్కాల ధర్మముగా అంగీకరించవచ్చును. బలహీనతలో మనిషి ఏం చేయగలడో ఏం తెలుస్తుంది?

నాయనలారా! నేడు ఈ పరిస్థితులు మన ఎదుట అస్వాభావికం. ఇవి సమాప్తం కావలసిన, సంస్కరించబడవలసిన అవసరం వుంది. మన విశ్వాసాలు, మన దృష్టికోణం మార్చుకోకపోతే మనుష్య జీవితం ఎలా నడుస్తుంది? మనం జీవించి ఉండగానే భార్య పిల్లలను అనాథలుగా చేస్తున్నాము. భవిష్యత్తులో వారి జీవన నిర్వహణకు ఏ ఏర్పాటు చేయలేదు. ఈ విషయం గురించి ఎంతో గంభీరతా పూర్వకంగా ఆలోచించాము. స్త్రీలు స్వావలంబులుగా ఉండాలి. వారిని చదివించవలసిన, ప్రోత్సహించవలసని అవసరం ఉన్నది. విదేశాలలో, మహిళల అధీనములో నూరుశాతం పనులున్నాయి. పురుషులు ఫ్యాక్టరీలలో, ప్రభుత్వ ఉద్యోగాలు, మిగిలిన వ్యవసాయ, సామాజిక కార్యక్రమాలు, స్కూళ్ళు, కాలేజీలలో స్త్రీలే పనిచేస్తున్నారు. స్త్రీ పురుషులు పరస్పర పూరకాలు. ఒక బండి యొక్క రెండు చక్రాల వంటివారు. అక్కడి ప్రజలు జీవితాన్ని జీవించుటలేదా? మన దేశములోని పురుషులకు ఒక అనుమానం ఉన్నది. ఇక్కడి స్త్రీలు పురోగమించినట్లయితే మనం జీవించుట కష్టమై

**క్రాంతి మొదట హృదయంలో వెలుగును! తదుపరి సమాజాన్ని వెలిగిస్తుంది.**



పోతుంది. మనం ఒకరికొరకు ఒకరు పూరకములుగా మారితేగాని మన వికాసం సంభవం కాదు. జపాన్ వెళ్ళి చూడండి అక్కడి మహిళలు ఎంత విశ్వాసంతో పనిచేస్తున్నారో?

మనం మాత్రం వారు పురోగమిస్తే వారికి రెక్కలొస్తాయని భావిస్తాం. అది మనల్ని చంపేస్తుంది, తిడుతుంది, జవాబిస్తుంది. ఎన్ని రకాల కల్పనలు చేస్తామో?

మీరు తప్పుడు పనిచేసినప్పుడు ఆమె కోపించకుండా ఎలా ఉంటుంది. ఒకవేళ మీరు తిడితే ఆమె తిడుతుంది. మీరు మర్యాదగా వ్యవహరిస్తే ఆమె కూడా అలాగే వ్యవహరిస్తుంది. మీరు ప్రేమతో వ్యవహరిస్తే ఆమె కూడా ప్రేమ కనబరుస్తుంది. అందువల్ల చెడ్డపని బదులు మంచిపనే చేయండి. అద్దం ముందు మీరు చేతులు జోడించితే, ఎదురుగా చేతులు జోడించే వ్యక్తి కన్పిస్తాడు. అందువల్ల మీరు ఎటువంటి వ్యవహారం చేస్తారో ఆమె అటువంటి వ్యవహారమే చేస్తుంది. మనల్ని మనం బాగుచేసుకుంటే పరిస్థితులన్నీ అవే చక్కబడతాయి. నాయనలారా! మనం కఠోరులం, స్త్రీలు అంత కఠోరులు కాదు. స్త్రీలు తల్లులవుతారు. అక్కచెల్లెళ్ళవుతారు. పత్ని అవుతారు. వారి హృదయంలో కరుణ, దయ, ప్రేమ, నిండి వుంటాయి. ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు మనం న్యాయాన్ని, సత్యాన్ని తీసుకొని నడవాలి. మన సంస్థ యొక్క ఉద్దేశ్యము ధర్మ ప్రచారమే, దానితోపాటు అన్యాయానికి విరుద్ధంగా పోరాటం కూడా మన పనే. కేవలం జ్ఞానార్జన, అనుష్ఠానాలు చేయుట మా ఉద్దేశ్యం కాదు. దుష్ప్రవృత్తుల నిర్మూలనయే మా ఉద్దేశ్యం.

ఒకసారి ద్రోణాచార్యులవారిని ప్రజలు అడిగారు, మీరు వీపుమీద బాణములు, ధనుస్సు ఎందుకు ధరిస్తారు? మీరు సాధువులు, బ్రాహ్మణులు కదా ఆయన చెప్పారు, "అగ్రీ చతురోవేదాః పృష్టీసశరోధనః ఇదం బ్రహ్మం ఇదం క్షాత్రం శాపాదపి శరాదపి॥".

మాముందు నాలుగు వేదాలున్నాయి. అనగా ఎక్కడ ప్రజలు మర్యాదస్తులో అక్కడ జ్ఞానము, అనుష్ఠానం, పూజ, ఉపాసన గురించి చెబుతాము. ఎక్కడ సహృదయత, మర్యాద ఉండదో మా దగ్గర ఉన్న రెండో ఔషధం పని చేస్తుంది అనగా ధనుస్సు బాణాలు పనికి వస్తాయి. ఇవి లేకుండా పని జరుగదు. పశువులకు జ్ఞానమార్గం ద్వారా బోధించలేము. అందుకు లాఠీ ఉండవలసిందే. అందుకే మేము వీటిని మూపున ధరించి తిరుగుతున్నాము.

బ్రహ్మబలం, క్షత్రియబలం రెండూ మా వద్ద ఉన్నాయి. మేము శాపము యిచ్చే సామర్థ్యము, బాణములు ప్రయోగించే సాహసము కూడా కలిగి ఉన్నాము. నాయనలారా! భగవంతుని అవతరణ ఉద్దేశ్యము కేవలము ధర్మస్థాపన మరియు పాపులను నశింపచేయుట తద్వారా సజ్జనులను రక్షించుటకు వీలవుతుంది. అందుకే మహాభారత యుద్ధము చేయుట, లంకాదహనము.

**జీవి ఏకాకిగా జన్మిస్తాడు. ఏకాకిగా మరణిస్తాడు. ఏకాకిగానే పాప, పుణ్యాల ఫలితాననుభవిస్తాడు.**

గురు గోవిందసింహ్ ఒక చేతిలో మాల మరొక చేతిలో ఆయుధం అనే సందేశం యిచ్చారు. మేము ప్రజలకు జ్ఞాన మార్గం చూపిస్తాము. పూజా పద్ధతి చెబుతాము కానీ అవినీతిపరులు మాకు అడ్డం వస్తే వారికి తగిన శాస్తి చేస్తాము, మిత్రులారా! మన సంస్థ కూడా ఇదే విధంగా రెండు ఉద్దేశ్యాలను కలిగి ఉన్నది. మీకు ఎక్కడికి వెళ్ళినా భగవాన్ రాముని కథ విన్పించండి. సోదర ప్రేమ, తల్లిదండ్రుల పట్ల కర్తవ్య భావనలతో పాటు శ్రీరాముడు ఖరదూషణులను మారీచుని వధ కూడా చేశాడు. ఆ సమయంలో రాక్షసులు మానవ రూపంలో ఉండేవారు. కన్పించేవారు. కన్పించేవారిని తుద ముట్టించుట సులువు. కన్పడని వారిని సంహరించుటకు ఆలస్యమవుతుంది. మన కాలంలోని రాక్షసులు మలేరియా, కళ్ళకలకలవలె వ్యాపిస్తూ ఉన్నారు. మూఢ విశ్వాసాలు, అజ్ఞానము దుష్ట సాంప్రదాయాలు, ఆచారాల రూపంలో మన సమాజంలో భయంకరంగా వ్యాపించి ఉన్నారు. వీరిని తొలగించవలసి ఉన్నది. మీకు కన్పించుటలేదా? స్త్రీ పురుషుల మధ్య వైరుధ్యం ఏ స్థాయిలో పెరుగుతున్నది? జనాభాలో 50శాతం పక్షవాతంతో ఉన్నారు. భారతదేశంలో మనం 60 కోట్ల మంది హిందువులున్నా మనం 30 కోట్ల మందిమే. ఎందుకంటే 30 కోట్లమంది మహిళలు బంగ్లాదేశ్ శరణార్థులవలె ఉన్నారు. వారు ఏ పని చేయలేరు. తమను తాము కాపాడుకోలేరు, ఆసుపత్రికి వెళ్ళలేరు, మార్కెట్‌కు వెళ్ళి రాలేరు. బావలు మరుదులు చేసే అత్యాచారానికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్ళలేరు, పిల్లలను స్కూలుకు తీసుకువెళ్ళలేరు, తగిన సహాయం చేయలేరు. ఎందుకంటే మనం వారి కాళ్ళు చేతులు విరిచేసి పక్షవాత రోగులవలె కుంటివారిగా తయారు చేశాము. ఈ రోజులలో మనదేశంలో ఒక ముఠా సక్రియంగా ఉంది. వాళ్లు చిన్న చిన్న పిల్లల కాళ్ళు చేతులు విరిచేసి వాళ్ళను కుంటివాళ్ళుగా చేసి వారిచేత భిక్షుకవృత్తి చేయిస్తారు. ఈ విధమైన శ్రేణిలో చేర్చాము. వారు సమాజానికి భారంగా తయారైనారు. మనం భారతీయ స్త్రీల సంరక్షణకు నిలబడవలసి వున్నది. వారికి సహాయపడి ఈ సమస్యను పరిష్కరించటానికి గట్టి అడుగువేయవలసి ఉన్నది.

నాయనలారా! మిమ్ము క్షేత్రాలకు పంపిస్తున్నాము అక్కడ పూజా పాఠం అనుష్ఠానం బోధించుటమే కాక మనిషిని మనిషిగా తయారు చేయాలి. వారిలో దైవీశక్తులను మేల్కొలపాలి. భగవంతుని లక్షాపాతికవేల పేర్లు జపించుటవలన డబ్బు, సంతానం, ఉద్యోగం లభిస్తాయని చెప్పవలసిన అవసరం లేదు. గాయత్రీమాత పూజాపాఠం, అనుష్ఠానం చేయుట ఉద్దేశ్యము న్యాయము, నిజాయితీ, మర్యాదలను బ్రతికించుట, మంచి మనిషిని తయారు చేయుట, భగవన్నామము కుంభకర్ణుడిలాంటి వారిని మేల్కొలుపుతుంది. గాయత్రీ





మాతను స్మరించుట కర్థము వివేకాన్ని జాగృతం చేయటమే. ఆమె హంసమీద కాదు మీపైన సవారి అవుతుంది. మేము మిమ్ము ఇక్కడ జపము అనుష్ఠానము కొరకు, పిలిపించాము తద్వారా మీ లోపలి సహృదయత, సజ్జనత మేల్కొంటుందని తద్వారా ధర్మచేతనను జాగృతం చేసేందుకు క్షేత్రాలకు పంపించాలని, అక్కడి ప్రజల మధ్య అంధకారాన్ని దూరం చేసి ప్రకాశాన్ని సృష్టించండి, ధర్మవ్యాప్తి కోసం అధర్మాన్ని సమాప్తం చేయండి. రెండూ ఒకేసారి జీవించుట సాధ్యం కాదు. ఏదో ఒకటి మరణించవలసిందే, న్యాయం జీవిస్తుంది, అన్యాయం కూడా జీవిస్తుంది అంటే అది సంభవం కాదు, ఒక వరలో ఒక కత్తే ఇముడుతుంది. ఈ సమాజంలో సత్యం అయినా జీవిస్తుంది లేదా అబద్ధమైనా, అంధకారాన్ని వెలికితీసే ప్రయత్నం చెయ్యండి. దానితోపాటు మనం ఏభైశాతం ప్రజలకు, చచ్చిపోయిన నారీజాతిని తిరిగి బ్రతికించాలి, వారికి సరియైన మార్గం చూపించాలి. వారి ఏ మానవీయ అధికారాలు హరించబడ్డాయో అవి యివ్వబడి సమాజంలో వారికి పునః ప్రతిష్ట యిప్పించాలి.

మిత్రులారా! మన సంస్థ పునః నవీన మార్గంలోమహిళా జాగృతి ప్రచారాన్ని ప్రారంభించింది. దీనిని ఆందోళన అని లేదా ప్రచారమని అనలేము. ఇది మానవీయ అధికారాలను రక్షించే ఒక విప్లవం. వారు స్త్రీలు లేదా పురుషులు, తెల్లవారు కావచ్చు లేదా నల్లవారు. వారు కోరకపోతే వారికి మనమే ప్రేరణ యివ్వాలి తద్వారా వారి అధికారాలను అడుగ గలగాలి. ఏ పద్ధతులు తప్పుగా ఉన్నాయో వాటికి విరుద్ధంగా మీరు గట్టిగా పోరాడాలనే నేనుచెప్పేది. పురుషులపై వత్తిడి తెచ్చి స్త్రీల పట్ల వారి దృష్టి స్వచ్ఛంగా ఉండేటట్లు చేయాలి. వారిని బంధనాల నుండి విముక్తులు చేయుటకు ముందుకు తేవాలి. పాపము ఎవరు చేశారో ప్రాయశ్చిత్తం వారే చేసుకోవాలి. స్త్రీలను దయనీయ స్థితిలోకి నెట్టింది పురుషులు కాబట్టి ప్రాయశ్చిత్తం వారే చేసుకోవాల్సిన అవసరం ఉంది. స్త్రీల పట్ల జరిగిన అన్యాయము యొక్క చరిత్ర వెయ్యి సంవత్సరాల కంటే మించి లేదు. దీనిని పోగొట్టటానికే మిమ్ము క్షేత్రాలకు పంపిస్తున్నాము. బలహీనులను కాపాడుటకు, ప్రత్యేకంగా పశువుల శరీర పోషణ చేసి వానిని కోసి తినే పద్ధతిని మనం వ్యతిరేకించాలి.

జవహర్‌లాల్‌కు ఏం లోటు ఉంది. మోతీలాల్ నెహ్రూ కుమారుడు, ఆనంద్‌భవన్‌లో ఆనందము, సంతోషంతో జీవించేవాడు. భారత ప్రజలకు స్వాతంత్ర్యం లభింపచేయాలి, ఎవరైతే పీడితులో, అణగ ద్రొక్కబడినవారో, ఎవరి నాగరిక అధికారాలు వంచించబడినాయో వారి రక్షణ, వారి వకాలతు చేయాలని, వారి వెన్ను తట్టాలని ఆయనకు ఎప్పుడు అనిపించిందో అప్పుడు అన్ని సుఖాలు వదలిపెట్టి స్వాతంత్ర్య సంగ్రామంలో దూకాడు. ఈ సంస్థ

దీర్ఘకాలం నుంచి నారీ ఉత్కర్షకొరకు ప్రయత్నిస్తుంది. ఇప్పుడు మీరు ఈ కృషిలో సహకరించాలి. ఇందుకు ఏం చేయాలో మీకు కొన్ని కార్యక్రమాలు వివరిస్తాను.

1. స్త్రీలు కూడా సామాన్య నాగరికులేననే ఆలోచనను జన సామాన్యం మనస్సులో స్థిరపరచాలి. వారిని బానిస, గ్రుడ్డి, కుంటి చేయుటవలన మనకేమీ లాభం లేదు. మీరు ఆవు, ఎద్దును బలిష్టపరిస్తే మీకే ఎక్కువ లాభం అలాగే మీ సోదరి, తల్లి, భార్య, కుమార్తెను శిక్షితులుగా, బలిష్టులుగా చేస్తే వారు మీ ప్రతి పనిలో సహకరిస్తారు.

2. వివాహంలో కట్నం ఆచారాన్ని తొలగించవలసి ఉన్నది. విద్యా వికాసం చేయాలి. ఇంటి ఆర్థిక వ్యవస్థను సరిచేయాలి. కట్నం పేరుతో అమ్మాయిల జీవితాన్ని నాశనం చేసే కసాయిలను సరిచేయాలి. ఈ కారణంగా ప్రతి మనిషి అవినీతి పరుడు, పేదవాడుగా అవుతున్నాడు. తమ పిల్లల పొట్ట నింపేంత, శరీరం కప్పేంత మాత్రమే మన దేశంలోని ప్రజల వద్ద వున్నది. మన దేశం ధనికుల దేశం కాదు. ఇక్కడ పిల్లలను చదివించడం కూడా ఒక సమస్యే వారు తమ ఖర్చులను తగ్గించుకోవలసి వస్తుంది. దీని కారణంగా సమాజంలోని మొత్తం మనుషులు అనాచారం అత్యాచారంలో భాగస్వాములౌతున్నారు. దీనిని గట్టిగా ప్రతిఘటించకపోతే స్త్రీలు భారంగా, అవమానితులుగ అవుతూ పోతారు. వారి హత్య జరుగుతూ ఉంటుంది. వారిని కళంకితులుగా చేసి ఇంటి నుండి వెళ్ళగొడుతూ ఉంటారు. ఇంటివారు మళ్ళీ కట్నం తీసుకొని రెండో పెళ్ళికి ఏర్పాట్లు చేసుకుంటూ ఉంటారు. దీనికి వాతావరణం మీరు రూపొందించాలి. ధర్మమన్నా, ధర్మ ప్రచారమన్నా ఇదే. భాగవత కథ విన్పించుటయే ధర్మమని అనలేము. దేనివలన మానవత్వము కర్తవ్య ప్రేరణ లభిస్తుందో అదే ధర్మము. అదృష్టము వెల్లవేయుట ధర్మం కాదు. గీతా పఠనం యొక్క తాత్పర్యం దాని నీతి – ప్రేరణ గ్రహించటం.

మిత్రులారా! మీకు తెలియదు. ఏ పనికోసం పంపించబడ్డానో, నా జీవితంలోని చివరి భాగం అందుకోసం అట్టిపెట్టబడింది. నా జీవితమంతా భారతీయ సంస్కృతి, ధర్మం గురించే ప్రచారం చేశాను.

ప్రజలను మేల్కొల్పుతాను. ఇప్పుడు నారీ జాగరణ అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాను. ఫాల్గుణమాసంలో హోలీ మంట వేస్తారు. దాని నుండి ప్రతి ఇంటివారు అగ్ని తీసుకువెళ్ళి తమ ఇంటలో హోలీ మండిస్తారు. దీనిని ఇంటి హోలీ అంటారు. దీనితో బియ్యం, బంగాళా దుంపలు వండుతారు. పెద్ద హోలీ నుండి అగ్నిని తీసుకురావటమే దీని ప్రత్యేకత. సరిగ్గా అదే విధంగా నేను నేడు శాంతికుంజ్‌లో పెద్ద హోలీ మండిస్తున్నాను. ఈ అగ్ని కణాలను వెదజల్లటానికి మీరూ మేము ప్రయాస చేద్దాము. నేను ఇక్కడికి అమ్మాయిలను పిలిపించి





ప్రశిక్షితులను చేస్తాను, ప్రేరణ యిస్తాను. మీరు మనుషుల్లాగా జీవించాలి. మానవత్వాన్ని లోపల పెంచుకోవాలి. అవినీతికి విరుద్ధంగా సంఘర్షించాలి. తల్లి, అత్త, సోదరి, మరదలు, కుమార్తెలను గౌరవించాలి, ప్రేమించాలి. నిజాయితీతో కర్తవ్యాన్ని ప్రేమించాలి. నేను మహిళలను ఇక్కడ ఎలా తయారు చేస్తానంటే వారు ఇక్కడ నుండి వెళ్ళి ఇళ్ళను స్వర్గంగా చేస్తారు. నేను కుటుంబ వ్యవస్థను జీవింపచేస్తాను. నేడు ప్రజలు వ్యక్తి సమాజం యొక్క వికాసం గురించి ఆలోచించారు. కానీ కుటుంబం గురించి ఆలోచించలేదు. ఆ రెండు వ్యవస్థలను జీవింపచేయగలిగేది వాస్తవానికి కుటుంబమే. దీనిని నేను మేల్కొలుపుతాను. ఇది గని, దీని నుండే నవరత్నాలు వెలికివస్తాయి. వినోబాతల్లి పిల్లలను బ్రహ్మజ్ఞానులుగా సాధువులగా చేసింది. వారు జీవితాంతం బ్రహ్మచారులుగా వుంటూ గాంధీపని చేశారు. వారు కుటుంబం అనే గురుకులంలోనే చదువుకున్నారు. మనం దీనిని జాగృతం చేయకపోతే సరియైన వ్యక్తులు రూపొందరు. సమాజము తయారు కాదు, ఇది గృహస్థ యోగము, యోగాభ్యాసము. ఇంటిని ఆశ్రమంగా వికసింపచేయాలని అనుకుంటున్నాను. గృహలక్ష్మి దీనికి ప్రాచార్యురాలు. ఆమె ఇంటికి ప్రిన్సిపాలు, వైస్ ఛాన్సలర్. గృహిణి పేరు ఇల్లు, ఇంటిపేరు గృహిణి. "గృహిణి గృహ్ వర్చతే'.

మనం స్త్రీని యోగ్యురాలుగా చేస్తే కేవలము భర్తకు పిల్లలకు మాత్రమే లాభం కాదు సమాజానికి దేశానికి కూడా లాభం కలుగుతుంది. దేశ ప్రధానమంత్రి రాష్ట్రపతి ఒకవేళ సరిగ్గా లేకపోతే దేశం ఎలా నడుస్తుంది?

అందువలన మీరు మీ కన్యలను ఇక్కడ చదివించటానికి ప్రయత్నం చేయండి. నేను ఒక్కడ నిజమైన హోమ్‌సైన్స్ చదివిస్తాను. సర్వగుణ సంపన్నులుగా చేస్తాను. గృహవ్యవస్థను ఎలా వికసింపచేయాలో వారికి చెబుతాము. యోగ్యులైన కన్యలను మహిళలనే ఇక్కడికి పంపించటంలో జాగ్రత్త వహించండి. పనికిరాని మూగ, చెవిటి, పిల్లల తల్లి, నిస్సంతానవతి, కోర్కెలున్న వారిని పంపించవద్దు. ఎవరు ప్రాణవంతులో, ఇక్కడినుండి వెళ్ళిన తర్వాత దావానలంలా పనిచేస్తారో వారిని పంపించండి. నాయనలారా మంచివారిని అందరూ ఇళ్ళలోనే ఉంచుకుంటారు. వ్యర్థులు పనికిరాని వారిని ఇక్కడికి పంపిస్తారు. ఈ రోజులలో ప్రజలు పూజకు వక్కపొడి దుకాణం నుండి తెస్తారు. పనికిరానిది తెస్తారు. మాకు అలా అక్కరలేదు. సమర్థులను పంపండి. గాయత్రీ పరివార్ కుటుంబాల నుండి, బయటివారి నుండి కన్యలను, మహిళలను, ఎవరైతే తమ ఇంటికి ప్రిన్సిపాల్ కాగలరో, ఎవరిలో ప్రతిభ ఉన్నదో వారిని ఒక సంవత్సరం లేదా మూడు నెలలకోసం ఇక్కడికి పంపండి. మా ఈ అగ్ని, ఈ నిప్పుకణం భారతదేశంలోని అన్ని ప్రాంతాలకు చేర్చాలి.

ఇక్కడ ఏ కన్యలు ఉన్నారో వారిని నేను తయారు చేశాను. వారు ఈ సంవత్సరం మహిళా సమ్మేళనాల మాధ్యమంతో భారతవర్షమంతా జాగృతం చేస్తారు. ప్రతి గ్రామం నుండి మహిళలను కన్యలను ఇక్కడికి తీసుకురావటం వివిధ ప్రాంతాలనుండి బయలుదేరి భారతవర్షంలోని ప్రతి గ్రామానికి వెళ్లేటట్లు నేను ప్రయాస చేస్తాను. భారతవర్షంలోని మహిళలు విద్యావంతులు కాదని మీకు తెలుసు. సాహిత్యం ద్వారా వారి నుండి ఎక్కువ పని చేయించలేము. అందువలన నేను వారికి గీతాలు, ప్రవచనం, కథల రూపంలో ప్రేరణ యిస్తాను. తద్వారా వారు సామూహిక సత్సంగం, హవనం, గోష్టి, సంస్కారాలు మొ॥నవి చేయగల్గుతారు. ఇందుకోసం నేను ప్రతిచోటా మహిళాశాఖను ఏర్పాటు చేస్తాను. నాలో ఏ అగ్ని ఉన్నదో దానిని మహిళలో కన్యలలో నేను రగిల్చాను, నింపాను. వీళ్ళు చిన్నవాళ్ళయితే నేమిటి? శుకదేవుడు కూడా చిన్నవాడే కదా! మీరు శాఖ ఏర్పాటు చేయండి. మహిళా జాగరణ కార్యక్రమాలు చేయటానికి ప్రయత్నించండి. నేను కొంతమందిని ఇక్కడి నుండి పంపిస్తాను. మహిళా జాగృతి, మహిళా క్రాంతి కోసం మీరు, నేను కొత్తరూపుతో ప్రయాస చేయాలి.

మిత్రులారా! మీరు కూడా ఏభైశాతంగా మూర్ఛితులైన స్త్రీలకు, లక్ష్మణునికి వలె సంజీవని తెచ్చియివ్వాలి. ప్రాభవం కొడిగట్టిన మాతృశక్తిని బ్రతికించటానికి మీరు హనుమంతునివలె కృషి చేయాలి. ఇలా జేయుటలో మీరు సఫలురైనట్లయితే మనం భారతదేశంలో 30కోట్ల మందిని క్రొత్తగా పుట్టించగల్గుతాము. 30 కోట్లకు బదులుగా 60 కోట్లమంది జీవితులైన వ్యక్తులు ఉంటారు. భారతంలో 120 కోట్ల చేతులు, 120 కోట్ల కాళ్ళు పనిచేయాలని మేము కోరుకుంటున్నాము. 60 కోట్ల మస్తిష్కాలు, హృదయాలు పనిచేయాలని కోరుకుంటు న్నాము. మేము భావనాత్మకశక్తి పెంపొందించాలనుకుంటున్నాము. మనము ఈ చేతనాత్మక శక్తి పెంపొందించకుండా మన ప్రాచీన సంస్కృతి పోగొట్టుకొనిన గౌరవ ప్రతిష్ఠలను పునః సంపాదించడానికి మరో ఉపాయమేమీ లేదు. మా అడుగులో అడుగు వేసి భుజంతో భుజం కలిపి మాతో పాటు నడవండి. మేము ఒక్కరమే ఏ పనీ చేయలేము. మీరు మా కళ్ళు కండి. తద్వారా మేము మీరు ఎంతో ఎక్కువగా మహిళా జాగరణ పని చేయగల్గు తాము. మహాకాలుని ప్రణాళికను సఫలం చేయగల్గుతాము.

ఓం శాంతిః

**ఉన్నతి సంపదతో కలుగదు సద్గుణ, సద్బుద్ధులతో కలుగుతుంది.**

# విషమ పరిస్థితులలో నవయుగ నిర్మాణం

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

సోదర సోదరీమణులారా! ఏనుగు – మొసలి కథ మీరు వినే ఉంటారు. ఏనుగు మొసలి నోటిలో చిక్కి పరాధీనమయింది. తప్పించుకోవటానికి వేరే మార్గం లేక భగవంతుని పిలిచింది. ఎందుకంటే భగవంతుడు తప్ప తనకు సహాయం చేసేవారు వేరెవ్వరూ లేరు. అయితే భగవంతుని ఎలా పిలిచింది? భగవంతుని పిలవటానికి ఎన్నో పద్ధతులున్నాయి. కీర్తన పాడవచ్చు, యజ్ఞం చేయవచ్చు, అనుష్ఠానం చేయవచ్చు. జపం చేయవచ్చు. కానీ అవి ఏమీ చేయలేని స్థితిలో గజేంద్రుడు వున్నాడు. అప్పుడు అతడు ఆ నీటి నుండి ఒక పువ్వును తన తొండంతో ఎత్తి పట్టుకొని భగవంతుని పిలిచింది. భగవంతుడు అతని భావమును అర్థం చేసుకొన్నాడు. హృదయాన్ని అర్థం చేసుకొన్నాడు. అతని కష్టాన్ని అర్థం చేసుకొన్నాడు. అతని అంతరాత్మను అవగతం చేసుకొని పరిగెత్తుకుని వచ్చి తన సుదర్శన చక్రమును మొసలిపై ప్రయోగించి ఏనుగును రక్షించాడు. మీకు ఈ కథ తెలుసా? తెలియదా? సరిగ్గా ఈ కథే ఇప్పుడు మానవజాతి ఎదుట వుంది. మానవజాతి ఇప్పుడు ఏనుగువలె ఎన్నో కష్టాల మధ్య వున్నది. యెన్నో రకాల కష్టాలను గురించి మొదట నేను చెప్పాను. మళ్ళీ చెపుతున్నాను. వాతావరణం కాలుష్యం అయిపోతున్నది. వాయుమండలం పాడయిపోతున్నది. జనాభా పెరిగిపోతున్నది. యుద్ధ సామగ్రి పెరిగిపోతున్నది. వీనివలన ప్రతి వ్యక్తి యెన్నో కష్టాలను యెదుర్కొనవలసి వస్తుంది. ఇవన్నీ మీకు ముందే చెప్పాను. కానీ ఈ సంవత్సరం కొన్ని ప్రత్యేకమైన కష్టాలు మీ ఎదుట వున్నవి. ఈ కష్టాల పట్ల మీరు శ్రద్ధ వహించాలి. మీరు వీనిని అనుభవించాలి. ఈ సంవత్సరం ధరలు యెలా వున్నాయో మీకు తెలుసా? టమోటాలు కిలో 20 రూపాయలు అధిక ధరల వలన నూటికి 99మంది బాధపడుతున్నారు. ఇది నేటి ముఖ్యమైన సమస్య.

రెండవ సమస్య ఏమిటి? ప్రకృతి మనపై కోపించింది. ఆ కోపంతో వర్షం తన ప్రభావాన్ని చూపిస్తుంది. సరియైన సమయానికి వర్షాలు కురవకపోతే ఎటువంటి కష్టాలు వస్తాయో మీకు తెలుసా? పొలాలు ఎండిపోతాయి. చెరువులలో నీరు ఇంకిపోతుంది. నదులు, ఆనకట్టలలో నీరు తగ్గిపోతాయి. నీటికొరత వలన విద్యుత్ తగ్గిపోతుంది. విద్యుత్ కొరత వలన లైట్లు, ఫ్యాన్లు, పరిశ్రమలు ఏమీ పనిచేయవు. గ్రామాలలో విద్యుత్ లేకుండా

**మానవుడు దారి తప్పకుండా కాపాడటమే ధర్మానికి ధ్యేయం.**

వీధి లైట్లు వెలగవు. కాలువలు, చెరువులు ఎండిపోతే వేరే ఏర్పాట్లు ఏమీ అందుబాటులో వుండవు. ఎక్కువ విద్యుత్ నీటివలనే తయారవుతుంది. నీరు లేకుంటే విద్యుత్ వుండదు. త్రాగటానికి నీరు వుండదు, స్నానానికి నీరు ఉండదు. పొలాలకు నీరు ఉండదు. మనదైనందిన అవసరాలకు నీరు ఉండదు. నీటి కొరత వలన కలిగే భారీ నష్టం ఇది.

కరువు మొదటిది, రెండవది నీరు. ఇవి కాకుండా మూడవ కష్టం మరియొకటి మీ యెదుటనే వుంది. అది ఏమిటి? పురాతన కాలంలో కరువు ఏర్పడినపుడు, తినటానికి, త్రాగటానికి ఏమీ దొరకనపుడు ప్రజలు భిక్షమెత్తుకునేవారు. కొంతమంది పనులు చేసుకొనేవారు. కానీ ఇప్పుడు దొంగతనాలు, జేబు దొంగతనాలు, దోపిడీలు తప్పించి మరి ఏమీ చెయ్యటం లేదు. హత్యలు కూడా చేస్తున్నారు. అవాంఛనీయమైన స్థితి ఈ సం॥ బాగా పెరుగుతుంది. ఇది మూడవ కష్టం.

సాంప్రదాయికత ప్రశాంతంగా వుందా? లేదు, అస్సలు లేదు. సాంప్రదాయిక ఉపద్రవం శ్రీకృష్ణ జన్మభూమి నుండి బాబరీ మసీదు వరకు ప్రతీదీ దేశంలో అగ్ని జ్వాలలను రేపుతూ నాశనం చేస్తుంది. ఈ అగ్నిజ్వాలలు మరింత భయంకర రూపం దాల్చుతాయనటంలో అతిశయోక్తి లేదు.

ముంచుకు వస్తున్న ప్రమాదాన్ని మీరు చూస్తున్నారా? లేదా? బాంబులు పేలుతున్నాయి. కొన్ని ప్రదేశాలలో తుపాకులు పేలుతున్నాయి. ఈ నష్టాలన్నీ మనపై ఆవరించి వున్నవి. మనమంతా ఇప్పుడేం చేస్తాము? ఏ అపాయం అయితే వుందో దానికి అందరం బలియవుతాం. దాని గురించి నేనేమీ చెప్పదలచుకోలేదు. దీనికి గవర్నమెంట్ మార్గదర్శకత్వం వహిస్తుంది. ఈ నష్టాలను అధిగమించటం కోసం నీటిని తక్కువ ఖర్చు చేయాలి అని సామాజిక నేతలు చెపుతూ ఉంటారు. విద్యుత్‌ను తక్కువ ఖర్చు చేయాలి అని. చెరువులు సరస్సులు త్రవ్వించాలి. ఇలా అందరూ వేర్వేరు సలహాలు ఇస్తూ వుంటారు. ఇవన్నీ భౌతికమైన పద్ధతులు, కానీ ఇంతకంటే గొప్ప ఉపాయం వుంది. అది ఆధ్యాత్మికమైనది. దీనినే గజేంద్రుడు కూడా ఉపయోగించాడు. అది ఏమిటి? గజేంద్రుడు భగవంతుని పిలిచెను. దేవతలను రాక్షసులకు ఒకసారి యుద్ధం జరిగింది. దేవతలు కష్టాలలో మునిగిపోయారు. అప్పుడు దేవతలంతా భగవంతుని వద్దకు వెళ్ళి "మా కష్టాలను దూరం చేయండి" అని వేడుకున్నారు. అప్పుడు భగవంతుడు దధీచి అస్థికలతో ఆయుధాన్ని తయారు చేయండి. స్వర్గం నుండి గంగను భూలోకానికి తీసుకొని రండి. కానీ ఏది చేసినా త్వరితగతిన చేయండి అని చెప్పెను.

ఇటువంటి గొప్ప పనులు చేయటం మానవులవలన సాధ్యం కాదు. కేవలం భగవంతుని





వలన మాత్రమే సాధ్యమవుతుంది. భగవంతుని పిలవటం కొరకు నేను ఒక మంచి ఉపాయం చెబుతాను. ఇది ఉత్సాహాన్ని పెంపొందించే ఉపాయం. దీనికి మీరు యజ్ఞం చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఇప్పుడు యజ్ఞం చేయటానికి వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అంటే ధనం ఇచ్చే స్థితిలో ప్రజలు లేరు. ఒకవేళ ఇచ్చినప్పటికీ ప్రతి ఒక్కరూ యజ్ఞం ద్వారా నీటిని పొందాలన్న ఉద్దేశ్యంతో ఉంటారు. యజ్ఞం వలన నీటిని పొందగలం అన్న హామీని నేనివ్వలేను. అయితే ఈ విషయం గురించి మిమ్మల్ని ఏమీ భయపెట్టదలచుకోలేదు. హైరానా పెట్టదలచుకోలేదు. యజ్ఞం వలన సంపన్నులు అయినప్పటికీ వర్షాలు లేకుంటే ప్రజలు మిమ్మల్ని అవహేళన చేస్తారు. యజ్ఞాన్ని అవహేళన చేస్తారు. మమ్మల్ని అవమానిస్తారు. అందుకే యజ్ఞాలను వెనుకటి కాలంలో ఎలా చేశారో అలాగే చేయాలి. వాని స్థానంలో నూతన యజ్ఞాలను చేయించాలి. బీదవారు కూడా సులభంగా చేయగలిగేటట్లు చేయాలి.

అవి ఎటువంటి యజ్ఞాలు? అవి దీప యజ్ఞాలు. దీప యజ్ఞం అనే ఒక పళ్లెరంలో ఐదు దీపాలు ఉంచాలి. పళ్ళెరమును ముగ్గు వేసిన స్థలంపై నుంచి ఒక రూపాయి సామాను అందులో వేయండి. యజ్ఞం పూర్తి అయిపోతుంది. మామూలు యజ్ఞం ఎలా చేస్తారో దీపయజ్ఞం కూడా అలానే చేస్తారు. ఘృతావఘ్రాణం, భస్మధారణం మొదలైనవి ఉండవు. మిగతావన్నీ మామూలు యజ్ఞానికి చేసినట్లే. కేవలం వస్తువులు మాత్రమే తక్కువ అవుతాయి. యజ్ఞంలో వస్తువులు తక్కువ వినియోగించటం నేరమా? నేరం కాదు. ఇక్కడ యాజ్ఞవల్కునికి, జనకునికి జరిగిన వాదన గురించి చెపుతాను. జనకుడు యాజ్ఞవల్క్యునితో ఇలా అన్నాడు. "ఏవైనా పాడైపోయిన వస్తువులు ఉంటే మనం యజ్ఞకుండీలో హవనం ఎలా చేస్తాం?" అప్పుడు యాజ్ఞవల్క్యుడు ఇలా అన్నాడు. "యజ్ఞం చేయటం అవసరమే, తప్పకుండా చేయాలి కూడా. మన భారతీయ సంస్కృతికి గాయత్రి, యజ్ఞం తల్లిదండ్రుల వంటివి. వాయుమండలం కొరకు వాయు సంశోధనం కొరకు వీనిని మనం చేయాలి. వాతారణాన్ని పరిశుభ్రపరిచే బాధ్యత మనం చేతుల్లోనికి తీసుకోవాలి. అప్పుడు తక్కువ వస్తువులతో చేయగలుగుతాం" అని అప్పుడు జనుకుడు "ఏమిటి? తక్కువ వస్తువులతో చేయగలుగుతామా?" అనెను. యాజ్ఞవల్కుడు "మీ దగ్గర నెయ్యి లేకుంటే కేవలం ఓషధుల హవన సామాగ్రితో హవనం చేయండి" అన్నాడు. ఇంకా "వర్షాలు లేకుంటే మొక్కలు కూడా ఉండవు. అయితే హవనం ఎలా చేస్తాం?" అప్పుడు యాజ్ఞవల్కుడు "మీరు కట్టెలతో ఏర్పడిన సమిధలతో హవనం చేయవచ్చును". చెప్పేదేమిటంటే ఎంత తక్కువ వస్తువులతో అయినా హవనం చేయగలుగుతాం. యజ్ఞ సమయంలో శ్లోకాలు చదవటం వలన,

యజ్ఞకుండీలు నిర్మించి, వేల రూపాయలు ప్రోగు చేయటం వలన ఎంత పుణ్యం వస్తుందో దీప యజ్ఞం చేయడం వలన కూడా అంతే పుణ్యం వస్తుంది.

ఇది యజ్ఞం యొక్క ఒక పద్ధతి. యజ్ఞం యొక్క రెండవ పద్ధతి రోజూ ఉదయాన్నే సూర్యోదయ సమయంలో యజ్ఞం ప్రారంభించాలి. వేడిమి వ్యాపించేవరకూ, చలి ఉంటుంది. మీరు ఇంటి పనిలో ఉన్నా, దుకాణాలలో పనిలో ఉన్నా, దుకాణాలలో పనిలో ఉన్నా మరచిపోకండి. సాయంత్రం మరియొక కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం కార్యక్రమం ఏమిటి? సాయంత్రం కార్యక్రమం కీర్తనలు పాడటం. పురాతన కీర్తనలకూ, మా కీర్తనలకూ తేడా ఉంది. పాత కీర్తనలలో కేవలం రామభజన మాత్రమే ఉంటుంది. రామ భజనతో హరేరామ, హరేకృష్ణ, హరేకృష్ణ అంతే. కేవలం రామనామమే ఉంటుంది. మా కీర్తనలలో ఆలోచనలు కూడా ఉంటాయి. భగవంతుని నామం ఉంటుంది. దీనితో పాటు ఆలోచనలు వ్యాఖ్యలూ ఉంటాయి. మీరు కూడా వంద కుండీల యజ్ఞం చేయగలరు. దానికి కావలసిన పెట్టుబడి వందరూపాయలు.

యజ్ఞం తరువాత వ్యాఖ్యానం తరువాత దైవదక్షిణ అవసరం. దైవ దక్షిణలో మీరు మీ చెడ్డగుణాలను త్యాగం చేసి, మంచి గుణాలను పెంపొందించుకోవాలి. ఇది వాతావరణాన్ని సంశోధించుకోవటంలో ముఖ్య కార్యక్రమం. ప్రకృతి మనపై కోపించటానికి కారణం ఇవన్నీ మనిషి స్వభావంలో, మనిషి గుణంలో, మనిషి పనిలో మార్పును తీసుకుని రావటమే. మీరు తప్పకుండా దీనిని పాటించాలి. అంటే యజ్ఞం తరువాత దైవదక్షిణ ఇవ్వాలి. ఇందులో ఏదో ఒక చెడ్డగుణాన్ని విడిచి పెట్టేయాలి. ఏదో ఒక మంచి గుణాన్ని పెంపొందించుకోవాలి. ఇలా చేయటం చాలా అవసరం. ఇదే దైవదక్షిణ. దక్షిణ కొరకు పూజారికి వెయ్యి రూపాయలు, ఐదు వస్త్రాలు, భోజనం ఇవ్వవలసిన అవసరం లేదు. ఇది సామూహిక యజ్ఞం. దేవతలను మనం పిలుస్తాం. వారికి పూజ చేస్తాం. దక్షిణ కోసం వచ్చినవారు పూజారులు కాదు. డబ్బుకోసం పనిచేసేవారు దేవతలు కాలేరు. బ్రాహ్మణులు కాలేరు. మీకు డబ్బు అవసరం లేదు. కానీ దేవతలకు దక్షిణ ఇవ్వాలి. దక్షిణ రూపంలో మీరు ఏదైనా చెడ్డగుణాన్ని వదులుకోవాలి. మంచి గుణాన్ని అలవరచుకోవాలి.

వంద కుండీల యజ్ఞాన్ని చైత్రపూర్ణిమనాడు ప్రారంభించండి. శరత్ పూర్ణిమనాడు సమాప్తం చేయండి. మొత్తం ఆరు నెలలు అవుతుంది. మధ్యకాలంలో మీ గ్రామంలో, మీ నగరంలో ఉన్న ప్రతి ఇంటిలోను సంపర్కం ఏర్పరచుకోండి. దీనినే సంపర్క యజ్ఞం అంటారు. సంపర్క యజ్ఞం అంటే ప్రతి ఇంటికీ వెళ్ళి అక్కడ మనుష్యులను తయారు చేయండి. ప్రతి ఇంటిలోను ఈ ఆరు నెలల్లో ఒక యజ్ఞం చేయాలి. అవసరం అయితే





ఆరు నెలలు కంటే ఎక్కువకాలం కూడా యజ్ఞాలు చేయవచ్చును.

ఒక కుండీ యజ్ఞం అంటే మీరు అర్థం అయ్యిందా? లేదా? ఒక పళ్ళెంలో ఐదు అగరుబత్తీలు, ఐదు దీపాలు ఉంచుతారు. పసుపు, ఉంకుమ, పిండి ఉంచుకోండి. ఇవి సాధారణంగా అందరి ఇండ్లలోనూ ఉండేవే. ఒక గంట సమయంలో ఐదు అగరుబత్తులు ఖర్చు అవటం ఎక్కువని మీకు అనిపిస్తే ఐదు దీపాలకు అయ్యే ఖర్చు ఎక్కువ అనిపిస్తే మీరు పొదుపు చేయాలనుకుంటే చేయగలరు కూడా. ముందు ఒకటి వెలిగింది, అది ఆరిపోయిన తరువాత రెండవది వెలిగించండి. రెండవది ఆరిపోయిన తరువాత మూడవది, మూడవది ఆరిపోయిన తరువాత నాలుగవది, నాలుగవది ఆరిపోయిన తరువాత ఐదవది వెలిగించండి. ఇలా ఒక్కొక్క దీపంతో పని జరిగిపోతుంది. ఐదు దీపాలను వెలిగించాలి. ఎందుకంటే ఇవి దేవతలను ఆహ్వానిస్తాయి. ఇందులో పంచ ప్రాణాలను ఆహ్వానించే తత్వం ఉంది. అందుకే ఐదు దీపాలను వెలిగించాలి. అగరుబత్తీల విషయం కూడా ఇంతే. మీరు బాగా పొదుపు చేయాలి. ఎందుకంటే పేదరికం చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి డబ్బు తక్కువ ఖర్చు చేయాలి. ఐదు అగరుబత్తులలో ఒకటి తరువాత ఒకటి వెలిగించండి. ఇలా అయితే మీ పనీ అవుతుంది, పొదుపు పాటించటమూ అవుతుంది. పొదుపు చేయమని నేను ఎందుకు చెబుతున్నానంటే మిగతా రోజులలో మీ దగ్గర డబ్బు లేకుండా పోతే మీరు కష్టపడవలసి వస్తుంది. ఎక్కువ ఖర్చు పెట్టిన వ్యక్తి ఎక్కువ లాభాన్ని ఆశిస్తాడు. తక్కువ ఖర్చు పెట్టే వ్యక్తి తక్కువతోనే సరిపెట్టుకుంటారు. అందుకే యజ్ఞాలను ప్రజలు ఇష్టపడరు. యజ్ఞం పేరుతో తక్కువ ఖర్చు చేయించాలి. మీకు చెప్పినవిధంగా ప్రతి ఇంటికీ వెళ్ళి యజ్ఞం చేయించండి.

ఇంటింటికీ వెళ్ళి యజ్ఞం చేయించటతో పాటూ, మీరు మరికొన్ని విషయాలు కూడా జోడించాలి. వాస్తవానికి ఇది పారివారిక యజ్ఞం వంటిది. సామాజిక నిర్మాణానికి సంబంధించినది అయినా, యజ్ఞ నిర్మాణానికి సంబంధించినది, ఇందులో పారివారిక నిర్మాణం దాగి ఉంటుంది. పారివారిక నిర్మాణం పారివారిక యజ్ఞం వలన మాత్రమే సాధ్యమవుతుంది. ఇందులో ఉదయం పారివారిక యజ్ఞం, సాయంత్రం కీర్తనలు ఉంటాయి. వీనిని మహిళలంతా కలసి చేయండి. దీనితోపాటూ దేవతలకు దక్షిణ కూడా ఇవ్వాలి. ఇంకా ఏమి చేయాలి? కొన్ని ముఖ్యమైనవి తప్పకుండా చేయాలి. మొదట ప్రాతఃకాలాన్నే అంటే సూర్యోదయ సమయంలో దేవుని స్మరించాలి. ఈ సమయంలో ఇది చాలా అవసరం. సూర్యోదయ కాలానికి చాలా విశిష్టత వున్నది. ప్రార్థన ఉదయమైనా చేయవచ్చు. మధ్యాహ్నం అయినా చేయవచ్చు. సాయంత్రం అయినా చేయవచ్చు అంటారా? లేదు.

స్నానం చేసి అయినా, చేయకుండా అయినా ఉదయాన్నే తప్పకుండా చేయాలి. సూర్యోదయ సమయంలో ఒకే సమయంలో, ఒకే విధంగా చేస్తే దాని ప్రభావం వందరెట్లు ఎక్కువ అవుతుంది. అందుకే ప్రాతఃకాలంలో పది నిముషాల జపం చేయమని అందరికీ చెప్పండి.

ఇదే కాకుండా ఇంకో విషయం కూడా ఉంది. భారతదేశంలో కరువు ఎంతగానో వుంది. దీనికి కొన్ని కారణాలున్నాయి. వానినుండి తప్పించడానికి మీరు ప్రయత్నం చేయాలి. విద్య లేకపోవటం వలన మనిషి పశువువలె భయంకరంగా మారుతున్నాడు. మానవుని జ్ఞాన నేత్రాలు తెరుచుకోవటం లేదు. అతనికి కొత్త విషయాలు తెలియటం లేదు. సమాజంలో ఏం జరుగుతుంది. ప్రజలు ఏ విధంగా ముందుకు వెళ్తున్నారు. ఇవేవీ తెలియటం లేదు. ఒక రకంగా నూతిలో కప్పవలె జీవిస్తున్నాడు. అందుకే యజ్ఞంతో పాటు వయోజన విద్యను కూడా జోడించమంటున్నాను. మీలో చదవటం వ్రాయటం తెలిసిన వారు ఇలా ప్రతిజ్ఞ చేయండి. "మేము ఐదుగురికి తక్కువ కాకుండా చదవటం వ్రాయటం నేర్పిస్తాము" అని మీరైనా వారింటికి వెళ్ళండి. వాళ్ళనైనా మీ ఇంటికి పిలవండి. ఒక నెలైనా చదువు చెప్పండి. ఆరు నెలలైనా చదువు చెప్పండి. లేకపోతే రెండు సంవత్సరాలయినా చెప్పండి. ఇలా సంకల్పించుకుని ఐదుగురికి అయినా విద్యను నేర్పించండి. పారివారిక యజ్ఞంలో ఇదిముఖ్యమైన విషయం. ఇంటిలో ఉన్న వృద్ధులకు, యువకులకు, స్త్రీలకు మీరు విద్యను నేర్పించండి. యజ్ఞానికి తోడుగా మేము ఈ ఉద్యమాన్ని కూడా జోడించాము.

ఇంకొక ఉద్యమం ఇంతకంటె గొప్పది. అది ఏమిటి? మన కష్టార్జితాన్ని వృధా చేస్తున్నాం. రంధ్రం ఉన్న కుండలో నీరుఎంత పోసినా వుండవు. మన సమాజంలో వివాహాలకు అయ్యే ఖర్చు చాలా యెక్కువ. ఆడంబరంగా వివాహాలు చేయటం వలన దరిద్రులు అయిపోతున్నారు. మీకు ఇప్పటికి పాతికసార్లు చెప్పి ఉంటాను. ఇప్పటికీ చెబుతూనే ఉన్నాను. మన దేశంలో ఉన్న బీదవారు వివాహాలకు అనవసరంగా ఖర్చు చేసి ఎంత ధనవంతులు కావాలనుకున్నా కాలేరు. దీనికేం చేయాలి? దీనికి మీరంతా ఇలా ప్రతిజ్ఞ చేయాలి. "మేం మా పిల్లలకు ఆడంబరంగా వివాహము చేయము" అని, ఇది ఒకటవది. రెండవది వైభవంగా చేయము అని. మూడవది కట్నం తీసుకోము అని. నాల్గవది ఆభరణాలు ఇవ్వము అని.

వివాహాలలో ఆభరణాలకు, వరకట్నానికి చాలా సంబంధము ఉంది. అబ్బాయి తండ్రి వరకట్నం అడుగుతాడు. అమ్మాయి తండ్రి నగలు అడుగుతాడు. ఈ రెండూ మరణిస్తే ఒకేసారి మరణిస్తాయి. జీవిస్తే రెండూ జీవిస్తాయి. ఒక్క వరకట్నాన్ని మాత్రమే నిషేధిస్తే, అమ్మాయి తండ్రి నగలు పెట్టమని అడుగుతాడు. అప్పుడు అబ్బాయి తండ్రి నగల కొరకు బంగారాన్ని ఎక్కడ నుండి తీసుకుని వస్తాడు? బంగారం విలువ ఎంత యెక్కువగా ఉంది





ఈ రోజులలో? పది గ్రాముల బంగారం 4,000 రూ॥ ఉంది. ఎక్కడ నుండి వస్తుంది? అయితే నగలకోసం వరకట్నం అడగటం మంచిది కాదు. వరకట్నాన్ని నిషేధించాలి అంటే ఆభరణాలు అడగటం కూడా నిషేధించాలి. అందుకే వివాహాలలో వరకట్నాన్ని ఆభరణాలను నిషేధించాలి. బాజా భజంత్రీలను నిషేధించాలి. మన ఇళ్ళలో జరిగే పండుగలను యెలా చేస్తామో కొద్దిమందిని పిలిచి వివాహం జరిపించాలి. ఒకవేళ వివాహానికి వరకట్నం ఇవ్వవలసి వస్తే అమ్మాయి పేరిట ఇందిరా వికాసపత్రాలు కొంటే ఐదేళ్లకు రెట్టింపు అవుతుంది.

వరకట్నం హిందూ సమాజానికి కుష్టు వంటిది. ఇది హిందూ సమాజానికే కళంకం. నిరక్షరాస్యత మన దేశానికే మచ్చ. వివాహాలకు యెక్కువ ఖర్చు పెట్టడం, వరకట్నం ఇవ్వటం మంచిది కాదు.

యజ్ఞానికి తోడుగా ఈ రెండు కార్యక్రమాలను కూడా జోడించాలి.

వివాహాలలో మరియొక పద్ధతి కూడా ఉన్నది. ప్రక్కింటివారు, స్నేహితులు మొదలైనవారు "ఫలానా వారు అంత వైభవంగా చేశారు. మీరు ఎందుకు చేయకూడదు? అంటారు. మీ కష్టాలను పారద్రోలటానికి వారు ఎటువంటి ఉపాయం చెప్పరు. అది నేను మీకు చెబుతున్నాను. మీరు అమ్మాయిని అబ్బాయిని తీసుకుని రండి. రెండువైపులా ఐదుగురు చొప్పున పదిమంది రండి, శాంతికుంజ్‌లో సంతోషంగా వివాహం జరిపించవచ్చు. ఎటువంటి ఖర్చు లేకుండా ఇక్కడ ఎటువంటి ఖర్చులూ పెట్టవలసిన అవసరం ఉండదు. ఎటువంటి ఆడంబరాలూ చూపించవలసిన అవసరం ఉండదు. ఎలాంటి ఫర్నీచర్ ఇవ్వవలసిన అవసరం ఉండదు. వరకట్నం అడిగే సాహసం ఎవరూ చేయరు. నగలు చేయించాలి అన్న నియమం ఉండదు. ఇక్కడే భోజనాలు చేయండి. ఇక్కడ ఒక పంక్తిలో వెయ్యిమంది భోజనాలు చేస్తారు. వరుని తరపు వారికి ఇక్కడే భోజనాలు పెట్టేయవచ్చు. మీ ఊర్లో అది అంత సులభంగా జరగదు. శాంతికుంజ్‌లో జరిగే వివాహాలన్నీ ఇదే పద్ధతిలో జరుగుతాయి. ఇది పుణ్యక్షేత్రం కూడా. ఇక్కడ దేవతలు నివసిస్తారు. ఇక్కడ నిరంతరం యజ్ఞాలు జరుగుతూ ఉంటాయి. ఇటువంటి స్థానాలలో వివాహ సంస్కారాలు జరిపిస్తే మంచిది. మంచి ముహూర్తాల గురించి మీరు యెలా అయితే ఆలోచిస్తారో, అలాగే మంచి ప్రదేశాల గురించి ఆలోచించండి. అయితే ముహూర్తాల అవసరం ఉండదు.

ఇది కాకుండా ఇంకా రెండు విషయాలున్నాయి. మొదటిది మద్యపానం. దీనివలన యెన్నో నష్టాలున్నాయి. మీకు తెలుసో, తెలియదో కానీ మద్యపానం వలన శరీరం, బుద్ధి, రెండూ దెబ్బతింటాయి. కుటుంబం నాశనం అయిపోతుంది. పిల్లల భవిష్యత్తు

దెబ్బతింటుంది. కాబట్టి మద్యపానానికి వ్యతిరేకంగా మీరు చేయగలిగినవి అన్నీ చేయండి.

మద్యపానమే కాకుండా మరియొకటి కూడా ఉంది. ఆకు కూరలు పండించమని మేము చెప్పలేము. ఎందుకంటే వర్షాలు లేకపోతే మీరు ఎలా పండించగలరు? ధాన్యం మనిషికి యెంత అవసరమో, ఆకుకూరలు కూడా అంతే అవసరము. ఆకు కూరలు పండించటానికి మీరు ఇంటిలోనే ఏర్పాట్లు చేయండి. నీరు మీరు త్రాగుతారు సరే. కానీ పుక్కిలించినపుడు, స్నానం చేసేటప్పుడు చాలా నీరు వృధా అవుతాయి. ఆ నీటినంతటినీ మీరు ప్రోగుచేసి మీ ఇంటిలో పూలతొట్లు, చిన్న కుండీలలో దేనిలో ఆకు కూరలు పెంచాలి అని అనుకుంటారో దానిలో ఆ నీటిని పోయండి. మీరు స్నానం చేసి మిగిల్చిన నీటిని, చేతులు శుభ్రపరచి మిగిల్చిన నీటిని అందులో పోస్తే అవి మొలకెత్తుతాయి. ఇలా ఆకుకూరల్ని పెంచటం వలన అవి మీ ఖర్చు మొత్తాన్ని తగ్గించలేకపోవచ్చు. కానీ ఎంతో కొంత మిగుల్చుతాయి. రొట్టెలు వీనితో పాటుగా తినవచ్చు. మీరు కొత్తిమీర, పుదీనా, పాలకూర, అల్లం, మిర్చి టమోటా ఇవన్నీ సులభంగా పండించవచ్చు.

ఆకుకూరలు పండించటం ఒకటి. మద్యపానాన్ని వ్యతిరేకించటం రెండు. వివాహాలకు అనవసరపు ఖర్చులు చేయకపోవటం మూడు. వయోజన విద్య గురించి బహుళ ప్రచారం చేయటం నాలుగు. మనదేశంలో మూడవ వంతు మంది నిరక్షరాస్యులు ఉన్నారు. వారిని విద్యావంతులుగా తయారు చేయటానికి సంకల్పించండి. ఈ విషయాలన్నింటి పట్ల శ్రద్ధ వహించి, వీనితో పాటుగా దేశాన్ని అభివృద్ధి చేయటానికి, ముందుకు తీసుకుని వెళ్ళటానికి ప్రయత్నించండి. యజ్ఞమును చేయండి. కీర్తనలు పాడండి. అంతేకాకుండా మీలో ఉన్న చెడు ప్రవృత్తిని విడిచి పెట్టండి. మంచిని అభివృద్ధి చేసుకోండి. వీటినన్నింటినీ చేస్తే మీకు మంచి ఫలితం వస్తుంది. మీరు వీటి నన్నింటినీ బాగా విన్నారని వీటిని ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాము.

ఓం శాంతి



# వాతావరణాన్ని బాగుచేయుటలో యుగశిల్పుల బాధ్యత

గాయత్రీ మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

దేవతలారా! సోదరులారా! ఇది సామాన్యమైన సమయం కాదు. అసామాన్యమైన సమయం. ఇది యుగసంధి కాలం. ఇప్పుడు యుగం మారుతుంది. అంటే కొంత మార్పులు చేర్పులు జరగటం అవసరం అని మీకు తెలుసు. బిడ్డ జన్మించేటప్పుడు కడుపులో నుండి బయటకు వచ్చేటప్పుడు ఎంతో బాధను అనుభవిస్తుంది. ఇప్పుడు పాతయుగం వెళ్ళిపోతోంది. నూతన యుగం వస్తూంది. ఈ సమయంలో రెండు పనులు జరుగుతాయి. ఒకటి నిర్మాణం మరొకటి ధ్వంసము. పరివర్తన చెందే ఈ సమయంలో ధ్వంసం అయ్యేవి ఏమిటి? వీని గురించి బైబిల్‌లో చెప్పబడింది. "సేవా సమయం వస్తుంది. అప్పుడు ప్రపంచం అంతా నాశనం అవుతుంది" దీని గురించి ఇస్లాం మత గ్రంథం అయిన ఖురాన్‌లో ఇలా ఉంది. "14వ శతాబ్దం వస్తుంది అప్పుడు ప్రపంచం శిథిలం అవుతుంది" భవిష్య పురాణంలో ఇలా ఉంది. "ప్రపంచం మరలే సమయంలో నాశనం అవుతుంది" ఇది శిథిలం అయ్యే సమయం. ఇది నిర్మాణం అయ్యే సమయం, ఇది యుగపరివర్తన కాలం, ఇది సంధి కాలం.

సంధికాలంలో నిర్మాణం మరియు ధ్వంసం రెండూ ఒకదాని వెంట ఒకటి ఉంటాయి. ఒకటి నిర్మింపబడుతూ ఉంటుంది. ఒకటి ధ్వంసం అవుతూ ఉంటుంది. ఇల్లు నిర్మించేటప్పుడు పునాదులు తవ్వుతూ ఉంటారు. రెండోవైపు గోడలు కడుతూ ఉంటారు. ఒకవైపు పునాదులు త్రవ్వేపని ప్రారంభం అవుతుంది. రెండవవైపు వాని నిర్మాణం ప్రారంభం అవుతుంది. నిర్మాణం మరియు శిథిలం రెండూ ఒకదానితో మరొకటి జరుగుతూ ఉంటాయి. బిడ్డ జన్మించేటప్పుడు మంత్రసాని అవసరం ఉంటుంది. నర్స్ అవసరం ఉంటుంది. ఇదేవిధంగా పరివర్తన సమయంలో ఎంతోమంది పర్యవేక్షించవలసిన అవసరం ఉంటుంది. మీకు తెలియదు ప్రకృతికి కోపం వస్తే కొన్ని ప్రదేశాలలో వరదలు, మరికొన్ని ప్రదేశాలలో అతివృష్టి, కొన్ని ప్రదేశాలలో అనావృష్టి సంభవిస్తాయి. కొన్నిచోట్ల తుఫాను సంభవిస్తుంది. కొన్నిచోట్ల భూకంపం వస్తుంది. ఈ విధంగా ప్రకృతి తన కోపాన్ని మనపై చూపిస్తుంది. ఇప్పుడు వాతావరణం ఎలా అయిపోయిందంటే కొంతమంది పిల్లలు పుడుతూ

వున్నారు. వీరు జన్మతఃకు సంస్కారులు. వీరు తల్లిమాట వినరు. ఉపాధ్యాయుల మాట వినరు. వీరు పెరిగి పెద్దయిన తరువాత ఇంకెలాంటి వ్యర్థమైన పనులు చేస్తారో? ఇదంతా చెడు వాతావరణం యొక్క ప్రభావం.

దీనినుండి రక్షించటానికి, వాతావరణాన్ని పరిశుభ్రపరచటానికి మేము ఒక పనిని ప్రారంభించాం. దీని బాధ్యత కొంత మీపై పెట్టాం. కొంత బాధ్యత మేం వహించాం. మేమేవిధంగా బాధ్యత వహించాం? భగీరథుడు తపస్సు చేయటం వలన ఏం జరిగింది? స్వర్గంలో ఉండే గంగ భూలోకానికి వచ్చింది. గంగ నేలపై ప్రవహించటంతోనే నేలంతా పచ్చదనం సంతరించుకున్నది. వృక్షాలు జనించాయి. భగీరథుడు ఏ విధంగా తపస్సు చేశాడో అదే విధంగా నేను కూడా తపస్సు చేశాను. ఒకానొక సమయంలో స్వర్గలోక అధికారం కొరకు దేవతలను రాక్షసులు బాధించేవారు. దేవతలు బ్రహ్మ దగ్గరికి వెళ్ళారు. బ్రహ్మ "భూమిపై దధీచి పేరు గల ఒక మహర్షి ఉన్నాడు. అతని అస్థికలతో ఇంద్రునికి వజ్రాయుధం తయారు చేయండి. దానితో రాక్షసులను ఓడించడం సులభమౌతుంది" అని చెప్పాడు. దేవతలు ఆ విధంగానే చేశారు. దధీచి ఎంత గొప్పగా తపస్సు చేసెనంటే అతని ఎముకలతో తయారు చేసిన వజ్రాయుధంతో వృత్తాసురుని వంటి (వృత్తాసురుడంటే లోకమంతటికీ భయం) రాక్షసుని కూడా వధించగలిగారు. నేను కూడా అలాగే చేశాను. నేను రెండు"సంవత్సరాలు" మౌనవ్రతం పాటించాను. ఏకాంతంగా నివసించాను. ఈ విధంగా నా తపస్సు, ఏకాంత సేవనం సాగాయి.

ఇదంతా నా బాధ్యత, మరి మీ బాధ్యత ఏమిటి? మీరు కూడా కొంచెం చేయాలి. మీరు చేయకపోతే అప్పుడు? రాణీ ఈగ పిల్లల కొరకు తేనెతుట్టెను ఏర్పాటు చేస్తుంది. ఒంటరిగా చేస్తుందా? మిగతా ఈగలు తిరిగి తిరిగి అక్కడక్కడా ఉన్న పూలనుండి మకరందాన్ని తీసుకుని వస్తాయి. సేనాపతి ఉంటాడు. అతను యుద్ధం చేస్తాడు. అయితే ఒంటరిగా చేస్తాడా? అతని వెంట సిపాయిలు ఉంటారు. లంకకు వెళ్ళేముందు వారధిని నిర్మించారు. రామ లక్ష్మణులిరువురే నిర్మించారా? వారితో ఎలుగుబంటి, వానరులు కూడా ఉన్నారు. మహాభారతంలో అర్జునుడు యుద్ధం చేశాడు ఒంటరిగా చేశాడా? లేదు అతనితో చాలామంది సహచరులు ఉన్నారు. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరిని ఒంటరిగా ఎత్తాడా? అతనితో పాటూ అతని అనుచరులు ఉన్నారు. ధర్మ పరివర్తన చక్రాన్ని బుద్ధుడు ఒంటరిగా చేశాడా? బౌద్ధ భిక్షువులు అతని వెంట ఉన్నారు. గాంధీజీ సత్యాగ్రహాన్ని చేసి స్వరాజ్యాన్ని సంపాదించారు. అయితే అతని వెంట కొన్ని వేల మంది ఉన్నారు. ఇదే విధంగా నా తపశ్చర్య కొనసాగుతోంది. అయితే ఇది ఒంటరిగా కొనసాగుతుందా? నా కుటుంబ సభ్యుల, సోదరుల, నా అల్లుళ్ళ,





నా పిల్లల, నా పూర్వీకుల, అన్ని వయస్సులు కల సభ్యుల సహకారంతో ఈ పని జరగాలి. ఇది నా 75వ సంవత్సరం. ఈ సంవత్సరం నేను నా కర్యకర్తలకు కొన్ని పనులు అప్పగించాలి అనుకుంటున్నాను ఏ యే పనులు అప్పగించాలి?

మొదటి పని మేము నలందా విశ్వవిద్యాలయం వంటి, తక్షశిల విశ్వవిద్యాలయం వంటి శిక్షణ ధర్మ ప్రచారక సంస్థలు ఏర్పాటు చేయాలి అనుకుంటున్నాం. ఇది చాలా పెద్ద పని. ఈ ప్రపంచంలో త్రాగటాన్ని నేర్పించేవాళ్ళు, వ్యభిచారాన్ని నేర్పించేవాళ్ళున్నారు. ఎవరూ మంచి పనులను నేర్పించరు. మంచి పనులను నేర్పించటానికి నాకు లక్షమంది కావాలి. గాంధీజీ వందమంది వ్యక్తులు ఉంటే నా పనులు జరుగుతాయి అని చెప్పేవారట కానీ నాకు వీలు కాదు. ఎందుకంటే భారతదేశంలో 7 లక్షల గ్రామాలున్నాయి. ఒకొక్కక్క వ్యక్తికీ 7 గ్రామాలు ఇచ్చినప్పటికీ, లక్షమంది కంటే తక్కువమంది ఉంటే సరిపోదు. 7 లక్షల మంది ప్రచారకులను నేను తయారు చేయదలిచాను. దీని కొరకు మీ పరిచయస్థులను, మిత్రులను, కుటుంబసభ్యులను ఒక్కొక్కరిని ట్రైనింగ్ కొరకు పంపించండి. నేను ఒక నెలలో అంతా నేర్పించి వారిని సమర్ధవంతులుగా తయారు చేస్తాను. సంగీతం ద్వారా నూతన యుగ సందేశాన్ని వారు ఇవ్వగలిగేటట్లు వారిని తయారు చేస్తాను.

నా శిక్షణ వ్యాఖ్యాన ప్రధానమైనది కాదు. సంగీత ప్రధానమైనది. విషయాన్ని పాట రూపంలో చేసి నేను చెప్తాను. మీరు ఒక పని చేయండి. చురుకైన వారిని, సమయదానం చేయగలిగిన వారిని సేవాభావం కలిగిన వారిని నేర్చుకోవాలనే అభిలాష కల వారిని ఇక్కడకు పంపించండి. వృద్ధులను రోగులను పంపిస్తే వారు ఏం నేర్చుకోగలరు? వాళ్ళు చదవలేరు. ఏమీ చూడలేరు. అటువంటి వ్యక్తులను ఏం చేసుకోగలం? మీరు ఇక్కడకు పంపించే చురుకైన వ్యక్తికి మీరు ఒక విన్నపం చేయాలి. అతడు ఇక్కడనుండి వెళ్ళిన తరువాత ఒక విద్యాలయాన్ని ఏర్పరచాలి. అది ప్రచార విద్యాలయం కావాలి. అక్కడ సంగీతం నేర్పించాలి. ప్రవచనం ఇవ్వటం నేర్పించబడాలి. నేను మొదట నలందా విశ్వవిద్యాలయం తక్షశిల విశ్వ విద్యాయలం పద్ధతిలో లక్ష ప్రచారకులను తయారు చేస్తాను. ఆ ప్రచారకుల ద్వారా ప్రతి వ్యక్తి తన కర్తవ్యం ఏమిటి? తనేం చేయాలి? అని ఆలోచించే వాతావరణాన్ని కల్పింస్తాం. ప్రజ్ఞా శిక్షణ విద్యాలయాల గురించి అఖండ జ్యోతి సంపాదకీయాలలో వ్రాయబడి ఉంది. ఎన్నోచోట్ల చెప్పాను కూడా. మీ గ్రామంలో కూడా ఒక విద్యాయలం నిర్మించాలి. అక్కడ సంగీతంతో కూడిన ఒక టీం ఉండాలి. ఒక వ్యక్తి మాత్రమే పాట పాడితే సరిపోదు. ఎంతోమంది వ్యక్తులు కలసి గ్రూపుగా ఏర్పడి తమ ఆలోచన పాటద్వారా విస్తరింపజేయాలి. ఇది మొదటి పని.

రెండవపని? రెండవ పనిగా లక్షయజ్ఞాలు చేయాలని నేను నిశ్చయించుకున్నాను అవును లక్ష. ఎలా? అమావాస్య, పౌర్ణమి, ఏకాదశి, ఆదివారం ఇలా ఏదో ఒక రోజు మీకు వీలయిన రోజు యజ్ఞం చేయాలని నిర్ణయించుకోండి. ఆ రోజు ఐదు కుండాలు తయారు చేయండి. హవనం చేయండి. హవనమును మేము ఎంతో సులువు చేశాం. ఎంతో ఖర్చవుతుంది. ఎందరో పండితులు వస్తారు, ఎంతో దక్షిణ తీసుకుంటారు అనేది లేదు. ఎలాంటి దక్షిణా తీసుకోరు. మీరంతా కలసి శ్లోకాలు ఉచ్చరించండి. కుండాలు ఏర్పరచ వలసిన అవసరం కూడా లేదు. చతురస్రంగా ఉన్న వేదికను ఏర్పరచండి. ఇది 24 అంగుళముల పొడవు. 24 అంగుళముల వెడల్పు. 3 అంగుళముల ఎత్తు ఉండాలి. ఈ వేదికపై ముగ్గువేసి పూజాస్థలంగా తయారు చేసి హవనం చేయండి. హవన సామాగ్రి మీ దగ్గర లేనట్లయితే, బెల్లం నెయ్యి కలిపి ఉండలుగా చేసి ఒక్కొక్క ఉండను హవనం చేస్తూ ఉండండి. దీని సుగంధం వలన వాతావరణం అంతా సుగంధభరితం అవుతుంది. పవిత్రం అవుతుంది. ఎందుకంటే, బెల్లం, నెయ్యి, మనుషుల అనారోగ్యాన్ని తొలగించటానికి అవసర మైన గుణాలన్నీ ఉన్నాయి. ఇవి హవన సామాగ్రిలో కూడా లభిస్తాయి. ధాన్యం, గోధుమలను హోమం చేయమని చెప్పలేదు. నువ్వులను వేయమని అనలేదు. బియ్యాన్ని వేయమని చెప్పలేదు. ధాన్యాన్ని వేయటాన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తాను. ఈ వస్తువులను వేయవలసిన అవసరం లేదు.

దీనితోపాటూ జన్మదినం కూడా జరపాలి. గాయత్రిపరివార్‌లో 24 లక్షల మంది కలరు. ఈ వ్యక్తులందరి జన్మదినం జరిపితే 24 లక్షల జన్మదినాలు జరుగుతాయి. యజ్ఞం అంటే నా ఉద్దేశ్యంలో ఆడంబరాలు, భారీ అట్టహాసాలు కాదు. పెద్ద పెద్ద సమూహాలు కానీ, వందల కొలదీ యజ్ఞకుండాలు కానే కాదు. ఈకాలంలో యజ్ఞం అంటే చాలా ఖర్చుతో కూడుకుని ఉన్నది. పెద్ద యజ్ఞంలో ఎంత సామాను ఖర్చవుతుంది. ప్రజల వద్ద చందాలు వసూలు చేసిన ధనం దుర్వినియోగం అవుతుంది. దీనిని నేను పూర్తిగా వ్యతిరేకి స్తాను. కొంతమంది నా దగ్గరకు వచ్చారు, వచ్చి "మేము వంద కుండాల యజ్ఞాన్ని చేస్తాం" అన్నారు. మేము "ఒక్కసారే వద్దు" అని చెప్పాం. ఐదు కుండాల కంటే ఎక్కువ చేయవద్దు. మీరు ఐదు కుండాల యజ్ఞ వేదికను ఏర్పరచి, వానితో మీకు వచ్చిన ఒకటి రెండు రూపాయలతో హవనం బాగా చేయగలరు. ఈ ప్రకారంగా ఒక లక్ష హవనాలను ఈ సంవత్సరంలో తప్పకుండా పూర్తి చేస్తారు. ప్రపంచ చరిత్రలో లక్షకుండాలలో హవనం చేయటం ఒక అద్భుతమైన విషయం. దీనికి ఒక పద్ధతి ప్రతి ప్రదేశంలో నెలకు ఒకసారి ఐదు కుండాలలో హవనం చేయటం, అందరి జన్మదినాలు జరపటం ఇందులో సంగీతం,





ప్రవచనం, ప్రజ్ఞాపురాణం జరుగుతుంది చాలు. నెల అంతా సమ్మేళనం, ఐదు కుండాల యజ్ఞం చాలు.

ఈ విధంగా లక్ష యజ్ఞాలు చేయించటం నా ప్రణాళిక. నా దగ్గర బండ్లు ఉన్నాయి. ఇక్కడ నుండి వాహనాలతో ప్రచారకులను గుంపులుగా పంపిస్తాము. వాహనాలపై ప్రచారకుల సమూహాన్ని, ఎక్కడ పెద్ద పెద్ద ఏర్పాట్లు అవసరమో అక్కడికి మేం పంపిస్తాం. దీనికి మీరు పెట్రోల్ ఖర్చు మినహాయించి మరేమీ ఇవ్వనక్కరలేదు. మాకార్యకర్తలు వెళ్తారు. వారికి దక్షిణ ఇవ్వాలా? లేదు అవసరం లేదు. మైక్, లౌడ్ స్పీకర్, టాప్ మొదలైనవి ఇక్కడనుండి మేం పంపిస్తాం. కానీ ఇప్పుడు కొంచెం ఆలస్యం అయింది. ఈ కాలంలో కొట్లాటలు బాగా ఎక్కువ అయ్యాయి. పంజాబ్‌లో కొట్లాటలు జరుగుతున్నాయి. హిందూ ముస్లిమ్‌లు మధ్య కొట్లాటలు జరుగుతున్నాయి. ఇప్పుడు కొట్లాటలు తగ్గి శాంతి నెల కొంటుంది. అయితే ఈ కార్యక్రమాల కోసం సమూహాలు కావాలి. భారతదేశంలో శాంతి తొందరగా నెలకొంటుంది. అది ఎంతో దూరంలో లేదు. మీకు రెండు విషయాలు అర్థమ య్యాయా? లేదా? మొదటి పని ప్రజ్ఞా ప్రశిక్షణ ఏర్పాట్ల కొరకు మీరు సంసిద్ధులు కావాలి. ఇక్కడ శిబిరంలో పుస్తకాలయం, సంగీత విద్యాలయం నడపాలి. ఇవి మీరు అర్థం చేసుకుంటే ఈ కార్యక్రమాలు పూర్తి అయినట్లే.

మీకు ఇవ్వబడిన మూడవ పని వృక్షాలను నాటటం. హవనం చేయటం, వృక్షాలను నాటటం దాదాపు రెండూ ఒకటే. వాతావరణంలో విషం ఎంతగానో పేరుకుపోయింది. గాలిలో నీటిలో ఎంతో విషం చేరిపోతోంది. ప్రతీ ప్రదేశంలో విషం ఉంది. ఈ విషానికి సమాధానం వృక్షాలను నాటటమే, లేదండీ! మా దగ్గర ఖాళీ ప్రదేశం లేదు. పొలం లేదు అంటారా? అప్పుడు మీరు మీ ఇంటిలోనే చిన్న తోటను నిర్మించండి. చిన్న చిన్న తులసి మొక్కలను నాటండి. మీరు శాంతికుంజ్ వస్తే మేము వనమూలికలతో ఎంత పెద్ద ఉద్యానాన్ని నిర్మించామో, దానివలన ఎంతమంది లాభాన్ని పొందుతున్నారో మీరు చూడ గలరు. మీరు కూడా ఇంట్లో వనమూలికలను సృష్టించి ప్రజలకు ఇస్తే వారి అనారోగ్యాలను నివారించవచ్చు. వాని ఆకులతో హవన సామగ్రిని కూడా తయారు చేయవచ్చు. ఈ విషయం నేను అందరితోను చెబుతున్నాను. మీరు ఒక వృక్షాన్ని నాటగలరు. ఎక్కడైనా నాటండి. మీ ఇల్లుకానీ, గవర్నమెంటువారి స్థలంలోకానీ, ఇరుగుపొరుగువారి ప్రదేశంలో కానీ నాటండి. నాటి "దీనిని నేను నాటాను, కానీ కొన్నాళ్ళుపోతే ఇది మీ స్వంతమౌతుంది" అని చెప్పండి. వాతవరణాన్ని పరిశుభ్రపరచటం కోసం మేము వృక్షాలను ఎక్కువగా నాటాం. ఇదే మూడవ కార్యక్రమం.

నాల్గవ కార్యక్రమం ఏమిటంటే, ముందు నిర్మించిన శక్తి పీఠాలన్నీ చాలా పెద్దవి. వాటి నిర్మాణానికి లక్షల రూపాయలు ఖర్చయినవి. లక్షల రూపాయలు ఖర్చయినప్పటికీ దానికి సరిపడిన పని జరగలేదు. ఇప్పుడు వాటి స్థానంలో మీరు అద్దెకు ఒక ఇల్లు తీసుకోండి, లేదా సత్రాలు ఖాళీగా ఉంటాయి. వానిలో మీరు రెండు గదులు అడగండి. ఎవరైనా పెద్దవాళ్ళ దగ్గరకు వెళ్ళి మీరు నాలుగు గంటలు మాకు ఈ గదులను ఇస్తే ఇందులో మేం పెద్దవాళ్ళకు, చిన్నవాళ్ళకు విద్యను బోధిస్తాం. ప్రజ్ఞా ప్రశిక్షణ కూడా జరుపుతాం, మాకు నాలుగు గంటలు ఇవ్వండి. మిగతా సమయాన్ని మీరు మీ పనుల కొరకు వినియోగించండి" అని చెప్పండి. అలా అయితే మీరు కోరకున్న ఇల్లు మీకు లభ్యమౌతుంది. ఒకవేళ లభించినట్లయితే చిన్న పెంకుటిల్లు కానీ, పూరిల్లుకానీ నిర్మించండి. ఇందులో పాతిక నుండి ముప్పై మంది వరకు కూర్చొనగలుగుతారు.

శక్తి పీఠాలకు నేను ఒక క్రొత్త రూపాన్ని ఇచ్చాను. ఈ శక్తి పీఠాలు 100 రూపాయలతో కూడా నిర్మించవచ్చు. ఇందులో మీరు గాయత్రిమాత ఫొటోను ఒకటి ఉంచండి. అందరూ దానికి నమస్కరించి, అక్కడ కూర్చుని గాయత్రి మంత్రం జపిస్తే అదే శక్తిపీఠం అవుతుంది.

ఇందులో శిక్షణ కార్యక్రమాలు జరుపబడాలి అలా జరిగినట్లయితే మా జీవాత్మ ప్రసన్నమౌతుంది. శక్తి పీఠాలు నిర్మించాలన్న నా ఉద్దేశ్యం నెరవేరుతుంది. ఇది దేశం అభివృద్ధి చెందటానికి, ముందుకు వెళ్ళటానికి, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుంది. మేము వ్యక్తి ఉన్నత సంస్కారాన్ని పొందటానికి బీజాన్ని నాటుతాము. అది తరువాత వ్యక్తి నిర్మాణానికి, సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. మన శక్తిపీఠం జన జాగృతికి కేంద్రం కావాలి. నేను మీకు నాలుగు కార్యక్రమాలను గురించి చెప్పాను. ఐదవ కార్యక్రమం కూడా చెప్తే ఈ రోజు ప్రవచనం అయిపోతుంది.

ఐదవ పని ఏమిటంటే మీరు ఎప్పుడైనా హరిద్వార్ వచ్చినట్లయితే శాంతికుంజ్‌కు తప్పకుండా రండి. శాంతికుంజ్‌లో మేము ఉంటామా? అవును, దాదాపుగా అంతే. యుగసంధి సమయం ఎంతవరకూ ఉంటే అంత వరకు మాతాజీ ప్రాణం, నా ప్రాణం మా తపశ్చర్యతో పాటుగా వాతావరణంలో ఉంటాయి. ప్రపంచంలో ఎక్కడా జరగని సంఘటనలు శాంతికుంజ్‌లో జరుగుతాయి. మీరు ఇటువంటి పుణ్యక్షేత్రమును ఇంకెక్కడా చూడరు.వీనిని చూడటానికి మీరు మీ కుటుంబసభ్యులతో పాటూ రండి. శాంతికుంజ్ చాలా ఉపయోగకరమైన ప్రదేశం. వివాహం మొదలైన కార్యాల కోసం అనవసరపు ఖర్చు తగ్గించుకోవాలన్నది నా కోరిక. భారతదేశంలో పేదరికాన్ని అంతం చేయాలని నేను అనుకుంటున్నాను. పేదరికాన్ని అంతం చేయాలి అంటే మీ ఆదాయం పెరగాలి. ఆదాయం





పెరగటానికి ఒక పద్ధతి – ఖర్చును తగ్గించుకోవటం. భారతదేశంలో వివాహానికే ఎక్కువ ఖర్చు అవుతుంది. కాబట్టి మీరు ఖర్చును తగ్గించుకోండి. మీ ఇండ్లలో ఇరుగు పొరుగువారు, బంధువులు మిమ్మల్ని హైరానా పెడితే శాంతికుంజ్ వచ్చేయండి. మీరు మీ అమ్మాయి, వరుడు, అతని తల్లిదండ్రులతో ఇక్కడకు వచ్చేయండి. బండి ఖర్చులు మీకు అవుతాయి. కానీ శుభకార్యానికి ఎటువంటి ఖర్చులూ కావు. ఎవరికీ దక్షిణ ఇవ్వనక్కరలేదు. అన్నీ ఇక్కడ ఎల్లప్పుడూ తయారుగా ఉంటాయి. మీ పిల్లలకు జుత్తు తీయించటానికి అన్న ప్రాసన చేయించటానికి, విద్యారంభకార్యక్రమానికి ఇక్కడకు వచ్చేయండి.

మిత్రులారా! ఇది చాలా గొప్ప వాతావరణం కల ప్రదేశం. గంగాతీరం, హిమాలయాల సమీపం సప్తఋషుల తపోభూమి ఇది సాధనతో నిండి ఉన్న వాతావరణం ఇక్కడ అఖండ దీపం స్థాపించబడింది. అఖండ జపం నిరంతరం జరుగుతూ ఉంటుంది. నిత్యం 9 కుండాలతో యజ్ఞం జరుగుతూ ఉంటుంది. ఇవన్నీ మీకు తెలుసు. ఇవన్నీ ఇక్కడ జరగటానికి కారణం ఈ స్థానం అటువంటిది. ఇక్కడ నివసించేవారు సహజంగా తపోశక్తితో నిండి ఉంటారు. ఆధ్యాత్మికంగా శాంతికుంజ్ సాటిలేని ప్రదేశం, సప్తఋషుల తపోభూమి వద్ద గాయత్రీ మహా పుణ్యక్షేత్రం నిర్మించబడింది. ఈ ప్రదేశంలో ఇప్పటికీ విశ్వామిత్రుని సంస్కారం, చేతన, నిండి ఉన్నది. శాంతికుంజ్‌లో నివసించేవారు, బయటనుండి వచ్చేవారు అందరూ ఎంతో సాధన చేసి ఆత్మబలాన్ని పొందుతారు. అన్ని బలాల కంటే ఆత్మబలం ఎంతో ఉత్కృష్టమైనది. పరాక్రమం, తేజస్సు, వర్చస్సు దీనివలన లభిస్తాయి. ఈ వాతావరనంలో నివసించే వారికి భావానుభూతి సహజంగా వృద్ధి చెందుతుంది. ఇది ప్రత్యక్షంగా కనిపించే ఉపయోగం, పరోక్షంగా హిమాలయాలలో తపస్సు చేసిన సప్తఋషుల భావాలు ఇక్కడ ప్రసరిస్తూ ఉంటాయి. ఇక్కడి దైవశక్తి వలన ఇక్కడ నివసించేవారు ప్రేరణ పొందే అవకాశం లభిస్తుంది. కొద్ది సమయంలోనే ఎక్కువ పొందగలుగుతారు. శాంతికుంజ్‌లో జరిగే శిక్షణ దైవకృప వలన జరుగుతున్నదే. దీనిని రామాయణంలో ఉన్న పద్యం తెలుపుతుంది.

గురు గృహ గయే సుధన్ రఘురా ఈ

అలప్ కాల్ విద్యా సబ్ ఆయీ ।

స్నేహితులారా! జ్ఞానగంగ ఎక్కడ నుండి అయితే ప్రవహిస్తుందో ఆ గంగోత్రి యొక్క క్షేత్రం ఇది. గోముఖం నుండి గంగ ప్రవహిస్తుంది. శాంతికుంజ్ నుండి నాలుగువైపులా జ్ఞానమనే ప్రకాశం వెలువడుతుంది. నలువైపులా గంగ ప్రవహిస్తుంది. నలుదిక్కులా సస్యశ్యామలం చేస్తుంది. ఇక్కడ నుండి మేము నాలుగువైపులా జనరేటర్‌వలె వెలుగును

ప్రకాశింపచేస్తాం. ఇది ప్రకాశానికి కేంద్రం. ఇది సామాన్యమైనది కాదు. అసామాన్యమైనది. మీరు ఎన్నో పుణ్యక్షేత్రాలు చూసి ఉంటారు. ఎన్నోసార్లు గంగాస్నానం చేసి ఉంటారు. ఎన్నో మందిరాలు చూసి ఉంటారు. కానీ శాంతికుంజ్‌కు రెండుసార్లు కంటె ఎక్కువసార్లు రావలసిన అవసరం లేదు. మీ పరిచయస్థులకు మిత్రులకు ఒక్కసారి చెప్పండి. ఎప్పుడైనా హరిద్వార్ వస్తే శాంతికుంజ్‌కు కూడా రమ్మని. బ్రహ్మ వర్చస్సులో ఏమి జరుగుతాయి? వానిని చూడటానికి రండి, ప్రతివ్యక్తి, ప్రతిక్షణం మిషన్‌వలె పనిచేయటాన్ని మీరు ఇక్కడ చూస్తారు. ఇక్కడ ఎవరూ మిమ్మల్ని చేయి చాపి మాకు భిక్ష వేయండి, మాకు దానం ఇవ్వండి, మాకు డబ్బులివ్వండి, మాకు దక్షిణ ఇవ్వండి అని అడగరు. ఇక్కడ మీకు సేవ మాత్రమే చేస్తారు. అందువలన మీరు శాంతికుంజ్‌కు రావాలన్న కోరిక ఉంటే హరిద్వార్ వచ్చినప్పుడు శాంతికుంజ్‌ను మరచిపోకండి.

మీకు తెలిసిన వారికి కూడా శాంతికుంజ్‌కు రావటం మరచిపోవద్దని చెప్పండి. శాంతికుంజ్ గురించి మీకు చెప్పాల్సినది ఇదే.

మరొక్కసారి మీరు ఏమేం చేయాలో వినండి. మొదటిది – ఒక వ్యక్తిని, ఒక యుగశిల్పిని ఇక్కడకు పంపించాలి. అతడు ఇక్కడ ఒక నెల శిక్షణను పొందిన తరువాత అక్కడ శిక్షణను ఇవ్వగలిగి ఉండాలి. అతడు మీ ప్రదేశానికి అధ్యాపకుడు అవుతాడు. అప్పుడు మీకు నన్ను మళ్ళీ పిలవవలసిన అవసరం ఉండదు. అతని ద్వారానే మీరు మీ పనులన్నింటినీ చేసుకోవచ్చు. ప్రజ్ఞా ప్రశిక్షణ విద్యాలయాలు లక్ష శాఖలు ఉండాలి. మీరు అక్కడ ఐదు కుండాలతో హవనం చేయటానికి ఏర్పాటు చేయండి. ప్రతి వ్యక్తి జన్మదినానికి యజ్ఞం చేయండి.

స్నేహితులారా! మీకు నేను చెప్పే మరొక విషయం ఏమిటంటే మీరు చెట్లని నాటండి. ఎన్ని చెట్లు నాటగలిగితే అన్ని చెట్లు నాటండి. మీ పూర్వీకుల పేరు మీద చెట్లు నాటి పుణ్యాన్ని పెంపొందింప చేసుకోండి. మీరు ఆ చెట్లను పొలాలలో నాటండి. మీ ఇంటి ఆవరణలో నాటండి. నిరుపయోగంగా ఉన్న వాతావరణం వలన ఉపయోగాన్ని పొందండి. మీరు ఇక్కడ ఉన్న బ్రహ్మవర్చస్సు పరిశోధనా సంస్థలు చూసి ఇక్కడ ఎంత ఎక్కువ రీసెర్చి జరుగుతుందో చూడండి. ఇక్కడ తొమ్మిది కుండీల యజ్ఞం ఎలా జరుగుతుందో చూడండి. హిమాలయాల మందిరం ఎలా ఏర్పడినదో చూడండి. సాధువులు ఏం చేస్తున్నారో చూడండి. బ్రహ్మచారి అని ఎవరిని అంటారు? ఎవరైతే తమ ఇంటిని వదిలేసి, వేల రూపాయల ఉద్యోగాన్ని వదిలేసి రాత్రి పగలు పని చేస్తారో వారిని అంటారు. మీరు వీటన్నింటినీ చూడండి. మీరు నేను చెప్పిన ఈ నాలుగైదు అంశాల పట్ల శ్రద్ధ వహిస్తారని నేను ఆశిస్తాను. మీరు ఇవన్నీ చేసినట్లయితే, నేను మీకుమిత్రుడను అనుకోండి. నా చేతితో చేతిని కలిపి,





నా అడుగులో అడుగు వేసిన వారు నాకు సోదరుడు, నా కుటుంబీకుడు ఇవన్నీ మీరు చేస్తారన్న నమ్మకం నాకుంది. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

## సత్యాగ్రహిగా మారిన రాజకుమారి

కపూర్ థల మహారాజు యొక్క ఏకైక సంతానం అమృతకౌర్. స్వదేశంలో విద్యకు లోటు లేకపోయినా, ఈమె విదేశీ ప్రగతి, అక్కడి ప్రజల దీక్ష ప్రత్యక్షంగా చూడాలని కోరుకున్నది. అందువల్ల తండ్రి ఈమెను ఇంగ్లండుకు పంపించాడు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదివిందేగాని ఆమెకక్కడ నేర్చుకోదగినదేమీ కనిపించలేదు. కొంతకాలం చూచి స్వదేశానికి తిరిగి వచ్చింది. సర్. ఆర్మాన్‌సింహ, గోపాలకృష్ణ గోఖలే ఈమెకు మంచి మిత్రులు. వారితో కలసి స్వాతంత్ర్య సమరంలో పాల్గొని తనదైన ప్రత్యేక పద్ధతిలో ప్రయత్నాలు మొదలుపెట్టింది.

ఒక శుభ దినాన ఈమెకు బాపూతో పరిచయమయ్యింది. తన పూర్తి జీవితాన్ని రాష్ట్ర కళ్యాణానికి సమర్పించుకున్నది. రాజకుమార్తె అయి వుండి బ్రహ్మచారిణిగా అనేక కష్టాలకు ఎదురు నిలిచి తరచుగా జైలు జీవితాన్ని గడిపింది. స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషి చేసింది. పది సంవత్సరాలు గాంధీగారి దగ్గర సెక్రటరీగా పనిచేసింది. మహిళోద్ధరణ పరిషత్తు మొదలు పెట్టిన కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించేది. రెండు మార్లు ఆరోగ్యశాఖా మంత్రిగా ఎన్నుకోబడింది. తండ్రి రాజ్యానికి వారసురాలిగా మహారాణిగా జీవించవలసిన రాజకుమారి తన సేవా కార్యక్రమాల ముందు రాణివాసానికి వెలలేదని నిరూపించింది.

*ప్రజ్ఞా పురాణం – శిశు నిర్మాణ ప్రకరణం*

# సమయదానం సర్వశ్రేష్ఠమైనది

(వసంత పంచమి 1977లో యివ్వబడిన ప్రవచనం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రయోదయాత్॥

సోదరులారా! దేవీ స్వరూపులారా! సమయం అందరికీ సమానంగా ఉంటుంది. దానిని సక్రమంగా వినియోగించుకునే వారే సంతోషంగా జీవించగలుగుతారు. మిగిలిన వారు పశువుల వలె పొట్టనింపుకోవటం లోను, పిల్లల్ని కనటంలోనూ నిమగ్నం అవుతారు. ఈ రెండు పనులలో క్రిమికీటకాలూ పశువులు మనుష్యులూ ఒకే విధంగా సమయాన్ని వెచ్చిస్తాయి. అయితే సౌభాగ్యవంతులు కావటం వానిపై అధారపడుతుంది. ఎవరైతే అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటారో వారే ఆ పని చేయగలరు.

రైలు సరిఅయిన సమయానికి వస్తుంది. మీరు టైంకి ప్లాట్‌పారం మీదకు చేరితే ఆ రైలులో ప్రయాణం చేయగలుగుతారు. సమయం దాటిన తరువాత వస్తే 24 గంటలు నిరీక్షించవలసి వస్తుంది. రేపు మళ్ళీ బండి వస్తుంది. సమయం పట్ల మనం ఎల్లప్పుడూ శ్రద్ధచూపించాలి. విత్తనాలు నాటటానికి ఒక నిశ్చితమైన సమయం ఉంటుంది. ఆ సమయం దాటిన తరువాత మీరు ఎన్ని విత్తనాలు నాటినా, సరిగ్గానే నాటినా, అవి ఫలవంతం కావు. మీకు ఆదాయాన్నివ్వవు. కాబట్టి విత్తనాలను సరి అయిన సమయంలో నాటాలి. పంటలను కోయటానికి కూడా ఒక నిశ్చితమైన సమయం ఉంటుంది. ఆసమయంలో కోస్తేనే ధాన్యం మీ ఇంటికి వస్తుంది. పదిహేనురోజులో నెలరోజులో గడచిన తరువాత కోస్తే మీ చేతికి తక్కు వ ధాన్యం వస్తుంది.

జీవితంలో ఎన్నో అవకాశాలు వస్తాయి. ఎలా అంటే – మీ ప్రక్కింట్లో ఎవరో మరణిస్తారు. ఆ ఇంటిలోని వ్యక్తి వచ్చి మిమ్ము పిలుస్తాడు. ఈరోజు నాకు వీలుకాదు. ఎల్లుండి తప్పకుండా వస్తాను అని. అయితే ఆ వ్యక్తి జీవితాంతం ఒకే అభిప్రాయంతో ఉంటాడు. అది, మా అమ్మ చనిపోతే అతడు రాలేదు. "అతడు రాలేదు". ఏ పని చేసినా ఫలితం ఉండదు. ఎక్కడో వివాహం జరుగుతుంది ఆ వ్యక్తి వచ్చి మిమ్ము పిలుస్తాడు. "అందరూ వచ్చారు. మీరు కూడా రండి". అని, మీరు పదిహేను రోజుల తరువాత వస్తానండీ ఈ టైంలో నేను రాలేను. ఇప్పుడు నాకు సెలవులేదు. చాలా పని ఉంది. అని అంటారు. జీవితం అంతా, వివాహానికి హాజరు కావటానికి సమయం లేదు అన్న పేరుతోనే

**నగరం కానీ, అరణ్యం కానీ, జ్ఞానులు నివసించే చోటు తీర్థస్థలిగా మారితీరుతుంది.**



గడుపవలసి వస్తుంది. ఇంటిలో పిల్లలు పుడతారు. ఇంట్లో ఆడవాళ్ళు, పొరుగు స్త్రీలు అందరూ కోడలు ఎటువంటి కష్టం లేకుండా బిడ్డను కనేటట్లు చూస్తారు. వారు సరిఅయిన సమయానికి వస్తే పరవాలేదు. అలాకాకుండా బిడ్డ పుట్టిన తరువాత వచ్చి అరె మేం బాగా అలసిపోయాం, నిద్రపోయాం, అందుకే రాలేకపోయాం అంటే

కాలానికి చాలా విలువ ఉంది. సమయాన్ని సరిగ్గా వినియోగించుకున్న వ్యక్తే తెలివైనవాడు. అతడే ఆనందమయ జీవితాన్ని గడుపుతాడు. మీకు కూడా ఈ సమయం చాలా విలువైనది. మీరు ఈ సమయాన్ని గుర్తించి సరిగ్గా వినియోగించుకుంటే మీరు అదృష్టవంతులు కాగలరు. ఈ జీవితాన్ని సార్ధకం చేసుకోగలగుతారు. సమయం అనే సంపదను మీరు సరిగ్గా వినియోగించుకోకుంటే పశ్చాత్తాపడటం తప్ప మరేమీ చేయలేరు. ఇది చాలా విలువైన సమయం ఎంత విలువైన సమయం? ఇది ఎటువంటి సమయం అంటే ఒకసారి రామచంద్రునికి కష్టం వచ్చింది. అతను వానరులను హనుమంతుని సుగ్రీవుని సహాయం చేయుమని అడిగాడు. రామచంద్రునికి సహాయం చేయటానికి హనుమంతుడు వెళ్ళాడు. హనుమంతుడు కూడా దాసుడే అతడు సుగ్రీవుని వద్ద పనిచేస్తున్నాడు. ఏవిధంగా గడుపుతున్నప్పటికీ రాముని పిలుపు వినపడగానే అవకాశాన్ని గుర్తించటం వలన ఏం జరిగింది? అతడు చాలా గొప్ప వాడయ్యాడు. అతను కొండల్ని పెళ్ళగించెను. సముద్రాలను దాటి లంకనుచేరి సీతను చూశాడు. రామరాజ్యస్థాపన కొరకు తన జీవితాన్ని అర్పించి, జీవితాన్ని ధన్యం చేసుకున్నాడు. ఇప్పుడు ప్రతిచోటా అతనికి పూజలు జరుగుతున్నాయి. రాముడు పిలిచినప్పుడు హనుమంతుడు నాకిప్పుడు సమయంలేదు. సంవత్సరం దాటిన తరువాత చూస్తాను. ఇప్పుడు నాకు సెలవులేదు అని అంటే హనుమంతుడు ఈరోజు పూజలందుకునేవాడు కాదు.

ఎవరైతే అవకాశాన్ని ఉపయోగించుకుంటారో వారు ధన్యులు కాగలరు. అయితే ఆ సమయం ఎటువంటిది? మనిషి భగవంతుని పిలుస్తాడు. అది సామాన్యమైన సమయం. భగవంతుడు మనిషిని పిలుస్తాడు. అది అసామాన్యమైన సమయం. మానవులు తమ కష్టాలను దూరం చేసుకోవటానికి భగవంతుని పిలుస్తారు. ధనం ఇవ్వమని పిల్ల నివ్వమని తగవుల నుండి కాపాడమని అనారోగ్యాన్ని దూరం చేయమని పిలుస్తారు. అయితే అటువంటి వారికి భగవంతుడు ఏమీ ఇవ్వడు. ఒక్కొక్కసారి గొప్ప అవకాశాలు వినియోగించుకుంటే వ్యక్తి ధన్యుడవుతాడు. దశరధుని వద్దకు విశ్వామిత్రుడు వచ్చాడు. ఏం అడగటానికి వచ్చాడు. పిల్లల్ని అడగటానికి వచ్చాడు. "యజ్ఞాలను రక్షించటానికి వీరి అవసరం చాలా ఉంది". అని అతడు చెప్పెను. విశ్వామిత్రుడే స్వయంగా రాక్షసులతో యుద్ధం చేయగలడు అతడు

**అనర్గళ ప్రచారం చేసే వారెక్కువగా ఉన్నచోట బుద్ధిమంతులు నోరు మూసుకు కూర్చోటం ఉచితం.**

కూడా రాజే. తన జీవితంలో అతడు ఎన్నో యుద్ధాలు చేశాడు. అతను కూడా రాక్షసులను చంపగలడు. కానీ అంతడు స్వయంగా చంపడు. ఎందుకంటే ఋషి ధర్మం వేరు. ఋషులు మానసిక సంతులనాన్ని పాటించాలి. ఋషులు క్షమాగుణాన్ని కలిగి ఉండాలి. అయితే రాక్షసులను చంపటానికి వేరెవరైనా కావాలి. వారు లేకపోతే పని జరగదు. ఋషులు యుద్ధం చేయరు. ఇతరులచే యుద్ధం చేయిస్తారు.

దశరథుడు ముందు నా పిల్లలు నా దగ్గర ఉండాలి. నాదగ్గర పెరిగి పెద్దవాళ్ళవుతారు. నాకు సేవ చేస్తారు. నా ఇంటిని చూస్తారు. ఋషి దగ్గరకు ఎందుకు పంపించాలి అని ఆలోచించాడు. తరువాత అతను గురువు వశిష్ఠుని సలహా అడిగాడు. అతడు 'విశ్వామిత్రుడు ఇప్పుడు అడగటానికి వచ్చాడు. వారు మళ్ళీ మళ్ళీ రారు. మహర్షులకు సహాయం చేయటానికే మనం ఉన్నాం. ఇప్పుడు అతనికి సహాయం చేస్తే తమ పిల్లలు ధన్యులౌవుతారు. ఇటువంటి అవకాశం మళ్ళారాదు. కాబట్టి మీరు సంతోషంగా మీ పిల్లలను పంపించవచ్చు' అని చెప్పాడు. అప్పుడు దశరథ మహారాజు తన పిల్లలను విశ్వామిత్రుని కూడా పంపించాడు.

తరువాత ఏమి జరిగింది? విశ్వామిత్రునితో వెళ్ళిన తరువాత వారిద్దరికీ చాలా మేలు జరిగింది. వారికి ఋషులు ఎన్నో విద్యలు నేర్పారు. అమోఘమైన అస్త్రశస్త్రాలు ప్రదానం చేశారు. శంకరుని ధనస్సు విరవటం ఎవరికైనా చాలా కష్టం అందులో శ్రీరామచంద్రుడు విజయం సాధించాడు. మాగురువుగారి ధనస్సు ఎవరు విరిచారు? అని పరశురాముడు ఎంతో కోపించాడు. సీతాదేవితో రాముని వివాహం జరిగింది. లంకను నాశనం చేయటంలో రాక్షసులందరినీ నిర్మూలించటంలో రాముడు సఫలం అయ్యాడు. రామరాజ్యాన్ని స్థాపించాడు. ఇవన్నీ ఎలా జరిగాయి? ఒకవేళ రాముడు, రాకుమారునిగానే ఉంటే ఇవన్నీ సాధ్యమయ్యేవి కావేమో! విశ్వామిత్రుని శక్తివలన, దశరథుని విజ్ఞత వల్లనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. సరి అయిన సమయంలో తన పిల్లల్ని ఇవ్వడం వలన ఏమి నష్టం జరిగింది? దశరథ మహారాజు వశిష్ఠుని ఆజ్ఞను శిరసావహించాడు. దీని వలన గురువు తృప్తిచెందాడు. దశరథుడు తృప్తి చెందాడు. విశ్వామిత్రుడు తృప్తి చెందాడు. రామాయణాన్ని రచించిన వాల్మీకి, రామచంద్రుడు తృప్తి చెందారు. రాముడు విశ్వామిత్రునితో వెళ్ళకపోతే ఆసమయాన్ని ఆయోధ్యలోనే గడిపి ఉంటే రాజయ్యేవాడు. మనుషులతో, మనుమరాళ్ళతో గడిపి ఉండేవాడు. అప్పుడు పరశురాముని పేరు, రామచంద్రునిపేరు, మీకూ మాకు తెలిసి ఉండేది కాదు. రామాలయాలు నిర్మించుకొనేవారము కాదు. రామాయణం రచించబడేది కాదు. అవకాశాన్ని వశిష్ఠముని గుర్తించాడు. అందరూ దానివలన లాభాన్ని పొందారు. దానివలన అందరూ ధన్యులయ్యారు.

ఇంకా కొంచెం ఉంది వినండి. ఇక్కడ ఏం ఉంది? ఇది చాలా అసాధారణమైన విషయం.





దేవతల రాజు ఇంద్రుడు దధీచి ఎముకలు అడగటానికి వచ్చాడు. సరి అయిన అవకాశాన్ని గుర్తించి ఇవ్వాలా వద్దా అని ఆలోచించాడు. జ్వరం వస్తే వ్యక్తి మరణించవచ్చు ఏక్సిడెంట్‌తో మరణించవచ్చు. రైలు కింద పడితే ఎముకలు విరిగి పోవచ్చు. ప్రతిరోజు ఎన్నో హత్యలు జరుగుతూ ఉంటాయి. ఇలా ఆలోచించి ఒక మంచి పనికోసం తన ఎముకలు దానం చేశాడు. అందువల్ల జరిగిన గొప్ప పరిణామం ఏమిటి? దధీచి మహర్షి ధన్యుడయ్యాడు. ఇంద్రుడు కూడా ధన్యుడయ్యాడు. వృత్రాసురుని వంటి భయంకరమైన రాక్షసుడు మరణించటం వలన ప్రపంచమంతా ధన్యమైంది. దేవతలు కూడా ధన్యులయ్యారు. దానికంతటికీ కారణం దధీచి సరిఅయిన అవకాశాన్ని సరి అయిన సమయంలో గుర్తించటమే.

ఇంకేదన్నా సంఘటన చెప్పండి. నేను మీకు ఎవరెవరి గురించిన విషయాలు చెప్పాను. ఎవరైతే సరి అయిన సమయంలో సరి అయిన పని చేశారో వారి గురించి చెప్పాను. ఒకరోజు రామకృష్ణ పరమహంస ఒక పిల్లవానివద్దకు వెళ్ళాడు. వెళ్ళి నరేంద్రా! నాకు ఇప్పుడు నీతో చాలా అవసరం ఉంది. ఒకసారి నాతోరా! అని పిలిచెను. అప్పుడు నరేంద్రుడు అలాగే స్వామీజీ నేడు మీతో వస్తాను. మీరు ఎక్కడకి వెళ్ళమంటే అక్కడికి వెళ్తాను, అని చెప్పి రామకృష్ణ పరమహంసతో కలిసి వెళ్ళాడు. వివేకానందుడు స్వయంగా వెళ్ళలేదు. రామకృష్ణపరమహంస అతని ఇంటికి వెళ్ళి తనతో రమ్మని పిలిచాడు. ఎన్నోసార్లు భగవంతుడే అడుగుతాడు. భగవంతుడు అడగటానికి వచ్చాడు.

బలిచక్రవర్తి సింహాసనం పైకూర్చుని ఉండగా భగవంతుడు వామన రూపంలో వచ్చాడు. భగవంతుడు చాలా చిన్నవాడయ్యాడు బలి పెద్ద వానిగా ఉన్నాడు. ఇటువంటి అవకాశాలు ఎన్నిసార్లు వస్తాయి? చాణుక్యుడు కూడా అలాగే చేశాడు అతడు చంద్రగుప్తుని వెతుక్కుంటూ అతనింటికి వెళ్ళి "నాకు నీతో పని ఉన్నది, నిన్ను చక్రవర్తిని చేయాలి, భారతదేశాన్ని అభివృద్ధిచేయాలి. నా ఉద్దేశ్యాన్ని నెరవేర్చటం కొరకు. నీ జీవితాన్ని నాకివ్వాలి" అన్నాడు. అప్పుడు చంద్రగుప్తుడు" నాకు ఉద్యోగం ఉంది. వివాహం కావాలి. పిల్లలు పుడుతారు అని అంటే భారతదేశం ఇంత సౌభాగ్యవంతంగా ఉండేదికాదు. ఎవరైతే సరి అయిన అవకాశాన్ని గుర్తించి, వినియోగించుకుంటారో వారినే అదృష్టం వరిస్తుంది.

ఇంకా ఎవరెవరి గురించి చెప్పాలి? నేను మీకు ఎంతో మంది గురించి కథలు వినిపించగలను. ఇంకా ఏయే విషయాలు వింటారు మీరు? నేను మీకు చెప్తాను. రామదాసు ఒక పిల్లవాడిని పట్టుకున్నాడు. ఆ పిల్లవాడు ఇక్కడా అక్కడా తిరుగుతూ ఉండేవాడు. అప్పుడు రామదాసు "బాబా! నువ్వు ఛత్రపతివి కావాలి. నీకు చాలా పెద్ద పని ఉంది. అప్పుడు ఆ

అబ్బాయి. “లేదండీ మా అమ్మ ఎదురు చూస్తుంది. నాకు ఇప్పుడు వీలు కాదు. రెండు నెలల తరువాత వస్తాను, అని శివాజీ అని ఉంటే అతడు అంత గొప్పవాడు కాలేకపోయి ఉండేవాడు కదా! మీకు శివాజి గురించి చెప్పాను. చాణుక్యుని గురించి చంద్రగుప్తుని గురించి చెప్పాను. వివేకానందుని గురించి రామకృష్ణపరమహంస గురించి చెప్పాను. దశరథుని గురించి, రాముని గురించి ఋషి గురించి చెప్పాను. ఇవన్నీ మీకు ఎందుకు చెప్పానంటే సరిగ్గా అటువంటి అవకాశమే ఇప్పుడు మీ ఎదుట ఉన్నది. ఇప్పుడు మీరు దీనిని వదులుకుంటే పశ్చాత్తాప పడవలసి వస్తుంది. ఈ అవకాశము మీకు మళ్ళారాదు.

రామ రావణుల యుద్ధానికి పూర్వం ఉడుత రామచంద్రునికి వచ్చిన కష్టాన్ని గమనించి, తనకు వచ్చిన అవకాశాన్ని గుర్తించింది. అందరూ అతనికి సహాయం చేస్తున్నారు. తను కూడా సహాయం చేయాలి అనుకుంది చేసింది. జీవితాన్ని ధన్యం చేసుకుంది. అందరూ ఉడుత గురించి చెప్పుకుంటున్నారు రామాయణంలో ముఖ్యపాత్ర అయ్యింది. ఉడుత ఫోటోలు తీయబడుతున్నాయి. ఉడుత సంతానానికి అంతటికీ వెనుక భాగంపై నల్లని గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు రాముడు స్నేహ భావంతో హస్తంతో నిమిరిన గుర్తులు. ఇదంతా ఎలా జరిగిందీ, ఎందుకంటే, సరి అయిన పని చేసింది.

ఇంకా ఎవరెవరు సరి అయిన సమయాన్ని గుర్తించి భగవంతుని పనులు చేశారు. ఎలుగుబంటి కోతులు గురించి మీకు గుర్తుండే ఉంటుంది. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న యోధులు ఎవరో మీకు గుర్తుండే ఉంటుంది. వారికి ఒక సర్టిఫికేట్ లభిస్తుంది. వారికి పెన్షన్ వస్తుంది. వారిని అందరూ ఎంతో గౌరవిస్తారు. వారిని అందరూ పిలుస్తారు. ప్రయాణానికి ‘ఫ్రీపాస్’లు లభిస్తాయి. వారు స్వాతంత్ర సమరంలో పాల్గొని ఉండకపోతే ఇవన్నీ వారికి లభించి ఉండేవి కావు. ఇప్పుడు కూడా సేనానులం కావాలి. అయితే ఎలా? ఇప్పుడు మనకు ఆ అవకాశం వచ్చింది. సమయం వచ్చినప్పుడు మనం నిద్రపోతే మళ్ళీ ఆ సమయం రాదు. గౌతమబుద్ధుడు బౌద్ధ సంఘాన్ని స్థాపించాడు. ధర్మచక్రప్రవర్తన కొరకు ఆ సంఘంలో ఉన్నవారు ఎంతో సాయపడ్డారు.

ఆ సమయంలో వారు వచ్చి ఉండక పోయినట్లయితే వారు అలాగే ఉండేవారు. అలాగే ఇతరులు కూడా జాంబవంతుడు. వానరులు కూడా రామచంద్రుని సేవలో భాగం అయ్యారు. కాబట్టే అవి అంత అదృష్టవంతులు కాగలిగారు. ఇది అందరికీ తెలిసిందే వారిపేరు అందరికీ తెలిసింది. అవి అమరులు కాగలిగారు. అవి రాకున్నట్లయితే ఎన్నో ఎలుగు బంటులు, కోతులు, నక్కలు కుందేళ్ళు, ఏనుగులు, సింహాలు ఉన్నాయి. అవి వాని వాని గుహల్లో ఉంటాయి. అప్పుడు ఏమౌతుంది, అవి లక్ష్యం లేకుండా తిరుగుతూ ఉంటాయి.





కానీ జాంబవంతుడు వానరులు రాముని సైన్యంతో ఉండటం వల్ల అవి దేవతలు అయ్యారు. రామచంద్రునితో కలసి విమానంలో కూర్చున్నారు. అయోధ్య వెళ్ళారు. దేవలోకానికి వెళ్ళారు. అటువంటి అవకాశం మళ్ళీ మళ్ళీ రాదు.

హనుమంతుని వలె అర్జునికి కూడా ఒక కథ ఉన్నది. అర్జునుడు “నేను భిక్షమెత్తుకుని అయినా బ్రతుకుతాను రాజ్యాన్ని పొందే హక్కు నాకేముంది? అని అన్నాడు. కాని భగవంతుడు లేదు నీకు అవసరం ఉంది. అవసరం లేదు అనుట సరికాదు. నువ్వు ఒక దుకాణం పెట్టుకొని కూడా జీవితాన్ని గడపగలవు. కానీ నువ్వు భారతాన్ని మహాభారతం చేయాలి. చిన్న భారతాన్ని అఖండ భారతంగా రూపుదిద్దాలి. ఇందుకు మీ అవసరం ఉంది. అర్జునుడు ముందు ఈ మాటలను పెడచెవిన పెట్టాడు. కానీ తరువాత అతనిలో వివేకం మేలుకున్నది. అప్పుడు “కరిష్యే వచనం తవ”, మీ మాట వింటాను. మీరు చెప్పిన ప్రకారమే నడుస్తాను. నా జీవితంలో కూడా ఇదే సంఘటన జరిగింది. నా జీవితంలో వసంత పంచమికి ఒక ప్రాముఖ్యత ఉన్నది. అది ఏమిటి? అది కరిష్యేవచనం తవ, ఒక మహాశక్తి నన్ను పిలిచి నీదగ్గర ఏముంటే అది ఇవ్వు అని అడిగింది. నాదగ్గర ఏముంది? ఏమీ లేదు. ఖాళీ సమయం మాత్రమే ఉంది. అదే ఆశక్తి యొక్క పాదాలవద్ద పెట్టాను. మీతో పాటే నడుస్తాను. మీ ఆజ్ఞను శిరసావహిస్తాను. అన్నాను. అలాగే చేశాను. జీవితం అంతా అలాగే గడిపాను.

నేను ఏం పొందాను? ఏం కోల్పోయాను? మీరు నేను పుట్టిన గ్రామానికి వెళ్ళండి. నాతో పాటూ జన్మించిన వారిని చూడండి. కొందరు వ్యాపారం చేస్తున్నారు. కొందరు వ్యవసాయం చేస్తున్నారు. చాలా మామూలుగా జీవితాన్ని గడుపుతున్నారు. కానీ మేం గొప్ప జీవితాన్ని గడుపుతున్నాను. ఇది ఎలా జరిగిందీ? సరి అయిన సమయంలో సరి అయిన పని చేయటం వలన ఇది సంభవించింది.

ఇప్పుడు యుగం మారుతోంది. ప్రాతఃకాలంలో పూలు వికసిస్తాయి. పక్షులు కూస్తాయి. అటువంటి పుణ్య సమయంలో మీరు నిద్ర లేచుట చాలా అవసరం. చైతన్యవంతులై మీరు ఉండటం చాలా అవసరం. కోడిపుంజు ఉదయాన్నే అరిచి చెప్తుంది. ప్రాతఃకాలం అయ్యింది లేవండి అని. గుడిలో గంటలు మ్రోగుతూ చెపుతాయి లేవండి అని. మసీదులో పెద్ద శబ్దంతో చెప్తారు. ఇంక నిద్రలో ఉండకూడదు, లేవండి అని. ఇది నిద్రపోయే సమయం కాదు బద్ధకించే సమయం కాదు. కాలాన్ని దుర్వినియోగం చేసే సమయం కాదు. నిర్లక్ష్యంగా కాలం గడిపే సమయం కాదు. ఈ సమయం మీ కడుపు నింపుకోవటానికి కాదు. లోభంతో మోహంతో గడిపే సమయం కాదు. ఈ సమయం క్రొత్త ప్రపంచానికి నాంది పలకటానికి శక్తిని ఉపయోగించే సమయం. మీరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, మీ సమయాన్ని

ఇస్తే మీకు ఎటుంటి నష్టమూ ఉండదు. మీరు వెళ్ళిపోతే మీ పిల్లలు ఆకలితో చనిపోతారేమో నన్న భయం వద్దు. ఇదంతా మీ మానసిక దౌర్బల్యం. క్షుద్రం. హృదయ దౌర్బల్యం. ఇది మీ మానసిక దౌర్బల్యం తప్ప మరేమీ కాదు.

ఇప్పుడు మీ సమయాన్ని, శ్రమను, మీ శక్తిలో అధిక భాగాన్ని సమాజం కొరకు వినియోగించి చూడండి. మీరు మీ కడుపు నింపుకోవటానికే కాకుండా కొద్దిసమయాన్ని ఆదా చేయండి. ఆసమయంలో మీరు ఎన్నో గొప్ప పనులు చేయగలుగుతారు. మీరు ఎక్కువ సమయాన్ని కేటాయించాలి అనుకుంటే దానికి శక్తిపీఠాలు ఉన్నాయి. మీ పొట్టనిండదు అనుకోండి. పొట్ట పొట్ట అంటూ గొడవ చేయకండి. పొట్టకాదు, వ్యక్తి నడవడిక చెడిపోతుంది. మనిషి పొట్టకు ఎటువంటి సమస్య ఉండదు. పక్షులకు ఏనుగులకు ఈ సమస్య ఉండదు. మరి గొప్ప సజ్జనుడైన మనిషికి ఎందుకు వస్తుంది? సమస్య మాజీవితం ఎలా గడుస్తుంది? మా ఇల్లు ఎలా నడుస్తుంది? మా బాధ్యతలు ఎవరు నెరవేరుస్తారు? అని అనుకోకండి. మీరు మరణించిన తరువాత కూడా మీ పిల్లలు జీవించగలరు కదా! మీరు లేకపోయినా ఎవరూ ఆకలితో మరణించరు.

మీరింకేమైనా చెప్పవలసి ఉందా? ఒక్క విషయం మీరు మీ సమయంలో కొంత భాగాన్ని మీకోసం, ఎక్కువ భాగాన్ని సమాజం కోసం, దేశం కోసం జన జాగృతికోసం, లోకం కోసం వినియోగించండి. దీని వలన మీకు లాభమే జరుగుతుంది. గాంధీజీ వకీలు, వినోబాభావే ఒక మామూలు ఉపాధ్యాయుడు జవహర్‌లాల్ నెహ్రూ వకీలు సర్దార్ వల్లభాయ్ పటేలు మామూలు వకీలు వీరు దేశం కోసం ముందుకు రానట్లయితే మహాపురుషులు కాగలిగేవారా? ఇంత సంతోషంగా కాలాన్ని గడిపేవారు దేశం కోసం ముందుకు రావటం వలన వారు ఏ మాత్రం నష్టపోలేదు. ఇది యుగసంధి కాలం, యుగం మారుతోంది. ఈ సమయంలో సాహసం త్యాగం అవసరం. మీరు జనజాగృతి కోసం నిలబడితే ఏం చేయాలి? దాని కొరకు మీరు నాలుగు కార్యక్రమాలు చేయాలి.

స్త్రీ జాగృతి కొరకు మీరు సమయాన్నివ్వాలి. స్త్రీ జాగృతి లేనట్లయితే పురుషులు అసంపూర్ణంగా ఉంటారు. ఇలా అయితే ప్రపంచం కూడా అసంపూర్ణంగానే ఉంటుంది. సగం ప్రపంచం లేనట్లయితే ఎలా? పేదరికాన్ని నిర్మూలించటం మనం చేయవలసిన పెద్ద పని. మనలో చాలా మంది వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయదారులకు కొన్ని రోజులు మాత్రం పని ఉంటుంది. ఆదాయం వస్తుంది. మిగిలిన రోజులు పని ఉండదు. వీరి కొరకు కుటీర పరిశ్రమలు స్థాపించాలి. నేడు ప్రతి వ్యక్తీ అనారోగ్యంతో బాధపడుతూ వున్నారు. మన జీవన వ్యవహారంలో ఆహార పానీయాలలో సరిఅయిన అవగాహన

**స్త్రీ పురుషుల భేదము బాహ్యము, మూల భూతమైనది కాదు.**



లేకపోవుటయే దీనికి కారణం. నాల్గవ కార్యక్రమం జన జాగృతి. దీని అర్థం ప్రతి వ్యక్తి ఆలోచనలను మార్చాలి. భావనలను మార్చాలి. ఇప్పటి జనాలను మీరు చూస్తున్నారా? ఎంత మలిన పూరితమైన జీవితాన్ని గడుపుతున్నారో గమనించారా? మద్యపానం, వర కట్నం మొదలైన వాటికి ఎంత ధనం ఖర్చవుతుందో గమనించారా? ఫ్యాషన్ల కోసం కూడా ఎంత ధనం ఖర్చువుతుందో చూశారా? వీనిని మనం అరికట్టాలి. ప్రజలచేత కూడా అరికట్టించాలి. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. నిజమే ప్రభుత్వం తన పని చేస్తుంది. కానీ ఇది ఇంటింటికీ వెళ్ళి ప్రజల ఆలోచనలను మార్చే ప్రక్రియ. ఈపని కొరకు మీరు ముందుకు రావాలి ఈ పని మీరు తప్పించి ఇంకెవరూ చేయలేరు. మీరు తప్పకుండా చేయాలి కూడా.

మీరు సరి అయిన సమయాన్ని గుర్తించి దానిని భగవంతుని కొరకు కేటాయించండి. భగవంతుడు మిమ్ము పిలుస్తాడు. ప్రపంచంలోని సమస్యలను పరిష్కరించటానికి, ప్రజలను అభివృద్ధి పరచటానికి, ముందుకు తీసుకుని వెళ్ళటానికి అడుగు వేయండి. మిమ్మల్ని మీరు త్యాగం చేసుకోవటానికి పెద్ద పనుల కోసం మిమ్మల్ని మీరు సమర్పించుకోండి. అప్పుడు చూడండి మీరెంత ఆనందంగా ఉంటారో మీకెంత సంతోషం లభిస్తుందో చూడండి. ఇది పరీక్షాసమయం. మీరు వివేకంతో ఆలోచించి మీరు వీటికోసం సమయం కేటాయించండి. ఇది నా ప్రార్థన. నూతన యుగ నిర్మాణం వంటి పెద్ద పని కోసం మీ సమయాన్ని కేటాయించండి. ఇలా మీరు చేసినట్లయితే హనుమంతుని వలె, అర్జునుని వలె, మీరు ధన్యులౌతారు. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

## గర్భంలో ఉండగానే సంస్కారాలు

సుజాత గర్భంలో ఒక బాలుడు ఉన్నాడు. గర్భస్థ శిశువు చేత తండ్రి ఉద్దాలకుడు వేదాధ్యయనం చేయిస్తున్నాడు. చెపుతూ ఉంటే రెండు మూడు సార్లు తప్పులు దొర్లాయి. ఆ శిశువే వాటిని సరిదిద్దాడు. తండ్రికి అవమానంగా తోచింది. కోపంతో 8 వంకర్లతో పుట్టుమని శపించాడు. అలాగే పుట్టి అష్టావక్రుడుగా ప్రసిద్ధి చెందాడు. ఇతడు బాల్యంలోనే జనకుని ఆస్థానంలోని మహాపండితులను ఓడించాడు.

*ప్రజ్ఞాపురాణం – శిశు నిర్మాణ ప్రకరణం*

**బలహీనుడికి అడ్డం ఐన రాయి బలవంతుడికి సోపానం అవుతుంది.**

# అసామాన్య సమయం అసామాన్య సంసిద్ధత

(1971 అక్టోబర్‌లో శాంతికుంజ్‌లో ఇవ్వబడిన ప్రవచనం.)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

దేవీ స్వరూపులారా! సోదరులారా సాధనలు సమయానుకూలంగా, యోగ్యతాను సారంగా – ఉంటాయి. ఒకే రకమైన సాధనలు ఎప్పుడూ ఉండవు. పురాతన కాలంలో సాధనలను, సాధనలు చేసిన వారిని చూసినట్లయితే పార్వతీ దేవి ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఎన్నో సంవత్సరాలు ఆమె ఆకులు తింటూ, నీరు త్రాగుతూ జీవించింది. తపస్వులు అటువంటి సాధనలే చేసేవారు. నైమిషారణ్యంలో ఉన్న ఒక ప్రదేశంలో సూతుడు, శౌనకుడు కథా ప్రసంగాలు చేసేవారు. ఎంతోమంది బక్తులు వచ్చి కథాశ్రవణం చేసేవారు. సత్సంగం చేసేవారు. ఇలా శిక్షణ గరపటం వలన ప్రజలకు జ్ఞానం బాగా వచ్చింది. సాధనలలో ఎన్నో రకాలు ఉంటాయి. ఇందులో తాంత్రిక సాధనల దగ్గర నుండి సకామ సాధనల వరకూ ఉన్నాయి. సమయం గురించి తెలుసుకున్నవారే ఋషులు. వారు చెప్పిన సాధనలను చేసే ప్రజలు సౌఖ్యవంతులు అవుతారు.

ఈ సమయం సామాన్యమైన సమయం కాదు. ఇది సంధికాలం. ఈ సంధికాలాన్ని మీరు ఆపత్కాలం అని కూడా అనవచ్చు. అప్పుడప్పుడు ఇటువంటి సమయాలు వస్తూ ఉంటాయి. భూకంపం వస్తే ఎంతో మంది మరణిస్తారు. కొంత మంది కాల్వలో పడి మరణిస్తారు. మహాకారాలు మిన్నుముడతాయి. విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. కుళాయిల నుండి నీరు రావటం ఆగిపోతుంది. ఇటువంటి సమయాన్ని ఆపత్కాలం అంటారు. కరువు సమయాలను కూడా ఆపత్కాలం అని అంటారు. అప్పుడు తినటానికి ఆహారం ఉండదు. ధాన్యం పండవు. సరస్సులందు నీరు ఉండదు. అటువంటి సమయాలలో అదృష్టం ఉంటే జనం బ్రతుకుతారు. లేకుంటే ప్రాణత్యాగం చేస్తారు. అలాగే ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు, ఎవరి ఇళ్ళయినా కాలిపోయినప్పుడు మీరు మీ పనిని ఆపివేయండి. అగ్నిని ఆర్పటానికి సిద్ధంకండి. స్నానం చేయటం, బట్టలు శుభ్రపరచటం, భోజనం చేయటం ఆపివేయండి. ముందు పక్కవారికి సహాయం చేయటానికి వెళ్ళండి. మీరు దుకాణానికి వెళ్తున్నప్పుడు ఎవరికైనా ఏక్సిడెంట్ జరిగితే, ఎవరికైనా దెబ్బలు తగిలితే, ఎవరైనా చనిపోయినట్లయితే ఆ రోజు మీరు దుకాణానికి వెళ్లకండి. ముందు ఆగాయానికి చికిత్సచేసి





ఆవ్యక్తి హాస్పిటల్‌కు వెళ్ళటానికి సహాయం చేయండి. ఆపద సమయంలో మీరు వారికి సహాయం చేయండి. ఎందుకంటే అసామాన్య సమయంలోనే వ్యక్తి వ్యక్తిత్వం తెలుస్తుంది. ఆపత్సమయాలలో, దుర్ఘటన సంభవించిన సమయాలలో సజ్జనుడు తన రోజువారీ కార్యక్రమాలను త్యజించి ఇతరులకు సహాయం చేస్తాడు. దీనినే ఆపత్తిజన్య సమయం అని అంటారు.

ఇప్పుడు మన ఆపద్ధర్మాన్ని నెరవేర్చటం కొరకు మనమంతా సిద్ధంగా ఉండాలి. ఈ సంధి సమయంలో ఒకవైపు కౌరవులు మరొకవైపు పాండవులు ఉన్నారు. ఒకవైపు రాక్షసత్వం, వినాశం ఉన్నది. మరొకవైపు నవనిర్మాణం చేసే యుగశిల్పులు నడుంబిగుంచుకుని నిలబడి ఉన్నారు. కౌరవ– పాండవుల యుద్ధం మహాభారత సమయంలోనిది. ఈ ఆపత్కాలంలో మీకు విశేష ధర్మాన్ని చెప్తాను. గీతలో ఇలా వ్రాసి ఉంది – భగవంతుడు యుద్ధం చేయమని అర్జునునితో చెప్పినప్పుడు ఆ మాటలను అర్జునుడు పెడచెవిని పెట్టాడు. ఊరికే యుద్ధం చేయటం వలన ఏమిటి ఉపయోగం? కానీ ఆపత్కాలంలో యుద్ధం చేయాలి. అప్పుడు యుద్ధం చేయనట్లయితే కర్ణుడు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, శిశుపాలుడు కలిస్తే ఎంతో నష్టం జరుగుతుంది. వారి తీవ్రమైన కోరిక వలన వాతావరణం భ్రష్టుపట్టి పోతుంది. అటువంటి వాతావరణంలో జీవించటం చాలా కష్టం అయిపోతుంది. అందుకే భగవంతుడు మహాభారతాన్ని సృష్టించాడు. ఇటువంటి సమయాల్లో సామాన్యమైన విషయాలను త్యజించమని అర్జునునికి చెప్పాడు.

అర్జునుడు చెప్పాడు, "శ్రేయో భోక్తుం భైక్ష్య మషీయ లోకె". భిక్షమెత్తుకొని కూడా నేను జీవించగలను. ఏదో ఒక పని చేసుకుని జీవించగలను. మరి ఎందుకు నేను యుద్ధం చేయాలి? భగవంతుడు "ఇది ఆపత్కాలం. దీనికి చాలా విశేషం ఉన్నది. 'ఆపద్ధర్మమును నెరవేర్చుటకు అర్జునుడు సిద్ధపడెను. అక్కడ తన ఇష్టం కాకుండా, భగవంతుని ఆజ్ఞప్రకారం నడచుకొన్నాడు. అది వేరే విషయం. కాగా అర్జునుడు తన ఇష్టాన్ని భగవంతుని ఇష్టంలో కలిపివేశాడు. తరువాత యుద్ధరంగానికి వెళ్ళి గాండీవంతో అందరినీ వధించాడు. తన సామ్రాజ్యానికి రాజు అయ్యాడు. భక్తితో శ్రీకృష్ణభగవానుని అధికారిని చేశాడు. దీనినే ఆపద్ధర్మం అంటారు. అర్జునుడు పూజలు, ఉపాసనలు చేశాడా? చెప్పండి. ఏదైనా అనుష్ఠానం చేశాడా? జపం, తపం, ధ్యానం, సమాధి, ప్రతి దినం పూజ చేయలేదు. కానీ భగవంతుని ఆజ్ఞను శిరసావహించాడు. ఎన్నో సాధనల కంటే భగవంతుని మాట వినటం ఎంతో శ్రేయస్కరం. అలాగే ఇంకొకటి కూడా.

హనుమంతుడు ఎటువంటి సాధనలు చేసెను? ఏదైనా జపం, తపస్సు, ధ్యానం చేశాడా?

ఏమీ చేయలేదు. సుగ్రీవునితో కలసి ఒక గుహలో దాగి ఉండెను. శ్రీరామ సందర్శనం జరిగిన వెంటనే అతడు రాముని శరణుజొచ్చి, తనకు ఆజ్ఞనివ్వమని అడిగెను. సీతను వెతకుమని శ్రీరాముడు హనుమంతునికి ఆజ్ఞనిచ్చెను. ఎటువంటి అనుష్ఠానం జపం, తపస్సు చేయమని చెప్పలేదు. రామాయణం, గీత, నారాయణ మంత్రం ఏమీ ఆసక్తిలేదు. శ్రీరాముడు "ఈ సమయంలో నాభార్య ప్రమాదంలో ఉన్నది. ఆమె ఆపదలో చిక్కుకుని ఉంది. దేశమంతా అవినీతి, అధర్మం, అనాచారపు మేఘాలతో నిండి ఉన్నది. వానిని దూరం చేయాలి. ఇదే సాధన. హనుమంతుడు దీనినే స్వీకరించెను. ఎవరికి జపం, తపం, ధ్యానం గురించి చెప్పకపోతే, కష్టపడే ఉద్దేశ్యం ఉండదో అటువంటి వారికి కోపం వస్తుంది. అటువంటి మనుష్యులు ఖాళీగా కూర్చుని మాలత్రిప్పుతూ ఉంటారు. ఖాళీగా కూర్చుని ఉండటం కంటే రామనామం జపించటం మంచిదే. కానీ ఉపాసన అంటే రామనామం జపించటం, మాలత్రిప్పటం కాదు. ప్రతిచోటా మాలతోనే పని కాదు. ఒక్కచోట మాల వలన పనుల జరగవు.

ఉపాసనతో కర్తవ్యాన్ని, బాధ్యతలను నెరవేర్చటం చాలా అవసరం. హనుమంతుడు భగవంతుని శరణు పొందిన నాటి నుండీ అతని ఆజ్ఞానుసారమే జీవితాంతం నడిచాడు. తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించాడా, లేదు. భగవంతుడు అతనికి "సీతను వెతకమని ఆజ్ఞాపించాడు. హనుమంతుడు సీతను వెతికి, జ్ఞాపికగా ఉంగరాన్ని రామునికిచ్చాడు. ఒక పని అయిపోయింది. రెండవ అధ్యాయం ప్రారంభం అయ్యింది. రాక్షసులతో యుద్ధం చేయటానికి సిద్ధం అయ్యాడు. హనుమంతుడు తన నివాస స్థానానికి వెళ్ళి వానరాలను, ఎలుగుబంటిని కలసి మనమంతా భగవంతుని పని చేయటానికి వెళ్తున్నాం. అందరూ పదండి అంటూ వారందరిలో ఉత్సాహాన్ని నింపాడు. అందరూ అతనితో వెళ్ళారు. అందులో నలుడు నీలుడు వంటి మంచి ఇంజనీర్లు కూడా ఉన్నారు. వారు పెద్ద పెద్ద భవంతులను నిర్మించగలరు. వారందరూ తమకు తాముగా వచ్చారా? ఎవరైనా వారికి వారే ఎందుకు వస్తారు? హనుమంతుడు వారందరినీ తీసుకుని వచ్చారు. హనుమంతుడు యుద్ధసమయంలో చెట్లను పెకిలించాడు. జపం జపం – మీరు ఒక్కటే నేర్చుకున్నారు. రెండవది నేర్చకోలేదు. చాలా మంది కూర్చుని దండను ఊపుతుంటారు. మాలను త్రిప్పుతుంటారు. ఉపాసన ఇంత చౌకగా కనిపిస్తుందా. ఎక్కడైనా ఉపాసన అంటే ఇంత చౌకగా ఉంటుందా? ఇందులో కష్టం ఉండదు. పురుషార్ధం ఉండదు సాధనలు ఇంత చౌకగా ఉంటాయా? తక్కువ ఖర్చుతో ఎక్కువ సంపాదించాలని ప్రయత్నిస్తారా మీరు? అలా చేయకండి.

భగవంతుని పొందాలని మీరు అనుకుంటే భగవంతుడు చెప్పిన మాటను మీరు వినండి.





దీనినే శరణాగతి అంటారు. దీనినే సమర్పణ అని అంటారు. భగవంతుని మాట మనం వింటే దానిని శరణాగతి అని, సమర్పణ అని అంటారు. అంతే కానీ భగవంతుని మీ ఇష్టం వచ్చినట్లు నడవమని అడగకూడదు. మీరు మీ ఇష్టం వచ్చినట్లు భగవంతుని నడిపిస్తారా? భగవంతుడు మీ ఇష్టం వచ్చినట్లు నడుస్తాడా? మీరు ఎవరు? మీ పేరు చెప్పండి? మీరు మీ ఇష్టాలను భగవంతునిపై రుద్దుతారా? మీ ఏ దైనందిన అవసరాలను తీర్చమని భగవంతుని అడుగుతారో మీరు వానిని సులభంగా తీర్చుకోగలరు. మా మురికిని మీరు వదిలించండి. మా బట్టలను మీరు శుభ్రపరచండి, మాకు భోజనం మీరే మ్రింగించండి, అని భగవంతుని అడగటం మంచిదికాదు. మీరు మీ పురుషార్థమును జాగృతపరచాలి. భగవంతుని మాట మీరు వినాలి.

గొల్లపిల్లల గురించి మీరు విన్నారా? వీరు భగవంతునికి అత్యంత ప్రియమైన వారు. వీరు భగవంతుని స్నేహితులు, సహచరులు. భగవంతుడు వారిని రామాయణం చదవటానికి బదులుగా, అఖండ కీర్తన చేయటానికి బదులుగా గోవర్ధన పర్వతాన్ని ఎత్తటానికి పిలిచెను. వారు అతని మాట విన్నారు. ఎవరూ కూడా " అయ్యా! రామాయణాన్ని మా చేత చదివించండి. మాచే సత్సంగం చేయించండి" అని అనలేదు. భగవంతుడు భగవంతుడే. అతనికి సమర్పించుకుంటే అతని ఆజ్ఞ అతని ఆజ్ఞయే. అతను పర్వతాన్ని ఎత్తమంటే ఎత్తాలి.

ముందుగా మనకేం కావాలో మనం నిర్ణయించుకోవాలి. ఏం చేయటానికి అయినా ఒక మహాశక్తితో సంబంధం ఏర్పరచుకోవాలి. కీలుబొమ్మవలె ఆశక్తి మాట విని ఆశక్తి వెనకనే తిరగాలి. అదే సరి అయిన పద్ధతి. మంచి పద్ధతి. కాబట్టి ఈ సంధి సమయంలో మనం చాలా పెద్దపని చేయాలి. ప్రతి మనిషి మనస్సును పరిశుద్ధం చేయాలి. ఇప్పుడు మనుషులు ఎలా ఉన్నరంటే తమ ఆచరణ ఎంత చెడుగా ఉన్నా వారు సిగ్గుపడుటలేదు. వ్యక్తిలో ఆలోచన అస్సలు లేదు. ఆలోచనలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయి. మనిషి ఆలోచనలను పరిశుభ్రపరచటం, లోకమంగళ కొరకు జనజాగృతి చేయటం నేడు మీకున్న ముఖ్యమైన పని. మీరు ఈ పని చేసినట్లయితే యుగసంధి కాలంలో మీరు సరి అయిన సాధన చేసినట్లే.

ఇప్పుడు మీరు ఏ పరివారంలో సభ్యులో ఆ సంస్థ ఎంతో కష్టంతో ఏర్పడినటువంటిది. ఇందులో మేము ఎంతో వెతికి ఋషులను, మహర్షులను, ముత్యాలవంటి వారిని ఎక్కడెక్కడ నుండియో తీసుకుని వచ్చి ప్రోగు చేశం. భగవంతునికి మీరు ఉపకారం చేస్తే ఆ ఉపకారాన్ని భగవంతుడెప్పుడూ మర్చిపోడు. అందుకే హనుమంతుని తమ కుటుంబంలో ఒక సభ్యునిగా చేర్చుకున్నాడు. మీరు రాముని చిత్రపటాన్ని చూశారా? లేదా? అందులో ఐదుగురు ఉంటారు.

వారు నలుగురు సోదరులు, సీతాదేవి, ఈ ఐదుగురే ఉండాలి. కానీ ప్రతి చిత్రంలోను హనుమంతుడు కూడా ఉంటాడు. ఆరవవ్యక్తి హనుమంతుడు ఎలా అయ్యెను? కారణం ఏమిటి? కారణం ఒక్కటే 'రామ్ కాజ్ కీన్హెబినా మొహి కహా విశ్రాం". అతనెప్పుడూ తన ఇష్టానుసారం తన ఆలోచనానుసారం స్వర్గానికి వెళ్ళాలి అని ఆలోచించలేదు. భగవంతుని ఇష్టాన్ని అతను పూర్తి చేశాడు. రామచంద్రుని కుటుంబ సభ్యులలో ఒకడయ్యాడు. మీరు కూడా మీ ఇష్టాలను విడిచిపెట్టి హనుమంతుని వలె ప్రవర్తించండి.

ఎప్పుడూ బాబాల వెంట గురువుల వెంట వేలంవెర్రిగా తిరగకండి అర్జునునికి కృష్ణుడు మార్గదర్శకత్వం చేసినట్లుగా మీలో ఉన్న భగవంతుడు మీకు మార్గదర్శకత్వం చేస్తాడు. అర్జునుడు గాండీవం ఉపయోగించగలడు. కానీ గుఱ్ఱమును నడిపేవారు, సరి అయిన మార్గము చూపించేవాడు కృష్ణభగవానుడే. మీరు కూడా అలాగే చేయగలరు. ఈ స్కీం, ఆ స్కీం అంటూ తిరక్కండి. 999 స్కీములు ఏర్పరచకండి. ఒకే స్కీమును ఏర్పరుచుకోండి. ఒక మహాశక్తిని ఎన్నుకొని ఆ శక్తి మాట వినండి. పిల్లలు పెద్దల మాట వింటే, లాభం పొందుతారు. ఒక కోతిపిల్ల గంతులు వేయసాగింది. తల్లి కోతి వద్దని చెప్పింది. కానీ చిన్న కోతి తల్లి మాట వినలేదు. ఒక రోజు కట్టెలు కోయటానికి మిషను వచ్చింది. అందులో ఒక పెద్ద పంజరం ఉన్నది. కోతిపిల్ల అది తీయటానికి ప్రయత్నించింది. ఈ ప్రయత్నంలో కోతి పిల్ల చేయి అందులో ఉండిపోయింది. అప్పుడు ఆ కుటుంబ సభ్యులంతా అతి కష్టంమీద చేతిని బయటకు తీశారు. చిన్నకోతి తల్లి మాట వింటే చేతికి గాయం అయ్యి ఉండేది కాదు కదా!

మీరు కూడా, మాకు ఈ సాధన చెప్పండి, "ఈ సాధన చెప్పండి. ఈ బీజమంత్రం చెప్పండి" అని అడగకండి. మేము కూడా అలా అడగలేదు. నేనెప్పుడూ మా గురువు గారిని ఈ మంత్రం చెప్పండి, ఈతంత్రం చెప్పండి అని అడుగలేదు. నేను నా ఇష్టాన్ని చంపుకుని, ఆజ్ఞ ఇవ్వమని మా గురువుగారిని అడిగేవాడిని. ఏ మాత్రం ఆలోచించకుండా, కళ్ళుమూసుకుని ఆయన చెప్పే మార్గంలో నడిచేవాడిని. నాకు మార్గం చూపించే శక్తి అతనికి ఉన్నదని నేను నమ్మేవాడిని. నేడు నేను ఏ స్థితి నుండి ఏ స్థితికి చేరుకున్నానో మీరు చూశారా? మీకు కూడా ఇదే మార్గం ఉన్నది. రామచంద్రుడు జన్మించినపుడు అతని వద్దకు దేవతలు వచ్చారు. దేవతలు రామునితో మానవులంతా చాలా దుష్టులు. వారిలో త్యాగం, పరోపకారం, సేవ ఎక్కడ ఉన్నాయి? మానవులు కేవలం తమ స్వార్థం గురించే ఆలోచిస్తూ ఉంటారు. మీరు చేయాలనుకున్న పని మానవులతో జరగదు. దానికి వేదాంతులు కావాలి. వేదాంతులు ఎక్కడి నుండి వస్తారు? వారు ఈ ప్రపంచంలో లేరు. పదండి, మేము మీతో





వస్తాం అని అన్నారు. అంతే శంకరుడు హనుమంతుని రూపంలో, మిగతా దేవతలు ఎలుగుబంటి, వానరుల రూపంలో వచ్చారు. ఈ విధంగా వారి వారి పాత్రలను పోషించారు. మీరు కూడా దేవతలవలె దైవకార్యంలో మీ సహకారాన్ని అందించి, భగవంతుని స్నేహంలో, సంతోషంలో భాగం పంచుకోండి. దీని కొరకు మీరు భగవంతుని ఇష్టానుసారం ప్రవర్తించటం అవసరం.

సమాజాన్ని నూతనంగా నిర్మించటానికి నూతన సమాజ చిత్రపటాన్ని నిర్మించాలి. పాత చిత్రపటం శిథిలం అయిపోయింది. ఇప్పుడు దానిని కరిగించి క్రొత్తదాన్ని నిర్మించటం తప్పించి ఇంకేమీ మార్గం లేదు. అయితే ఈ కార్యక్రమంలో మీరు భాగం పంచుకోవాలి. మీకు మీ శక్తిని, మీ సమయాన్ని మీ మనస్సును భావనలు, ఆలోచనలను ఉపయోగించి, మా పనికి తోడ్పడండి. ఈ యుగపు భగవంతుని మేము ప్రజ్ఞావతారం అని అంటాం. ఈ ప్రజ్ఞావతారం యొక్క ఇష్టమును మీరు కనులు తెరచి చూడండి. చెవులు తెరచి వినండి. కృష్ణ భగవానునితో కూడా దేవతలంతా జన్మించారు. కృష్ణ భగవానుడు భూమిపై తానొక్కడే తాను అనుకున్న పని చేయగలనా అని ఆలోచించెను. తనకు ఎవరు సహాయం చేస్తారు? ఒంటరిగా ఎలా పని చేయగలడు?" అని ఆలోచించెను. దేవతలు "ప్రభూ! మేము కూడా మీతో పాటూ వస్తాం ఆజ్ఞ ఇవ్వండి. మీ పనిలో భాగం పంచుకునే అవకాశమును ఇవ్వండి" అని అడిగారు. కృష్ణభగవానుడు అంగీకరించాడు. అంతే! దేవతలంతా భూలోకంపై జన్మించి అతనికి తన సహకారాన్ని అందించారు.

పాండవులు ఎవరు? మీకు తెలుసా? మీరు కథ చదివారా? బహుశా మీరు చదివి ఉండరు. పాండవులు ఐదుగురు దేవతల పుత్రులు. కర్ణుడు కూడా దేవతా పుత్రుడే. కృష్ణభగవానుని పనిచేయటానికి కుంతి గర్భమునందు దేవతలు జన్మించారు. ధర్మరాజు ఏం చేశాడు? అర్జునుడు ఎంత గొప్పపని చేశాడు. భీముడు ఏం చేశాడు? నకుల-సహదేవులు ఏం చేశారు? వీరంతా కలసి చేసిన పని ఒక్కటే. అది భగవంతుని ఆజ్ఞను పాటించటమే. భగవంతుడు చెప్పిన పని చేయటానికే వారు వచ్చారు. ఇది ఎలా సంభవం? ఎలా అంటే వారు దేవతలు. దేవతల ఆలోచనలు ఇలాగే ఉంటాయి. మానవులలో స్వార్థం, మోహం, పాపపుటాలోచనలు ఉంటాయి. వారు ధనాన్ని కీర్తిని ఆశిస్తారు. వారి సంతానానికి సంపద సంపాదించాలి అనుకుంటారు. అంతే.... అంతకంటే ముందుకు వెళ్ళరు. దేవతల ఆలోచనలు పెద్దవిగా ఉంటాయి. వారు పరోపకారం చేయాలి అనుకుంటారు. భగవంతుని అవసరాలను అనుసరించి ప్రవర్తిస్తారు. పాండవులు జీవితమంతా ఇదే చేశారు. మీరు కూడా ఇలాగే చేయాలి. మిమ్ములను మీరు దేవతలుగా... తీర్చిదిద్దుకుంటే మీకు నష్టమేమి

లేదు.

ఇది ప్రజ్ఞావతార యుగం, భగవంతుని నూతన శక్తులు నేడు జన్మించాయి. జ్ఞానగంగ ప్రవహిస్తూ ఉన్నది. ఈ సమయంలో ఉద్భవించిన శక్తులు ప్రజలు తమ ఆలోచనలను ఏర్పరచుకోవటానికి దోహదం చేస్తాయి. దీని పేరే ప్రజ్ఞా అభియానం? ఇదంతా భగవంతుని ప్రణాళిక. దీని నిర్వాహకుడు భగవంతుడే. విమానం పెట్రోలు వల్లనే ఎగురుతుంది. పైలెట్ విమానం ప్రయాణించటానికి కొంత వరకు మాత్రమే ఉపయోగపడతాడు. మిగతా పని మెషీన్ చేస్తుంది. ఇదే విధంగా నేను మరియు ఇతరులు కూడా భగవంతుని వారమే. విమానం వలన కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. కానీ కోట్ల రూపాయలతో విమానాన్ని పుట్టించే శక్తి వేరొకరిది. మీరు ఇటువంటి శక్తిని జనింపచేయండి. మీరు ఈ సమయంలో మీ ఇష్టాలను, ఆకాంక్షలను ఈ పని కొరకే వినియోగించండి. యుగస్రష్ఠ భూమికను, పోషించండి. దీని కొరకు మీరు ముందుకు వస్తే మీకు పూర్తి సహకారం లభిస్తుంది. మీరు దేవదూతల వలె ముందుకు రండి.

దేవదూతలు ఎవరో ఏదో చేస్తారని, వారు చేస్తే.... తాము... చేస్తామని ఎవరి కొసమూ ఎదురు చూడరు. హిమాలయ శిఖరంపై అన్నింటికంటే ముందు ఒక దీపం వెలుగుతూ ఉండేది. దానికి చాలా విశిష్టత ఉండేది. ప్రజలు దానిని దర్శిస్తే ధన్యం అయినట్లుగా భావించేవారు. అందరికంటే ముందు మీరు మీ దీపాన్ని వెలిగించండి. దూరం నుండి కూడా కనిపించటానికి వీలుగా మీరు ఇతరులను కూడా అందుకు సమాయత్తపరచండి. మీరు ఏ యుగంలో జన్మించారో అది సంక్రాంతి కాలము (సూర్యుడు ఒక రాశి నుండి మరియొక రాశిలోనికి ప్రవేశించే కాలం) మీ ఇష్టం ఏమిటి? అరె మీ ఇష్టాలను ప్రక్కకి నెట్టండి. భగవంతుని ఇష్టం ఏమిటి? సమయం ఎందుకు అడిగాడు? ప్రజ్ఞావతారం అడగడం ఏమిటి? మీరు దీనిని జాగ్రత్తగా విని మీ బాధ్యతను నిర్వర్తించండి. ఏ విధంగా అయితే రామాయణ, మహాభారతాల్లో వానరులు, ఎలుగుబంటి, గొల్లపిల్లలు ఎలా భాగం పంచుకుని ధన్యులయ్యారో, బుద్ధుని ధర్మచక్రప్రవర్తనలో భాగం పంచుకున్న భిక్షువులు, గాంధీ స్వాతంత్ర్యోద్యమంలో భాగం పంచుకున్న యోధుల పట్ల శ్రద్ధ కనపరచండి. యుగ పరివర్తనలో భాగం పంచుకునేవారు మానవులలో దైవత్వాన్ని ఉదయింపచేయటంలో, భూలోకంపై స్వర్గాన్ని అవతరింప చేయటంలో సఫలం అవుతారు. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి



# యుగసంధి సమయంలో....

(వసంత పంచమి ఫిబ్రవరి 7, 1981లో ఇచ్చిన వీడియో సందేశం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

సోదర సోదరీమణులారా! మన పురాణాల్లో రెండు ముఖ్య యుద్ధాలు ఉన్నవి. ఒక యుద్ధం కొన్ని వేల సంవత్సరాల క్రితం రామ రావణుల కాలంలో జరిగింది. ఆ సమయంలో రావణుని ఆగడాలు మితి మీరిపోయాయి. సర్వత్రా తమను 'రక్షించమను' కోరికలు వెలువడ్డాయి. వారి ఆగడాల నుండి ప్రజలను రక్షించటానికి, స్వాతంత కలిగించటానికి సమయం రావటంలో వాతావరణంలో మార్పు వచ్చింది. బంగారం వంటి లంక, లక్షలాది రూపాయల ధనాన్ని, లక్షలమంది రావణ సేనను, రాక్షస సామ్రాజ్యాన్ని రాముడు అంతమొందించాడు. ఆ సమయంలో రామరాజ్యం స్థాపించబడింది. అది చాలా పెద్ద విప్లవం.

రెండవ యుద్ధం మహాభారత కాలంలో వచ్చినది. ఆ సమయంలో జరాసంధుడు, కంసుడు, దుర్యోధనుడు మొదలగువారి ఆగడాలు మితిమీరిపోయాయి. వారిని అరికట్టే సాహసం ఆ కాలంలో ఎవరికీ లేదు. అప్పుడు ఒక శక్తి వచ్చింది. ఒక విప్లవం వచ్చింది. అప్పుడు జరాసంధుని, కంసుని, దుర్యోధనునికి ఎక్కడా నిలువ నీడలేదు. తరువాత కృష్ణభగవానుని భారతాన్ని మహాభారతంగా చేయాలన్న సంకల్పం నిజమైంది. ఆ తరువాత చాణుక్యుని సాన్నిధ్యంలో చంద్రగుప్తుడు కూడా యుద్ధనైపుణ్యం సంపాదించాడు. ఇందులో భగవంతుని సహకారం ఉంది. లేకుంటే మహాభారత నిర్మాణం సాధారణమైన పనేమి కాదు. ఒక మహాశక్తి సహకారం వల్లనే ఇది జరిగింది. ఈ రెండు విప్లవాల గురించి రామాయణ, మహాభారత గ్రంథాల్లో మనము చదువగలం. ఇప్పుడు సీరియల్స్‌గా కూడా రూపొందిస్తున్నారు.

20వ శతాబ్దం ఈ పరిణామంతోనే వచ్చినది. 200 సం॥ల నుండీ మనదేశం విదేశీ పాలనలో మ్రగ్గి ఉన్నది. మన మతానికి ఇక్కడ స్థానం లేకపోయింది. ఇక్కడ మందిరాలు కానీ, విద్యాకేంద్రాలు కానీ కొంచెం కూడా లేవు. మహమ్మదీయులు వచ్చారు. ఆంగ్లేయులు వచ్చారు. వీరంతా భారతదేశాన్ని పరిపాలించారు. వీరి సామ్రాజ్యం ఏడు సముద్రాల వరకూ వ్యాప్తి చెందింది. అటువంటి వారి సామ్రాజ్యం ఎలా అంతమొందింది? భారతదేశం

ఎలా స్వాతంత్ర్యం పొందింది? ఇది ఆలోచించవలసిన విషయం కదా! దీని వెనుక భగవంతుని సహకారం ఉంది. ఈ పని గాంధీ చెయ్యొచ్చు లేకుంటే మరొక వ్యక్తి చెయ్యొచ్చు. కానీ ఇది ఒక శక్తి చేసిన పని. వ్యక్తి చేసిన పని కాదు. వ్యక్తికి అంత సామర్థ్యం ఉండదు. ఇది ఈ శతాబ్దంలో వచ్చిన గొప్ప విప్లవం.

చాలాకాలం పరదేశీయుల పాలనలో ఉండటం వలన ఈ శతాబ్దంలో భారతీయ సంస్కృతి మృతప్రాయమైనది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భౌతిక, నైతిక సాంస్కృతిక విప్లవం వచ్చింది. భారతీయ ఆధ్యాత్మిక పరివర్తన చెందింది. భారతీయ సంస్కృతిని, వేద విజ్ఞానాన్ని ఇంటింటికీ తీసుకొని వెళ్ళటానికి చాలా మంది ప్రయత్నించారు. అగస్త్యుని పేరు బహుశా మీరు వినే ఉంటారు. అతడు ఒక ఋషి. సముద్రుని అత్యాచారాలు చూడలేక సముద్రాన్ని త్రాగివేయటానికి ఉద్యుక్తుడయ్యాడు. సరిగ్గా అలాగే ఈ యుగంలో కూడా ఒక సాధారణ వ్యక్తి సమస్త వేద సారాంశాన్ని ఇంటింటికీ తీసుకుని వెళ్ళటంలో విజయం సాధించాడు. ఇందులో మా సంస్థ కూడా ఒకటి. ఇది ప్రారంభం అయ్యి నేటికి కేవలం 50 సం॥లు మాత్రమే గడిచినది. ఇంత తక్కువ సమయంలో అన్ని పనులూ పూర్తి అయిపోతాయా? ఎన్నటికీ కాదు. భారతీయ సంస్కృతి ప్రస్తుతానికి కేవలం భారతీయులకు మాత్రమే తెలుసు. కానీ విదేశీయులకు ఇంకా తెలియదు. ఇంకా ఆ పని మిగిలి ఉంది. దానిని కూడా పూర్తి చేయాలి. రామరాజ్య స్థాపన, సత్యయుగ స్థాపన ఇంకా మిగిలి ఉంది. కొన్ని దుస్సాధ్యాలను వివరించాం, కానీ ఇంకెన్నో పనులు చేయవలసి వుంది. వానిని పూర్తి చేయాలి.

ఇది సంధి సమయం. దీనినే యుగ పరివర్తన సమయం అంటారు. ఈ యుగ పరివర్తన సమయం సందేశం ప్రతి వసంత పంచమి నాడు అందుతుంది. ఈ విధంగా మా జీవితంలో 65 వసంత పర్వాలు వచ్చాయి, వెళ్ళాయి. ప్రతి వసంత పంచమికి ఒక పని చేయమని ఆదేశం అందుకుని పూర్తి చేసే వాడిని. ఈ విధంగా 65వసంత పంచమిలకూ ఎన్నో మహత్వ పూర్ణమైన పనులు జరిగాయి. ఈ దేశం, సమాజం మరియు సంస్కృతి కొరకు రావణుని కాలంలో జరిగిన విప్లవం కంటే పెద్ద విప్లవం జరిగినది. ఇప్పుడు అంతకంటే పెద్దది రావలసి ఉంది. యుగసంధి సమయంలో చేయవలసిన పనికి మీరు, మేము భగవంతుడు కలిసి చేయాలి.

వనవాసం అంటే ఏమిటి? వనవాసంలో వ్యక్తి తన లక్ష్యాన్ని మాత్రమే జ్ఞాపకం ఉంచుకుంటాడు. మిగిలిన విషయాలను అప్రధానంగా తలుస్తాడు. రామరాజ్య స్థాపన సమయంలో ప్రతి వ్యక్తి తన గృహ సంబంధమూన సమస్యలను మరిచిపోయాడు. రాముడు,





సీత, లక్ష్మణుడు తమ స్వంత పనులు మరిచి మహత్వపూర్ణమైన కార్యక్రమాలలో నిమగ్నమయ్యారు. పాండవులు కూడా ఇదేవిధంగా తమ తమ కార్యకలాపాలను మరిచిపోయి భగవంతుని పనిలో నిమగ్నమయ్యారు. మనమందరం కూడా అలాగే మిగిలిన పనులన్నీ విడిచిపెట్టి, భగవంతుని పనిలో నిమగ్నం కావాలి. తరువాత ఏమౌతుంది? దీని తరువాత 21వ శతాబ్దంలో విశాల భారతం, మహాభారత కాలంలో ఏర్పడిన భారతం కంటే పెద్దది ఏర్పడుతుంది. రావణుడు మరణించిన తరువాత రామరాజ్యం ఏ విధంగా స్థాపించబడినదో, అదే విధంగా 21వ శతాబ్దంలో స్థాపించబడుతుంది. రాబోయే రోజుల్లో ఒక అద్భుతమైన సాటిలేని సమయం వస్తుంది. ఈ సమయంలో మీరు ఏం చెయ్యాలి? ఎవరెవరిచేత పని చేయించాలి? 21వ శతాబ్దంలో ఏయే పనులు పూర్తి అవుతాయి? ఏమేం పూర్తి కావాలి? దీనిపై ఒక పుస్తకం కూడా వ్రాయబడుతుంది. అది చూస్తే మీకు విషయాలన్నీ అర్థం అవుతాయి.

మిత్రులారా! మనం 21వ శతాబ్దపు విషయాలు గురించి కాకుండా యుగసంధి గురించిన విశేషాలు చర్చిద్దాం. ఈ 12 సంవత్సరాలూ చాలా గొప్పవి. ఏ ప్రకారం అయితే లక్ష్మణుడు 14 సంవత్సరాలు బ్రహ్మచర్యం పాటిస్తూ సీతారాములకు సహకరించి విప్లవానికి తన పూర్తి సహకారం అందించెనో అదేవిధంగా మీరు కూడా చేయాలి. పెద్ద పెద్ద పనుల కొరకు ఎక్కువగా సిద్ధపడాలి. వివాహ సమయంలో, ఇల్లుకట్టే సమయంలో, శత్రుదేశంతో యుద్ధం చేసే సమయంలో ఎక్కువ కష్టపడాలి. అదేవిధంగా ఇప్పుడు మీరు పెద్ద పని చేయాలి. దానికొరకు మీరు బాగా కష్టపడాలి. ఈ కార్యక్రమం కోసం దైవశక్తులు, మహా శక్తులు తమ పద్ధతిలో పనిచేస్తాయి. కానీ మీరు కూడా ఉడుతవలె, ఎలుగుబంటి, వానరుల వలె మీ బాధ్యతను నెరవేర్చాలి. మీరు చిన్నవారైతే మాత్రం ఏమైంది? మీరు మీ పని చేయండి.

ఏం చేయాలి? ఈ 12 సంవత్సరాలూ మనమందరం వీలైనంత ఎక్కువ సమయం లోకమంగళం కొరకు వినియోగించాలి. భగవంతుని పని చేయాలి. వీలైనంత ఎక్కువ సమయం, శ్రమ దైవకార్యానికై వినియోగించాలి. ఎందుకంటే అప్పుడే మనం భగవంతుని పని ఎక్కువ చెయ్యగలం. అయితే ఇందులో మీరు నిమిత్త మాత్రులు అన్న విషయం గుర్తుంచుకోవాలి. రాముడు, కృష్ణుడు ఎంతో శక్తివంతులు, వారు ఒంటరిగానే తమ పనులు చేసుకోగలరు. అయినప్పటికీ వారు చిన్న చిన్న వారి సహాయం తీసుకున్నారు. అందువలన వారు కూడా ధన్యులు అయ్యారు.

మహాభారతంలో ఒక కథ వస్తుంది. శ్రీకృష్ణ భగవానుడు అర్జునునితో అనేకసార్లు

చెప్పాడు. తాను దుర్యోధనుని మరియు ఇతర శత్రువులను ఇంతకు ముందే చంపివేశానని. నేను నీకు కేవలం మంచిపేరుని ఇవ్వాలి అనుకుంటున్నాను. లే, యుద్ధం చేయి అని చెప్పాడు. అయినప్పటికీ అర్జునుడు యుద్ధానికి సిద్ధం కాలేదు. అప్పుడు శ్రీకృష్ణభగవానుడు అర్జునుని నపుంసకునిగా హేళన చేసి ఈ అవకాశం తీసుకోకుంటే వేరే వాళ్ళు తీసుకుంటారు. కానీ ఈ మంచిపేరుని నీవు పొందితే నీకేమిటి నష్టం చెప్పు అని అడిగాడు.

మిత్రులారా! పుణ్యం, మంచిపేరు వచ్చే అవకాశాలు అప్పుడుప్పుడు మాత్రమే వస్తాయి. స్వాతంత్ర్య సమరం తరువాత కాంగ్రెస్ టికెట్ మీద నిలబడినవారు, వారు బీదవారైనా, వెనుకబడిన వారైనా గెలుపొంది ఎం.ఎల్.ఏ., ఎం.పి. అయ్యేవారు. మినిష్టర్ అయ్యేవారు. ఆ సమయంలో కాంగ్రెస్ ఖ్యాతి అలా ఉండేది. భగవంతుని కృప, ప్రజల ఆదరణ కాంగ్రెస్‌పై ఉండేది. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న వారందరూ లాభం పొందారు. 21వ శతాబ్దంలో వచ్చే విప్లవం నందు మీరు పాల్గొంటే మీరు తప్పక లాభం పొందుతారు. మీకు పుణ్యము, కీర్తి లభిస్తుంది. భగవంతుని పనిలో ఎవరైతే చేయి కలుపుతారో వారంతా లాభం పొందుతారు. నేనెంత లాభం పొందానో మీరు చూస్తున్నారు.నేను నా శరీరాన్ని భగవంతుని పనికొరకు వినియోగించాను. అందువలన నేనేమీ నష్టపోలేదు. నా 80సం॥ల శరీరం ఇప్పటికీ 12గం॥లు శ్రమిస్తుంది. శరీరం కానీ, మనస్సుకానీ ఏమీ నష్టపోలేదు. నేను నా శరీరాన్ని భగవంతునికి అర్పించి ఉండకపోయినట్లయితే నేను జీవించి ఉండేవాడినో లేదో నేను చెప్పలేను. నా వయస్సువారు ఎంతోమంది మరణిస్తున్నారు. కొంతమందికి క్యాన్సర్ వస్తుంది. కొంతమందికి మధుమేహం వస్తుంది. కానీ నేను పూర్తి ఆరోగ్యంగా వున్నాను.

'స్నేహితులారా! నేను నా శరీరాన్ని భగవంతుని పనిలో పెట్టాను. భగవంతుడు తన శరీరాన్ని నాలో పెట్టాడు. అప్పుడేమైంది, నేను ఇచ్చినదానికి వేల రెట్లు పొందాను. నేను నా జీవితం అంతటినీ భగవంతునికి అర్పించాను. మేము జన్మించిన స్థలంలో ఇప్పుడు ఇంటర్ కాలేజీ ఉంది. ఒక గాయత్రీ చెరువు ఉన్నది. అందులో 12 నెలలూ నీరు ఉంటుంది. ఆవల్‌ఖేడాను వదలి వేసిన తదుపరి భగవంతుని దయవలన ఏమేం జరిగాయో తెలియదు. 2400 గాయత్రీ శక్తి పీఠాలను మేము ఏర్పరిచాం. ధనంతో పాటు నేను నా బుద్ధిని, శక్తిని, వాక్కును, రచనను భగవంతుని కొరకు వినియోగించాను. ఇదంతా భగవంతునికి నన్ను నేను అర్పించుకోవటం వలన జరిగింది. నేను ఒక సాధారణ కుటుంబంలో జన్మించాను. అయితే భగవంతుడు మమ్మల్ని ఏ స్థానం నుండి ఏ స్థానానికి తీసుకొని వెళ్ళనో తెలియదు. నేడు ప్రపంచానికి మేము ఒక మహావ్యక్తిగా తెలుసు. మా ఆలోచనలు 7 భాషల్లో ప్రచురితమౌతున్నాయి. 5 లక్షల మంది చందాదారులు, 25 లక్షల మంది





పాఠకులు మా పత్రికకు ఉన్నారు. మేము ఏదైనా స్కూల్లో, కాలేజీలో చదివి ఉంటే ఇంత బుద్ధి, వివేకం మాకు దొరికి ఉండేది కాదేమో! ఇదంతా భగవంతునికి అర్పించుకోవటం వలన జరిగినదే. ఇంకా సమయానుసారంగా పనులు చేయటం వలన జరిగినది.

హనుమంతుని విగ్రహాన్ని మీరెప్పుడైనా చూశారా? హనుమంతుడు సరి అయిన సమయాన్ని గుర్తించి, రాముని పనికి తనను తాను అర్పించుకొన్నాడు. జాంబవంతుడు ఇలా చెప్పాడు. హనుమంతుడు ఒక కోతి. రాముని కార్యం నెరవేర్చటం వలన అతడు భగవంతుడు అయ్యాడు. ప్రపంచమంతా అతనిని ఇప్పుడు పూజిస్తున్నారు. అతను సీతను అన్వేషించాడు, లంకాదహనం చేశాడు. సముద్రాన్ని లంఘించాడు. సంజీవిని పర్వతాన్ని తీసుకుని వచ్చి లక్ష్మణుని రక్షించాడు. ఇవన్నీ ఎంతో కష్టమైనవి. మరియు అసాధ్యమైనవి అయినప్పటికీ ఇవి ఎలా సంభవించాయి? ఇదంతా భగవంతునికి తనను తాను సమర్పించుకోవటం వలన సంభవించినది. నేను నా జీవితమంతా శోధించి ఒక విషయాన్ని కనుగొన్నాను. అది భగవంతుని పనిలో తమ బుద్ధిని, శక్తిని, శ్రమను, సమయాన్ని, ధనాన్ని ఎవరు వెచ్చిస్తారో వారు గొప్పవారౌతారు. వారి శక్తి అదనం అవుతుంది. ఎవరైతే సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుంటారో వారు ధన్యులౌతారు. శ్రీకృష్ణభగవానుడు అర్జునునితో ఇలా చెప్పాడు. 'నువ్వు నిలబడు' అని. అతడు అలాగే చేసి తృప్తి చెందాడు. హనుమంతుడు రాముని మాట విని అలాగే చేశాడు.' తృప్తిని పొందాడు. మా గురువుగారు చెప్పిన మాటవిని నేను తృప్తి పొందాను.

మిత్రులారా! ఈ 1981 వసంత పంచమి రోజు మీరందరూ కూడా నిలబడండి అని సందేశం ఇస్తున్నాను. "మా కడుపు నిండేదెలా?" అని మీరు ఆలోచించకండి. "మాకు ఆదాయం ఎలా వస్తుంది?" మీ కడుపు నిండుతుంది. మీకు ఆదాయం వస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను. ఈ వసంత పంచమి రోజు మీరు మీ సంకీర్ణతను విడిచి పెట్టి భగవంతుని పని కొరకు ముందకు రండి, అప్పుడు మీరు, మేము, భగవంతుడు ముగ్గురము ధన్యులమౌతాం.

మీరు కొంచెం కొంచెంగా భగవంతునికి సమర్పించుకోండి. ఐదుగురు వ్యక్తులతో ప్రజ్ఞామండలిని ఏర్పరచండి. సత్సంగం, హవనప్రక్రియ చేయండి. ఎందుకంటే మీ ద్వారా మా ఆలోచనలు ఇంటింటికీ చేరాలి. మీరు మీ పాత్రను నిర్వర్తించండి. మీరు మీ సమయాన్ని సాధనను శ్రమను యుగపరివర్తన కొరకు వినియోగించండి. ప్రజ్ఞామండలి ద్వారా యుగ పరివర్తన సందేశాన్ని చేరవేసే ప్రయత్నం చేయండి. మీరు భగవంతుని పనిలో సహకరించటానికి ముందుకు రండి. దాని ద్వారా యుగ సమస్యలకు సమాధానం వస్తుంది. ఈ

మహోన్నత అవకాశాన్ని వినియోగించుకొనుటకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

నేడు మాకు 65 సంIIలు పూర్తి అయ్యాయి. ఆ అఖండజ్యోతి సాధన నిరంతరం జరుగుతూనే ఉంది. నేను ప్రతి వసంతపంచమి నాడు ఒక మహత్వపూర్ణమైన అడుగువేశాను. ఆ పని దిగ్విజయంగా పూర్తిచేశాను. ఈ వసంతపంచమి నాడు కూడా నేను రెండు కార్య క్రమాలు చేయటానికి నడుం బిగించాను. మొదటిది ప్రజ్ఞామండలులు ఏర్పాటు చేయటం, దుర్మార్గాన్ని రెండవది నిర్మూలించటం, వీని ద్వారా 21వ శతాబ్దం యొక్క ఉజ్జ్వల భవిష్యత్తు నిర్మాణం చేయగలుగుతాం. యుగసంధి సమయంలో దుర్మార్గాన్ని నిర్మూలించటం అని వార్యం. ఎందుకంటే నేలపై మీరు దేనిని నాటుతారో అదే పెంపొంది ఫలిస్తుంది. 21వ శతాబ్దంలో నూతన కాలం వస్తుంది. ఇందుకు ఇంకా కేవలం 12సంII మాత్రమే ఉన్నది. మీరు వీలైనంత వరకూ మీ శ్రమను, సమయాన్ని, బుద్ధిని, ధనాన్ని మీరు జీవించి ఉన్నంత వరకూ వినియోగించండి. మీరు వీనిని భగవంతుని పొలంలో నాటండి, లాభం పొందండి.

మిత్రులారా! మీరు మా చేతిలో చేయి అడుగులో అడుగు, కలిపి రండి. ఇది మా ప్రార్థన. మేము ఏ మార్గంలో పయనించామో, లాభం పొందామో దానిని మీరు కూడా పొందండి. ఇంత పెద్ద వ్యాపారం ప్రపంచంలో ఇంకొకటి లేదు. ఈ 12సంIIలూ సమర్పించు కోవటానికి త్యాగం చేయటానికి సరి అయిన కాలం. నేను చెప్పినవన్నీ మీరు పాటిస్తే మీరు తప్పకుండా లాభమును పొందుతారు. మీరు ఏం చేయాలి అనుకుంటున్నారో వెంటనే ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ఈ సమయం మళ్ళీ మళ్ళీ రాదు. మా మనోవేదనను మీరు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి.



# నూతన సమయం - నూతన బాధ్యతలు

నూతన వ్యక్తులను తయారు చేయండి నూతన ప్రపంచం ఏర్పడుతుంది.

(1981 ఫిబ్రవరి – వీడియో సందేశం)

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

సోదర సోదరీమణులారా! నూతన సమయం, నూతన కార్యక్రమ నూతన బాధ్యతలు ఏమిటి? వీని గురించి మేము మీకెపుడూ చెప్పాలి అనుకుంటున్నాం. మొదటిది – నూతన సమయం ఏమిటి? ఈ 12సంIIలు చాలా మహత్వపూర్ణమైనవి అంటే దీనర్థం ఆకాశం నేలపైకి వస్తుందని లేక నేల ఆకాశంపైకి వెళ్తుందనో కాదు, అలా జరగదు. కానీ నేడు ఉన్న పరిస్థితులు ఇకపై ఉండవు. నూతన కార్యక్రమం ఏమిటి? రెండు కార్యక్రమాలు (1) వినాశం, ఈ సమయంలో ఎన్నో కష్టాలు వస్తాయి. ఈ కష్టాల నుండి మీరు కూడా తప్పించుకోలేరు. మీకు ఇళ్ళున్నా, పొలాలు ఉన్నా, ఎంత సంపద ఉన్నా మీరు రక్షణ పొందలేరు. ఈ వినోదమంతటనీ మీరు చూస్తారు. నేను చూస్తాను. అయితే నేను స్థూల శరీరంలో ఉండవకపోవచ్చు. కానీ సూక్ష్మశరీరంతో ఉండి చూస్తాను. మీతో పాటూ నివసిస్తాను. ప్రమాదాల నుండి ఎవరూ సురక్షితులు కాలేరు. మీరు కూడా కాలేరు.

మిత్రులారా! ప్రకృతి కోపించింది. దీని వలన ఇంతవరకూ ఎపుడూ రానటువంటి తుఫానులు, భూకంపాలు వస్తాయి. వేసవిలో శీతలం శీతాకాలంలో వేడిమి ఉంటాయి. వాతావరణం ఎలా ఉంటుందో చెప్పలేం, మంచి, మంచి డాక్టర్లు కూడా తెలుసుకోలేని అనారోగ్యాలు సంభవిస్తాయి. “మేము ఎపుడూ చూడలేదు. మరి మేము ఏం మందులిస్తాము' అని వారంటారు. ఒకసారి వరదలు వస్తాయి. ఒక్కోసారి ఎండలు ఎక్కువ మొదలుగనవి. ఇవి కాకుండా మానభంగాలు, సామూహిక దహనాలు, దొంగతనాలు మొదలగునవి ఎక్కువ కావడం మీరు చూస్తారు. కోడళ్ళను కాల్చివేయటం జరుగుతుంది. ఇలాంటివి మీరు రోజూ చూస్తూనే ఉంటారు. ఇటువంటి వాతావరణం మునుపెప్పుడూ లేదు.

మీకు సాధారణ విషయాలు చెప్తున్నాను. భోపాల్ గ్యాస్ ప్రేలుడు గురించి మీరు వినే ఉంటారు. ఇది కాకుండా పర్యావరణానికి సంబంధించిన విషయాలు వేరే ఉన్నాయి. గాలిలో విషం కలుస్తుంది. ఇది శ్వాసతో కలిసి, కళ్ళలోనికి, గొంతులోనికి, గుండెలోనికి ప్రవేశించి మిమ్ము అనారోగ్యానికి గురి చేస్తుంది. నీటిలో విషం కలుస్తోంది. గంగ ఎంతో

పవిత్రమైనవి. ఆ నీటిని ఎంతగానో ఉపయోగించేవారు. అయితే ఇపుడు గంగానదిలో నీటిని త్రాగవద్దని ప్రచారం చేస్తున్నారు. విషం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో పెద్ద పెద్ద నగరాల్లో నీరంతా విషపూరితం అవుతుంది. పరిశ్రమలలోని నీరు కూడా అందులో కలిసిపోతున్నది. నదుల నుండి బావులలోనికి ప్రవేశిస్తుంది. ఇపుడు తయారవుతున్న ఆట్లమేటిక్ ఆయుధాల నుండి వెలువడే గ్యాస్ విషపూరితమైనది. దానివలన అంగవైకల్యం సంభవిస్తుంది. ప్రకృతి సంపదను అంటే ఖనిజాలు, ధాతువులను బొగ్గును మొ॥ వానిని మనం ఖాళీ చేసేస్తున్నాం. పెట్రోల్ డీజిల్ విరివిగా వాడుతున్నాం. ఇనుము, రాగి, బొగ్గు ఎక్కువ ఉపయోగిస్తున్నాం. భూమి అంతా బోలుగా తయారవుతున్నది. వేడి తగ్గిపోతున్నది. పంటపొలాలు తగ్గుతున్నవి. భూకంపాలు వస్తున్నవి. అన్నం తగ్గిపోతున్నది. నీరు తగ్గిపోతున్నది. అనారోగ్యం ఎక్కువవుతున్నది. వ్యక్తులు కష్టాలలో పడిపోతున్నారు.

ఇంకో భయంకరమైన విషయం చెప్పాలనుకుంటున్నాను. యుద్ధాలలో తుపాకులను, బాంబులను ఉపయోగించటం వలన ఎంతోమంది ప్రాణాలు పోతున్నవి. రాగద్వేషాలు అధికం అవుతున్నాయి. ఎంతమంది అనారోగ్యం వలన మరణిస్తున్నారో తెలియదు. యుద్ధం వలన ఎంతమంది మరణించారో, తరువాత వచ్చే అనారోగ్యాల వలన అంతకంటే ఎక్కువమంది మరణించారు. ఎంతోమంది విధవలుగా మారిపోయేరు. ఎంతోమంది పిల్లలు మరణించారు. ఇది రెండవ ప్రపంచ యుద్ధ సంఘటన.

నేడు ఇంట్లో ఉన్నప్పటికీ రక్షణ లేదు. అన్నం తగ్గి పోతున్నది. చక్కెర, బట్టలు అన్నీ తక్కువగానే లభ్యం అవుతున్నవి. ఆకలిని ఆపటం మానవుని వలన సాధ్యం కాదు. యుద్ధోన్మాదులై మనుష్యులు ఆటంబాంబులను ఉపయోగిస్తున్నారు. ఒకవేళ పరమాణు యుద్ధం జరిగినట్లయితే ఈ ప్రపంచాన్ని మరెవరూ రక్షించలేరు. ఎక్కడా నీరు కూడా లభ్యం కాదు. ఈ విషయమై ఎంతో మంది భవిష్య వక్తలు ఎన్నో విషయాలు వ్రాశారు.

మహ్మదీయ ధర్మప్రవక్తలు 14వ శతాబ్దంలో ప్రపంచం ఎన్నో కష్టనష్టాలకు గురి అవుతుందని వ్రాశారు. చాలామంది మరణిస్తారని వ్రాశారు. అలాగే క్రిస్టియన్ మత గ్రంథం అయిన బైబిల్‌లో కూడా 'సెవెన్ టైమ్' వస్తే గందరగోళం జరుగుతుందని వ్రాయబడి ఉంది. హిందు పురాణాలలో కూడా రాబోయే కాలం చాలా భయంకరమైనది అని వ్రాయబడి ఉన్నది.

మిత్రులారా! ఈ మూడింటిని అనుసరించి ఎలాంటి సమయం ఇది? నేను మీ చేత భగవన్నామస్మరణ చేయించవలసిన సమయం. ఈసమయం కొరకు నేను ఒక సంస్థను ఏర్పరిచాను. మీరు భగీరథుని పేరు వినే ఉంటారు. ఒకసారి భూలోకంలో నీటికి కొరత





వచ్చింది. పొలాల్లో నీరు లేదు. త్రాగటానికి నీరు లేదు. ఆ సమయంలో అతను తపస్సు చేసి గంగను ప్రసన్నం చేసుకుని, భూలోకంపైకి గంగను తీసుకొని వచ్చాడు. భూమి అంతా నీరుతో నిండిపోయినది. నీరు లేక మరణించిన వారంతా బ్రతికారు, నీటికోసం అతను అంత కష్టపడ్డాడు.

వృత్తాసురుడు అనే రాక్షసుడు వుండేవాడు. అతనిని ఎవరూ నియంత్రణ చేయలేకపోయేవారు. అందరూ ఆందోళన పడసాగేరు. నేడు కూడా వృత్తాసరులు కనిపిస్తున్నారు. అవి మిసైల్స్, బాంబులు, అస్త్ర శస్త్రాలు వాని పేరు వృత్తాసురులు కానప్పటికీ వాని క్రియా కలాపాలు వృత్తాసురునివే.

వృత్తాసురుని అంతమొందించటానికి దధీచి మహర్షి తపస్సు చేసి తన అస్థిని దేవతలను దానమిచ్చాడు. దానిచే వజ్రాయుధం తయారు చేయబడింది. దానితో వృత్తాసరుని అంతమొందించాడు. మనం నేడు వృత్తాసురుల మధ్యనే ఉన్నాం. అణుబాంబులు, అస్త్రశస్త్రాలు మన చుట్టూ తిరుగుతూ ఉంటాయి. నేడు కిరాయి హంతకులు ఎక్కువైపోయారు. ఐదువందలో, వెయ్యిరూపాయలో ఇస్తే ఎవర్నైనా హత్య చేయటానికి సిద్ధపడే వారున్నారు. ఈ సమయంలో మా 24లక్షల మంది పిల్లల గురించి మేము ఆలోచిస్తున్నాం. వారిని మేము, మా భార్య ఒకే విధంగా చూస్తున్నాము. మాకు మా పిల్లల పట్ల ఎన్నో ఆశలున్నాయి. కానీ వారికింకా పరిపూర్ణత రాలేదు. మీకు కేవలం మీ పొట్ట, మీ కుటుంబం మాత్రమే కన్పిస్తాయి. మీరు మా పిల్లలు, మీ దేశం పట్ల మీకు శ్రద్ధ లేదు. మీకు మానవతా దృష్టి లేదు.

మేము మా శక్తిని రెండు రకాలుగా విభజించాం. ఒకటి ప్రపంచం కొరకు, రెండవది మా పిల్లలు అయిన మీకోసం. వందరూపాయలు మేము ఆర్జిస్తే అందులో 50రూ॥ ప్రపంచం కొరకు, అనారోగ్యవంతులకు, 50 రూ॥ మా పిల్లలకొరకు. మేము మా శరీరము స్థూల సూక్ష్మ అని రెండు భాగాలుగా విభజించాం. మా పిల్లలకు సలహా ఇవ్వాలి. సలహా లేనిదే ఎవరూ ముందుకు సాగలేరు. కేవలం సలహా ఇవ్వటం మాత్రమే కాదు. వారిని పైకి తీసుకుని రావటానికి ప్రయత్నించాలి. మహాత్మాగాంధీకి సహకరించిన వారికి, స్వతంత్ర పోరాటంలో భాగస్వాములకు ఇప్పుడు పెన్షన్ లభిస్తోంది. వారు మంత్రులు అవుతున్నారు. వారి ఫొటోలు దాచుకుంటున్నారు. కానీ ఇప్పుడెవరూ 'మమ్మల్ని కూడా స్వతంత్ర సేనానులుగా మార్చండి' అనుటలేదు. మేం కూడా జైలుకు వెళ్తాం అని అనటం లేదు. ఇప్పుడు జైలుకు వెళ్ళినా ఉపయోగం లేదు. అయితే ఇది అలాంటి సమయమే. దీని గురించే మేము మీకు చెప్తున్నాం. ఈ విషయమై మాకు, మీకు కొన్ని కార్యక్రమాలు ఉన్నాయి. అవి "వసుధైక

కుటుంబం” అనే స్థితి తీసుకొని రావాలి. పేదరికం, నిరుద్యోగం, యుద్ధం మొ॥ సమస్యలు పరిష్కరించాలి. ప్రపంచం కోసం ఏమైనా చేయాలి.

అయ్యా! మీరు ఎన్ని సంవత్సరాల వరకు జీవిస్తారు అంటే కేవలం 25 సం॥లే. 2000 సం॥ నుండి గాయత్రి తపోభూమి, శాంతికుంజ్‌లలో మొక్కలు నాటే కార్యక్రమం మేము ఈ సమయంలోనే పెట్టుకున్నాం. ఇందుకే మేము పోరాటం సాగిస్తున్నాం. మేం దేనికోసం పోరాడుతున్నాం? సమస్త దురాచారాలతో పోరాడుతున్నాం. భగీరథుని, దధీచి వద్ద ఉన్నటువంటి ఆయుధాలు మా దగ్గర కూడా ఉన్నవి. వీని సహాయంతో పోరాడి మేము ప్రజలకు సంతోషాన్నివ్వగలం. పరిస్థితులు చక్కదిద్దగలం. ప్రజలను రక్షించగలం. మేము కేవలం అనారోగ్యం నుండి మాత్రమే కాదు. లోమశఋషి పుత్రుడు అయిన శృంగిఋషి సర్పంతో పరీక్షిత్తుని చంపించాడు. శృంగి ఋషి దశరథమహారాజుకు పిల్లల్ని ప్రసాదించాడు. అతను తపస్వి. పండితుని కంటే తపస్వి గొప్పవాడు. నేను కూడా తపస్వినే. శృంగి ఋషి ద్వారా పంపబడిన సర్పము వలన కలిగిన నష్టాన్ని మేం కూడా ఆపగలం. తపస్విని పండితుడని అంటారు. మంత్రం చెప్పేవాడిని పండితుడని నేను చెప్పను'. మీ బడిలో మేం రామ, భరత, లక్ష్మణ, శతృఘ్నులను కూర్చుండ బెడతాం.

మేము మిమ్మల్ని సమర్థగురు రామదాసు శిష్యుడు అయిన ఛత్రపతి శివాజీ వలె తయారు చేయాలి అనుకుంటున్నాను. అతడు రాజు, గురువుకు భక్తుడు సేవకుడు కూడా. మా ఉద్దేశ్యం ఎప్పుడూ అసంపూర్ణంగా ఉండదు. మా 24 లక్షల మంది పిల్లలను సురక్షితంగా ఉంచటమే మా ఉద్దేశ్యం. వారికి ఎటువంటి కష్టాలూ రాకూడదు. మా ఇంకొక ఉద్దేశ్యం అతడు గురువుగారి శిష్యుడు, తిండి, బట్టలేక మరణించాడు అని ఎవరూ అనుకోకూడదు. మా దగ్గరకు వచ్చినవారు సమున్నతులు అవుతారు. మేము మిమ్మురాజు కంటే గొప్పవారిని చేస్తాం. మిమ్మల్ని సుదాముని కంటే గొప్పవారిని చేస్తాం. మిమ్మల్ని విశ్వామిత్రునివలె, శివాజీవలె తయారు చేస్తాం. సమాజం మిమ్మల్ని కొన్ని వేల సం॥ల పాటు గుర్తుంచుకొనేలా చేయగలం. మీకు ఏ లోటు లేకుండా చేస్తాం. మీ పేరు చరిత్రలో చిరస్థాయిగా ఉండేటట్లు చేస్తాం. మా పిల్లలు, శిష్యులు గొప్పవారిగా తయారయ్యేటట్లు చేస్తాం.

నేడు ప్రపంచం నష్టాల్లో ఉన్నది. దానిని మనం పూరించగలము. ప్రపంచమంతా ఒక రాజ్యం అవుతుంది. ఒకటేమతం, ఒకటేశాసనం, ప్రపంచం అంతా ఒకటే వ్యవస్థ ఏర్పడుతుంది. పెద్ద - చిన్న అన్న భేదాలు ఉండవు. అంతటా సమానత్వం ఉంటుంది. ప్రజల మధ్య భేదాభిప్రాయాలు ఉండవు. అందరూ ఐకమత్యంతో ఉంటారు. అందరూ ఒకే కుటుంబంలా, కలసి మెలసి ఉంటారు. అందరూ కలసి పని చేస్తారు. విశ్వమంతా





ఒకటే అవుతుంది. ఇది నేను చేయవలసిన పెద్దపని, మీరు ఈ కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాలి. మీరు నాకు పనిలో తోడుగా ఉంటే లాభాన్ని పొందగలరు. మీరు ఈ కంపెనీలో షేర్ కొంటే మీకు ఎంతో లాభం ఉంటుంది. మేము మిమ్మల్ని మా కంపెనీలో షేర్ హోల్డర్‌ను చేస్తాం. మేము ఎప్పటికీ మరణించం.

స్నేహితులారా! మేము స్థూల శరీరంతో కాకపోయినప్పటికీ, సూక్ష్మ శరీరంతో నివసిస్తాం. ఒక నిముషానికి 20వేల మైళ్ళు నడవగలం. ఇదీ మా ఆలోచన, సూక్ష్మశరీరం పరిధిలోనిది. మట్టితో కూడిన ఈ స్థూల శరీరం ఎంత పని చేయగలదో అంతకంటే ఎక్కువపనే మా సూక్ష్మ శరీరం చేయగలదు. గురుదేవులు మరణిస్తే వీటనన్నింటినీ ఎవరు చూసుకుంటారు, అని మీరు చింతించకండి. నాయనా! మేము మీ దగ్గరకు స్వయంగా వస్తాం. మిమ్మల్ని పర్యవేక్షిస్తాం. మిమ్మల్ని రక్షిస్తాం. మీ ప్రగతి కోసం బాటలు వేస్తాం. మీ పరిస్థితులలో మేము మీ రక్షణకు గొడుగును ఏర్పరుస్తాం. అంతేకాదు. మీ భవిష్యత్తును ఉజ్జ్వలం చేస్తాం. మీ వంశమును పైకి తీసుకుని రావటమే కాకుండా, వారికి ఉజ్జ్వల భవిష్యత్తును కూడా చేకూరుస్తాం.

మిత్రులారా! దీనిని మా 50% శక్తిని వినియోగిస్తాం. మిగిలిన 50%తో మేము ప్రపంచాన్ని గొప్పదిగా తయారు చేస్తాం. ఎవరు ఏ భాషలో అర్థం చేసుకుంటారో వారికి ఆ భాషలోనే చెప్పాలి. ఇంగ్లీషు, మరాఠీ ఎందులో వారు అర్థం చేసుకుంటారో, వారికి ఆ భాషలోనే చెప్తాం. ఇకవేళ ఎవరికి అయినా అర్థం కాకపోయినట్లయితే వారికి మా శక్తితో అర్థం అయేటట్లు చేస్తాం. ఎవరైనా పెద్ద మనిషి తరహాలో చెప్తే అర్థం చేసుకుంటారంటే వారికి అలాగే చేస్తాం. ప్రపంచం అంతటిని ఒకటి చేయాలి. భూమిని అంతటినీ ఒకటిగా చేయాలి. అందరూ కలిసి తింటారు. కలసి పనిచేస్తారు. అభివృద్ధి చెందుతారు. అందరికీ ఒకేవిధంగా అవకాశాలు ఉంటాయి. ఒక గొప్ప ప్రపంచం మా దృష్టిలో ఉన్నది. నేడున్న అవినీతి, అత్యాచారం, అన్యాయం, అపరాధం మొదలగు వానితో పోరాటం చేస్తాం.

ఐన్‌స్టీన్ మరణించిన తరువాత అతని మెదడులో ఏం విలక్షణత ఉన్నదో అని తెలుసు కోవటానికి అతని మెదడును తెరిచి చూశారట. నేను మరణించిన తరువాత నా గుండెను మీరు చూస్తే అందులో హనుమంతునికి ఉన్నటువంటి సాహసం, సామర్థ్యం మీకు కనిపిస్తాయి. నేను నిర్మించగలను. త్రుంచగలను. నేను నా శక్తిని రెండిటికీ వినియోగించ గలను. ఇదంతా నేను ప్రపంచం గురించి చేస్తున్నాను. ఇక మీ గురించి, నేను మిమ్మల్ని రక్షించ గలను. మిమ్మల్ని అభివృద్ధిలోనికి తీసుకుని రాగలను. నా భుజాలపై మిమ్మల్ని కూర్చుండ బెడతాను. తన కొడుకు తనకంటే తక్కువ కావాలని ఏ తండ్రి కోరుకోడు? మీకు బాధామయ

జీవితాన్ని నేను ఇవ్వను. మీకు కష్టమైన జీవితాన్ని నేను ఇవ్వను. నేను మిమ్మల్ని పైకి తీసుకొని వస్తాను. అందరి దృష్టిలో మీరు గొప్పవారవుతారు. ఆర్థికంగా మీరు గొప్పవారు కాకపోవచ్చు కానీ మిమ్మల్ని శ్రద్ధావంతులుగా, భావనాశీలురుగా, విచారశీలురుగా తయారు చేస్తాను. నేను మిమ్మల్ని గొప్పవారుగా తయారు చేస్తాను. ఋషులుగా, దేవమానవులుగా తయారు చేస్తాను. ఇది కేవలం మీ గురించి మాత్రమే కాదు. ప్రపంచమంతటి గురించీ చెప్తున్నాను. నేను ప్రపంచమంతటినీ అభివృద్ధిలోనికి తీసుకుని వస్తాను, గొప్పదిగా తయారు చేస్తాను. సంతోషంగా ఉండేటట్లు చేస్తాను. దీని వలన భూమిపై స్వర్గం అవతరించిన అనుభూతి కలిగేటట్లు చేస్తాను. మనిషిని దేవుని చేస్తాను. ఇదే మా ప్రణాళిక. ఈ రోజుకి ఇంతటితో సమాప్తం.

ఓం శాంతి

మనం మారుదాం!

యుగం మారుతుంది!!

## ప్రొఫెసర్ పదవిని త్యజించిన రామతీర్థులు

నిరాశకు నిర్వచనం తెలియని బాలుడు బి.ఎ. పరీక్ష తప్పినప్పుడు కాస్త కూడా విచారించలేదు. రెట్టింపు ఉత్సాహంతో చదువుకుని విద్యాలయంలోని అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేశాడు. ప్రశ్న పత్రంలో 9 కి మాత్రమే జవాబులు వ్రాయాల్సి ఉండగా ఈ బాలుడు "మీకు నచ్చిన 9 జవాబులను మాత్రమే ఎన్నుకొనండి" అని మొదటి పేజీలో పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాశాడు. 13 ప్రశ్నలకూ 1/2 మార్కు కూడ తగ్గించటానికి వీలు లేకుండా ఖచ్చితమైన జవాబులు వ్రాశాడు. రాష్ట్రంలోనే ప్రథముడుగా ఉత్తీర్ణుడయ్యాడు. "తీర్థరామ్" అనే పేరుగల ఈ బాలుడు దేశ దేశాల ప్రజల చేత "రామతీర్థుడు"గా పిలువబడ్డాడు. ఈయన కేవలం ఒక్క కాలేజీకే పరిమితమైన తన ప్రొఫెసర్ పదవిని వదిలిపెట్టి లోకానికంతకు వేదాంత విద్యకు సంబంధించిన పాఠాలు బోధించాలని సంకల్పించారు. స్కూలు చదువును వదలివేసి వ్యావహారిక ఆధ్యాత్మిక విద్యలనే నేర్చుకోమని ఆయన ప్రజలకు బోధించేవారు. ఈయన తన పూర్తి జీవితాన్ని ఈ పని కోసమే సమర్పించారు.

*ప్రజ్ఞా పురాణము - శిశు నిర్మాణ ప్రకరణము*



# గాయత్రీ జయంతి సందేశం

1980 గాయత్రి జయంతి పర్వదినాన శాంతికుంజ్ హరిద్వార్ పుణ్యభూమిలో ఇవ్వబడిన ప్రవచనము.

గాయత్రి మంత్రం మాతో

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో

దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥

సోదర సోదరీమణులారా! ఈ రోజు గాయత్రి జయంతి, గంగ ఉద్భవించిన రోజు కూడా. గాయత్రి ఆత్మ అయితే గంగ శరీరం. ఆత్మ మరియు శరీరం ఒకేసారి జన్మిస్తాయి. నేడు గాయత్రి జయంతి జరుపుకోవటం కోసం మనమంతా ఇక్కడకు వచ్చాం. ఈ రోజు గంగ అవతరించిన దినం. ఈ రోజే గంగ భూలోకమును చేరింది. మిత్రులారా! భగీరథుని మనస్సులోనికి మొదట గంగ ఎలా ప్రవేశించింది? సామాన్య మానవుడు చాలా చురుకుగా ఉంటాడు, అతనికి తన గురించి తప్పించి వేరొక దానిని గురించిన ఆలోచన ఉండదు. అతడు తన స్వార్థం గురించియే ఆలోచిస్తాడు. అటువంటి మనిషికి కర్తవ్యం, సమాజసేవ, భగవంతుడు మొదలగునవి అర్థం కావు. అతని మనస్సులో ఎప్పుడూ సైతాను తిరుగుతూ ఉంటుంది. అతని పొట్ట తప్పించి అతనికి ఇంకేమీ కనిపించదు, కాని భగవంతుడు ఒక సజ్జనుని మనస్సులోనికి ప్రవేశించాడు. అతని పేరు భగీరథుడు. అతడు వ్యక్తి సుఖ సంతోషాల కంటే సమాజ సేవ గొప్పది అని గుర్తించాడు. ఇలా ఆలోచించి అతడు ఏం చేశాడు? అతడు భక్తితో గంగను ప్రార్థించాడు. అతడు శక్తికి ప్రతీక.

ఈ భక్తి అంతరాత్మ నుండి పొంగి వస్తుంది. భగీరథుడు ఒక రాజకుమారుడు. అతనికి రాజ్యం ఉంది. కానీ అతను ఇతరుల సంతోషం కోసం తన స్వార్థమును లోభమును త్యాగం చేశాడు. భక్తి అనేది కరుణ రూపంలో వస్తుంది. దయ రూపంలో వస్తుంది. గాయత్రిని మనం 'మాత అంటాం, గంగను కూడా మనం 'మాత' అని అంటాం. మాత అంటే ఒక స్త్రీ యొక్క, దేవియొక్క పేరు కాదు.మాత అంటే అది ఆదర్శం యొక్క పేరు. సిద్ధాంతం యొక్క పేరు. గాయత్రిలో కరుణ, దయ ఉంటాయి. కాబట్టి ఆమెను గాయత్రి మాత అని అంటాం. మాత అనేది ప్రేమకు ప్రతిరూపం. నేడు చాలా మంది సంతోషిమాతను పూజ చేస్తున్నారు, సంతోషి మాతను గురించి ఎన్నో ఇంపైన కథలు కూడా ఉన్నాయి. ఒక స్త్రీ ఉంది. ఆమె అత్త వలన ఎన్నో బాధలు పడుతూ ఉన్నది. సంతోషి మాత వచ్చి ఆ స్త్రీ అత్తగారికి బుద్ధి చెప్పింది. తరువాత ఆమె భర్త ఆమెను బాధలు పెట్టసాగాడు. సంతోషిమాత

వచ్చి ఆమె భర్తకు కూడా బుద్ధి చెప్పింది. ఇవన్నీ మోసగాళ్ళకు సంబంధించిన కథలు. మాత ఒక ఆదర్శం రూపంలో సజ్జనుని వద్దకు వస్తుంది.

భగీరథుని హృదయంలోనికి కూడా మాత వచ్చింది. అతని హృదయంలోనికి కరుణ ప్రవహించింది. దీని వలన హిమాలయాల నుండి బయటకు వచ్చిన గంగ పరిధి విస్తృతమైనది. భగీరథుడు "మీరు స్వర్గంలో కూర్చుని ఉంటే భూలోకంపై ప్రజలు ఒక్క నీటి చుక్క కోసం ఎదురు చూస్తున్నారు. ఇది మీరు సిగ్గుపడవలసిన విషయం" అని చెప్పి గంగకు గత్యంతరం లేని పరిస్థితి కల్పించాడు. గంగ స్వర్గంలో సుఖవంతమైన జీవితం గడుపుతున్నది. భగీరథుని కరుణ, త్యాగం చూసి దానిని వదిలివేసింది. ఈ రోజు చాలా గొప్పరోజు, గంగ ఎంత విశాలమైనదీ మీరు ఎప్పుడైనా ఆలోచించారా? అది భగీరథుని స్వరం విని భూలోకంపైకి అడుగిడి భూలోక వాసులకు నూతన జీవితాన్ని ప్రసాదించింది. అది భగీరథుని త్యాగఫలం. దీనివలన గంగ అవతరించటయే కాకుండా, భూమి కూడా ధన్యమైంది. ఈ రోజు గంగ అవతరించిన సుదినం. గంగ సమాజమంతటినీ ఉద్ధరించినది, మనం ఇక్కడికి ఒక స్త్రీ యొక్క జయంతిని జరుపుకోవటానికి రాలేదు. ఆదర్శాల యొక్క సిద్ధాంతాల యొక్క జయంతిని జరుపుకోవడానికి వచ్చాం. ఉదారత యొక్క, సజ్జనత యొక్క జయంతి జరుపుకోవటానికి వచ్చాం. ఈ రోజు గాయత్రి అవతరించిన దినం కూడా.

సింహం భయంకరమైనది చాలా స్వార్థపూరితమైనది, మీరు అలా కావద్దు. తన పొట్ట తన పిల్లలు మొ॥నవి మాత్రమే చూసుకొనే స్వార్థపరుడు నా దృష్టిలో సింహం కంటే భయంకరమైనవాడు. అతనికి సమాజం పట్ల కొంచెం కూడా స్వార్థం ఉండదు. అటువంటి వ్యక్తులు నేడు సమాజాన్ని గందరగోళ పరిస్థితులలోనికి నెట్టివేస్తున్నారు. నాకు డబ్బు ఎక్కువ కావాలి, నేను అభివృద్ధి పొందాలి, నా కుటుంబం అభివృద్ధి చెందాలి అని, ఆలోచించే మనిషి నా దృష్టిలో సజ్జనుడు కాదు సైతాను. అటువంటి వ్యక్తి సమాజాన్ని పాడుచేస్తాడు. సాధువులున్నారు, వారు కూడా నిరంతరం తమ సిద్ధి గురించి తమ అభివృద్ధి గురించి ఆలోచిస్తుంటారు. వారు కూడా స్వార్థపరులే.

ఈ రోజు గాయత్రీ జయంతి. విశ్వామిత్రుడు తను చేసిన తపస్సు వలన సమాజమంతా లాభం పొందాలని ఆశించాడు. ఒకసారి అతడు తన శిష్యుడు అయిన రాజా హరిశ్చంద్రుని "మేము మిమ్మల్ని చంపివేస్తాము, దీనివలన నీకు ఏమైనా నష్టమా? అని అడిగాడు. అప్పుడు హరిశ్చంద్రుడు "దీని వలన మీరు లాభం పొందితే దీనికి నేను సంతోషంగా అంగీకరిస్తాను. నేను కూడా దీని వలన లాభం పొందుతాను" అని అనెను. రాజాహరిశ్చంద్రుడు, తన





పరీక్షలో నెగ్గాడు. ధన్యుడు అయ్యాడు. రాజా హరిశ్చంద్ర నాటకం చూసి గాంధీజీ ఏడ్చి, తను కూడా ఈ విధంగా జీవించాలని నిర్ణయించుకున్నారట. మిత్రులారా! జీవితంలో కష్టాలు లేకుంటే అది చిల్లిగవ్వ ఖరీదు కూడా చెయ్యదు. కష్టాల వల్లనే వ్యక్తి జీవితానికి అందం వస్తుంది. వికాసమూ వస్తుంది. మహాపురుషులంతా ఈ కారణం వల్లనే గొప్పవారయ్యారు. ఒకవేళ సజ్జనులు తమ కొరకు కష్టాలు అనుభవించకున్నా ఇతరుల కొరకు అనుభవిస్తారు. నేను కూడా అటువంటి కష్టాలు అనుభవించాను. మిత్రులారా! ఆ కష్టం పేరే తపస్సు. ప్రతి వ్యక్తి వికాసానికి కావలసినది ఇదే. అందువలన మీరేమీ కలత చెందకండి. దీనివలన వ్యక్తికి తీక్షణత వస్తుంది. వ్యక్తికి అందం వస్తుంది. ఇది వ్యక్తిని బంగారం చేస్తుంది. విశ్వామిత్రునిలోనికి గాయత్రి వచ్చింది. కష్టాల ద్వారా అతణ్ణి గొప్పవాణ్ణి చేసింది.

నేను మీకు ప్రాచీన కాలపు విశేషాలు కాదు. ఆధునిక విషయాలు చెప్పాలి అనుకుంటున్నాను. గాయత్రి జయంతి చారిత్రక దినం. ఇది భగవంతుని రోజు. మీకు కనిపించదు. శ్రీరామచంద్రుడు ఉయ్యాలలో ఉన్నప్పుడు అతడు భగవంతుడని ఎవరూ గుర్తించలేదు. రావణుని వధించి, రామరాజ్య స్థాపన చేసిన తరువాత అతడు భగవంతుడని గుర్తించిన వారు కూడా ఉంటారు. అదే విధంగా నేడు కూడా భగవంతుని అవతారం ఉన్నది. ఇది ప్రజ్ఞావతారం. ఆ సమయం యొక్క ఆవశ్యకత ఉన్నది. ఎప్పుడైతే భూమిపై అవినీతి, అత్యాచారం ఎక్కువ అవుతాయో, అప్పుడు భగవంతుడు అవతరిస్తాడు. నేడు కూడా అదే పరిస్థితి ఉన్నది. అందువలననే ప్రజ్ఞావతారం ఉన్నది. దానిని కొంతమంది ముందుగానే గుర్తించి వారు కూడా ఇందులో భాగస్వాములౌతున్నారు.

ఈ రోజు చాలా మహోన్నతమైన దినం. నేడు గాయత్రీ జయంతి. మిగిలిన రోజులకంటే ఈ రోజు విలక్షణమైంది. దుర్నీతి సడలుతుంది. అవినీతి అంతమౌతుంది. అన్ని మతాలు, సంస్కృతులు ఐక్యమౌతాయి. భూమిపై స్వర్గం అవతరిస్తుంది. భూమంతా ఒకటి అవుతుంది. నేడు విభిన్నమైన వేషభూషలు కలవారు, విభిన్నమైన భాషలు మాట్లాడేవారు కనిపిస్తారు. త్వరలో అందరిలో 'వసుధైవ కుటుంబకం' అన్న భావన వికసిస్తుంది. కష్టించి పనిచేసేవాడు తాను ఒక్కడే ఏమీ తినలేడు. సమాజం, కుటుంబం, దేశం కొరకు పనిచేస్తాడు. మనం తప్పకుండా ధనార్జన చేయాలి కానీ ఆ ధనం మీద కేవలం మనకే హక్కు ఉండదు. మీ ముసలి తల్లి డబ్బు సంపాదించలేదు. ఆమెకు కూడా మీరు కొంత డబ్బు ఇవ్వాలి. మీరు ఒక్కరే ఏమీ తినలేరు. సమాజానికి, కుటుంబానికి, పనివాళ్ళకు పెట్టి మీరు తినండి. రాబోయే రోజులు మీకు కనిపిస్తున్నాయో, లేదో కానీ నాకు కనిపిస్తున్నాయి. అప్పుడు వ్యక్తి

అందరికీ పెట్టి తను తింటాడు.

నేడు గాయత్రి మాత జన్మదినం. ఇది చాలా గొప్పరోజు. గాయత్రి మాత వేదాలన్నింటికి జన్మనిచ్చింది. అందువల్లనే ఆమె, వేదమాత అయ్యింది. తరువాత ఆమే దేవమాత అయ్యింది. హిందూస్థాన్‌లో ఉన్నవారంతా దేవతలే. వారు తినేది తక్కువ. తినిపించేది ఎక్కువ. బ్రాహ్మణులు తాము తక్కువ తింటారు. ఇతరులకు ఎక్కువ తినిపిస్తారు. ఋషులు తాము తక్కువ తింటారు. ఇతరులకు ఎక్కువ తినిపిస్తారు. ఇక్కడ నాగరికులు తక్కువ తింటారు. ఎక్కువ తినిపిస్తారు. వీరు తమ సంపదను ప్రపంచమంతటికీ పంచి పెడతాడు. విదేశాలకు వెళ్ళారు, ఇండోనేషియా, అమెరికా, మొ॥ దేశాలన్నింటికి వెళ్ళి తమ ప్రతిభను చాటుతున్నారు. వారు దేవ మానవులు. ఒంటరిగా తింటున్నప్పుడు వారు అప్రసన్నంగా ఉంటారు. ఇతరులకు పెట్టినపుడు సంతోషంగా ఉంటారు. ఒంటరిగా తిన్నపుడు వారు సిగ్గుపడతారు. ఒకసారి నేను మాతాజీ ఇస్తే పండ్లరసం త్రాగాను. కాని కొంతసేపైన తరువాత నాకు పొట్టలో ఘాటైన ద్రావకం ఉన్నట్లుగా అనిపించింది. అది పండ్ల రసం అని నాకు తెలిసింది. నేను నా నోటిలో వేలు పెట్టి కడుపులో ఉన్న రసాన్ని బయటకు పోనిచ్చాను. ‘ఈగ ఏమైనా ఉందా? అని మాతాజీ అడిగారు. నేను లేను. నేను రసాన్ని ఎలా త్రాగాను? నా ఉపన్యాసం వినటానికి గాయత్రి తపోభూమికి వచ్చిన నా పిల్లలకు పాలులేవు, నెయ్యిలేదు. వారి పిల్లలు పాలు లేకుండానే ఉంటున్నారు. అలాంటప్పుడు నేను పండ్ల రసం ఎలా త్రాగగలిగానా? అని బాధ కలిగింది అని చెప్పాను.

మిత్రులారా? రాబోయే రోజుల్లో ప్రజలకు తినటం కంటే తినిపించటమే ఎక్కువ సంతోషాన్ని కలగజేస్తుంది. ఒంటరిగా తినే వారిని, మిగిలినవారు “మీకు సిగ్గనిపించటం లేదా! అని అడుగుతారు. ఒంటరిగా తినేస్తే తప్పకుండా మీరు సిగ్గుపడవలసి వస్తుంది. ఇరుగుపొరుగువారికి, పీడితులకు పతితులకు, ఆకలిగొన్నవారికి పెట్టనివారిని “మోసగాడు” అని అంటారు. కేవలం తమ పొట్ట తమ భార్య, తమ పిల్లలు అనుకునేవారిలో గాయత్రిమాత ఉదయిస్తే మీ ఆలోచనలలో పరివర్తన వస్తుంది. సమాజం, దేశం అన్నీ కనిపిస్తాయి. దేవతలు కాగలరు, గాయత్రిమాత హంసమీద కూర్చుని కమండలం పట్టుకుని రాదు. ఆమె కేవలం కరుణ రూపంలో, దయరూపంలో మీలోనికి వస్తుంది. అదీ ఆమె స్వరూపం. మీరు దేవతలు కావాలి అనుకుంటే దేవతల వలె జీవించాలి. మీరు సైతాన్ల వలె జీవించ కూడదు. మీరు యజమానివలె, ధనవంతునివలె జీవించలేరు. మీరు అద్భుతంగా జీవిస్తారు. మీరు అందరికీ పెట్టి తింటారు. ఇతరులు కష్టాలలో పాలు పంచుకుంటారు. మీరు మీ ఆనందాన్ని అందరికి పంచి పెట్టండి. సంతోషం మీదరి చేరుతుంది.





ఈ రోజు కరుణ జన్మించిన రోజు, గాయత్రి మాత జన్మించిన రోజు. నేడు ప్రజ్ఞావతారం జన్మించిన రోజు. అవతారం ఎప్పుడు సంభవిస్తుందంటే

“యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత అభ్యుత్థాన మధర్మస్య, తదాత్మానం సృజామ్యహం”

భగవంతుడు అవతరించిన తరువాత మూడు పనులు చేస్తాడు. సజ్జనులను రక్షించుట, దుష్టులను శిక్షించుట, ధర్మసంస్థాపన. బయట ఉన్న దుష్టత్వాన్ని అయినా మనిషిలో ఉన్న దుష్టవృత్తిని అయినా నాశనం చేయటమే భగవంతుడు చేసే పని. సజ్జనులను రక్షిస్తాడు. అతను డబుల్ రోల్ పోషిస్తాడు. భగవంతుడు సజ్జనులకు వచ్చే క్లిష్టపరిస్థితులను తొలగిస్తాడు. వారు పరిస్థితులను సరిచేస్తారు. భగవంతుని డబుల్ రోల్ ఏమిటంటే ధ్వంసం మరియు సృజనం. దీనినే కరిగించటం, ఘనీభవించటం అని అంటారు. మీరు టాటా నగర్ వెళ్తే అక్కడ పెద్ద పెద్ద చిమ్నీలు తయారు చేస్తారు. అందులో ఇనుప ముక్కలు మొ॥ వేస్తారు అక్కడ వానిని కరిగిస్తారు. అందులో అన్నింటినీ కరిగించి ఒకటి చేస్తారు. అందులో పనికి రానివి కూడా కరిగిపోతాయి. తరువాత మంచి వస్తువులు ఏర్పడుతాయి. వాటిని ఘనీభవింప చేసి క్రొత్త రూపాన్నిస్తారు. అదేవిధంగా భగవంతుడు ధ్వంసం చేస్తాడు, సృష్టిస్తాడు.

నేను మీకు చెప్పేదేమిటంటే రాబోయే రోజుల్లో భగవంతుడు కరిగింపచేస్తాడు. ఘనీభవింపచేస్తాడు. లేదు గురువుగారూ, రాబోయే రోజుల్లో ఎంతో నష్టం సంభవిస్తుంది అంటారు? నాయనా నష్టం వస్తుంది. కాని ఈ నష్టం మరల నిర్మాణం కొరకే వస్తుంది. అయితే పుట్టిన తరువాత కష్టాలు వస్తాయి, సుఖాలు వస్తాయి. రాబోయే రోజులు చాలా ఆనందకరమైన రోజులుగా నాకు కనిపిస్తున్నాయి. అందమైన ప్రపంచం నాకు కనిపిస్తున్నది.

రాబోవు రోజుల్లో సజ్జనులలో నిద్రిస్తున్న దేవతలు మేలుకొలుపబడతారు. దీని వలన మనుషుల్లో దేవత్వం ఉదయిస్తుంది. భూలోకంపై స్వర్గం అవతరిస్తుంది. మంచి పరిస్థితులు ఏర్పడతాయి. చాలా సుందరమైన వాతావరణం ఏర్పడుతుంది. అన్ని మతాలు, అన్ని సంస్కృతులూ ఒకటి అవుతాయి. దేవుడు ఒక్కడే అన్న భావం ఏర్పడుతుంది. గొడవలు ఉండవు. రాబోవు రోజుల్లో అన్ని భాషలు సమానమే. అన్ని ఆచారాలూ, అన్ని సంస్కృతులూ సమానమే. పండగ రోజులల్లో అందరికీ సెలవు లభిస్తుంది. ఏ ఒక్క వ్యక్తికో మాత్రమే పండుగ కాదు. ఒకే సంస్కృతి నడుస్తుంది. రాబోయే రోజుల్లో ప్రపంచం అంతా ఒకే కుటుంబం వలె ఉంటుంది. ధనార్జన చేయలేని వృద్ధ తల్లికి కూడా ధనంపై హక్కు ఉంటుంది. అందరూ కలిసి భోజనం చేస్తారు. ఒకరి పట్ల ఒకరికి ప్రేమ ఆత్మీయత వుంటాయి. డబ్బు సంపాదించే వాడికి మాత్రమే తినటానికి హక్కు అనేది ఉండదు.

మీకు కనిపిస్తుందో లేదో కానీ రాబోయే రోజులు నాకు చాలా అద్భుతంగా కనిపిస్తున్నాయి. నేను చెప్పలేకపోతున్నాను. గాయత్రిమాత అందరినీ దేవతలను చేయదలచుకున్నది. అందరినీ మహానుభావులను చేయదలచుకున్నది. రాబోయే 20 సంవత్సరాలుమహత్వపూర్ణమైన రోజులు. ఈ సమయంలో మీరు కొన్ని గొప్ప పనులు చేయాలి. మీరంతా లోభము మోహము మొ॥ సంకెళ్లను తెంచుకోండి. ఈ సంకెళ్ళు మీ చేతులను కట్టివేస్తున్నాయి. వీటిని తెంచుకోండి. ఎంతో సమయం, ఎంతో ధనం ప్రతివ్యక్తి దగ్గర ఉన్నది. మీరు దానిని ఇంతవరకు ఎన్నో అనవసరపు పనులకు వినియోగించారు. ఇప్పుడు మీరు దానికి సరి అయిన పద్ధతిలో వినియోగించటం నేర్చుకోండి. మీరు తక్కువ ఖర్చు పెట్టడం నేర్చుకోండి, దేశం కొరకు, సమాజం కొరకు జీవించటం నేర్చుకోండి. మీ పిల్లలను సంస్కారవంతులుగా చేయటానికి ప్రయత్నించండి. మీ పిల్లలు కమ్మరో, వడ్రంగో అయితే ఎలాంటి నష్టమూ లేదు. లాయరో, పోలీస్ ఇన్‌స్పెక్టరో, డాక్టరో ఇంజనీరో కాకపోయినా వారు సంస్కారవంతులు అయితేనే మంచిది. వారు మీకు తమకి సమాజానికి సమస్య అవుతారు. నష్టం తీసుకువస్తారు. మీరు వారిని సంస్కారవంతులుగా తయారు చేయండి. మీరు మా ఆలోచనలతో పరివర్తన తీసుకుని వస్తే మీకు గొప్ప సంతోషం లభిస్తుంది.

ఇప్పటివరకూ ధనం, శక్తి, సామర్థ్యం సంపద అన్నీ అనవసరపు పనుల కొరకు వినియోగించారు. కానీ గాయత్రి మాత ఏరోజైతే మీలోనికి ప్రవేశిస్తుందో, మీ జీవన విధానం అంతా మారిపోతుంది. మా గురువుగారు నా జీవితంలోనికి ప్రవేశించి నేటికి 55 సం॥లు గడిచినవి. అతను నాలో ఉన్న లోభాన్ని, మోహాన్ని తొలగించివేశారు, ఆరోజు భగవంతుడు మా గురువుగారి రూపంలో నా జీవితంలోనికి ప్రవేశించాడు. ఆరోజు ఎంతో సౌభాగ్యవంతమైన రోజు. మేము మా సంపదను డబ్బు సమస్తాన్ని భగవంతునికి అర్పించివేశాం. ఒకరోజు ఒక వ్యక్తి నా వద్దకు వచ్చి పిల్లలు పుట్టిన వెంటనే వారి పేరుమీద ఒక వేయి రూపాయలు జమచేస్తే 39 సం॥లో తరువాత 1,32,000 రూ॥ అవుతాయి అని చెప్పెను. కానీ నేను దీనిని నమ్మలేదు. కానీ ఐదేళ్ళకు ఒకసారి డబ్బు రెట్టింపు అవుతుందని అతను చెప్పెను. ఇది ఎంతవరకూ నిజమో నాకు తెలియదు. కానీ భగవంతుని బాంక్‌లో జమ చేసిన నాకు మీ అందరికంటే ఎక్కువ లభించింది. మా గురువుగారు, భగవంతుడు ఇచ్చినంత ఏ బ్యాంక్, ఏ ఆఫీసు కూడా ఇవ్వలేదు.

నేను మీకు చెప్పాలి అనుకుంటున్నదేమిటంటే మీరందరూ లోభము, మోహము కంటె, మీ భార్య పిల్లలు కంటే సమాజము కొరకు ఆలోచించటం నేర్చుకోండి. మీరు ఒంటరిగా





తినటం మానేసి ఇతరులకు పెట్టడం నేర్చుకోండి. ఇది నా ప్రార్థన, మీరు అంటారు. "మేం బాగా తింటే వస్తాదులం అవుతాం" అని కాని తిన్నంత మాత్రాన ఎవరూ వస్తాదులు కాలేరు. మీరు ఒక్కరే తినేస్తే మీకు డయాబిటీస్ వంటి వ్యాధులు కూడా రావచ్చు. మీరు 'ఎ' విటమిన్ తీసుకోండి, గ్రుడ్లు తీసుకోండి మీరు వస్తాదులు కాలేరు. ఆకులు, గడ్డి తిన్నప్పటికి మనిషి శక్తిశాలి కాగలడు. నేను హిమాలయాలకు వెళ్ళినపుడు అక్కడ నాకు కేవలం ఆకులు, గడ్డి మాత్రమే లభించేవి. అయితే నేను మీకంటే బలహీనుణ్ణా? అక్కడ కందమూలాలు కూడా ఉండవు. నేను ఆకులను ఉడికించుకుని తినేవాడిని. ఇపుడు నేను 17సం॥ ప్రాయంలో ఉన్నట్లు ఉన్నాను. నేను ఎంత పని చేస్తానో మీకు తెలుసా? నేటికి మాకు 70సం॥ అయినా 17 సం॥వలె ఉన్నాను.

మీరు గాయత్రీ జయంతి పర్వదినం జరుపుకోవటానికి ఇక్కడకు వచ్చారు. మిమ్మలను మీరు సమర్పించుకుంటే పర్వదినం సార్థకం అయినట్లే. ఈ పవిత్ర దినం నాడు నేను మీకు ఈ హితోపదేశాన్ని చేస్తున్నాను. ఈ హితోపదేశం నాకు మా గురువుగారు చేశారు. దీనికి 12సం॥లకు ముందు మరణించిన మా అమ్మగారు కూడా ఇచ్చారు. ఆమె ఏకాదశి వ్రతం చేసి ఉపవాసం ఉండి వండిన ఆహారాన్ని మందిరానికి ఇచ్చిరమ్మని చెప్పేవారు. కడుపుమాడ్చుకుని మిగిలించిన దానిని భగవంతునికి లేక లోకహితం కొరకు వినియోగించటమే యజ్ఞమంటే మీరు ఎగతాళి చేస్తారు. కానీ పరోపకారం సేవ అని అనుకోరు. మిత్రులారా! దీనినే యజ్ఞం అంటారు. అగ్నిహోత్రం అంటారు. మీరు కూడా దీనిని అర్థం చేసుకొని నడుచుకుంటే మీ జీవితం ధన్యం అవుతుంది. నా అంతిమ క్షణాల్లో నేను చెప్పే సలహా ఏమిటంటే మీరు ఒక గొప్ప వ్యక్తి కావాలి. లోకం కోసం జీవించటం నేర్చుకోండి.

ఈ గాయత్రీ జయంతి రోజు నేను మీకు చెప్పాలి అనుకుంటున్నదేమిటంటే కరుణకు, దయకు ప్రతీకలు అయిన గురువుగారు, గాయత్రీమాత యొక్క హితోపదేశం విని లోకమంగళం కొరకు మీ సంపదను, ధనాన్ని సమయాన్ని వినియోగించండి. మీ జీవితం ధన్యం అవుతుంది. మీరు మీ ఆస్తిపట్ల కుటుంబ సభ్యుల పట్ల మోహం పెంచుకొనకుండా ఉంటే మీ జీవితం మీ భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటాయి. మీ బాధ్యత పట్ల విముఖత ప్రదర్శించుకోమని నేను చెప్పటం లేదు. నాకు నా కుటుంబం పట్ల ప్రేమ ఉన్నది. మేము ఈ సంస్థకు గాయత్రీ పరివార్ అని ప్రజ్ఞాపరివార్ అని పేర్లు పెట్టాం. అయితే నేను చెప్పేదేమిటంటే వానిపట్ల మోహం పెంచుకోకండి అని. నేను యుగ నిర్మాణ పరివార్, గాయత్రీ పరివార్ అని ఇందులకే ఏర్పరిచాను. మీకు కుటుంబ సభ్యులను

సంస్కారవంతులుగా చేయటానికి ప్రయత్నించండి. లోభము మోహాన్ని తగ్గించుకొని సమాజం కొరకు దేశం కొరకు, సంస్కృతి కొరకు పనిచేస్తే ఎంతో ఆనందం లభిస్తుంది.

ఇది గాయత్రి దినం. ప్రజ్ఞావతారం యొక్క దినం. గాయత్రి మహామంత్రం వివేకము, సదాలోచన, సద్భావన, ప్రేరణ, గొప్పతనం ఉజ్జ్వల భవిష్యత్తు, నూతన యుగానికి సంబంధించిన మంత్రం. ఇది విశ్వమంతా వ్యాపించిన మంత్రం. ఇది మత్స్యావతారం వలె వ్యాపించినది. బ్రహ్మ ఏ మత్స్యమును అయితే కమండలంలో నదిలో, సముద్రంలో పడవేసెనో అది పెద్దది అవుతూ ఉన్నది. రాబోయే రోజుల్లో గాయత్రీమాత కూడా ఇదే విధంగా అభివృద్ధి చెందుతుంది. దీనిని మీరు నమ్మండి ఇప్పుడు కూడా 24 లక్షల మంది నా మాట వింటున్నారు. నన్ను గురువుగా భావిస్తున్నారు. వారంతా నాలో కలసిపోయారు. వారంతా నా నుండి దీక్ష పొందారు. ఒక్కమాటచెప్తే వారు ప్రాణత్యాగానికి కూడా సిద్ధమే. 24 లక్షలు అని దేనిని అంటారు? మీరు ఎప్పుడైనా ఆలోచించారా 24 లక్షల కళ్ళు, 24 లక్షల చేతులు, 24 లక్షల గంటలు ఎంత అవుతాయి? ఒక వ్యక్తి 8 గంటలు పనిచేస్తాడు. కానీ 24 లక్షల వ్యక్తులు ఒక గంట పని చేస్తే అది 4 లక్షల మంది వ్యక్తుల శ్రమ. 6 గంటలు రోజుకు పనిచేస్తే 20 రూపాయలు సంపాదిస్తే మేము ఎంత సమర్థవంతమైన వ్యక్తులమో మీరు అంచనా వేయండి. ఒక రోజుకి, ఒక నెలకి, ఒక సంవత్సరానికి ఎంత అవుతుందో మీరు లెక్కించండి. 24 శక్తి పీఠాలను నిర్మించాలని మేము సంకల్పించాము. ప్రతిజ్ఞ చేశాం. కానీ నేటికి మేము ఎన్ని నిర్మించామో మీకు తెలియదు.

ఇప్పుడు మేము గాయత్రిమాత గురించి చెప్పాలనుకుంటున్నాం. ఇది అభివృద్ధి చెందుతూ ఉన్నది. మునిగిపోతున్న గడ్డిపోచకు సహాయం లభించినట్లయితే అది ఎంతో అభివృద్ధి చెందుతుంది. పూలిస్తుంది. ఫలాలు ఇస్తుంది. ఈ గాయత్రీ జయంతి నాడు నేను, నూతన సంకల్పం చేశాను. భారతదేశంలో ఏడు లక్షల గ్రామాలు ఉన్నాయి. నేను భారతదేశంలో జన్మించాను. ఈ మట్టితో నేను ఆడుకున్నాను. ఇక్కడ నేను చదివాను. ఇక్కడ నేను గాలి పీల్చాను. ఈ సంస్కృతితో నేను జీవించడం నేర్చుకొన్నాను. లక్షమంది వ్యక్తుల ద్వారా 240 కోట్ల జపము గ్రామాలలో నేను చేయిస్తాను. పూర్వకాలంలో నైమిషారణ్యంలో ఋషులందరూ వచ్చేవారు. నేడు గాయత్రీ జయంతి రోజు ఇక్కడ కూర్చుని ఉన్నవారందరూ పూర్వజన్మలో ఋషులు, మునులు.

నేటి నుండి లక్షమంది వ్యక్తుల ద్వారా 240 కోట్ల జపము ప్రారంభం అయ్యింది. ఈ రోజు చాలా గొప్పరోజు. నైమిషారణ్యంలో లక్షమంది వ్యక్తులు ఎప్పుడూ కలువలేదు. లక్షమంది చేత 240 కోట్లు జపము చేయబడతాయి. ఇది వాతావరణాన్ని పరిశుభ్ర





పరచటం, భూమిపై స్వర్గాన్ని అవతరింప చేయటం మరియు మానవులలో దైవత్వాన్ని తీసుకొనిరావటానికి ఇది ప్రారంభం. దీని వలన వాతావరణం అంతటిలోనూ పరివర్తన వస్తుంది. లక్షగ్రామాలలో మేము గాయత్రీ పీఠాలను నిర్మిస్తాం. దీనికి 250 రూ॥ మా వద్ద వున్నవి. ఈ కార్యక్రమం కోసం ఎవరైనా ఇంత డబ్బు ఇచ్చినట్లయితే మా కార్యక్రమం పూర్తి అవుతుంది. మిత్రులారా ఇది మా కల. మేము రోజూ ఈ కలను చూస్తున్నాం. మాకు మరియొక కల ఉంది. లక్షలమంది వ్యక్తుల చేతనను జాగృతపరచటం, 240 కోట్ల జపము చేయించటం, ప్రతి గ్రామంలో నిత్యమూ గాయత్రీ చాలీసాను పఠించటం, మంత్రలేఖనం జపము మొదలగునవి చేయించటం. ఇవన్నీ చేయించే వ్యక్తి, వీని కొరకు రోజుకి 4 గంటలు ఉపయోగించే వ్యక్తి ప్రతి గ్రామానికి ఒకరు నాకు కావాలి. అతడు ఈ పని చేయగలడు. నేడు ప్రతి ఇంటిలోనూ కనీసం ఇద్దరు వ్యక్తులు ఖాళీగా ఉంటున్నారు. వారికి వ్యవసాయం కానీ, మరి ఏ ఇతర పనులు కానీ లేవు. వారు నాలుగు గంటలు మాకు ఇచ్చినట్లయితే వారికి 50 రూపాయలు ఇవ్వబడుతుంది. అంతే కాకుండా ఒక్కొక్క గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేసుకోవటానికి ఒక్కొక్క మేనేజర్ ఉండాలి. ఈ విధంగా ప్రతిగ్రామానికి ఇద్దరు వ్యక్తులు చొప్పున రెండు లక్షల మంది ఉంటే మా కార్యక్రమాలన్నీ పూర్తి అవుతాయి.

దేశంలో నిరక్షరాస్యతను రూపుమాపాలి అని మేము సంకల్పించాం. ప్రజలందరినీ అక్షరాస్యులుగా మారుస్తాం. ప్రభుత్వం ఈ పని చేయలేదు. కేశవానంద స్వామి శేఖావటి గ్రామంలో 'పిడికెడు యోజన' ద్వారా ప్రాథమిక పాఠశాలను తెరిచాడు. నేను కూడా ఈ యోజనను సఫలం చేస్తాను. దీనితో పాటు ఆహార పానీయాల వలన, నివాసం వలన కోల్పోతున్న ఆరోగ్యం పట్ల నేను జాగ్రత్త వహిస్తాను. వీటి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తాను. ఇంకా నేను చాలా పనులు చేస్తాను. సామాజిక దురాచారాలు ఎన్నో ప్రబలు తున్నాయి. వాటిని నేను అంతం చేస్తాను.

ఈ గాయత్రీ జయంతి రోజు నుండి లక్షల మంది సహాయంతో నేను అడుగు ముందుకు వేస్తాను. ఎలా? వరకట్నం మరియు ఆడంబరాలను అంతం చేస్తాను. వీని వలన వ్యక్తి బీదవాడు అవుతున్నాడు. ఈ ఆడంబరాలకు లక్షలరూపాయలు ఖర్చు అవుతున్నాయి. లక్ష రూపాయలకు నెలవడ్డీ వేయి రూపాయలు వస్తుంది. మీరు ఈ విషయం ఆలోచించటం లేదు. మీరు ఆడంబరాలకు బాజా బజంత్రీలకు ఖర్చు చేస్తున్నారు. ఇంక దీనిని ఆపండి. నేను సాహసంతో అడుగు వేస్తున్నాను. ఇలాంటి వివాహాలు నాకు ఇష్టం ఉండదు. వీనిని రాక్షస వివాహాలు అంటారు. ఇది సభ్యత పేరుతో జరిగే దోపిడి. నా సంకల్పం మహోన్నత

మైనది. నాలో ఉన్నశక్తితో నేను అనుకొన్న కార్యక్రమాన్ని పూర్తి చేస్తాను.

మిత్రులారా! నేను దీనికి వ్యతిరేకంగా విప్లవం ప్రారంభిస్తాను. ఎక్కడ నుండి ప్రారంభిస్తాను? మిత్రులారా! గ్రామాలనుండి ప్రారంభిస్తాను. పవిత్ర దినం అయిన గాయత్రీ జయంతి నాడు నేను, గ్రామాలకు వెళ్తాను. భారతదేశం ఆత్మ గ్రామాలలో ఉన్నది. వాని అభివృద్ధి కొరకు, ప్రగతి కొరకు, నేను అక్కడ నుండే ప్రారంభిస్తాను. సాంప్రదాయ వాదులు లేని, ఆడంబరాలు లేని ప్రదేశాన్ని హోలీ ప్రదేశం అంటారు. ఇదే అసలైన భారతదేశం. నేను దానిని అభివృద్ధి చేయాలి అనుకుంటున్నాను. మీరు కూడా నావలె సమాజం కొరకు దేశం కొరకు పీడితుల బాధను నివారించుట కొరకు మీ ఆదాయాన్ని, సంపదను, ధనాన్ని ఇచ్చినట్లయితే ప్రపంచం సుందరం అవుతుంది. భూమిపై స్వర్గం అవతరిస్తుంది. మనుష్యులలో దైవత్వం ఉదయిస్తుంది. మీరు నాతో పాటు రావటానికి అడుగు ముందుకు వేయండి. మీకు లభించిన మానవజన్మను ధన్యం చేసుకోవటానికి ప్రయత్నించండి.

మిమ్మలను కూడా సామార్థ్యం కలిగిన వారిగా భగవంతుడు తయారు చేస్తాడు. మీకు కూడా సిద్ధులు లభిస్తాయి. నాకు లభించిన సిద్ధులతో నేను లక్షల మంది కన్నీటిని తుడుస్తున్నాను. మీరు కూడా గాయత్రీమాతను అడగండి. మీరు మీగురించి మాత్రమే కేవలం అడుగుతారు. మీరు సమాజం కొరకు, రాష్ట్రం కొరకు అడిగినట్లయితే మీరు కూడా ఫలితం పొందుతారు. మాకు వర్తమానం భవిష్యత్ కాలం రెండూ బాగా కనిపిస్తున్నాయి. నేను గాయత్రీమాతను దయ, కరుణ, క్షమ, మమత ఇవ్వమని అడుగుతున్నాను. మిత్రులారా! మీరు కూడా వీనిని అడగండి. ఇదే గాయత్రీ మాత యొక్క ప్రేరణ. మీరు వీనిని అర్థం చేసుకుని వీని కొరకు ప్రయత్నించినట్లయితే మీ జీవితం ధన్యం అవుతుంది.

ఓం శాంతి